అనుదినం... జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సోమవారం 12-2-2024
సంపుటి : 10 సంచిక : 42 Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar 14 పేజీలు వెల : 6.50

ఓట్ల కోసమే రత్నాలు

- బీజేపీ సర్కార్ తీరు సిగ్గు చేటు : సీపీఐ(ఎం) ప్రధానకార్యదర్శి ఏచూరి



తిరువనంతపురం : దేశంలోనే అత్యున్నత పౌర పురస్కారమైన 'భారత రత్న'ను కూడా బీజేపీ ప్రభుత్వం ఓటు బ్యాంకు రాజకీయాలకు ఉపయోగించుకోవడం సిగ్గుచేటు అని సీపీఐ(ఎం) ప్రధానకార్యదర్శి సీతారాం ఏచూరి విమర్శించారు. తిరువనంతపురంలో 'అయోధ్య తదనంతరం భారతదేశం' పేరిట మలయాళ మీడియా సంస్థ 'మాతృభూమి' శనివారం నిర్వహించిన సాహిత్యోత్సవ సెమినార్‌లో ఏచూరి ప్రసంగించారు. ఓటు బ్యాంకు కోసమే ఒకే ఏడాది, అందునా ఎన్నికల వేళ పలువురికి 'భారతరత్న' పురస్కారాన్ని బీజేపీ ప్రభుత్వం ప్రకటించిందని, ఇది అత్యున్నత పురస్కారాన్ని దుర్వినియోగం చేయడమేనని ఆయన వ్యాఖ్యానించారు. బీహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరి ఠాకుర్‌కు మోడీ ప్రభుత్వం భారత రత్న ప్రకటించగా..జేడీయూ నేత, ఆ రాష్ట్ర ప్రస్తుత ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ ఎన్‌డీఏ పంచన చేరిపోయారని ఏచూరి తెలిపారు. ఇప్పుడు జయంత్ సింగ్‌కు చెందిన ఆర్ఎల్‌డీని ఎన్‌డీఏలోకి లాగేందుకే ఆయన తాత అయిన చరణ్ సింగ్‌కు భారతరత్నను ...13లో

పార్లమెంట్ ఎన్నికల్లో రెండు స్థానాల్లో పోటీ

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలో సీపీఐ(ఎం) రెండు స్థానాల్లో పోటీ చేయనున్నట్టు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఆదివారం ...13లో

ప్రతిపక్షంపై దూకుడే...

ప్రజాభవన్‌లో ప్రాజెక్టులపై పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్

- నేడు అసెంబ్లీలో సాగునీటి ప్రాజెక్టులపై శ్వేతపత్రం
- ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు సీఎం రేవంత్ దిశానిర్దేశం



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

అసెంబ్లీలో ప్రతిపక్షంపై దూకుడుగానే వ్యవహరించాలనీ, ఎట్టి పరిస్థితుల్లో అధికార పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సబ్జెక్ట్ విషయంలో తడబడవద్దని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. బీఆర్ఎస్ హయాంలో రాష్ట్రంలో నిర్మించిన సాగునీటి ప్రాజెక్టులపై సోమవారం శాసనసభలో శ్వేతపత్రం ప్రకటించనున్న విషయం తెలి సిందే. ఈ నేపథ్యంలో ఆదివారం సాయంత్రం హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో మంత్రులు, కాంగ్రెస్‌పార్టీ ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలకు సాగునీటి ప్రాజెక్టులపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. నీటి పారుదల శాఖ ఉన్నతాధికారులు కూడా దీనిలో పాల్గొన్నారు. ప్రాజెక్టుల డిజైన్, దానిలోని లోపాలు, రీ డిజైనింగ్ పేరుతో మార్పులు, అంచనా వ్యయం, ఆ తర్వాత పెంచిన వ్యయం, ఆయా ప్రాజెక్టుల నిర్మాణం వల్ల సాగులోకి వచ్చిన భూమి ఎంత? ప్రాజెక్టుల డిటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్టు (డీపీఆర్)లో ఏమని పేర్కొన్నారు? దానికి భిన్నంగా నిర్మాణాలు ఎలా చేశారు? నిర్మాణాల్లోని నాణ్యత, ఏఏ ప్రాజెక్టుల్లో ఎంత అవినీతి జరిగింది అనే అంశాలపై వారికి అవగాహన కల్పించే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా ...6లో



సీఎం రేవంత్‌రెడ్డితో బొంతు రామ్మోహన్ భేటీ

వివరాలు 6లో



గిరిజనం బాధలు తీరేనా..?

ఆదివాసీ పల్లెల్లో మౌలిక వసతులు కరువు


- పోడు భూములకు పూర్తిగా దక్కని పరిష్కారం
- భగీరథ వచ్చినా.. అందని తాగునీరు
- రోడ్డు మార్గాలు లేక ఆస్పత్రులకు వెళ్లలేని పరిస్థితి
- ఏండ్లు గడుస్తున్నా సమస్యలకు లభించని పరిష్కారం
- నేడు కేస్లాపూర్‌లో గిరిజన దర్బార్.. హాజరుకానున్న మంత్రి సీతక్క

నవతెలంగాణ- ఆదిలాబాద్
ప్రాంతీయ ప్రతినిధి, ఇంద్రవెల్లి

ఆదివాసులు అధికంగా నివసించే ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఇప్పటికీ వారిని మౌలిక వసతుల కొరత వెంటాడుతోంది. ఆదివాసుల జీవన స్థితిగతుల్లో మార్పులు రావడం లేదు. వారి అభ్యున్నతి కోసం ప్రత్యేకంగా సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ(ఐటీడీఏ) ఉన్నా పరిస్థితులు ఏమీ మారడం లేదు. ఏండ్లుగా పోడు భూమిని నమ్ముకొని జీవనం సాగిస్తున్న ఆదివాసీ గిరిజనులకు ఆ భూమిపై సంపూర్ణ హక్కులు లభించడం లేదు. గత ప్రభుత్వం కొందరికి హక్కు పత్రాలు ...6లో

అప్పుల ఊబిలో దేశం

పెరుగుతున్న ద్రవ్యోల్బణం



- కొండలా పెరుగుతున్న రుణాలు
- రాష్ట్రాలకు మాత్రం ఆంక్షలు విధిస్తున్న కేంద్రం
- తరుగుతున్న ఉపాధి కల్పన
- సంక్షోభంలో వ్యవసాయం
- సామాన్యులకు శాపంగా ప్రభుత్వ విధానాలు

"భారత్‌పై రుణభారం కొండలా పెరిగిపోతోందని అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ (ఐఎంఎఫ్) గత డిసెంబరులో ప్రకటించగానే కేంద్ర ప్రభుత్వ వర్గాలు ఒక్కసారిగా ఉలిక్కి పడ్డాయి. ఈ అప్పుల కుప్ప కారణంగా దేశ ఆర్థిక వ్యవస్థకు వచ్చిన ముప్పేమీ లేదంటూ ఐఎంఎఫ్ ప్రకటనను తక్కువ చేసి చూపే ప్రయత్నం చేశాయి. 2022-23లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల రుణాలు స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ)లో 86.5శాతం మేర ఉన్నాయని, ఇది సంక్షోభమేమీ కాదని చెబుతూ ప్రజలను నమ్మించే ప్రయత్నం చేశాయి"

న్యూఢిల్లీ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉమ్మడి రుణాలు 2014-15లో జీడీపీలో 67శాతంగా ఉన్నాయి. అవి క్రమేపీ పెరుగుతూ ప్రస్తుత స్థాయికి చేరాయి. కోవిడ్ మహమ్మారి విజృంభించిన 2020-21లో ఈ రుణాలు గరిష్ట స్థాయికి...అంటే జీడీపీలో 90%కి చేరుకున్నాయి. విడివిడిగా చూసినట్లయితే 2022-23లో జీడీపీలో కేంద్ర రుణాలు 61% ఉండగా, రాష్ట్రాల మొత్తం రుణాలు 29.5 శాతం మాత్రమే. ఈ గణాంకాలన్నీ ఆర్‌బీఐ అందించినవే. కేంద్ర రుణాలు కానీ, రాష్ట్రాల మొత్తం రుణాలు కానీ గత దశాబ్ద కాలంలో పెరుగుతూనే ఉన్నాయి. అయితే ఈ రుణాలు జీడీపీలో 100 శాతాన్ని చేరుకోలేదని, కాబట్టి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వాదించే వారూ ఉన్నారు. అనేక సంపన్న ఆర్థిక వ్యవస్థల రుణభారం జీడీపీలో వంద శాతాన్ని దాటేసిందని వారు గుర్తు చేస్తున్నారు. కాబట్టి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెబుతున్నారు.

వ్యవసాయోత్పత్తులకు తగిన గిట్టుబాటు ధరలు కల్పించడం, ప్రభుత్వ రంగంలో మరిన్ని ఉద్యోగాలు ఇవ్వడం, ప్రజల ఆదాయాన్ని పెంచడం, కార్పొరేట్ శక్తులపై అధిక పన్నులు వేయడం.... వంటి చర్యల ద్వారా ప్రభుత్వం ఈ పరిస్థితిని మార్చే అవకాశం ఉంది. సంపన్నుల లాభాలను తగ్గించి, ఆ సొమ్మును సామాన్యుల సంక్షేమం కోసం ఖర్చు చేయవచ్చు. అప్పుడే ప్రభుత్వం పైన, ప్రజల పైన రుణభారం తగ్గుతుంది.

ఆశాజనకంగా లేని ప్రైవేటు పెట్టుబడులు

అయితే ఇక్కడ గమనించాల్సిన విషయం ఒకటుంది. దేశ ప్రజల ఆదాయాలు తక్కువగా ఉన్నాయి. ఉద్యోగాల సంఖ్య పెరగడం లేదు. మరోవైపు ద్రవ్యోల్బణం ఆందోళన కలిగిస్తోంది. ఈ పరిస్థితుల్లో రుణ స్థాయి అధికంగా ఉండడం కచ్చితంగా కలవరం కలిగించే విషయమే. మరో విషయమేమంటే మూలధనపు పెట్టుబడికి నిధుల కోసం కేంద్ర ప్రభుత్వం అప్పులు చేస్తోంది. ఈ నిధిలో ఎక్కువ భాగం రహదారులు, బ్రిడ్జిలు వంటి మౌలిక సదుపాయాల కోసం ఖర్చవుతుంది. దీనివల్ల ప్రైవేటు రంగ పెట్టుబడులకు ప్రోత్సాహం లభిస్తుందన్న అభిప్రాయం ఉంది. అయితే అవి ఆశాజనకంగా లేవు.

రాష్ట్రాలపై పెరుగుతున్న ఆంక్షలు

ఇదిలావుండగా ఇటీవలి కాలంలో రాష్ట్రాల రుణ స్థాయిపై తాజాగా వివాదం చెలరేగింది. రాష్ట్రాలు మితిమీరి అప్పులు చేస్తున్నాయని కేంద్రం ఆరోపిస్తోంది. వాస్తవానికి రాష్ట్రాలు తీసుకునే రుణాల పరిధిపై కేంద్ర చట్టాలు ఎన్నో ఆంక్షలు విధిస్తున్నాయి. రాష్ట్రాల మొత్తం రుణాలు పెరుగుతున్నాయనడంలో ఎలాంటి సందేహం లేదు. అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వ రుణంలో అవి ఇప్పటికీ సగమే ఉన్నాయి. కానీ రాష్ట్రాల అప్పులు ఎందుకు పెరుగుతున్నాయన్న విషయాన్ని పరిశీలించాల్సిన అవసరం ఉంది. గత దశాబ్ద కాలంలో కేంద్రం రాష్ట్రాలకు రావాల్సిన నిధులను నిలిపివేస్తున్న సందర్భాలు అనేకం. ఉదాహరణకు జీఎస్టీనే తీసుకుందాం. రాష్ట్రాలకు ఇవ్వాల్సిన జీఎస్టీ ...13లో

ఆర్థిక విధానాలే కారణం

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఆర్థిక విధానాల కారణంగా దేశ ప్రజలపై మోయలేని రుణభారం పడుతోంది. 2018వ సంవత్సరపు ఎన్ఎస్ఎస్ఓ నివేదిక ప్రకారం గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి కుటుంబంపై సగటున రూ.60,000 రుణభారం పడుతోంది. అదే పట్టణ ప్రాంతంలో అయితే ఈ భారం రూ.1.2 లక్షలుగా ఉంది. అయితే ఇది సగటు భారం మాత్రమే అనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. అప్పులతో అల్లాడుతున్న కుటుంబాలను మాత్రమే కాకుండా జనాభా మొత్తాన్ని పరిగణనలోకి తీసుకొని అంచనా వేశారు. 2012లో ఈ రుణభారం గ్రామీణ కుటుంబంపై రూ.32,522గా, పట్టణాల్లో నివసిస్తున్న కుటుంబంపై రూ.84,625గా ఉంది. ఆదాయాలు తక్కువగా ఉండడం, సరైన ఉపాధి లభించకపోవడం, నిరుద్యోగం, భద్రత లేని ఉద్యోగాలు వంటి కారణాలతో కుటుంబాలు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నాయి.

మేడిగడ్డకు సీఎం రేవంత్‌రెడ్డి !

- ఈనెల 13న, మంత్రులు ఎమ్మెల్యేలతో కలిసి బ్యారేజీ పరిశీలన
- ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్



నవతెలంగాణ-భూపాలపల్లి

ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఈనెల 13న మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం మేడిగడ్డ బ్యారేజీ పరిశీలనకు రానున్నారు. ఎమ్మెల్యేలతో కలిసి మేడిగడ్డ బ్యారేజీ పరిశీలనకు వెళుతున్నట్టు సీఎం ...13లో

త్వరలో డిజిటల్ హెల్త్ కార్డులు

- వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ



వివరాలు 13లో

రాష్ట్ర వ్యాప్తంగా 395 మంది ఎంపీడీవోల బదిలీ

- ఒకే జిల్లా, మూడేండ్ల ప్రాతిపదికన స్థానచలనం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో పెద్ద సంఖ్యలో ఎంపీడీవోలను ప్రభుత్వం బదిలీ చేసింది. ఒకే సారీ 395 మందికి స్థాన చలనం కలిగించింది. ఈ మేరకు పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ అనితా రామచంద్రన్ సర్క్యులర్ జారీ చేశారు. జిల్లా కలెక్టర్లు బదిలీ అయిన ఎంపీడీవోలను ...13లో

సెంచరీ దాటిన ఇమ్రాన్ పార్టీ

- పాక్‌లో ఎట్టకేలకు ముగిసిన ఓట్ల లెక్కింపు..
- ఇమ్రాన్ 'అభ్యర్థుల'దే ఆధిపత్యం



వివరాలు 6లో

సమాచారానికి సంకెళ్లు

పబ్లిక్ డొమైన్‌లో అర్ధ సత్యాలు, అసత్యాలు

- తెలంగాణ సమాచార కమిషన్ ఖాళీ
- ఏడాదిగా భర్తీ కాని పోస్టులు
- కోర్టు ఆదేశించినా... నిరాశే
- కాంగ్రెస్ సర్కార్ దృష్టి పెట్టాలని వినతుల వెల్లువ



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సమాచారానికి గత ప్రభుత్వం సంకెళ్లు వేసింది. పబ్లిక్ డొమైన్‌లో అర్ధ సత్యాలను, అసత్యాలను మాత్రమే ఉంచింది. కింది స్థాయి నుంచి మొదలుకొని ఉన్నతాధికారి వరకు ఏ కార్యాలయానికెళ్లి సమాచారమడిగినా మాకేం తెలియదంటూ తప్పించుకొని తిరిగారు. ఆర్టీఐ యాక్ట్ 2005 ప్రకారం సమాచారం ఇప్పించాలని స్టేట్ ఇన్‌ఫర్మేషన్ కమిషన్(ఎస్ఐఓ)కు వెళ్లిన వారికి అక్కడా మొండి చేయే ఎదురైంది. ఫిబ్రవరి 2023 నుంచి ముఖ్య సమాచార కమిషనర్‌తో పాటు ఆరుగురు కమిషనర్లను ప్రభుత్వం భర్తీ చేయలేదు. ఫలితంగా పెండింగ్ కేసుల సంఖ్య 12 వేలకు పెరిగింది. కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం సమాచార కమిషన్‌పై దృష్టి సారించాలని వినతులు వెల్లువెత్తుతున్నాయి.

దేశభద్రత, రక్షణకు సంబంధించిన అతి ముఖ్యమైన సమాచారం తప్ప ప్రభుత్వానికి చెందిన సమాచారమంతా ప్రజలకు అందుబాటులో ఉండాలని 2005లో సమాచార హక్కు చట్టాన్ని తీసుకొచ్చారు. అయితే గత బీఆర్ఎస్ ప్రభుత్వం దీనిపై అనధికారికంగా నిషేధం విధించింది. ప్రభుత్వ శాఖలకు సంబంధించిన సమాచారాన్ని వాటి సైట్లలో అరకొర మాత్రమే ఉంచి చేతులు దులుపుకుంది. కీలక మైన జీవోలు, ఒప్పందాలు, ఇతర ముఖ్యమైన సమాచారాన్ని అందుబాటులో ఉంచలేదు, అడిగినా అధికారులు ఇవ్వలేదు. సంబంధిత ఉద్యోగులనడిగితే హెచ్‌వోడీనడగమనీ, హెచ్‌వోడీనడిగితే తమ శాఖాధిపతినడగమనీ, చివరికి ...13లో



కేసీఆర్ ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పాలి

- అప్పుడే నల్లగొండకు రావాలి
- బీఆర్ఎస్ సభను అడ్డుకుంటాం : మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో దక్షిణ తెలంగాణకు తీరని అన్యాయం చేసిన కేసీఆర్.. ఏ మొహం పెట్టుకుని ఇప్పుడు నల్లగొండకు వస్తున్నారు.. క్షమాపణ చెప్పాకే రావాలని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు, ఈనెల 13న నిర్వహించే బీఆర్ఎస్ సభను అడ్డుకుంటామని, కేసీఆర్ దిష్టిబొమ్మలతో నిరసన తెలుపుతామని అన్నారు. ఆదివారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని తన క్యాంప్ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. మాజీ సీఎం కేసీఆర్ నల్లగొండ జిల్లాకు చేసిందేమీ లేదన్నారు. ప్రాజెక్టుల పేరుతో రాష్ట్ర ప్రజలను ...3లో

అచ్ఛేదిన్ అంటూ కుట్రలు..

మేకిన్ ఇండియా పేరుతో మోసం

- బీజేపీ కార్పొరేట్, మతతత్వ విధానాలను ప్రతిఘటించాలి : కార్మిక సంఘాల సదస్సులో సీఐటీయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్
- ఐఎస్ సదన్ చౌరస్తా వరకు ర్యాలీ, మానవహారం



నవతెలంగాణ-ధూల్‌పేట్

కేంద్రంలోని మోడీ సర్కార్ అచ్ఛేదిన్ ఆయేగా అంటూ ప్రజలను మోసం చేస్తోందని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ అన్నారు. ఆదివారం సంతోష్‌నగర్‌లోని సీఐటీయూ హైదరబాద్ సౌత్ జిల్లా కార్యాలయంలో సీఐటీయూ, ఏఐటీయుసీ ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. అదేవిధంగా ఐఎస్ సదన్ చౌరస్తా వరకు ర్యాలీగా వెళ్లి మానవహారం చేపట్టారు. సమ్మె సన్నాహకం కోసం బైక్ ర్యాలీకి 10 రోజుల కిందటే దరఖాస్తు చేసుకుంటే చివరి నిమిషంలో రద్దు చేయడంతో నాయకులకు, పోలీసులకు మధ్య తోపులాట జరిగింది. చివరికి ఐఎస్ సదన్ చౌరస్తా వరకు ర్యాలీగా వెళ్లి మానవహారం చేపట్టారు. ఈ సందర్భంగా సదస్సులో భాస్కర్ మాట్లాడుతూ.. ఈ నెల 16న నిర్వహించే సమ్మెలో నగరంలోని వివిధ రంగాల కార్మికులు భాగస్వాములు కావాలన్నారు. బీజేపీ ప్రజావ్యతిరేక విధానాలను ...13లో

పాత పెన్షన్ విధానం అమలు చేయాలి

ఎన్ఎంఓపిఎస్ సెక్రటరీ జనరల్ స్థిత ప్రజ్ఞ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తెలంగాణ కర్ణాటక రాష్ట్రాల్లో సీపీఎస్ ఉద్యోగుల కంట్రిబ్యూషన్‌ను తక్షణం నిలిపివేసి, పాత పెన్షన్ విధానం అమలు దిశగా అడుగులు వేయాలని నేషనల్ మూమెంట్ ఫర్ ఓల్డ్ పెన్షన్ స్కీం జాతీయ ప్రధాన కార్యదర్శి సెక్రటరీ జనరల్ స్థితప్రజ్ఞ ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 9న పబ్లిక్ గ్రౌండ్ రంగ్‌పోలో జరిగిన రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సదస్సు లో సిక్కిం ముఖ్య మంత్రి ప్రేమ్ సింగ్ తమాంగ్ ఏప్రిల్ 1, 2006 నుంచి నియమితులైన వారికి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిస్తున్నట్లు ప్రకటించటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈశాన్య రాష్ట్రాల్లో పాత పెన్షన్ పునరుద్ధరించిన మొదటి రాష్ట్రంగా సిక్కిం అవతరించిందని తెలిపారు. ఈ సమావేశంలో తెలంగాణ సీపీఎస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్వల్ శ్రీకాంత్, కోశాధికారి నరేష్ గౌడ్ లు పాల్గొన్నారు.

7SEAS ENTERTAINMENT LIMITED

L72900TG1991PLC013074Plot No. 60, Flat No. 301, 3rd floor, "Abhi's Hiranya", Kavuri Hills,Madhapur Hyderabad Hyderabad TG 500033 IN

31.12.2023తో ముగిసిన త్రైమాసికం మరియు తొమ్మిది నెలలకు ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల నివేదిక (రూ.లక్షల్లో)

క్ర. సం	వివరాలు	ముగిసిన త్రైమాసికం 31.12.2023 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన త్రైమాసికం 30.09.2023 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన త్రైమాసికం 31.12.2022 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన 9 నెలలు 31.12.2023 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన 9 నెలలకు 31.12.2022 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన సంవత్సరానికి 31.03.2023 (ఆడిట్‌చేసినవి)
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	300.99	286.06	171.38	862.02	443.82	555.91
2	పన్నుకు ముందు సాధారణ కార్యకలాపాల నుండి నికర లాభం/(నష్టం)	27.31	23.06	16.52	75.32	45.28	53.23
3	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (అసాధారణ ఐటంల తరువాత)	27.31	23.06	16.52	75.32	45.28	53.23
4	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం సంవత్సరానికి నికర పన్ను	27.31	23.06	16.52	75.32	45.28	53.23
5	ఈక్విటీ వాటా మూలధనం	1866.01	1866.01	1513.59	1866.01	1513.59	1513.59
6	వాటా ఒక్కింటికి రాబడి (రూ.10/- చొప్పున) (కొనసాగుతున్న & నిలిచిపోయిన ఆపరేషన్‌ల కొరకు) బేసిక్ :	0.15	0.12	0.11	0.4	0.3	0.35
	డైల్యూటెడ్ :	0.16	0.13	0.11	0.41	0.3	0.35

గమనికలు:

1) సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అదర్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద బిఎస్ఇ లిమిటెడ్‌తో దాఖలుచేసిన ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల వివరణాత్మక పైన పేర్కొన్నవి సారాంశం. వివరణాత్మక ఆర్థిక ఫలితాలు మరియు ఈ సారాంశం ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 10.02.2024న నిర్వహించిన వారి సమావేశంలో కంపెనీ యొక్క బోర్డు ఆఫ్‌డైరెక్టర్ల ఆమోదించబడినవి. ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాలు నివేదిక పూర్తి వివరాలు కంపెనీ యొక్క వెబ్‌సైట్: (www.7seasent.com) మరియు బిఎస్ఇ లిమిటెడ్ వెబ్‌సైట్: (www.bseindia.com)లో లభించును.

2) ప్రస్తుత కాలవ్యవధుల వర్గీకరణను పోల్చుటకు వీలుగా అవసరమైనచోట గత కాలవ్యవధుల అంకెలు రీ-గ్రూప్ చేయబడినవి.

3) గత సంవత్సరం/ కాలవ్యవధి అంకెలు అవసరమైనచోట రీ-గ్రూప్ చేయబడినవి.

ప్రదేశం: హైదరాబాద్
తేది: 11-02-2024

బోర్డు ఉత్తర్వుల మేరకు
సం/-(ఎల్.మారుతి శంకర్)
మేనేజింగ్ డైరెక్టర్
DIN: 01095047

ముత్తూట్ హోమ్‌ఫిన్ (ఇండియా) లిమిటెడ్

Muthoot Homefin

కార్పొరేట్ ఆఫీసు: యూనిట్ నెం.19-ఎన్ఇ, 19వ అంతస్తు, ది రూబీ, సేనాపతి బాపట్ మార్గ్, టూపెరల్ కాలేజ్ దగ్గర, దాదర్ (వెస్ట్), ముంబయి, మహారాష్ట్ర-400028

డిమాండ్ నోటీసు

ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3(1)తో చదువబడే, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద.

దిగువ సంతకందారు ముత్తూట్ హోమ్‌ఫిన్ (ఇండియా) లిమిటెడ్ (ఎంహెచ్ఐఎల్) యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టం) క్రింద, మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సదరు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, అధీకృత అధికారి డిమాండ్ నోటీసులను జారీచేసి, దిగువ ఇవ్వబడినట్లుగా కూడా వారికి జారీచేయబడిన సదరు డిమాండ్ నోటీసు(ల్లో) పేర్కొనబడిన మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా దిగువ రుణగ్రహీత/లు ("సదరు రుణగ్రహీత")ను కోరినారు.

పై వాటికి అనుబంధంగా, ఇందుమూలంగా మరోసారి ప్రకటన ఇవ్వడమేమనగా, సదరు రుణగ్రహీత ఈ ప్రకటన ప్రచురణ తేది నుండి 60 రోజుల్లోగా ఎంహెచ్ఐఎల్‌కు ఇందు దిగువ సూచించిన మొత్తాలను, చెల్లింపు తేది మరియు/లేదా రియలైజేషన్ వరకు సదరు రుణగ్రహీతలచే నిర్వహించబడిన ఏవేని ఇతర పత్రాలు/ రైటింగ్‌తో చదువబడే రుణ ఒప్పందాల క్రింద చెల్లించాల్సిన, దిగువ పేర్కొన్న తేదిల నుండి, సదరు డిమాండ్ నోటీసుల్లో వివరించినట్లు 2% వార్షికంగా తదుపరి వడ్డీతోపాటు చెల్లించవలసిందిగా కోరబడుచున్నది. దిగువ ఆస్తులు సదరు రుణగ్రహీతలచే ఎంహెచ్ఐఎల్‌కు తాకట్టుపెట్టబడినవి.

క్ర. సం.	రుణగ్రహీత(లు)/ సహ-రుణగ్రహీత(లు)/హామీదారు పేరు/ రుణ ఖాతా నెం./బ్రాంచ్	పూర్తి బాకీపడిన బకాయిలు (రూ.)	డిమాండ్ నోటీసు తేది	సెక్యూర్డ్ అసెట్ వివరణ (స్థిరాస్తి)
1.	ఎం. ప్రవీణ్/ స్వేత మలితం/ 051-05100571/ హైదరాబాద్	రూ.28,52,784/- (రూపాయలు ఇరవైఎనిమిది లక్షలు యాభైరెండువేల ఏడువందల ఎనభైనాలుగు మాత్రమే)	29 జనవరి 2024	ఫ్లాట్ నెం.26 నార్త్ పార్ట్, సర్వే నెం.లు 38/ఎ, 39, 40, విఆర్ఆర్ హోమ్స్ ఫేజ్-1, అహ్మద్‌గూడ గ్రామం, కీసర, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, తెలంగాణ- 500083. సరిహద్దులు: తూర్పు: ఫ్లాట్ నెం.38, పడమర: 25' వెడల్పు రోడ్డు, ఉత్తరం: 25' వెడల్పు రోడ్డు, దక్షిణం: ఫ్లాట్ నెం.26 సౌత్‌పార్ట్.

ఒకవేళ సదరు రుణగ్రహీతలు పైన చెప్పినట్లు ఎంహెచ్ఐఎల్‌కు చెల్లించుటలో విఫలం చెందిన, చట్టంలోని సెక్షన్ 13(4) మరియు వర్తించబడు రూల్స్ క్రింద సదరు రుణగ్రహీతల పూర్తి బాధ్యతలపైనే, పై పేర్కొన్న సెక్యూర్డ్ అసెట్స్ పై ఎంహెచ్ఐఎల్ చర్యలు తీసుకొంటుంది.

సదరు రుణగ్రహీతలు ఎంహెచ్ఐఎల్ యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా అమ్మకం, లీజు లేదా ఇతర రూపాల ద్వారా పైచెప్పిన అసెట్స్‌ను బదిలీచేయుట నుండి చట్టంక్రింద నిషేధింపబడినారు. ఎవరైనా వ్యక్తి సదరు చట్టంలోని నియమాలు లేదా దాని క్రింద రూపొందించిన రూల్స్‌ను ఉల్లంఘించినట్లైతే, వారు చట్టం క్రింద ఇవ్వబడినట్లు జైలు శిక్ష మరియు/ లేదా జరిమానాకు బాధ్యులగుదురు.

తేది: 12 ఫిబ్రవరి, 2024
ప్రదేశం: మేడ్చల్-మల్కాజిగిరి

సం/- అధీకృత అధికారి
ముత్తూట్ హోమ్‌ఫిన్ (ఇండియా) లిమిటెడ్

PALRED TECHNOLOGIES LIMITED

palred pTron

Regd. Office: H.No. 8-2-703/2/B, Plot.No.2 Road.No.12, Banjara Hills, Hyderabad, Telangana- 500034. Tele: +9140 67138810|Website:www.palred.com

31-12-2023తో ముగిసిన త్రైమాసికం మరియు అర్ధ సంవత్సరానికి కన్సాలిడెటెడ్ మరియు స్టాండ్‌అలోన్ ఆడిట్‌చేయని ఫలితాల సారాంశం

(రూ.లక్షల్లో)

క్ర. సం.	వివరాలు	ముగిసిన త్రైమాసికం 31-12-2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 30-09-2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 31-12-2022 ఆడిట్‌చేయనివి	ముగిసిన తొమ్మిది నెలలకు 31-12-2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన తొమ్మిది నెలలకు 31-12-2022 ఆడిట్‌చేయనివి	ముగిసిన సంవత్సరం 31-03-2023 ఆడిట్‌చేసినవి
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	1,990.53	4,243.85	3,159.97	9,671.16	11,826.75	15,069.03
2	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంలకు ముందు)	-312.38	25.30	-85.45	-404.88	101.12	-44.84
3	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	-312.38	25.30	-85.45	-404.88	101.12	-44.84
4	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	-312.38	25.30	-85.45	-404.88	101.12	-44.84
5	కాలవ్యవధి కొరకు మొత్తం సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	-285.15	25.55	-62.61	-382.29	115.00	-36.58
6	వాటా ఒక్కింటికి రాబడి (రూ.10/- చొప్పున) (కొనసాగుతున్న మరియు నిలిచిపోయిన ఆపరేషన్‌ల కొరకు)						
	చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ రూ.10/- వాటా ఒక్కింటికి)	1,223.26	1,223.26	1,223.26	1,223.26	1,223.26	1,223.26
	వాటా ఒక్కింటికి రాబడి అసాధారణ ఐటంలకు ముందు/ తరువాత (రూ.10/- చొప్పున) (వార్షికం కానిది) బేసిక్ :	-1.86	0.22	-0.53	-2.28	0.91	-0.03
	డైల్యూటెడ్ :	-1.86	0.22	-0.53	-2.28	0.91	-0.03

స్టాండ్‌అలోన్ ఆర్థిక ఫలితాలపై ముఖ్యమైన సమాచారం

(రూ.లక్షల్లో)

క్ర. సం.	వివరాలు	ముగిసిన త్రైమాసికం 31-12-2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 30-09-2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 31-12-2022 ఆడిట్‌చేయనివి	ముగిసిన తొమ్మిది నెలలకు 31-12-2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన తొమ్మిది నెలలకు 31-12-2022 ఆడిట్‌చేయనివి	ముగిసిన సంవత్సరం 31-03-2023 ఆడిట్‌చేసినవి
1	ఆపరేషన్ల పూర్తి ఆదాయం	129.00	74.99	99.37	319.51	230.41	341.78
2	మినహాయింపుగల ఐటంలు మరియు పన్నుకు ముందు లాభం/(నష్టం)	87.69	34.74	57.78	197.54	209.42	275.53
3	పన్నుకు ముందు నికర లాభం/(నష్టం)	87.69	34.74	57.78	197.54	209.42	275.53
4	పన్ను తరువాత నికర లాభం/(నష్టం)	87.69	34.74	57.78	197.54	209.42	275.53
5	పూర్తి సమగ్ర ఆదాయం (కంప్రైసింగ్ లాభం/(నష్టం)	87.73	34.77	57.67	197.65	209.69	275.68
6	చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ రూ.10/- వాటా ఒక్కింటికి)	1,223.26	1,223.26	1,223.26	1,223.26	1,223.26	1,223.26
7	వాటా ఒక్కింటికి రాబడి అసాధారణ ఐటంలకు ముందు/ తరువాత (రూ.10/- చొప్పున) (వార్షికం కానిది) బేసిక్:	0.72	0.28	0.47	1.61	1.71	2.51

గమనిక:

ఎ. పై పేర్కొన్న ఆర్థిక ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 10 ఫిబ్రవరి, 2024న నిర్వహించబడిన వారి సంబంధిత సమావేశంలో కంపెనీ యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్ల ద్వారా ఆమోదించబడినవి.

బి. సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజీలతో దాఖలుచేసిన త్రైమాసికం ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక ఫార్మాట్‌కు పై పేర్కొన్నవి సారాంశం. 31 డిసెంబర్, 2023తో ముగిసిన మూడు నెలలకు మరియు అర్ధ సంవత్సరానికి స్టాండ్‌అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు ఎక్స్ఛేంజీల వెబ్‌సైట్లు www.nseindia.com మరియు www.bseindia.com పై మరియు కంపెనీ వెబ్‌సైట్: www.palred.com పై అందుబాటులో ఉంటాయి.

ప్రదేశం: హైదరాబాద్
తేది: 10-02-2024

FOR PALRED TECHNOLOGIES LIMITED
సం/-
పి.సుప్రియా రెడ్డి
చైర్‌పర్సన్ & మేనేజింగ్ డైరెక్టర్

బహిరంగ ప్రకటన-ఆస్తుల వేలం మరియు అమ్మకం

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం

సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)కు నియమాలతో చదువగల సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన. ఇందుమూలంగా సాధారణంగా ప్రజలకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు హామీదారులకు ప్రకటన ఇవ్వడమేమనగా, దిగువ వివరించిన సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తాకట్టుపెట్టిన/చార్జ్‌చేసిన స్థిరాస్తులు, SARFAESI చట్టం, 2002 యొక్క నియమాల క్రింద రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాతో రిజిస్టర్డుగల అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ ఇండియా లిమిటెడ్ (ఆర్సిల్) అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ యొక్క అధీకృత అధికారిచే భౌతికంగా స్వాధీనంలోకి తీసుకోబడినవి. దిగువ పేర్కొన్న ఫైనాన్షియల్ అసెట్స్‌ను బ్యాంకులు/ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్ నుండి ఆర్సిల్ పొందినది మరియు సెక్యూర్డ్ క్రెడిటర్ యొక్క హక్కులను పొందినది. ఆస్తులు దిగువ పేర్కొన్న షెడ్యూల్ ప్రకారం దిగువ ఇచ్చిన సంక్షిప్త వివరాల ప్రకారం "ఎక్కడ ఉన్నది మరియు అక్కడ అలాగే" ప్రతిపాదికన విక్రయించబడును.

క్ర. సం.	రుణ ఖాతా నెంబరు/ బ్యాంకు పేరు	ఒరిజినల్ రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత/ హామీదారు పేరు	ట్రస్ట్ పేరు	ఆస్తియొక్క రకం/ సైజు/స్వభావం	పూర్తి బాకీపడిన బకాయిలు INRలో (కోట్లలో)	ధరావత్తు (ఇఎండి) INRలో (10%)	రిజర్వు ధర (రూ.) INRలో	తనిఖీచేయు తేది	వేలం తేది & సమయం	స్వాధీనతా రకం
1.	SHLHHYDE0000372 / శ్రీరామ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (SHFL)	హైమావతి వల్లభనేని & శ్రీ.అనిల్ కుమార్ వల్లభనేని	ఆర్సిల్ రిటైల్ లోన్ పోర్ట్‌ఫోలియో 045-బి-ట్రస్ట్ (ఆర్సిల్)	స్థలం: ఎస్.ఏ. నిర్మాణం/ ఫ్లాట్: 875 చ.అ.లు (ఫ్రీహోల్డ్)	Rs. 42,89,094.70/- as on 06-02-2024	Rs. 2,97,500/-	Rs. 29,75,000/-	16-Feb-24 మరియు 6-Mar-2024	14-Mar-24 between 12:30 PM . to 1:00 PM	భౌతిక స్వాధీనతా

సెక్యూర్డ్ ఆస్తి చిరునామా: కొమ్మైగ్ర, కూకట్‌పల్లి పాత గ్రామం, జీహెచ్ఎంసి సర్కిల్ పరిధి, రంగారెడ్డి జిల్లా, కూకట్‌పల్లి లిమిట్స్‌లోపు సర్వే నెం.567& 568లోని 30చ.గ.లు లేదా 38.463చ.మీ.ల విభజింపబడని భాగంతోసహా డోర్ నెం.5-5-20& 5-5-10/7ఏ పై నిర్మించిన శ్రీరామ్ నిలయంలో (ఉమ్మడి ఏరియాలతోకలిపి) 875చ.అ.ల విస్తీర్ణపు ఏరియా కలిగిన రెండవ అంతస్తులోని ఫ్లాట్ నెం.204 మరియు సరిహద్దులు: ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు డక్ట్, తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: కారిడార్.

వేలం ప్రక్రియకు సంబంధించిన ముఖ్యమైన సమాచారం

1	వేలం తేది	పై పేర్కొన్నట్లుగా	5	ధరావత్తు దాఖలుచేయుటకు చివరి తేది	వేలంకు 1 రోజు ముందు మ.3.00గం.లు
2	బిడ్స్ దాఖలుచేయు ప్రదేశం మరియు వేలం ప్రదేశం ముంబయి	ఫ్లాట్ నెం.207, 2వ అంతస్తు, భువన టవర్స్, ఎస్.డి.రోడ్, ప్యారడైజ్, సికింద్రాబాద్-03. ఫోన్: 040 66028015. బ్రాంచ్ ప్రాంతంలోని కోవిడ్ పరిస్థితి బట్టి ఆన్‌లైన్‌లో/వ్యక్తిగతంగా బిడ్‌లను సమర్పించవచ్చు. ఈ-మెయిల్ ఐడిలు: naidu.prabhakar@arcil.co.in ,b.upender@arcil.co.in, shailesh.gaikwad@arcil.co.in & mahesh.bangera@arcil.co.in	6	ధరావత్తుతోసహా అన్ని చెల్లింపులను ఆర్సిల్-రిటైల్ లోన్ పోర్ట్‌ఫోలియో- 045-బి-ట్రస్ట్ ("ఆర్సిల్") వద్ద చెల్లుబాటగు డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో చెల్లించాలి.	హైదరాబాద్
3	వేలం కొరకు వెబ్‌సైట్	www.arcil.co.in	7	డిమాండ్ డ్రాఫ్ట్‌లను ఆర్సిల్-రిటైల్ లోన్ పోర్ట్‌ఫోలియో-045-బి-ట్రస్ట్ ("ఆర్సిల్") పేరున తీయాలి.	ట్రస్ట్ కాలమ్ లో చూపిన పేరున
4	సంప్రదించాల్సిన వ్యక్తులు ఫోన్‌నెంబర్లతో	శ్రీ ప్రభాకర్ నాయుడు-9642490456, శ్రీ.బి.ఉపేందర్-9642495111, శ్రీ శైలేష్ గైక్వాడ్-9867929121 & శ్రీ.మహేష్ బంగేరా-9004173256	8	తనిఖీచేయు తేది	10:00 AM - 05:00 PM

* బిడ్డరుదారు అతని స్వంత ఎంపిక మేరకు పైన పేర్కొన్న వెబ్‌సైట్ చిరునామాలో ఆఫర్/టెండరు పత్రంతోపాటు అందుబాటులోగల నిర్దిష్ట ఫార్మాట్‌లో దరఖాస్తుచేయుట ద్వారా వేలంలో ఆన్‌లైన్‌లో పాల్గొను సదుపాయంను పొందవచ్చును. ఆన్‌లైన్ బిడ్డింగ్ పై పేర్కొన్న ఆర్గనైజేషన్ వెబ్‌సైట్ వద్ద నిర్వహించబడును మరియు అది టెండరుపత్రంలోని నియమనిబంధనలకు లోబడి ఉంటుంది. టెండరు పత్రం మరియు వేలం యొక్క వివరణాత్మక నియమ& నిబంధనలను మా వెబ్‌సైట్: www.arcil.co.in నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చును లేదా వాటిని పైన చూపినట్లు ఆర్సిల్ యొక్క సంబంధిత బ్రాంచి ఆఫీసు నుండి కూడా సేకరించవచ్చును. అమ్మకం అనునది బిడ్ పత్రంలో చూపినట్లు నియమ& నిబంధనల ఆధారంగా ఉంటుందని దయచేసి గమనించగలరు. నిర్దిష్ట బిడ్/టెండరు పత్రం మరియు ఈ ప్రకటనలో ఇన్‌కార్పొరేట్‌చేసిన నియమ& నిబంధనల ఆధారంగా ఖచ్చితంగా ఉంటుంది. అధీకృత అధికారి ఏ విధమైన కారణం చూపకుండానే ఏదేని/అన్ని బిడ్స్‌ను తిరస్కరించు అధికారాలను కలిగియుందురు. ఈ ప్రకటనను సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8 మరియు 9 క్రింద నోటీసుగా కూడా భావించగలరు.

ప్రదేశం: తెలంగాణ & ఆంధ్రప్రదేశ్
తేది: 12-02-2024

సం/- అధీకృత అధికారి,
అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్

Arcil
అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్. CIN: U65999MH2002PLC134884 www.arcil.co.in

రిజిస్టర్డు ఆఫీసు: ది రూబీ, 10వ అంతస్తు, 29 సేనాపతి బాపట్ మార్గ్, దాదర్ (వెస్ట్), ముంబయి-400 028, ఫోన్: +91 2266581300 www.arcil.co.in

బ్రాంచి చిరునామా: ఫ్లాట్ నెం.207, 2వ అంతస్తు, భువన టవర్స్, ఎస్.డి.రోడ్, సికింద్రాబాద్-500003. ఫోన్: 040-66028015

డాక్టర్ల సస్పెన్షన్లు ఎత్తేయాలి : టీటీజీడీఏ డిమాండ్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

కామారెడ్డి జీజీహెచ్‌లో రోగులను ఎలుకలు కరిచిన వ్యవహారంలో డీఎంఈ విభాగ డాక్టర్లపై సస్పెన్షన్లు ఎత్తేయాలని తెలంగాణ టీచింగ్ గవర్నమెంటు డాక్టర్స్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. డాక్టర్లను అన్యాయంగా సస్పెండ్ చేయడం సరైంది కాదని పేర్కొంది. ఈమేరకు ఆదివారం సంఘం అధ్యక్షులు డాక్టర్ అన్వర్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ తిరుపతిరావు, కోశాధికారి కిరణ్ ప్రకాశ్, ఉపాధ్యక్షులు కిరణ్ మాదాల, డాక్టర్ ప్రతిభా లక్ష్మి ఒక ప్రకటన విడుదల చేశారు. డాక్టర్లు రోగికి వైద్యం చేయడం వరకే బాధ్యత ఉంటుందని పేర్కొన్నారు. ఆస్పత్రి లో ఎలుకలు, కుక్కలు, పందులు, కీటకాలు ఉండకుండా చూడటం సానిటేషన్ సిబ్బంది, అధికారుల బాధ్యత అని గుర్తు చేశారు. డాక్టర్ల సస్పెన్షన్లకు నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. అన్ని ప్రభుత్వ కళాశాలల్లో సోమవారం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేయాలని వారు కోరారు.

ఎమ్మెస్పీ ఇవ్వకుంటే భారతరత్న గౌరవం అసంపూర్ణం

స్వామినాథన్ సిఫారసులు అమలు చేయాలి

కేంద్రానికి రిటైర్డ్ బ్యూరోక్రాట్, సామాజిక కార్యకర్త ఇ.ఎ.ఎస్ శర్మ బహిరంగ లేఖ



న్యూఢిల్లీ : ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త ఎం.ఎస్ స్వామినాథన్‌కు కేంద్రం ఇటీవల భారతరత్న ప్రకటించిన నేపథ్యంలో సామాజిక కార్యకర్త, మాజీ బ్యూరోక్రాట్ ఇ.ఎ.ఎస్ శర్మ స్పందించారు. డాక్టర్ స్వామినాథన్ ప్రతిపాదించిన కనీస మద్దతు ధర(ఎంఎస్‌పీ) ఫార్ములాను అమలు చేయకపోతే ఆయనకు ప్రకటించిన భారతరత్న గౌరవం అసంపూర్ణమవుతుందని ఆయన పేర్కొన్నారు. స్వామినాథన్ కమిటీ ప్రతిపాదించిన ఎంఎస్‌పీని అమలు చేయాలని కేంద్రాన్ని కోరారు. ఈ మేరకు ఆయన కేంద్రానికి ఒక బహిరంగ లేఖను రాశారు. స్వామినాథన్ కమిటీ ఫార్ములాను అమలు చేయాలనే డిమాండ్‌ను దేశవ్యాప్తంగా ఉన్న రైతులు నిరంతరం వినిపిస్తున్న విషయం విదితమే. ముఖ్యంగా, కేంద్రం తీసుకొచ్చిన మూడు వివాదాస్పద సాగు చట్టాలకు వ్యతిరేకంగా నిరసనలు తెలిపినపుడు అన్నదాతలు స్వామినాథన్ కమిటీ ప్రతిపాదనను అమలు చేయాలని తమ వాదనను గట్టిగా వినిపించారు. ఆ సమయంలో మూడు సాగు చట్టాలను వెనక్కి తీసుకున్న మోడీ సర్కారు.. స్వామినాథన్ కమిటీ ప్రతిపాదనను అమలు చేస్తామని రైతులకు హామీ ఇచ్చింది. వీటితో పాటు మరికొన్ని వాగ్దానాలనూ చేసింది. అయితే, స్వామినాథన్ కమిటీ సిఫారసులతో పాటు ఇతర వాగ్దానాలనూ కేంద్రం అమలు చేయకపోవటం గమనార్హం. ఫలితంగా, రేపు(13న) రైతులు ఢిల్లీ మార్చ్‌కు సిద్ధమవుతున్నారు.

ప్రస్తుతం స్వామినాథన్‌కు భారతరత్నను ప్రకటించటంతో ఆయన చేసిన సిఫారసుల అమలు మళ్లీ చర్చకు దారి తీస్తున్నది. "డాక్టర్ స్వామినాథన్ కమిటీ విధానంలో హేతుబద్ధత స్పష్టంగా ఉన్నది. ఈ విధానంపై ఆధారపడిన ఎంఎస్‌పీ.. వ్యవసాయం నుంచి వ్యవసాయేతర కార్యకలాపాలకు వలసలు లేకుండా, వ్యవసాయ భూమిని వ్యవసాయేతర పనులకు మళ్లించకుండా నిర్ధారిస్తుంది" అని యూనియన్ క్యాబినెట్ సెక్రెటరీ రాజీవ్ గౌబాకు రాసిన లేఖలో ఇ.ఎ.ఎస్ శర్మ పేర్కొన్నారు. దేశంలోని తీవ్రమైన నిరుద్యోగ సమస్య రైతు సమాజం ఎదుర్కొంటున్న సమస్యల గురించి మాట్లాడుతుందని ఆయన వివరించారు. వివిధ పంటలు, ప్రత్యేకించి ఆహార పంటల ఎంఎస్‌పీని నిర్ణయించటానికి స్వామినాథన్ సిఫారసు చేసిన ప్రాతిపాదికను పూర్తిగా అనుసరించటమే వ్యవసాయానికి డాక్టర్ స్వామినాథన్ చేసిన కృషిని గుర్తించటానికి ప్రభుత్వానికి అత్యంత సరైన మార్గమని ఇ.ఎ.ఎస్ శర్మ తన బహిరంగ లేఖలో వివరించారు.

ఖజానాకు కాసులు గలగల

- ఆర్థిక సంవత్సరంలో భారీగా పెరిగిన పత్యక్ష పన్ను వసూళ్లు..!

న్యూఢిల్లీ : 2024 ఆర్థిక సంవత్సరంలో ప్రత్యక్ష పన్ను వసూళ్లు 20శాతం పెరిగాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.15.60 లక్షల కోట్లుగా ఉండగా.. మొత్తం ఆర్థిక సంవత్సరానికి ప్రభుత్వం సవరించిన అంచనాల్లో 80శాతం. ప్రత్యక్ష పన్ను వసూళ్లలో బలమైన వద్ధి కనిపిస్తుందని సీబీడీటీ ఓ ప్రకటనలో పేర్కొంది. ఈ నెల ఫిబ్రవరి 10 వరకు ప్రత్యక్ష పన్నుల వసూళ్లు రూ.18.38 లక్షల కోట్లు. గతేడాది కంటే 17.30శాతం ఎక్కువ. ప్రత్యక్ష పన్ను వసూళ్ల నుంచి నికర రీఫండ్ పోగా.. రూ.15.60 లక్షల కోట్లు. గత ఏడాది నికర వసూళ్లతో పోలిస్తే 20.25 శాతం ఎక్కువ.అదే సమయంలో 2023-24 ఆర్థిక సంవత్సరానికి వసూళ్లు ప్రభుత్వ ప్రత్యక్ష పన్ను వసూళ్ల సవరించిన అంచనాలో 80.23 శాతం. ఏప్రిల్ ఒకటి, 2023 నుంచి 2024 ఫిబ్రవరి 10 వరకు రూ.2.77లక్షల కోట్లు రీఫండ్ అయ్యాయి. కార్పొరేట్ ఆదాయపు, వ్యక్తిగత ఆదాయపు పన్ను సైతం పెరిగినట్టు సీబీడీటీ పేర్కొంది. కార్పొరేట్ ఆదాయపు పన్ను 9.16 శాతం పెరుగుదల నమోదైంది. వ్యక్తిగత ఆదాయపు పన్ను 25.67 శాతం పెరిగినట్టు సీబీడీటీ తెలిపింది. రీఫండ్‌ల కోసం సర్దుబాటు చేసిన తర్వాత.. పెరుగుదల 13.57 శాతం, 26.91 శాతంగా నమోదైనట్టు వివరించింది.

సమీర్ వాంఖడేపై ఈడీ కేసు

ముంబయి: సినీనటుడు షారుక్‌ఖాన్ కుమారుడు ఆర్యన్‌ఖాన్‌ను డ్రగ్స్ కేసులో నిందితుడిగా చేర్చకుండా ఉండేందుకు రూ.25 కోట్లు లంచం అడిగారన్న ఆరోపణలపై ఎన్‌సీబీ ముంబయి మాజీ జోనల్ డైరెక్టరు సమీర్ వాంఖడేపై ఈడీ మనీలాండరింగ్ కేసు నమోదు చేసింది. సమీర్‌పై ఇప్పటికే సీబీఐ కేసు నమోదయిన విషయం తెలిసిందే. 2021లో డ్రగ్స్‌కేసులో ఆర్యన్‌ఖాన్‌ను సమీర్ అరెస్టు చేశారు. ఈ కేసులో ఆర్యన్‌కు ఎన్‌సీబీ క్లీన్‌చిట్ ఇచ్చింది. ఆ తర్వాత సమీర్‌పై పలు ఆరోపణలు రావడంతో జోనల్ డైరెక్టరు పదవి నుంచి బదిలీ చేసి, విచారణ చేపట్టారు.

చిన్నారిపై లైంగిక దాడి కేసులో దోషికి క్షమాభిక్ష

- దేశాధ్యక్షురాలు రాజీనామా..!

హంగరీ : చిన్నారిపై లైంగిక దాడి కేసుకు సంబంధించి దోషికి హంగరీ ప్రభుత్వం క్షమాభిక్ష పెట్టడం ఉద్రిక్తతలకు దారితీసింది. కొంతకాలం క్రితం ఓ బాలల సంరక్షణాలయ ప్రధాన అధికారి అక్కడి చిన్నారిపై లైంగిక దాడికి పాల్పడ్డాడన్న ఆరోపణలు వెలువెత్తాయి. ఇటీవలే ఓ వెబ్ సైట్ ఈ విషయాన్ని బయటపెట్టడంతో దేశంలో ఒక్కసారిగా కలకలం రేగింది. వెంటనే ప్రధాని రాజీనామా చేయాలంటూ ... ప్రతిపక్షాలు పట్టుబట్టాయి. దేశవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తాయి. గత శుక్రవారం నిరసనకారులంతా కలిసి ప్రెసిడెంట్ నివాసం ముందు ధర్నాకు దిగారు.

బాలకృష్ణ కేసులో కొత్త మలుపు

ఐఏఎస్ అరవింద్‌కుమార్‌ను విచారించటానికి ఏసీబీ సన్నాహాలు

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

రాష్ట్రంలో సంచలనం రేపిన హెచ్ఎండీఏ మాజీ డైరెక్టర్, రెరా ప్రత్యేక కార్యదర్శి శివబాలకృష్ణ కోట్లాది రూపాయల అక్రమాస్తుల కేసు మరో మలుపు తిరిగింది. ఈ కేసును దర్యాప్తు జరుపుతున్న రాష్ట్ర అవినీతి నిరోధక శాఖ(ఏసీబీ) అధికారులు తాజాగా సీనియర్ ఐఏఎస్ అధికారి అరవింద్‌కుమార్‌ను విచారించటానికి సన్నాహాలు చేస్తున్నట్టు విశ్వసనీయంగా తెలిసింది. శివబాలకృష్ణ అక్రమాస్తుల కేసు దర్యాప్తును ప్రారంభించినప్పటి నుంచి ఇప్పటి వరకు తేలిన అంశాలకు సంబంధించి ఒక ప్రాథమిక నివేదికను ప్రభుత్వానికి ఏసీబీ సమర్పించింది. ఈ నివేదికలో ఐఏఎస్ అరవింద్‌కుమార్ పాత్ర గురించి కూడా కొన్ని వివరాలు పేర్కొన్నట్టు తెలుస్తున్నది. ముఖ్యంగా, శివబాలకృష్ణతో అరవింద్ కుమార్‌కు ఉన్న సంబంధాలు, అక్రమార్జనలో శివబాలకృష్ణ అరవింద్‌కుమార్ నుంచి పొందిన సహాయంపై కొన్ని కీలకాంశాలను ఏసీబీ తన ప్రాథమిక నివేదికలో తెలియజేసినట్టు సమాచారం. ముఖ్యంగా, శివబాలకృష్ణ కోరిన మేరకు పలు రియల్‌స్టేట్ వ్యాపారులకు అనుకూలంగా అరవింద్‌కుమార్ నిర్ణయాలు తీసుకోవటం ద్వారా బాలకృష్ణ భారీ మొత్తంలో అక్రమంగా ఆర్జించినట్టు ఏసీబీ దృష్టికి వచ్చినట్టు తెలిసింది. తద్వారా అరవింద్‌కుమార్‌కు కూడా బాలకృష్ణ పెద్ద మొత్తంలోనే ముట్ట చెప్పినట్టుగా కూడా ఏసీబీ అనుమానిస్తున్నది. ఈ నేపథ్యంలో అరవింద్‌కుమార్‌ను విచారించటానికి అనుమతినివ్వాల్సిందిగా ప్రభుత్వాన్ని ఈ నివేదికలో కోరినట్టుగా తెలుస్తున్నది. మరోవైపు, శివబాలకృష్ణ సోదరుడు నవీన్, బావమరిది.

SSKL

SAI SILKS (KALAMANDIR) LIMITED

SAI SILKS (KALAMANDIR) LIMITED

CIN: U52190TG2008PLC059968

Regd. Office: 6-3-790/8, Flat No:1, Bathina Apartments, Ameerpet, Hyderabad, Telangana-500016.

Extract of Unaudited Financial Results for the Quarter and Nine Months ended 31st December, 2023

(Rs. In Million)

Particulars	Quarter ended 31.12.2023 Un-Audited	Quarter ended 30.09.2023 Un-Audited	Quarter ended 31.12.2022 Un-Audited	Nine Months 31.12.2023 Un-Audited	Nine Months 31.12.2022 Un-Audited	Year ended 31.03.2023 Audited
Total income from operations (net)	3,925.12	3,290.23	3,803.60	10,291.54	10,320.25	13,589.20
Net Profit / (Loss) for the period (before Tax, Exceptional and/or Extraordinary items)	419.81	316.11	428.19	960.67	1,043.74	1,335.69
Net Profit / (Loss) for the period before Tax (after Exceptional and/or Extraordinary items)	419.81	316.11	428.19	960.67	1,043.74	1,335.69
Net Profit / (Loss) for the period after Tax (after Exceptional and/or Extraordinary items)	319.85	233.61	313.33	721.34	773.48	975.89
Total comprehensive income for the period [comprising profit / (loss) for the period (after tax) and other comprehensive income (after tax)]	319.80	233.62	318.51	722.70	764.71	966.73
Equity Share Capital	294.70	294.70	240.65	294.70	294.70	240.65
Reserves (Excluding Revaluation Reserves)	-	-	-	-	-	3,732.70
Earnings Per Share (of Rs. 2/- each) for continuing and discontinued opearations Basic:	2.23	1.92	2.60	5.55	6.43	8.11
Diluted:	2.23	1.92	2.60	5.55	6.43	8.11

Notes:

1. The financial results have been reviewed by the audit committee of the board and approved by the board of directors at their meeting held on 10th February, 2024.
2. The above is an extract of the detailed format of Quarterly and Nine Months ended Financial Results field with the Stock Exchange under Regulations 33 of the SEBI (Listing and Other Disclosure Requirements) Regulations, 2015. The full format of the Quarterly Financial Results are available on company's website at www.sskl.co.in and the stock exchanges website www.bseindia.com and www.nseindia.com.

Place: Hyderabad
Date: 10.02.2024

For Sai Silks (Kalamandir) Limited
sd/-
Nagakanaka Durga Prasad Chalavadi
Managing Director
DIN: 01929166

AUROBINDO PHARMA LIMITED

(CIN - L24239TG1986PLC015190)

Regd. Office: Plot No.2, Maithrivihar, Ameerpet, Hyderabad - 500 038, Telangana, India.
Tel: +91 040 23736370 **Fax:** +91 40 23747340 **Email:** info@aurobindo.com

31.12.2023తో ముగిసిన త్రైమాసికం మరియు తొమ్మిది నెలలకు కన్సాలిడేటెడ్ ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల నివేదిక

(పూర్తి మొత్తాలు రూ.మిలియన్లలో, పేర్కొనపోతే)

క్ర. సం	వివరాలు	ముగిసిన త్రైమాసికం 31.12.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన 9 నెలలకు 31.12.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 31.12.2022 ఆడిట్‌చేయనివి
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం (నికర)	73,517.8	2,14,217.2	64,071.3
2	కాలవ్యవధి కొరకు నికర లాభం (పన్ను మరియు మినహాయింపుగల ఐటెంలకు ముందు)	12,624.2	32,198.4	6,801.1
3	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం (మినహాయింపుగల ఐటంల తరువాత)	12,624.2	31,500.9	6,801.1
4	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం (మినహాయింపుగల ఐటంల తరువాత)	9,399.7	22,616.2	4,910.1
5	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు (కంప్రైసింగ్ లాభం/ (నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	11,286.7	24,713.5	9,675.9
6	చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ రూ.1/- చొప్పున)	585.9	585.9	585.9
7	ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల్లో చూపినట్లుగా ఇతర ఈక్విటీ (రివాల్యుయేషన్ రిజర్వు మినహాయించి)			
8	గత సంవత్సరం యొక్క ఆడిట్‌చేసిన బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లుగా ఇతర ఈక్విటీ (రివాల్యుయేషన్ రిజర్వు మినహాయించి)	మార్చి 31, 2023 వరకు		
9	వాటా ఒక్కింటికి రాబడి రూ.1/-చొప్పున	(వార్షికం కానిది)	(వార్షికం కానిది)	(వార్షికం కానిది)
	(ఎ) బేసిక్: (రూ.లో)	16.04	38.60	8.38
	(బి) డైల్యూటెడ్ (రూ.లో)	16.04	38.60	8.38

31.12.2023తో ముగిసిన త్రైమాసికం మరియు తొమ్మిది నెలలకు స్టాండ్‌అలోన్ ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల నివేదిక

(పూర్తి మొత్తాలు రూ.మిలియన్లలో, పేర్కొనపోతే)

క్ర. సం	వివరాలు	ముగిసిన త్రైమాసికం 31.12.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన 9 నెలలకు 31.12.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 31.12.2022 ఆడిట్‌చేయనివి
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం (నికర)	26,920.3	77,516.1	23,609.1
2	కాలవ్యవధి కొరకు కొనసాగుతున్న ఆపరేషన్ల నుండి పన్నుకు ముందు లాభం	6,872.2	16,230.4	4,371.1
3	కాలవ్యవధి కొరకు కొనసాగుతున్న ఆపరేషన్ల నుండి పన్ను తరువాత లాభం	6,237.8	13,214.3	3,229.4
4	కాలవ్యవధి కొరకు నిలిచిపోయిన ఆపరేషన్ల నుండి పన్నుకు ముందు లాభం	-	724.9	(326.1)
5	కాలవ్యవధి కొరకు నిలిచిపోయిన ఆపరేషన్ల నుండి పన్ను తరువాత లాభం	-	540.4	(241.2)
6	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు (కంప్రైసింగ్ లాభం/ (నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	6,234.9	13,741.4	3,005.0
7	చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ రూ.1/- చొప్పున)	585.9	585.9	585.9
8	ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల్లో చూపినట్లుగా ఇతర ఈక్విటీ (రివాల్యుయేషన్ రిజర్వు మినహాయించి)			
9	గత సంవత్సరం యొక్క ఆడిట్‌చేసిన బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లుగా ఇతర ఈక్విటీ (రివాల్యుయేషన్ రిజర్వు మినహాయించి)	మార్చి 31, 2023 వరకు		
10	వాటా ఒక్కింటికి రాబడి రూ.1/-చొప్పున	(వార్షికం కానిది)	(వార్షికం కానిది)	(వార్షికం కానిది)
	కొనసాగుతున్న ఆపరేషన్లు			
	(ఎ) బేసిక్: (రూ.లో)	10.65	22.55	5.51
	(బి) డైల్యూటెడ్ (రూ.లో)	10.65	22.55	5.51
	నిలిచిపోయిన ఆపరేషన్లు			
	(ఎ) బేసిక్: (రూ.లో)	-	0.92	(0.41)
	(బి) డైల్యూటెడ్ (రూ.లో)	-	0.92	(0.41)
	మొత్తం ఆపరేషన్లు			
	(ఎ) బేసిక్: (రూ.లో)	10.65	23.47	5.10
	(బి) డైల్యూటెడ్ (రూ.లో)	10.65	23.47	5.10

గమనిక: సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజీలతో దాఖలుచేసిన త్రైమాసికం మరియు తొమ్మిది నెలల ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక ఫార్మాట్ యొక్క సారాంశం పై విధంగా ఉన్నది. ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్స్ఛేంజి(లు) వెబ్‌సైట్లు అనగా www.bseindia.com, www.nseindia.com మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్ అనగా www. aurobindo.com నందు అందుబాటులో ఉంటాయి.

బోర్డు ఉత్తర్వుల మేరకు
Aurobindo Pharma Limited
సం/-
కె.నిత్యానంద రెడ్డి
వైస్ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్

ప్రదేశం: హైదరాబాద్
తేది: 10 ఫిబ్రవరి, 2024

www.aurobindo.com

బుల్‌డోజర్లే ఆయుధాలు

ముస్లిం ఆవాసాలు, ఆస్తులు లక్ష్యంగా విధ్వంసం
ప్రార్థనా స్థలాలనూ వదలని పాలకులు
బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ప్రహసనంగా మారిన కూల్చివేతలు

దేశంలో...ముఖ్యంగా బీజేపీ పాలిత అసోం, గుజరాత్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో ముస్లింలు, వారి ఆస్తులపై యధేచ్ఛగా దాడులు జరుగుతున్నాయి. రాజధాని ఢిల్లీ ఆప్ పాలనలో ఉన్నప్పటికీ అక్కడ పెత్తనం అంతా బీజేపీదే. ఆ రాష్ట్రంలో సైతం మైనారిటీలను లక్ష్యంగా చేసుకొని దాడులు సాగిస్తున్నారు. ఈ రాష్ట్రాల్లో జేసీబీలు, బుల్డోజర్లు ప్రయోగించి చట్టవిరుద్ధంగా, కక్షపూరితంగా ముస్లింల ఆస్తులను ధ్వంసం చేస్తున్నారని అమ్నెస్టీ ఇంటర్నేషనల్ జరిపిన విచారణలో తేలింది. ఈ రాష్ట్రాల్లో 128 నిర్మాణాల కూల్చివేతలు జరగ్గా వాటిలో 63 ఘటనలపై అమ్నెస్టీ విచారణ జరిపింది. వీటిలో కనీసం 33 సందర్భాలలో ముస్లింల ఆస్తుల్ని కక్షపూరితంగా నేలమట్టం చేశారు.



కూల్చివేతల సమయంలో దేశీయ, అంతర్జాతీయ చట్టాలను ఎక్కడా అనుసరించలేదని అమ్నెస్టీ తన విచారణలో తేల్చింది. కనీసం ముందస్తు సంప్రదింపులు జరపలేదని, బాధితులకు నోటీసులు ఇవ్వలేదని, వారికి ప్రత్యా మ్నాయ పునరావాస సౌకర్యం కల్పించలేదని, చివరికి రాత్రి సమయాలలో కూడా కూల్చివేతలు కొనసాగించారని వివరించింది. తాజాగా గత నెలలో ముంబయిలోని మహ్మద్ అలీ రోడ్డులో మత ఘర్షణలు జరిగిన తర్వాత 40 నిర్మాణాలను కూల్చివేశారు. అయోధ్యలో జనవరి 22న బాలరాముడి ప్రాణప్రతిష్ట కార్యక్రమం జరిగిన అనంతరం ఈ ఘర్షణలు చెలరేగాయి.

న్యూఢిల్లీ : మైనారిటీ ఆస్తుల విధ్వంసానికి సంబంధించి అమ్నెస్టీ ఇంటర్నేషనల్ రెండు నివేదికలు రూపొందించింది. ముస్లింల నివాసాలు, వ్యాపార సంస్థలు, ప్రార్థనా స్థలాలను జేసీబీలు, బుల్‌డోజర్లు, ఇతర యంత్రాలతో చట్టవిరుద్ధంగా ధ్వంసం చేశారని ఆ నివేదికలు తేల్చాయి. ఈ విధ్వంసకాండను వెంటనే నిలిపివేయాలని అమ్నెస్టీ డిమాండ్ చేసింది. ఆస్తులు కోల్పోయి రోడ్డున పడ్డ వందలాది మందిని, న్యాయ నిపుణులను, పాత్రికేయులను, మత పెద్దలను అమ్నెస్టీ ఇంటర్వ్యూ చేసింది. సంఘటనా స్థలాలను సందర్శించి, బహిరంగ విచారణ జరిపింది. విధ్వంసానికి సంబంధించి అందుబాటులో ఉన్న 78 వీడియోలు, ఫొటోలు వాస్తవమా కాదా అనే విషయాన్ని పరిశీలించింది. వీటిలో 69 వీడియోలు, ఫొటోలను సామాజిక మాధ్యమాల నుండి సేకరించగా మిగిలినవి బాధితులు అందజేశారు. ఉపగ్రహ చిత్రాలు, గూగుల్ ఎర్త్, మాపిల్లరీ వంటి వేదికల ద్వారా కూడా అమ్నెస్టీ సమాచారాన్ని సేకరించింది.

దేశీయ, అంతర్జాతీయ చట్టాలు బేఖాతరు
నిగ్గు తేల్చిన అమ్నెస్టీ

చట్టాలను తుంగలో తొక్కి...

కూల్చివేతల సమయంలో దేశీయ, అంతర్జాతీయ చట్టాలను ఎక్కడా అనుసరించలేదని అమ్నెస్టీ తన విచారణలో తేల్చింది. కనీసం ముందస్తు సంప్రదింపులు జరపలేదని, బాధితులకు నోటీసులు ఇవ్వలేదని, వారికి ప్రత్యామ్నాయ పునరావాస సౌకర్యం కల్పించలేదని, చివరికి రాత్రి సమయాలలో కూడా కూల్చివేతలు కొనసాగించారని వివరించింది. తాజాగా గత నెలలో ముంబయిలోని మహ్మద్ అలీ రోడ్డులో మత ఘర్షణలు జరిగిన తర్వాత 40 నిర్మాణాలను కూల్చివేశారు. అయోధ్యలో జనవరి 22న బాలరాముడి ప్రాణప్రతిష్ట కార్యక్రమం జరిగిన అనంతరం ఈ ఘర్షణలు చెలరేగాయి.

పోలీసులు సాక్షిగా..

ముస్లింలు ఎక్కువగా నివసించే ప్రాంతాలను, వారి ఆస్తులను కూల్చివేతలకు లక్ష్యాలుగా ఎంచుకున్నారు. గుజరాత్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో ముస్లింల ఆవాసాలకు సమీపంలో ఉన్న హిందువుల ఆస్తుల జోలికి మాత్రం వెళ్లలేదు. ఈ దారుణాలను అనేక మంది రాజకీయ నాయకులు, మీడియా సంస్థలు 'బుల్డోజర్ న్యాయం'గా అభివర్ణించాయి. ఇవి సుపరిపాలనకు మోడల్స్ అని వ్యాఖ్యానించాయి. కూల్చివేతల కారణంగా కనీసం 617 మంది గూడును, జీవనోపాధిని కోల్పోయారు. పురుషులు, మహిళలు, చిన్నారులు, వృద్ధులను బలవంతంగా నివాసాల నుండి ఖాళీ చేయించారు. వారిని భయపెట్టి వేధించారు. పోలీసులు చట్టవిరుద్ధంగా దాష్టీకం ప్రదర్శించి, జరిగిన విధ్వంసానికి సాక్షిగా నిలిచారు. బాధితులు కనీసం తమ వస్తువులను తీసుకోవడానికి కూడా అనుమతించకుండా పోలీసులు 39 ప్రాంతాల్లో బలప్రయోగం చేశారు. పోలీసులు తమపై దాడి చేసి, అవమానించారని 14 మంది బాధితులు అమ్నెస్టీకి తెలిపారు. 'పోలీసులు అమర్యాదకరంగా ప్రవర్తించారు. తలుపులు పగలగొట్టి ప్రజల్ని ఇళ్ల నుండి బయటికి లాగారు. లాఠీలతో చితకబాదారు' అని మధ్యప్రదేశ్‌కు చెందిన ఓ బాధితురాలు వాపోయారు. ఆ రాష్ట్రంలోని సెంధ్వా ప్రాంతంలో 60 సంవత్సరాల వృద్ధురాలి ఇంటిని కూడా కనికరం లేకుండా కూల్చేశారు.



అధికార పరిధిని అతిక్రమించి...

కూల్చివేతల్లో బ్రిటన్ కంపెనీకి చెందిన జేసీబీలను విచ్చలవిడిగా ఉపయోగించారని అమ్నెస్టీ ఆరోపించింది. కూల్చివేతల్లో చట్టబద్ధత ఉన్నదా లేదా అనే విషయాన్ని నిర్ధారించుకోవడంలో భారతీయ మీడియా విఫలమైందని తెలిపింది. మీడియా సైతం ముస్లింల పట్ల వివక్ష చూపిందని వేలెత్తి చూపింది. అధికార పరిధిని అతిక్రమించి కూల్చివేతలకు పాల్పడ్డారని, వీటిని అంతర్జాతీయ చట్టాలు నిషేధించాయని వివరించింది. ఉల్లంఘనలకు పాల్పడిన వారిని బాధ్యులను చేయాలని, బాధితులకు తగిన నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేసింది.

అమ్నెస్టీ ఏం చెప్పింది?

అక్రమ కట్టడాలు, ఆక్రమణల పేరు చెప్పి బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అనేక కూల్చివేతలు జరిగాయని అమ్నెస్టీ తేల్చింది. ప్రభుత్వంలోని అత్యున్నత స్థాయి వ్యక్తుల ప్రోద్బలంతో ఈ విధ్వంసం సాగిందని తెలిపింది. ముస్లింలపై బుల్డోజర్లు ప్రయోగించాలని అనేక రాష్ట్రాల్లో అధికారులు ప్రత్యక్షంగానో పరోక్షంగానో సూచనలు చేశారు. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి ఆదిత్యనాథ్‌పై 'బుల్డోజర్ బాబా' అనే ముద్ర కూడా ఉంది. 2022 ఏప్రిల్-జూన్ మధ్య కాలంలో బీజేపీ పాలనలోని అసోం, గుజరాత్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లోనూ, ఆమ్‌ఆద్మీ పాలనలోని ఢిల్లీలోనూ మత ఘర్షణలు, నిరసనలు జరిగిన తర్వాత కక్షసాధింపు చర్యలుగా కూల్చివేతలు చోటుచేసుకున్నాయని అమ్నెస్టీ వివరించింది. బుల్‌డోజర్లతో విధ్వంసం జరపడం ఆటవికమని, భయానకమని అమ్నెస్టీ ఇంటర్నేషనల్ సెక్రటరీ జనరల్ అగ్నేస్ కల్లామార్డ్ వ్యాఖ్యానించారు. ఈ చర్యలు న్యాయసమ్మతం కావని, చట్టవిరుద్ధమైనవని, వివక్షతో కూడినవని తెలిపారు. కూల్చివేతల కారణంగా కుటుంబాలు చిన్నాభిన్నం అయ్యాయని చెప్పారు.

కేరళకు భారీగా తగ్గిన కేంద్ర నిధులు

- పథకాల అమలుకు నిధుల కొరత
- రాష్ట్ర ఆర్థిక మంత్రి కె.ఎన్ బాలగోపాల్

తిరువనంతపురం : కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ విషయంలో కేంద్రం, బీజేపీయేతర రాష్ట్రాల మధ్య వివాదం కొనసాగుతున్నది. ముఖ్యంగా, దక్షిణాది రాష్ట్రాలైతే మోడీ సర్కారు తీరును తీవ్రంగా తప్పుబడుతున్నాయి. పన్నుల పంపిణీ విధానంలో కేంద్రం అనుసరిస్తున్న తీరును ఆక్షేపిస్తున్నాయి. ఈ విషయంపై కేరళ ఆర్థిక మంత్రి కె.ఎన్ బాలగోపాల్ సైతం తన ఆందోళనను వెలిబుచ్చారు. కేంద్రం నుంచి దక్షిణాది రాష్ట్రాలకు అందుతున్న నిధుల శాతంలో తగ్గుదల కనిపిస్తోందని చెప్పారు. "ఇతర రాష్ట్రాలకు ఇచ్చిన మొత్తాన్ని, కేరళ వచ్చిన మొత్తాన్ని గమనించండి. ఈ పీరియడ్‌లో కేంద్రం సేకరించిన నిధులు 11 రెట్లు పెరిగాయి. కానీ, కేరళలకు పన్నులో పెరుగుదల మాత్రం 8.8 రెట్లుగానే ఉన్నది. అంటే, ఇందులో భారీ తగ్గుదల ఉన్నది. అందుకే కేరళ, పంజాబ్, కర్నాటక, పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రాలు ఈ విషయాన్ని లేవనెత్తుతు న్నాయి" అని ఆయన అన్నారు. తన సామాజిక పథకాల ఖర్చులను భరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిధుల కొరతను ఎదుర్కొంటున్నదని తెలిపారు. " మేము(కేరళ ప్రభుత్వం) రాష్ట్రంలో 62 లక్షల కుటుంబాలకు పెన్షన్లు ఇవ్వాలి. కేంద్రం నుంచి చెల్లింపులు లేకపోవటంతో పింఛన్ల విడుదలలో జాప్యం జరుగుతున్నది" అని కేరళ ఆర్థిక మంత్రి అన్నారు. కేరళపై కేంద్రం వివక్ష చూపు తున్నదని రాష్ట్ర ముఖ్యమంత్రి పినరయి విజయన్ నేతృ త్వంలో ఢిల్లీలో నిరసన కార్యక్రమం జరిగిన విషయం విదితమే.

రాష్ట్ర చిహ్నం మారిస్తే ఊరుకోం : మాజీ ఎంపీ బీ వినోద్‌కుమార్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రాష్ట్ర చిహ్నం నుంచి కాకతీయ తోరణం,చార్మినార్ గుర్తుల్ని తొలగిస్తే ఊరుకోబోమని మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ అన్నారు. దీనిపై ఆ జిల్లాలకు చెందిన మంత్రులు కొండా సురేఖ, సీతక్క స్పందించాలని డిమాండ్ చేశారు. ఆదివారంనాడిక్కడి తెలంగాణ భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ వ్యతిరేక శక్తుల డైరెక్షన్‌లో సీఎం రేవంత్‌రెడ్డి పని చేస్తు న్నారని ఆరోపించారు. కాకతీయుల కాలంలో కాకతీయులు నిరుపేద ప్రజల కోసం పని చేశారనీ, 800 ఏండ్ల చరిత్రను కనుమరుగు చేసే కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. ఈ రెండు చిహ్నాలూ రాచరిక వ్యవస్థకు అద్దం పట్టేలా ఉన్నాయనడం సరికాద న్నారు. వాహన రిజిస్ట్రేషన్లకు 'టీజీ'గా మారుస్తామని ప్రకటించారనీ, ఉద్యమ సమయంలో అవే అక్షరాలు రాసినా, తమిళనాడు, త్రిపుర వంటి రాష్ట్రాల్లో 'టీజీ' అని ఉండటంతో తెలంగాణ స్టేట్‌గా 'టీఎస్' అని మార్పు చేయాల్సి వచ్చిందని వివరించారు. ఈ మార్పులపై ప్రభుత్వం వెనక్కి తగ్గకుంటే ప్రజలను, యువకులను ఏకం చేసి ఉద్యమిస్తామని హెచ్చరించారు.

భావ ప్రకటనా స్వేచ్ఛను హరించడమే

పాత్రికేయుడు వాగ్లేపై దాడిని ఖండించిన ఎడిటర్స్ గిల్డ్

న్యూఢిల్లీ : మహారాష్ట్రలోని పూనేలో సీనియర్ పాత్రికేయుడు నిఖిల్ వాగ్లేపై జరిగిన దాడిని ఎడిటర్స్ గిల్డ్ ఆఫ్ ఇండియా (ఈజీఐ) తీవ్రంగా ఖండించింది. వాగ్లే, మరి కొందరు పోలీసు రక్షణతో కారులో ప్రయాణిస్తుండగా ఓ రాజకీయ పార్టీకి చెందిన మితవాదులు ఆ వాహనంపై దాడి చేసి ధ్వంసం చేశారు. 'నిర్భయ్ బానో' కార్యక్రమంలో పాల్గొనేందుకు వాగ్లే, మానవ హక్కుల న్యాయవాది అసీం సరోద్, హక్కుల కార్యకర్త విషంభర్ చౌదరి కారులో వెళుతుండగా ఈ ఘటన జరిగింది. రాష్ట్ర సేవాదళ్ అనే సంస్థ ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. బీజేపీ సీనియర్ నేత ఎల్‌కే అద్వానీకి ఇటీవల కేంద్ర ప్రభుత్వం భారతరత్న పురస్కారాన్ని ప్రకటించడంపై వాగ్లే విమర్శలు చేశారు. ఈ నేపథ్యంలోనే ఆయనపై దాడి జరిగిందని భావిస్తున్నారు. ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తూ ఎడిటర్స్ గిల్డ్ ఓ ప్రకటన విడుదల చేసింది. వాగ్లే తన అభిప్రాయాన్ని తెలియజేశారని, ఈ కారణంతో ఆయనపై దాడి చేయడం చట్టవిరుద్ధం, అక్రమమని తెలిపింది. దాడికి బాధ్యులైన వారిపై కేసు నమోదు చేయాలని, వాగ్లేకు రక్షణ కల్పించాలని, ఆయన భావ ప్రకటనా స్వేచ్ఛను కాపాడాలని అధికారులను, మహారాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. వాగ్లేపై వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేయడంపై కూడా ఎడిటర్స్ గిల్డ్ ఆందోళన వ్యక్తం చేసింది. పాత్రికేయులను భయపెట్టేందుకు, వేధించేందుకు క్రిమినల్ చట్టాలను దుర్వి నియోగం చేయడాన్ని ఖండించింది. పాత్రికేయులపై వచ్చే ఫిర్యాదులను ఎఫ్ఐఆర్‌లుగా నమోదు చేసేటప్పుడు సంయమనం పాటించాలని, లేకుంటే విచారణ ప్రక్రియే శిక్షగా మారుతుందని ఎడిటర్స్ గిల్డ్ తెలిపింది.

దేశంలో పెరుగుతున్న నిరంకుశత్వం

- 'ఒకే దేశం ఒకే ఎన్నిక' సమాఖ్య నిర్మాణానికి దెబ్బ
- ప్రజాస్వామ్యం సదస్సులో వక్తలు



నవతెలంగాణ - న్యూఢిల్లీ బ్యూరో

'ఒకే దేశం ఒకే ఎన్నిక' దేశ సమాఖ్య నిర్మాణాన్ని దెబ్బ తీస్తుందని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. రెండ్రోజులపాటు ఢిల్లీలోని ఇండియా హాబిటాట్ సెంటర్‌లో 'ప్రజాస్వామ్యం' అంశంపై జాతీయ సదస్సు జరిగింది. దీనికి పలువురు రాజకీయ నేతలు, మేధావులు, విద్యావేత్తలు, పౌర సమాజ సమూహాల సభ్యులు, మానవ హక్కుల పరిరక్షకులు, మాజీ సివిల్ సర్వెంట్లు, జర్నలిస్టులు పాల్గొన్నారు. సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, కాంగ్రెస్ నేత సల్మాన్ ఖుర్షిద్, కిసాన్ సభ ఉపాధ్యక్షులు హన్నన్ మొల్లా, నేషనల్ కాన్ఫరెన్స్ నేత ఒమర్ అబ్దుల్లా, ఎండి యూసుఫ్, ప్రొఫెసర్ రోమిలా థాపర్, ప్రొఫెసర్ ప్రభాత్ పట్నాయక్, ప్రొఫెసర్ జయతి ఘోష్, రాధా కుమార్, ప్రొఫెసర్ ఎమెరిటా, ప్రొఫెసర్ జోయా హసన్, ప్రొఫెసర్ హసన్, ప్రొఫెసర్ బల్వీర్ అరోరా, ప్రొఫెసర్ విధు వర్మ, ఢిల్లీ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ మాజీ డైరెక్టర్ పులిన్ నాయక్, మాజీ ఐఎఎస్ అమితాభా పాండే తదితరులు మాట్లాడారు. దేశంలో నిరంకుశత్వం పెరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. కొత్త భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్షా సంహిత, భారతీయ సాక్ష్యం బిల్లులను సమీక్షించాలనీ, కేవలం అనుమానంతో అరెస్టు చేయడానికి, శాంతియుత నిరసనలకు ఉగ్రవాద నిర్వచనాన్ని విస్తరించడానికి అనుమతిస్తుందని పేర్కొన్నారు. యూఏపీఎ, జమ్మూ కాశ్మీర్ పీఎస్ఏ వంటి క్రూరమైన చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అంతర్గత ఘర్షణల్లో సాయుధ బలగాలను మోహరించడం మానుకోవాలని హితవు పలికారు.

వ్యవసాయానికి కనీస మద్దతు ధరకు చట్టపరమైన హామీ ఇచ్చి, స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు చేయాలని కోరారు. ఒకదేశం-ఒకే ఎన్నిక వంటి చర్యలు భారతదేశ సమాఖ్య నిర్మాణాన్ని దెబ్బతీస్తున్నాయనీ, రామ్‌నాథ్ కోవింద్ కమిటీని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రులతో సంప్రదించే గవర్నర్లను నియమించాలని చెప్పారు. ఈ సందర్భంగా పలు చట్టాలు, రాజకీయ, సామాజిక అంశాలపై వక్తలు విస్తృతంగా మాట్లాడారు. అనంతరం పలు తీర్మానాలను సదస్సు ఆమోదించింది.

సీఎం క్రిమినల్... దొంగ

రేవంత్‌పై మాజీ ఎమ్మెల్యే బాల్కసుమన్ విమర్శలు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

సీఎం రేవంత్‌రెడ్డి ఒక క్రిమినల్, ఓటుకు నోటు కేసులో దొరికిపోయిన ఒక దొంగ అంటూ బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్కసుమన్ ఆరోపించారు. ఆ కేసులో ఆయనకు శనివారం సుప్రీంకోర్టు నోటీసు కూడా ఇచ్చిందన్నారు. ఆయననే ఒక క్రిమినల్ అయినప్పుడు అతని నుంచి ఇంతకంటే గొప్పగా ఏం ఆశిస్తామన్నారు. ఆదివారం హైదరాబాద్‌లోని తెలంగాణభవన్‌లో పార్టీ నేతలతో కలిసి ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఇందిరమ్మ రాజ్యం ప్రజాపాలన అంటే నిర్బంధం, నయవంచన అన్నట్టుగా తయారైందన్నారు. ఈ రాజకీయ కక్ష సాధింపు చర్యలను ఇప్పటికైనా ఆపేయాలని కోరారు. తాను పరుష పదజాలంతో వ్యాఖ్యలు చేశానంటూ కాంగ్రెస్ ప్రభుత్వం కేసులు పెడుతోందన్నారు. మరి ఉద్యమ నాయకులు, మాజీ సీఎం కేసీఆర్‌పై రేవంత్ కూడా అవే వ్యాఖ్యలు చేశారని గుర్తు చేశారు.


అలాంటప్పుడు ఆయనపై కూడా కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు. కేసీఆర్, తమ పార్టీ నేతలపై పరుష పదజాలం వాడుతున్న కాంగ్రెస్ నేతలపై కూడా కేసులు నమోదు చేయాలని కోరారు. కానీ ఇప్పటిదాకా తాము ఎన్ని ఫిర్యాదులు చేసినా కేసు నమోదు చేయడం లేదని విమర్శించారు. తమ నేతలపై కాంగ్రెస్ నాయకులు అడ్డగోలుగా మాట్లాడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు.

పార్లమెంటరీ సంప్రదాయాలను ఉల్లంఘించారు

ఉప సభాపతి లేకుండానే సమావేశాలు నిర్వహించారు

- అతి తక్కువ సెషన్స్‌తో సరిపెట్టారు
- చర్చలు, సంప్రదింపులకు తావే లేకుండా చేశారు
- అజెండానే మార్చేశారు
- మోడీ ప్రభుత్వంపై పౌర సమాజ గ్రూపుల ఛార్జిషీట్

న్యూఢిల్లీ : కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం పార్లమెంటరీ సంప్రదాయాలు, విలువలను ఉల్లంఘించిందని పౌర సమాజ గ్రూపులు, హక్కుల కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు వారు మోడీ సర్కారుపై ఘాటైన పదజాలంతో ఛార్జిషీటు విడుదల చేశారు. డిప్యూటీ స్పీకర్ లేకుండానే లోక్‌సభ సమావేశాలను నిర్వహించడం, పార్లమెంటును అతి తక్కువ సార్లు సమావేశపరచడం, ఆర్డినెన్సులపై ఆధారపడడం, కీలకమైన బిల్లులపై అరకొరగా చర్చలు జరపడం వంటి ఉదంతాలను ఆ ఛార్జిషీటులో ప్రస్తావించారు. ఛార్జిషీటును ఆన్‌లైన్‌లో విడుదల చేసిన సందర్భంగా అహ్మదాబాద్‌కు చెందిన హక్కుల కార్యకర్త సెడ్రిక్ ప్రకాష్ మాట్లాడుతూ వివిధ అంశాలపై తమ ఆందోళనల్ని వెలుగులోకి తేవాల్సిన అవసరం ఏర్పడిందని చెప్పారు. ఈ ఛార్జిషీటును ప్రజల ముందు ఉంచుతున్నామని, భయం కారణంగానే వారు తమ అభిప్రాయాలను బయటకు చెప్పడం లేదని అన్నారు. ఛార్జిషీటులోని ముఖ్యాంశాలు ఇలా ఉన్నాయి....



డిప్యూటీ స్పీకర్ పదవిని భర్తీ చేయకుండానే...

రాజ్యాంగంలోని ఆర్టికల్ 93కు విరుద్ధంగా లోక్‌సభ డిప్యూటీ స్పీకర్ పదవిని భర్తీ చేయకపోవడం అసాధారణం. ఈ పదవిని ప్రతిపక్షాలకు కేటాయించాలన్న సంప్రదాయాన్ని కూడా విస్మరించారు. తద్వారా పార్లమెంటరీ పద్ధతులకు స్వస్తి చెప్పారు. సాధ్యమైనంత త్వరగా లోక్‌సభలో స్పీకర్, డిప్యూటీ స్పీకర్ పదవులను భర్తీ చేయాలని ఆర్టికల్ 93 నిర్దేశిస్తోంది. స్వాతంత్ర్యానంతరం ఉప సభాపతి లేకుండానే లోక్‌సభ పదవీకాలం ముగియడం ఇదే మొదటిసారి. సాధారణంగా స్పీకర్ అధికార పక్షానికి చెందిన వారై ఉంటారు. సంప్రదాయకంగా డిప్యూటీ స్పీకర్ పదవిని ప్రతిపక్షాలకు కేటాయిస్తారు. అయితే మోడీ ప్రభుత్వం ఆ సంప్రదాయానికి స్వస్తి చెప్పింది.

అజెండాను కాదని...

ఆర్డినెన్సులపై ఎక్కువగా ఆధారపడడం, తక్కువ సమయంలో చర్చ ముగించి బిల్లుల్ని ఆమోదించడం, పార్లమెంటరీ అజెండాలను తారుమారు చేయడం వంటి ఉదంతాలు కూడా చోటుచేసుకున్నాయి. బిల్లుల్ని క్షుణంగా పరిశీలించే అవకాశం సభ్యులకు ఇవ్వకుండానే వాటిని హడావిడిగా ఆమోదించారు. గత సమావేశాలలో మూడు బిల్లులు ప్రవేశపెడతానని ప్రభుత్వం తన అజెండాలో తెలిపింది. అయితే మరో మూడు కొత్త బిల్లుల్ని ప్రవేశపెట్టింది. అంతేకాదు....గత సమావేశాల్లో పెండింగులో ఉన్న రెండు బిల్లుల్ని కూడా ముందుకు తెచ్చింది.

తక్కువ సిట్టింగ్స్‌తో సరి...

మోడీ పాలనలో పార్లమెంట్ సమావేశాలు జరిగే రోజులు తగ్గిపోతున్నాయి. ఇటీవలి చరిత్రలోనే 17వ లోక్‌సభ అత్యంత తక్కువ సార్లు సమావేశమైంది. ఈ సమావేశాలు 2024 బడ్జెట్ సమావేశాలతో కలిపి సుమారు 278 రోజులు జరిగాయి. ఎన్డీఏ అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారి జరిగిన సమావేశాలు (1999-2004 మధ్య 13వ లోక్‌సభ) 423 రోజుల పాటు కొనసాగాయి. దానితో పోలిస్తే ఇప్పుడు 34% తక్కువ రోజులు పార్లమెంట్ సమావేశమైంది. గత సమావేశాలతో పోల్చినప్పటికీ ఈ తగ్గుదల స్పష్టంగా కన్పిస్తోంది. సమావేశాల్లో చర్చలు సరిగా జరగలేదన్న విషయాన్ని ఇది తేటతెల్లం చేస్తోంది.

ఇవేం సంప్రదింపులు?

2009-14 మధ్య 71% బిల్లుల్ని స్టాండింగ్ కమిటీ పరిశీలనకు నివేదిస్తే 2019 నుండి కేవలం 16% బిల్లుల్ని మాత్రమే ఈ కమిటీకి పంపారు. 2014-2021 మధ్య పార్లమెంటులో ప్రవేశపెట్టిన 301 బిల్లుల్లో కేవలం 74 బిల్లుల్ని...అంటే 24.5% బిల్లుల్ని మాత్రమే సంప్రదింపుల కోసం సభ్యులకు పంపిణీ చేశారు. వీటిలో కూడా కనీసం 40 బిల్లుల్ని నిర్ధారిత సమయమైన 30 రోజుల ముందుగా సభ్యులకు అందజేయలేదు. మూడు క్రిమినల్ బిల్లులపై స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ ప్రజల నుండి వ్యాఖ్యలను ఆహ్వానించలేదు. దీనిపై పలువురు ప్రతిపక్ష ఎంపీలు తమ అసమ్మతిని తెలియజేస్తూ నోట్ అందజేశారు.

2014 తర్వాత కేవలం ఐదు బిల్లులు మాత్రమే సంయుక్త పార్లమెంటరీ కమిటీల ముందుకు వెళ్లాయి. 2016-2023 మధ్యకాలంలో 79% బడ్జెట్ ఎలాంటి చర్చ లేకుండానే ఆమోదం పొందింది. వివిధ మంత్రిత్వ శాఖలకు చెందిన బడ్జెట్లను పరిశీలించేందుకు స్టాండింగ్ కమిటీలకు గతంలో 40 రోజుల సమయం ఇచ్చే వారు. దానిని 2021లో 20 రోజులకు కుదించారు.

ప్రతిపక్ష సభ్యుల ప్రశ్నల తొలగింపు

పార్లమెంట్ శీతాకాల సమావేశాల నుండి ప్రతిపక్ష ఎంపీలను సస్పెండ్ చేయడంతో వారు లేవనెత్తిన సుమారు 290 ప్రశ్నలను తొలగించారు. వాస్తవానికి సస్పెన్షన్‌కు గురైన సభ్యుల ప్రశ్నలను తొలగించే నిబంధన ఏదీ అమలులో లేదు. కీలక బిల్లుల ఆమోదంలో చూపిన తొందరపాటు ప్రజాస్వామ్య ప్రక్రియను అపహాస్యం చేసింది. జవాబుదారీతనం లోపించింది. అసాధారణ రీతిలో సమావేశాల నుండి 146 మంది ఎంపీలను సస్పెండ్ చేయడం ఇదే తొలిసారి. ప్రతిపక్ష సభ్యుల సస్పెన్షన్ తర్వాత క్రిమినల్ బిల్లులు, టెలికం బిల్లు, ఎన్నికల కమిషనర్ల నియామక బిల్లు వంటి కీలక బిల్లుల్ని ఉభయసభల్లో ఆమోదించారు. ఏదేమైనా సభ నుండి సస్పెండ్ అయిన సభ్యుల ప్రశ్నలను తొలగించడం ఇదే మొదటిసారి కాదు. 2015, 2020, 2023లో కూడా ఇలాగే జరిగిందని పౌర సమాజ బృందాలు విడుదల చేసిన ఛార్జిషీటు ఎత్తిచూపింది.

కేసీఆర్ ముక్కు నేలకురాసి క్షమాపణ చెప్పాలి

(మొదటి పేజీ తరువాయి)

మోసం చేశారని విమర్శించారు. ఏపీ సీఎం జగన్మోహన్‌రెడ్డితో కుమ్మక్కై రాష్ట్రం నీళ్లను ఆంధ్రప్రదేశ్‌కు ధారాదత్తం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్ఎల్‌బీసీని కుర్చీ వేసుకొని పూర్తి చేస్తానన్న కేసీఆర్ మాట తప్పారని విమర్శించారు. పాలమూరు రంగారెడ్డి, ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టులను పట్టించుకోకుండా దక్షిణ తెలంగాణను ఎడారిగా మార్చారని ఆవేదన వ్యక్తం చేశారు.

బడ్జెట్ గురించి మాట్లాడే అర్హత ఎమ్మెల్యేలు కేటీఆర్, హరీశ్‌రావుకు లేదన్నారు. బీఆర్ఎస్ నిర్వాకంతో బడ్జెట్లో 13 శాతం మేర రూ.13 వేల కోట్లు అప్పులకే పోతున్నాయని చెప్పారు. తమ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజాయోగ్యమైందని, ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌లో అన్ని రంగాలకు సమప్రాధాన్యతన ఇచ్చామని చెప్పారు. సభలో నల్లగొండ ప్రజలకు క్షమాపణ చెప్పాకే కేసీఆర్ ప్రసంగించాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ మాట తప్పడంపై సభ రోజు వినూత్న నిరసన చేపడతామని, కేసీఆర్ కోసం కుర్చీ, పింక్ టవల్, ఎల్ఈడీ స్క్రీన్‌ను పోలీసుల అనుమతితో పెడతామన్నారు. కేఆర్ఎంబీ ఫైళ్లపై సంతకం పెట్టిందే కేసీఆర్, హరీశ్‌రావు అని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు ఎవరికీ లేదని అన్నారు. కాళేశ్వరం మేడిగడ్డపై చర్చా వేదికలో అందరూ పాల్గొనాలని కోరారు.

అమ్మ అబద్ధం చెప్పింది

నిజం
మా అమ్మ అబద్ధం చెప్పింది
మాట్లాడుకుంటే చాలు
సమస్యలన్నీ పరిష్కారమవుతాయని
అబద్ధం చెప్పింది
అమ్మ మీద అంత నమ్మకమేమిటో
చెప్పేకొద్దీ నమ్ముతూ పెరిగాను
గడప దాటితే...
గడప దాటితే తలకిందుల ప్రపంచం ఒకటి ఉందని
అక్కడ యుద్ధాలే ప్రతిధ్వనిస్తుంటాయని చెప్పలేదెందుకో
మాటకు మంత్ర శక్తి ఉందంటుంది
ఎంత పెద్ద అబద్ధమది
మాటే పని చేస్తే
పాలస్తీనా ఎందుకు రక్తసిక్తమైంది
గాజాలో శవాల దిబ్బలు ఎందుకు పేరుకున్నాయి
వాటిమధ్య మొలుచుకొచ్చిన పసిబిడ్డల ఆర్తనాదాలు మన
నరాల్లో మార్మోగుతున్నాయి
వీటిని వినిపించుకునే మంత్రం ఏమాటకుందో
మాట మృదువుగా ఉండాలంటుంది
ఇప్పుడు మాటేకాదు మనసూ సున్నితమైంది
అక్కడ పేలే ఒక్కొక్క బాంబూ
ఇక్కడ మన గుండెల్లో విస్ఫోటిస్తున్నాయి
మాటకే శక్తి ఉంటే



మాటకే శక్తి ఉంటే వీధులన్నీ రక్తపేరులై పారుతాయా
ప్రాణరక్షణకై హాహాకారాలు మిన్నంటుతాయా?
పెరుగుతున్న కొద్దీ నేనూ కొన్ని నమ్ముతూ వచ్చాను
చదువు పెరిగింది టెక్నాలజీ పెరిగింది
పరిణతీ పెరుగుతుందని నమ్మాను
దేశాలమధ్యా మనుషుల మధ్య
దుఃఖరేఖలు ఏవైనా సరే అస్తమిస్తాయనుకున్నాను
ఉన్నచోటే గోడలు పుట్టుకొచ్చే రోజులివి
వమ్ముకావడానికే నమ్మకాలున్నాయని తెలిసి వచ్చింది
చమురు బావుల యుద్ధమట
సరిహద్దు ఆక్రమణల యుద్ధమట
ఒకచోట నలుపూ తెలుపుల వర్ణయుద్ధం
మరోచోట కులాల యుద్ధం
ఇంకెక్కడో మతాల యుద్ధం
అంతా మనిషి మెదడుపై భీకర యుద్ధం
లేత మనస్సులపై కాంక్ష ఆడుతున్న కర్కశ రక్త క్రీడ
ఆధునిక భావజాలం విసిరిన పంజా
ఏ భూమినీ పచ్చగా ఉండనీయదన్నది నిజం
ఒకటి పూర్తి అయ్యాక మరో
ఎడారికోసం బయలుదేరుతారన్నది పచ్చినిజం
ఎక్కడైనా ఆధిపత్యానికే యుద్ధం
బలవంతుల చెలగాటం
బలహీనుల ప్రాణసంకటం
చరిత్ర అంతా ఇంతే
ప్రతి పుటలోనూ రుధిర దాహపు లిఖితాక్షరాలే
ఇది నిజం! ఇదే నిజం!!

– నస్రీన్ ఖాన్

పచ్చి నిజం



సహజమైనవి కొన్ని
అరువు తెచ్చుకున్నవి కొన్ని
అవసరాలు ఏర్పరిచినవి కొన్ని
అనుకోకుండా కొన్ని
రకరకాల బంధాలు అనుబంధాల అల్లికలే అవన్నీ
చల్లటి గాలిలా తడిమిపోతుంటాయి
వడగాడ్పులా వచ్చిపోతూ ఉంటాయి
తుఫానులా ముసురుకొని మూసీలో కలుస్తుంటాయి
అన్నీ బంధాలే అనుబంధాలే
మనిషిలోని సాలె పురుగు తత్వానికి
మచ్చుతునకలు అన్నీ
గూడు చెదిరిందా! గుర్తులు లేకుండా పోతాయి
కాలప్రవాహంలో కాగితపు పడవల్లా కరిగిపోతుంటాయి
ఎన్ని ఉన్నాయి? ఎన్ని పోయాయి?
మిగులెంత? తరుగెంత?
అనే అంకగణితమంతా బేతాళ మాయ
దైనందిన జీవితంలో
బతుకుదారిలో పచ్చి నిజాన్ని వెతుకులాడితే
అడుగడుగునా ఎదురుపడే
తట్టురాళ్ల నుండి బండరాళ్ల నుండి
అగ్నిశిఖల నుండినువ్వు ఎవరో తెలవకున్నా
నిన్ను నిన్నులా గుర్తించి
నిన్ను తప్పించే నిన్ను పైకి లాగే
మాటగానో! చేతగానో!
తోడ్పాటునందించే సాటి మనిషితో
అప్రయత్నంగా అనుకోకుండా నిస్వార్థంగా
స్వచ్ఛమైన మట్టి వాసనలా
పరిమళించేదే అసలైన బంధం
అది క్షణకాలం అయితే ఏంటి?
దాని ముందు ఎన్ని బంధాలైనా అనుబంధాలైనా
దిగదుడుపే!

– డా॥ఉప్పల పద్మ, 9959126682


అరచేతిలో భారతీయ కథ

అన్ని సాహిత్య ప్రక్రియల్లోనూ వస్తువు అభివ్యక్తి రెండూ రెండు కళ్ళ లాంటివి. కథలో కూడా రెండూ ముఖ్యమే అయినప్పటికీ వస్తు స్వీకారంలో నవ్యత లేకపోతే అది రీడబిలిటీ ఉన్న కథ అయినప్పటికీ పాఠకుల మీద బలమైన ముద్ర వేసే అవకాశం ఉండదు. కథ మానసిక ఆనందం కోసమా, సామాజిక ప్రయోజనాన్ని ఉద్దేశించి రాయబడుతుందా అన్న ప్రశ్న వేసుకున్నప్పుడు భాషలను దాటి విస్తరించగలిగే కథలన్నీ సామాజిక ప్రయోజనం వల్లనేనని జవాబు చెప్పుకోవలసిన అవసరం ఉంది. 'రేపెక్కడికెళ్తావ్...!' అనే పేరు మీద 15 భారతీయ కథల్ని వివిధ భాషల నుండి ఆంగ్లం లేదా హిందీ ద్వారా అనువదించారు డాక్టర్ రూప్ కుమార్ డబ్బీకార్. ఇందులో కథలను ఎంచుకున్న విధానం ఆలోచించనాత్మకంగా ఉంది. ఈ కథలన్నీ సాహిత్య అకాడమీ పురస్కారాలు పొందిన రచయితలవి. కొందరు జ్ఞానపీఠ పురస్కారాన్ని పొందిన రచయితలు కూడా ఇందులో ఉన్నారు. వీటిలో స్వాతంత్రోద్యమంలో రాయబడ్డ కథలు కొన్ని, స్వాతంత్ర్యానంతరం రాయబడ్డ కథలు కొన్ని. వస్తుపరంగా విభజించి చూసినప్పుడు శైలిని అధిగమించి ప్రజలకు చేరగలిగేటటువంటి కథలు ఇవి.

– ఏనుగు నరసింహారెడ్డి,
8978869183



ప్రతిభారాయ్ ఒరియాలో రాసిన కథ 'పాదుకల పూజ', మీనా కోడ్కర్ రాసిన కొంకని కథ 'ఓ నా చిట్టి తండ్రి' అన్నవి సంప్రదాయం అనిపించే భిన్నమైన వస్తువులు. పాదుకల పూజ అనే పేరు వినగానే ఏదో భక్తి పూరితమైన కథ అనుకునే తెలుగు పాఠకుడు కథను చదివినకొద్దీ తన అభిప్రాయాన్ని మార్చుకోవలసి వస్తుంది. విధాన్ బాబుకు తండ్రి ఎక్కువ సమయం కేటాయించి పెంచలేకపోయినప్పుడు బాబాయే తండ్రి కన్నా ఎక్కువగా అన్న కొడుకును ప్రేమిస్తాడు. పది మైళ్ళకు పైగా వెళ్లి రావలసిన పాఠశాలకు స్వయంగా తన భుజాలపై మోసుకెళ్లి తీసుకొస్తూ ఉంటాడు. అలా తీసుకువస్తూ ఉన్న బాబాయికి చెప్పులు లేకపోవడం వల్ల అతని కాళ్ల బొబ్బలెక్కి రక్తం కారుతూ ఉంటాయి. అయినా అతను తన కొడుకు మీది ప్రేమతో అన్నీ భరిస్తాడు. చివరికి విధాన్ బాబు పెద్దవాడై ప్రయోజకుడైన తర్వాత తన బాబాయికి ఒక చెప్పుల జత కొనిస్తే, ఆయన ఒక్కసారి మాత్రమే ఆ చెప్పులను ధరిస్తాడు. కానీ నాలుగడుగులు కూడా వేయలేని అనారోగ్యంలో మరణిస్తాడు. ఈ కథలో వస్తువు ఎంత సరళంగానో ఉన్నట్లు అనిపిస్తుంది. నిజానికి ఇది చాలా కొత్త వస్తువు. పైగా కథ చెప్పిన విధానం వల్ల పాఠకుడు కళ్ళనీళ్ళ పర్యంతమవుతాడు. విధాన్ బాబు నాన్నకు సేవ చేస్తున్న ఒక పనివాడు మీ తమ్ముడి కొడుక్కి స్కాలర్షిప్ వచ్చిందటగా అని ప్రశంసించడంతో అతని చెంప చెల్లుమనిపిస్తాడు విధాన్ బాబు తండ్రి. 'విధాన్ బాబు నా తమ్ముడి కొడుకు కాదు. అతడు నా కొడుక'ని గర్వంగా ప్రకటించడం ఒక ఎత్తు. రెండు నిమిషాల్లోనే ఉమ్మడి కుటుంబ జీవనంలోని ప్రేమ వల్ల అతడి హృదయం విశాలమై అతన్ని ఇంకోలా మాట్లాడిస్తుంది. 'అతడు నా కొడుకు అయితే ఏమిటి? నా తమ్ముడి కొడుకు అయితే ఏమిటి? విధాన్ బాబు మా కొడుకు' అంటాడు. అక్కడ అన్నదమ్ములు, వాళ్ళ పిల్లలలోని ఉమ్మడి కుటుంబ భావనలోంచి వచ్చిన ప్రేమ అపురూపంగా వ్యక్తమవుతుంది. ఇంకొక సందర్భంలో విధాన్ బాబు పుట్టినప్పుడు తన తల్లి అనారోగ్యంతో మరణించే అవకాశం ఉండడంతో విధాన్ బాబు తండ్రి తన తమ్ముడి



భార్యను పిలిచి 'వీడి తల్లి మరణిస్తే ఇక నువ్వే వీడికి తల్లివి' అని చెబుతాడు. అందుకు ఆమె ఇచ్చిన జవాబు కూడా పాఠకుల్ని కట్టిపడేస్తుంది. 'మీరు బాధపడకండి బావగారు, అక్క బతికి ఉన్నా వీడు నా కొడుకే' అంటుంది. ఈ కథలోని పాత్రల ప్రవర్తన, కథను నడిపించే పద్ధతి వల్ల పాఠకుడు ఈ కథ చేత తీవ్రంగా ప్రభావితుడవుతాడు. మీనా కాకోడ్కర్ రాసిన 'ఓ నా చిట్టి తండ్రీ' అనే కొంకణి భాషా కథ దిగువ మధ్యతరగతి కుటుంబ గాథే. చిన్నప్పుడే తల్లి చనిపోవడం వల్ల రోజూ తల్లి పక్కలో పడుకునే రఘును పక్కింటి సురంగు తన దగ్గర పడుకోపెట్టుకుంటుంది. కానీ తన చిన్నమ్మ వచ్చి రఘు పెంపకం అతని తండ్రి వల్ల కాదని తానే పెంచుతానని తీసుకొని వెళ్ళిపోతుంది. తన సొంత ఊర్లో రఘును బడికి కూడా పంపిస్తుంది. చిన్నమ్మ వద్ద పెరుగుతున్న రఘును తన సొంత కొడుకుగా చూస్తుంది చిన్నమ్మ. అతని మీద ఎన్నో ఆశలు పెట్టుకుంటుంది. ఒకరోజు రఘు తండ్రి వచ్చి తన కొడుకుని తీసుకెళ్తాను అంటాడు. రఘును పెంచడం మీవల్ల కాదని చిన్నమ్మ గొడవ పడుతుంది. కానీ తానిప్పుడు రెండో వివాహం చేసుకున్నానని అందువల్ల రఘుని తాను తన భార్య కలిసి పెంచగలుగుతామని తీసుకుపోతున్నప్పుడు రఘు ఎంతో ఆనందంగా తండ్రితో వెళుతుంటాడు. పిల్లలు లేని చిన్నమ్మ అక్క కొడుకుని తన సొంత కొడుకుగా చూసుకొని పొంగిపోయిన పరిస్థితి తారుమారు అయినప్పుడు ఆమె పడే వేదన ఆర్ద్రంగా వర్ణించిన కథ ఇది.

ఇస్మత్ చుగ్తాయ్ రాసిన 'అస్తిత్వ మూలాలు' అనే ఉర్దూ కథ, మున్షి ప్రేమ్‌చంద్ రాసిన 'జులూస్' అనే హిందీ కథ స్వాతంత్రోద్యమ ఘట్టాలకు సంబంధించినవి. ఇస్మత్ చుగ్తాయ్ కథ దేశ విభజన సందర్భంగా పాకిస్తాన్‌కు వెళ్లడానికి, వెళ్లక పోవడానికి ఈ మధ్య ఊగిసలాడిన ముస్లిం కుటుంబ గాథ. మార్వాడ్ ప్రాంతంలోని చబ్బుమియా, రూప్‌చంద్ కుటుంబాలు విడదీయలేనంత స్నేహంతో కలిసి ఉంటాయి. ఈ రెండు కుటుంబాలు రాజకీయాలు ప్రేరేపించడంతో అటు పాకిస్తాన్

అనువాదాల్లో ఒక రచయితను కానీ లేదా ఒక భాషలోని విభిన్న రచయితల కథలను కానీ అనువాదం చేయడం వేరు. దాని ప్రయోజనం పరిమితం. కానీ పది భారతీయ భాషల నుండి షార్ట్ ఫిక్షన్లను ఎంపిక చేసుకుని అనువాదం చేసి తెలుగు వాళ్లకి అందివ్వడం ద్వారా ఇతర భాషలో వర్తమాన కథ ఎలా నడుస్తుందో తెలుసుకునే అవకాశం తెలుగువారికి దొరుకుతుంది.

జెండాను, ఇటు మూడు రంగుల జెండాను ఎగరవేస్తుంటారు కానీ వారి స్నేహానికది ఎప్పుడూ అడ్డు రాలేదు అని రచయిత్రి చెప్పుకొస్తారు. ఆ స్నేహం ఎంత బలంగా ఉంటుందంటే చబ్బుమియా కుటుంబం పాకిస్తాన్‌కు పోవడానికి సిద్ధమై కూడా రూప్‌చంద్ కుటుంబం మీద ప్రేమతోటే తిరిగి ఆ ప్రయత్నాన్ని విరమించుకుంటుంది. తమ అస్తిత్వ మూలాలన్నీ ఇక్కడే ఉన్నాయని గుర్తిస్తుంది. ప్రేమ్‌చంద్ రాసిన జులూస్ కథ దేశభక్తి పూరితమైనది. క్విట్ ఇండియా ఉద్యమంలో భాగంగా జులూస్ నిర్వహిస్తున్న ఒక వ్యక్తిని సబ్ ఇన్స్పెక్టర్ బలంగా హింసించడంతో ఆ వ్యక్తి చనిపోతాడు. ఆ వ్యక్తి మరణానికి కారణమైన సబ్‌ఇన్‌స్పెక్టర్‌ను ఆయన సతీమణి తన దేశభక్తి స్ఫూర్తితో మారుస్తుంది. ఆ సబ్‌ఇన్‌స్పెక్టర్ దేశభక్తుడిగా మారి పాశ్చాత్తాప పడడంతో ఆకథ ముగుస్తుంది. ఈ రెండు కథలు జాతీయోద్యమాన్ని చిత్రించడంతోపాటు ఆ కథ నడిపిన పద్ధతి వల్ల పాఠకుల హృదయాల్లో అవి స్థిరపడిపోయాయి.

ఈ సంపుటిలోని ఇందిరా గోస్వామి అస్సామీ కథ 'ప్రయాణం'. అస్సాంలో తీవ్రవాదం గురించి, దానివల్ల ఏర్పడ్డ విపత్కర పరిస్థితుల గురించి చర్చిస్తుంది.

మహాశ్వేతాదేవి బెంగాలీ కథ ద్రౌపది నక్సలిజాన్ని ఎదుర్కోవడంలో రాజ్యం చేస్తున్న 'అతి'ని చిత్రిస్తుంది. పోలీసుల దమనకాండ ఎంత వికృతంగా ఉంటుందో కళ్ళకు కడుతుంది. ఓం ప్రకాష్ వాల్మీకి హిందీ కథ 'శవయాత్ర' ఒక పల్లెటూరిలో దళిత కుటుంబం పడే అగచాట్లను చిత్రిస్తుంది. 'రేపెక్కడికెళ్తావ్...?' అనే పద్మా సచిదేవ్ డోగ్రి కథలో తన ప్రమేయం లేకుండా శోభనం రోజే చనిపోయిన భర్త కారణంగా ఒక అమాయకురాలైన స్త్రీ పడిన వేదన వర్ణించబడింది. తోషి మేడం మిస్సెస్ ఆదిత్య వర్మల సహకారంతో ప్రీతో కొత్త జీవితాన్ని ప్రారంభించడానికి ప్రయత్నం చేస్తుంది. ఇలాంటి ప్రయత్నాలలో ఓ సగటు దిగువ మధ్యతరగతి స్త్రీ ఎలా నష్టపోతుందో వివరించే కథ ఇది. నారాయణ గణేష్ గోరే మరాఠీ కథ 'గుక్కెడు నీళ్లు... పిడికెడు రక్తం!' మతవాదపు నికృష్ట రూపాన్ని చాలా సృజనాత్మకంగా వర్ణించింది. అన్వర్ అనే చిన్న కుర్రాడికి మానవతా దృక్పథంతో అతి కష్టం మీద మంచినీళ్లు తెచ్చిన ఉదంసింగ్ మరో సందర్భంలో ఆ పిల్లవాడు ముస్లిం అని తెలిసి ఎంతైనా పాము కదా అని అతన్ని చంపడానికి సాహసిస్తాడు. సారా జోసెఫ్ రాసిన చెమటగుర్తులు అనే మలయాళీ కథ ఆలోచనత్మకమైనది. ఇందులో ఒక దళిత యువతి కాలేజీలోనే మొదటి ర్యాంకు సాధించినప్పటికీ ఆమెను ఓపెన్ కేటగిరీలో మొదటి వ్యక్తిగా కాకుండా రిజర్వుడ్ కేటగిరీలో మొదటి వ్యక్తిగా చూపించడం వల్ల రిజర్వుడ్ కేటగిరీకి జరిగే నష్టం ఇందులో చర్చించబడింది.

ఈ సంపుటిలోని 15 కథల్లో పేగు తెగిన బంధం అనే మోతిలాల్ జోత్వాని గారి సింధీకథ, రషీద్ జహాన్ ఢిల్లీ సందర్శన అనే ఉర్దూ కథ, అశోక్ మిత్రన్ రక్తమోడుతున్న గాయం అనే తమిళ కథ, అఫ్జల్ అహసాన్ రన్ధావా రాసిన పంజాబీ కథ చెదిరిపోయిన పరిమళాలు, ప్రవీణ్ సింగ్ దావడా రాసిన గుజరాతి కథ ఇంటి వైపుకు అనేవి వస్తువు కన్నా కథనం లక్ష్యంగా నడిచిన కథలు అనిపిస్తాయి.

మొదలే అనుకున్నట్టు ఇవి ప్రసిద్ధి పొందిన సాహిత్యకారుల రచనల నుండి ఎంపిక చేసుకొని చేసిన అనువాదాలు. ఈ అనువాదాలకు ఎంపిక చేసుకున్న కథలను గమనించినప్పుడు మనకు అర్థమయ్యే విషయాలు రెండు. విభిన్నమైన వస్తువు కోసం రచయిత నిరంతర జాగరూకతతో వెతుక్కోవలసిన అవసరం ఉంది.

అనువాదాల్లో ఒక రచయితను కానీ లేదా ఒక భాషలోని విభిన్న రచయితల కథలను కానీ అనువాదం చేయడం వేరు. దాని ప్రయోజనం పరిమితం. కానీ పది భారతీయ భాషల నుండి షార్ట్ ఫిక్షన్లను ఎంపిక చేసుకుని అనువాదం చేసి తెలుగు వాళ్లకి అందివ్వడం ద్వారా ఇతర భాషలో వర్తమాన కథ ఎలా నడుస్తుందో తెలుసుకునే అవకాశం తెలుగువారికి దొరుకుతుంది. తద్వారా తెలుగు పాఠకుడు, అంత కంటే ముఖ్యంగా తెలుగు కథకులు లాభపడతారనిపిస్తుంది. 'రేపెక్కడికెళ్తావ్...?' అనే అనువాద కథా సంపుటి ప్రచురించి నవతెలంగాణ తెలుగు సాహిత్య లోకానికి ఒక మేలు చేసింది.

చాలా కథలు ఒరిజినల్ కథను చదివిన ఫీలింగ్‌ని కలిగిస్తాయి. ఈ రకంగా డాక్టర్ రూప్ కుమార్ డబ్బింగ్ గారు మంచి అనువాదకుడిగా పాఠకులకు గుర్తుండిపోతారు.

జైలుజీవిత వ్యధార్ధ గాథలు



ఎం.డి. షకీల బేగం

విభజించి పాలిస్తే రాజ్యానికి అభయం. సంఘటితమైతే రాజ్యానికి భయం. రాజ్యానికి భయమేస్తే రాజ్య ద్రోహం అవుతుంది. ఆ సంఘటితం చేసే వారిని రాజ్యద్రోహం కింద ఉపా లాంటి చట్టాల పేరుతో నిర్బంధిస్తుంది. అలా నిర్బంధించిన మానవ హక్కుల న్యాయవాదే సుధా భరద్వాజ్. భీమా కొరెగావ్‌లో హింసను ప్రేరేపించారు అనే కల్పిత అభియోగం మోపబడి ఉపా చట్టం కింద 2018 అక్టోబర్‌లో అరెస్టు చేయబడ్డారు. మూడేళ్ళ పాటు మహారాష్ట్రలో పూణేలోని ఎరవాడ జైల్లో, ముంబైలోని బైకుల్లా జైల్లో నిర్బంధించిన తర్వాత 2021 డిసెంబర్ 1న కొన్ని షరతులతో బెయిల్‌పై విడుదలయ్యారు. ఉరి వార్డులో నిర్బంధించిన ఆ కాలంలో తాను గమనించిన జైలు జీవిత యదార్ధ గాథానుభవాల రూపమే ఈ 'ఉరి వార్డు నుండి' పుస్తకం.

భారతదేశంలో సామాన్యుల కోసం పనిచేయడానికి అమెరికా దేశ పౌరసత్వాన్ని వదులుకున్న సుధా గారు దానికన్నా తాను పనిచేస్తున్న కార్మిక వర్గ నమ్మకం పొంది, వారిని వదలకుండా ఉండగలగటం గొప్ప ప్రధానమైన అంశమని మొదట్లో పొందుపరచి ఉన్న తన ఇంటర్వ్యూలో అంటారు. జైలులో ఓ మావోయిస్టు మహిళగా పరిచయం చేయబడ్డ సుధా భరద్వాజ్, జైల్లో శిక్ష అనుభవిస్తున్న మహిళా ఖైదీలను నేరస్థులుగా కాకుండా మానవులుగా మనకు చూపుతారు. ఒక పక్క బయటి ప్రపంచంతో సంబంధాలు లేక మదన పడుతున్న సమయంలో ఆ జైలు ప్రపంచంలో ఎన్నో మానవ సంబంధాలు, స్నేహాలు, ఆప్యాయతలు ఉండే మరో ప్రపంచాన్ని పాఠకులకు చూపిస్తారు. ప్రముఖ వార్తలను కత్తిరించిన రంధ్రాల వార్తాపత్రికలను చదువుతూ 370 ఆర్టికల్ రద్దు, గురించి పౌర సవరణ చట్టం గురించి, వాటిపై జరుగుతున్న ప్రజాందోళనలకు దూరంగా ఉండవలసి వచ్చిందే అనే బాధతో సతమతమవుతున్న ఈ ప్రజా ఉద్యమకారిణి జైలు ఊచల వెనుక నుండి జైల్లో మగ్గుతున్న వారి కన్నీళ్ళకు, ఆర్తనాదాలకు, శాపాలకు, కోపాలకు, చాడీలకు, మౌనాలకు, గుడ్డి ప్రేమలకు, అహంకారాలకు, శ్రమలకు, భ్రమలకు, వివక్షతలకు, ఓర్పులకు, అరాచకత్వాలకు, అమాయకత్వాలకు అక్షర రూపం దాల్చారు. 77 రకాల కేసులు వెనుకనున్న నేరాల సందర్భాలను, సాధ్యాసాధ్యాలను, సంకోచిస్తూ


జైల్లో ఆహారం సేకరించడం, బట్ట లారేయడం, వాడుకోటానికి నీళ్ల సేకరణ, బహిష్టు సమయాల్లోని సమస్యలు, ఫ్యాన్ సౌకర్యం కోసం పడ్డ పాట్లు, అగచాట్లు అనేకాలతో పాటు అప్పుడప్పుడు పండుగల సందర్భాలలో లేదా మహిళా హక్కుల గురించి ఏమాత్రం ఊసేలేని మహిళా దినోత్సవాల సందర్భాలలో దొరికే పలకరింపులు, నవ్వులు, స్నేహాలు చలోక్తుల గురించి చెబుతారు.


ఆశ్చర్యపోతూ, ప్రశ్నలు సంధిస్తూ మమ్మల్ని కూడా ఆలోచింపచేస్తారు. తనను ఎందుకు అరెస్ట్ చేశారో తనకే తెలియని పరిస్థితి నుండి జైల్లో ఏళ్ల తరబడి శిక్ష అనుభవిస్తున్న అనేకమందిని ఎందుకు అరెస్ట్ చేశారో అన్న అనుమానాన్ని మనకు రేకెత్తిస్తారు.

ప్రేమికుల మాయ మాటల్లో పడి భర్తను చంపిన స్త్రీలు, లేదా ప్రేమికుని భార్యను హతమార్చిన కేసులు, భర్తతో సంబంధం గల స్త్రీతో ఏర్పడ్డ అగాధంతో భర్త ఆమెను చంపి సవితి పేరుతో భార్యే చంపింది అనీ తల్లి, భార్య మీద పెట్టి నేరం నుండి తప్పించుకోవడం, కొడుకు– కోడలు మధ్య తగాదాలతో కోడలు ఆత్మహత్య చేసుకున్నందుకు అత్తను శిక్షించడం, కోడలు అనుమానాస్పదంగా మృతి చెందితే ఇంట్లోనే ఉంది కదా అని కేవలం అత్త మీద కేసు పెట్టడం, పచ్చి బాలింతయిన స్త్రీ భర్త లైంగిక కోరికలు తీర్చనందుకు తను రాకపోతే తన ఎనిమిదేళ్ల బిడ్డను పంపమని అంటే కోపావేశాలకు లోనైన భర్తను చంపిన స్త్రీలు... ఇలా అనేకరకాల కేసులు అనేకరకాల పార్శ్వాలు.

ఇలాంటి స్త్రీలపై ఆధారపడ్డ ముసలి వాళ్లు, మతిస్థిమితం లేని బిడ్డలు వారి పరిస్థితి వారి బాధలు. వారితోనే శిక్షలో పాలుపంచుకుంటూ ఆరేళ్ల లోపు బిడ్డలు. ఈ జైలు వాతావరణంలో ఆ పిల్లలు ఏమి నేర్చుకుంటారు? అక్కడ మాట్లాడే మాటలు తిట్లు సునాయాసంగా నేర్చేస్తారు అంటూ,ఈ బిడ్డలను తండ్రులు చూడలేరు అని పితృస్వామిక సమాజంలో ఉన్న న్యాయ వ్యవస్థ కూడా అనుకుంటున్నదే అన్న ఆలోచన కూడా సుధా సంధించారు.

జైల్లో ఆహారం సేకరించడం, బట్ట లారేయడం, వాడుకోటానికి నీళ్ల సేకరణ, బహిష్టు సమయాల్లోని సమస్యలు, ఫ్యాన్ సౌకర్యం కోసం పడ్డ పాట్లు, అగచాట్లు అనేకాలతో పాటు అప్పుడప్పుడు పండుగల సందర్భాలలో లేదా మహిళా హక్కుల గురించి ఏమాత్రం ఊసేలేని మహిళా దినోత్సవాల సందర్భాలలో





దొరికే పలకరింపులు, నవ్వులు, స్నేహాలు చలోక్తుల గురించి చెబుతారు.
అదే సందర్భంలో జైలు సిబ్బందికి కలిగే ఇబ్బంది కూడా చూపుతారు. అంచనా వేయలేని సామూహిక శక్తితో కూడిన అవ్యక్త భయం గురించి సుధా చెప్తుంటే సామూహిక శక్తి గురించి రాజ్యానికే భయమేస్తే ఇక జైల్లో సిబ్బందికి ఎందుకు భయముండదు అనిపిస్తుంది. అందుకే నియంత్రణలు, నిర్బంధాలు. మత ప్రసంగాలకు విచ్చలవిడిగా అనుమతినిచ్చే జైలు తక్కువ వేతనం చెల్లించి అనేక ఉత్పత్తులను తయారుచేసే ఖైదు పరిశ్రమల ద్వారా దోపిడీ కూడా విచ్చలవిడిగానే సాగిస్తుంది. ఒకపక్క కుటుంబం అనే జైలు కన్నా ఈ జైలు నయం కదా అని లింగ వివక్ష ఆలోచింప చేస్తుంటే, మరో పక్క జైలు శుభ్రం చేసే పని కేటాయింపు కులాన్ని బట్టి ఉంటుంది అంటే, ఒకే లింగంలో కుల వివక్షత లాంటి దిగ్భ్రాంతికర కోణాలు రచయిత చూపుతారు.

తమ కేసు ఎవరు వాదిస్తున్నారో, తదుపరి విచారణ ఎప్పుడో తెలియని ఈ అమాయక నేరస్తులకు ఎర్రవాడ జైలులో కనీసం వైద్యం అయినా సకాలంలో అందుతుంది అంటారు. తల్లి ఖైదీ ఒకసారి పిల్లలతో ప్రవర్తించే తీరును చూసి ఎప్పుడూ అనుభవించని దానిని ఆమె మాత్రం ఎలా ఇవ్వగలదు అని అంటారు. దోషం ఎక్కడ జరిగిందో అని మమ్మల్ని కూడా ఆలోచింపజేస్తారు. విద్యాహక్కు, జీవిత భాగస్వామిని ఎన్నుకునే హక్కు, లైంగిక స్వేచ్ఛ లేనందున సరైన సమయంలో న్యాయం అందక, పితృ స్వామిక సమాజం తీరుతో క్షోభననుభవిస్తున్న వారు ఎరవాడ, బైకుల్లా జైళ్ళలో మాత్రమే ఉన్నారా అన్న ప్రశ్న ఈ పుస్తకం చదువుతూండగా మన మనసులో రాకపోదు. పరిమితి కన్నా మించిన ఖైదీలను జైలులో ఉంచడం వల్ల ఎన్ని గొడవలు జరిగినా ఏ నూతన సంవత్సరానికైనా, పండుగకైనా, ఏ సమీకరణకైనా, ఒకరికొకరు చెప్పుకునే శుభాకాంక్షలు మాత్రం "మీరు తొందరగా విడుదల కావాలని కాంక్షిస్తున్నాను" అని. అందుకే జైలు లోని ఓ వేడుకలో సుధా ఇలా పాడుతారు....**ఓ శుభహ్ కభీ తో ఆయేగి.../ ఆ ఉదయం ఎప్పటికైనా వచ్చులే.../ దేనికోసమైతే యుగయుగాలుగా/ మనమంతా చేస్తూ బ్రతుకుతున్నామో/ అమృతమయమైన ఏ ఉదయం కోసం/ విష పాతాలను తాగుతున్నామో.../ ఆ ఉదయం ఎప్పటికైనా వచ్చులే...**

తాము చేయని నేరాలను తమ భర్తల కోసమో, బిడ్డల కోసమో, ప్రేమించిన వారి కోసమో నెత్తిన వేసుకుని మోస్తున్న ఈ నారీమణులకు బయట హాయిగా తిరుగుతున్న అతని చేతిలో మోసపోయాము అని తెలిసినా దేవుడు అనే అతని మీదే నమ్మకం. సుధా భరద్వాజ్‌ను మిమ్మల్ని అసమ్మతవాదులని అనవచ్చా అని ఇంటర్వ్యూలో అడిగినప్పుడు, అంటే నేను రాజ్యాంగానికి లోబడి ఉండాలని నమ్ముతూ, నియంతృత్వ ధోరణిని అనుసరిస్తున్న కార్పొరేట్లకు వ్యతిరేకంగా, న్యాయం స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వం ప్రతి పౌరుడికి దక్కాలని కోరుకుంటున్నాను. అదే అసమ్మతా? అని అన్న సుధాగారి ఈ ప్రశ్న మాత్రం కచ్చితంగా పాలకులకే. హృదయవికార గాథలను ఇంత తక్కువ కాలంలో తెలుగు పాఠకులకు అందజేసిన ఉషారాణికి ధన్యవాదాలు.

సాహితీ వార్తలు

వేమూరి (స్వాతి)కి ఆత్మీయ సత్కారం

స్వాతి పత్రికల అధినేత వేమూరి బలరామ్ 77వ జన్మదినోత్సవం సందర్భంగా ఫిబ్రవరి 12న సాయంత్రం 6 గంటలకు బందరురోడ్‌లోని ఠాగూర్ గ్రంథాలయంలో ఆత్మీయ సత్కార సభ జరుగుతుంది. ఈ సభలో డా॥ప్రభాకర్ జైనీ– జైనీ క్రియేషన్స్ పతాకంపై నిర్మిస్తున్న 'స్వాతి బలరామ్–అతడే ఒక సైన్యం' సినిమాలోని పాట ఆవిష్కరిస్తారు. కవులు, రచయితలు, బలరామ్ అభిమానులు పాల్గొనవలసిందిగా కోరుతున్నారు.– డా॥ప్రభాకర్ జైనీ

తెలుగు సాహితీవనం

కవితా పురస్కారం -2024

తెలుగు సాహితీవనం కవితా పురస్కారం కొరకు కవితలను ఆహ్వానిస్తున్నారు. నలుగురు విజేతలకు ఒక్కొక్కరికి రూ. 1,116 చొప్పున నగదు బహుమతితో పురస్కార ప్రదానం ఉంటుంది. హైదరాబాద్ లో జరిగే తెలుగు సాహితీవనం 7వ వార్షికోత్సవ సభలో విజేతలకు సన్మానం, పురస్కారం వుంటుంది. ఏదైనా సామాజిక అంశం పైన 25 వాక్యాలకంటే మించకుండా వర్డ్ కాని, యూనికోడ్‌లో కానీ sahiti-vanam82@gmail.com మెయిల్‌లో మార్చి 5వ తేదీ లోపు పంపాలి. వివరాలకు : 490805404

బుక్‌ఫెయిర్‌కు జనప్రవాహం

- పుస్తక ప్రియులతో కళకళలాడిన ప్రాంగణం
- సెలవుదినం కావడంతో పెరిగిన సందర్శకుల తాకిడి

స్టాల్స్ వద్ద పుస్తకాల కొనుగోళ్లు



నవతెలంగాణ-సిటీబ్యూరో

జాతీయ పుస్తక ప్రదర్శన పుస్తక ప్రియులతో నిండిపోతోంది. నచ్చిన పుస్తకాన్ని అక్కున చేర్చుకొని జ్ఞానాన్ని పొందడానికి పోటీపడుతున్నారు. డిజిటల్, ఆడియో రూపాల్లో కూడా పుస్తకాలు వస్తున్న తరుణంలో ముద్రిత పుస్తకాలకు ఆదరణ తగ్గలేదని హైదరాబాద్ జాతీయ బుక్ ఫెయిర్ నిరూపిస్తోంది. హైదరాబాద్‌లోని 36వ పుస్తక ప్రదర్శనకు సందర్శకుల తాకిడి పెరిగింది. ఆదివారం సెలవు దినం కావడంతో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలు, నగరంలో ఆయా ప్రదేశాల నుంచి సందర్శకులు బుక్ ఫెయిర్‌కు పోటెత్తారు. పుస్తకాల పండుగ జరిగే ప్రజాగాయకుడు, యుద్ధనౌక గద్దర్ ప్రాంగణమైన ఎన్టీఆర్ స్టేడియం సందర్శకులతో కిటకిటలాడింది. నగరం నడిబొడ్డున తెలంగాణ కళాభారతి(ఎన్టీఆర్ స్టేడియం)లో హైదరాబాద్ బుక్ ఫెయిర్ ఆధ్వర్యంలో



జరుగుతున్న పుస్తకాల పండుగ మూడోరోజుకు చేరుకుంది. చిన్నారుల నుంచి పండు ముసలి వాళ్లు పుస్తకాలపై అభిమానాన్ని చాటుకుంటున్నారు. బుక్ ఫెయిర్‌కు ప్రతి రోజూ దాదాపు 50 నుంచి 60 వేల మందికిపైగా సందర్శకులు వస్తుండగా.. ఆదివారం ఒక్కరోజే దాదాపు లక్ష మందికి పైగా సందర్శకులు వచ్చారని, బాల సాహిత్యం నుంచి టెక్నాలజీ రంగానికి సంబంధించిన అన్ని పుస్తకాలు ఒకే దగ్గర ఉండటంతో పుస్తకాల కొనుగోలుకు ఆసక్తి చూపిస్తున్నారని నిర్వాహకులు తెలిపారు.

స్టాల్స్ వద్ద పుస్తకాల కొనుగోళ్లు

సాహితీవేత్తలు, పుస్తక ప్రియులు, యువతీ యువకులు, పిల్లలు, మహిళలు తమకు కావాల్సిన పుస్తకాలను కొనుగోలు చేయడానికి ఆసక్తి కనబర్చారు. పుస్తక ప్రదర్శనలో వివిధ సంస్థలు ముఖ్యంగా నవతెలంగాణ బుక్ హౌస్, నవచేతన, విశాలాంధ్ర, ఎమ్మెస్కో, తెలంగాణ పబ్లికేషన్స్, తెలుగు బుక్ హౌస్‌తోపాటు హైదరాబాద్, ముంబయి, ఢిల్లీ తదితర రాష్ట్రాలకు చెందిన పబ్లికేషన్స్ ఏర్పాటు చేసిన స్టాల్స్‌లో కొనుగోలు కోసం పుస్తక ప్రియులు పోటీ పడ్డారు. ముఖ్యంగా నవతెలంగాణ వంటి స్టాల్స్‌లో అలిశెట్టి ప్రభాకర్ కవిత, అమ్మ, మా అమ్మమ్మ సుబ్బలక్ష్మీ, ఇంగ్లీష్ టీచర్, రంగనాయకమ్మ రచనలు స్వీట్ హోమ్, ఇదండి మహాభారతం, సిక్రెట్(ఐటీడీ పబ్లిషర్స్), చేగువేరా(హెచ్‌బీటీ), అంపశయ్య నవీన్ పుస్తకాలతో పాటు ఆధ్యాత్మికం, విప్లవం, పర్సనాల్టీ డెవలప్‌మెంట్ వంటి పుస్తకాల కొనుగోలుకు మక్కువ చూపుతున్నారు.



పిల్లలతో పుస్తకాలు చదివించాలి సింగారావు, ప్రభుత్వ బ్యాంకు ఉద్యోగి, నిజామాబాద్

పిల్లలతో పుస్తకాలు చదివించాలి. ముఖ్యంగా సోషలిజం, కమ్యూనిజం వంటి పుస్తకాలు చదివించడం ద్వారా వారు సమాజాన్ని అర్థం చేసుకోవడంతోపాటు ప్రశ్నించేతత్వాన్ని అలవర్చుకుంటారు. పిల్లల్లో కేరళ రాష్ట్రం మాదిరిగా కమ్యూనిజం, సోషలిజం పట్ల అవగాహన కల్పించాలి. కారల్ మార్క్స్, ఆర్‌ఎస్‌ఎస్ లోగుట్టు, కాన్షిరాం వంటి పుస్తకాలు కొనుగోలు చేశా.

ఆరు నెలలకోసారి బుక్ ఫెయిర్ నిర్వహించాలి : జూపూడి సుందర్ రావు, అడ్వొకేట్, ఎల్బీనగర్

టెక్నాలజీ యుగంలో కొట్టుకుపోతున్న తరుణంలో ఇలాంటి బుక్‌ఫెయిర్‌లు ఎంతో ఉపయోగపడతాయి. ఏడాదికోసారి కాకుండా ఆరు నెలలకోసారి బుక్ ఫెయిర్ నిర్వహించాలి. పుస్తకాలు మనిషి జీవితంలో ఒక భాగం. పెద్దలతో కలిసి పిల్లలు చదవాలి. అంబేద్కర్ రచనలు, చైతన్యవంతమైన పుస్తకాలు, సమాజానికి ఉపయోగపడే పుస్తకాలు చదవాలి.

జనం తాకిడి అనుగుణంగా ఏర్పాట్లు చేశాం :ఆర్.వాసు, కార్యదర్శి, హైదరాబాద్ బుక్ ఫెయిర్ సెక్రటరీ

బుక్ ఫెయిర్‌కు ఆదివారం సెలవు దినం కావడంతో ఎక్కువగా జనం వస్తారని ఊహించి.. అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేశాం. ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించాం. మొదటి, రెండు రోజుల్లో దాదాపు 50-60వేల మంది విజిట్ చేశారు. ఆదివారం అంతకు రెండింతలు పుస్తక ప్రియులు వచ్చారు.

సాగునీటి వనరుల అవకతవకలపై అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయాలి

- మాజీ ఎమ్మెల్యే జూలకంటి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

దశాబ్ద కాలంగా సాగునీటి ప్రాజెక్టులపై లక్షల కోట్లు వ్యయం చేసినప్పటికీ ఆశించిన ఫలితాలు రాలేదనీ,వాటి నిర్మాణంలో జరిగిన అవకతవకలను పరిశీలించటానికి అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయాలని సీపీఐ(ఎం) మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ప్రభుత్వానికి ఆదివారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో ఏర్పడిన తెలంగాణ ప్రభుత్వం, నీటి వనరుల నిర్మాణానికి ప్రత్యేక ప్రాధాన్యతనిచ్చి, ప్రతి నియోజకవర్గంలో లక్ష ఎకరాల ఆయకట్టుకు సాగునీటి వసతిని కల్పిస్తామని చెప్పారని గుర్తు చేశారు. రాష్ట్రం ఏర్పడే నాటికి 43 లక్షల ఎకరాల్లో సాగునీటి వనరులు కల్పించబడ్డాయని పేర్కొన్నారు.రాష్ట్రంలో సాగు భూమి కోటీ 63 లక్షల ఎకరాలు ఉన్నదని తెలిపారు. గత ప్రభుత్వం పాలమూరు ఎత్తిపోతలను, ప్రాణహిత-చేవెళ్ళ, రాజీవ్ సాగర్, ఇందిరాసాగర్ ప్రాజెక్టులను రీ-డిజైన్ చేసిందని పేర్కొన్నారు. రీ-డిజైన్‌తో అంచనా వ్యయం రెట్టింపైందని తెలిపారు. ప్రాణహిత-చేవెళ్ళను కాళేశ్వరంగా రీ-డిజైన్ చేయడంతో రూ.38,500 కోట్లుగా వున్న అంచనా రూ.1.15 లక్షల కోట్లకు పెరిగిందని తెలిపారు. అయినప్పటికీ, ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన అవకతవకల వల్ల కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం ప్రాజెక్టులు దెబ్బతిన్నాయని పేర్కొన్నారు. కన్నెపల్లి పంపు హౌజ్ వద్ద గల రక్షణ గోడ కూలి 17 బాహుబలి పంపులు నీట మునిగాయని తెలిపారు. ఇప్పటికీ రిపేర్లు కాలేదని పేర్కొన్నారు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకానికి చెందిన 8 పంపులు శ్రీశైలంలో నీట మునిగాయనీ, నదీ జలాల వినియోగంపై ప్రభుత్వం ప్రకటించిన దానికి భిన్నంగా వేల కోట్ల నష్టం వాటిల్లిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి పలు సమస్యలు చర్చించేందుకు అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయాలని జూలకంటి కోరారు.



విద్యుత్ రంగ పరిరక్షణే లక్ష్యం

- ఏఐఎఫ్ఈఈ జాతీయ సదస్సులో వక్తలు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

దేశంలో విద్యుత్ ఉద్యోగుల హక్కుల పరిరక్షణ, సమస్యల పరిష్కారం, ఆయా రాష్ట్రాల్లో ఉత్పత్తి, పంపిణీ, సరఫరా సంస్థల పరిరక్షణే లక్ష్యంగా భవిష్యత్ క కార్యాచరణ ఉండాలని పలువురు వక్తలు అన్నారు. హైదరాబాద్‌లో ప్రారంభమైన ఆలిండియా ఫెడరేషన్ ఆఫ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ (ఏఐఎఫ్ఈఈ) 16వ జాతీయ సదస్సు ఆదివారం ముగిసింది. ఈ సందర్భంగా జరిగిన సభలో ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ అధికార ప్రతినిధి మల్లు రవి, అమర్‌జిత్ కౌర్, ఏఐఎఫ్ఈఈ జాతీయ ప్రధాన కార్యదర్శి మోహన్ శర్మ, అధ్యక్షులు సద్రుద్దీన్ రానా, నేపాల్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు రామేశ్వర్ పీ పాండిల్, జాతీయ కార్యదర్శి కృష్ణ భయాన్, జాతీయ ఉపాధ్యక్షులు ఎన్ పద్మారెడ్డి, యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వీ వెంకటేశ్వర్లు, జీసాయిబాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ సుధీర్, అడిషనల్ సెక్రటరీ వరప్రసాద్, యూనియన్ గౌరవ సలహాదారులు జనార్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సదస్సులో పలు తీర్మానాలు చేసినట్టు వక్తలు తెలిపారు. విద్యుత్ రంగంలో ప్రయివేటీకరణ ఆపాలనీ, విద్యుత్ సవరణ బిల్లు-2022 ఉపసంహరించుకోవాలనీ, ప్రజా వ్యతిరేక సంస్కరణలను నిలిపేయాలనీ, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరుతూ తీర్మానాలు చేసినట్టు తెలిపారు. ధరల పెరుగుదల, ఉత్తర ప్రదేశ్ విద్యుత్ ఉద్యోగుల పోరాటానికి సంఘీభావం తదితర తీర్మానాలు కూడా చేశామన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

ఈ సందర్భంగా జాతీయ సంఘానికి నూతన కమిటీని 26 మందితో ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఎస్ మూర్తి (తమిళనాడు), ప్రధాన కార్యదర్శిగా మోహన్ శర్మ (మహారాష్ట్ర), వర్కింగ్ ప్రెసిడెంట్‌గా షమీఉల్లా (కర్నాటక), ఉపాధ్యక్షులుగా వేమునూరి వెంకటేశ్వర్లు (తెలంగాణ), ఉప ప్రధాన కార్యదర్శిగా జి.సాయిబాబు (తెలంగాణ) ఎన్నికయ్యారు.

మేడారానికి పోటెత్తిన సందర్శకులు



నవతెలంగాణ -తాడ్వాయి

ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం సమ్మక్క సారలమ్మ దేవతలను దర్శించుకునేందుకు ఆదివారం సందర్శకులు పోటెత్తారు. రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు ఛత్తీస్‌గఢ్, ఒడిషా, మహారాష్ట్ర నుంచి వేలాది మంది సందర్శకులు తరలివచ్చి సమ్మక్క సారలమ్మ వనదేవతలను దర్శించుకున్నారు.

చెరువులో పడి ఇద్దరు బాలురు మృతి

- ఒకే కుటుంబానికి చెందిన అన్నదమ్ములు

నవతెలంగాణ-మల్హర్‌రావు

జయశంకర్-భూపాలపల్లి జిల్లా మల్హర్‌రావు మండల కేంద్రమైన తాడిచెర్లలో చెరువులో పడి ఇద్దరు చిన్నారులు మృతిచెందారు. బొంతల రాజు-అనూష దంపతుల కుమారులు అరుణ్(12), కార్తీక్(10). ఆదివారం పాఠశాలకు సెలవు ఉండటంతో మేకలను మేపేందుకు గ్రామ శివారుకు వెళ్లారు. అక్కడ ప్రమాదవశాత్తు పెంజేరువు చెరువులో పడి మృతిచెందారు. ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు చిన్నారులు మృతిచెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. గ్రామస్తులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో కాటారం సీఐ నాగార్జునరావు, కొయ్యూర్ ఏఎస్ఐ కుమారస్వామి సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. అరుణ్ 6వ, కార్తీక్ 4వ తరగతి ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నారు. పిల్లలిద్దరినీ విగతజీవులుగా చూసి తల్లిదండ్రులు గుండెలవిసేలా రోదిస్తున్నారు. విషయం తెలుసుకున్న శ్రీపాద ట్రస్ట్ చైర్మెన్ దుద్దిళ్ల శ్రీనుబాబు ఘటనాస్థలానికి వచ్చి తల్లిదండ్రులను ఓదార్చారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

ఈతకు వెళ్లి ఇద్దరు బాలురులు మృతి

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మండలంలోని అమ్మాపురం గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది. ఆదివారం సెలవు దినం కావడంతో ఈతకు వెళ్లి ఇద్దరు బాలురు ప్రమాదవశాత్తు నీటిలో మునిగి ప్రాణం కోల్పోయారు. గ్రామంలోని పెద్ద చెరువులో ఈతకు వెళ్లి గంధం యాకూబ్(14), కిన్నెర జంపన్న(12) నీటిలో మునిగి చనిపోయారు.

ఆస్పత్రిలో శిశువు మృతి..

- వైద్యురాలి నిర్లక్ష్యమే కారణమంటూ ఆరోపణ
- కుటుంబ సభ్యుల ఆందోళన



నవతెలంగాణ- ఖమ్మం

ఖమ్మం నగరంలోని లుంబిని ఆస్పత్రిలో ప్రసవానంతరం ఓ శిశువు ఆదివారం చనిపోయింది. తల్లి గర్భంలో శిశువు మెడకు పేగు పెనవేసుకుని ఉంటే ఆపరేషన్ చేసి ప్రాణం పోయకుండా ఖమ్మంలోని వైద్యులు సాధారణ ప్రసవం పేరుతో జాప్యం చేయడంతో శిశువు మృతిచెందిందని బాధిత కుటుంబీకులు ఆరోపించారు. వైద్యుల నిర్లక్ష్యమే కారణమంటూ ఆస్పత్రి ఎదుట ఆందోళనకు దిగారు. బాధిత కుటుంబీకులు చెప్పిన వివరాల ప్రకారం.. ఖమ్మంరూరల్ మండలం గుర్రాలపాడుకు చెందిన శ్రీదేవి, యాకన్న దంపతులకు 5 ఏండ్ల తర్వాత సంతానం అందింది. ఆదివారం తెల్లవారుజామున 3 గంటల సమయంలో శ్రీదేవికి పురిటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు ఖమ్మం రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న లుంబిని ఆస్పత్రికి తీసుకొచ్చారు. అయితే, ఆ సమయంలో వైద్యురాలు లేకపోవడంతో నర్స్ ఫస్ట్‌ఎయిడ్ చేసింది. డాక్టర్‌కు గర్భిణీ పరిస్థితి తెలిపారు. డాక్టర్ రావడం ఆలస్యం కావడంతో నర్స్‌నే ప్రసవం చేసింది. అయితే, శిశువు పల్స్ పడిపోయినా నర్స్ విషయం చెప్పకుండా వెళ్లిపోయింది. ఆ తర్వాత శిశువు మృతిచెందిందని కుటుంబీకులు కన్నీటి పర్యంతమయ్యారు. శిశువు మృతికి వైద్యురాలి నిర్లక్ష్యమే కారణమని ఆరోపిస్తూ, ఆస్పత్రి ఎదుట ఆందోళనకు దిగారు. ఈ క్రమంలో తమకు న్యాయం చేయకపోతే ఆత్మహత్య చేసుకుంటానంటూ శ్రీదేవి సోదరుడు పెట్రోల్ పోసుకునే ప్రయత్నం చేయడంతో పోలీసులు అడ్డగించారు.

హమాస్ అగ్రనేత కుమారుడు మృతి ?

రఫాపై ఇజ్రాయెల్ వైమానిక దాడుల్లో హతం



గాజా : గాజా సిటీపై ఇజ్రాయెల్ దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. ఇజ్రాయెల్ భీకర దాడుల కారణంగా ఇప్పటికే వేల సంఖ్యలో మరణాలు నమోదయ్యాయి. ఇక, తాజాగా రఫా నగరంపై ఇజ్రాయెల్ బాంబులతో విరుచుకుపడింది. ఈ దాడుల్లో హమాస్ అగ్రనేత ఇస్మాయిల్ హనియే కుమారుడు హజెం హనియే(22) కూడా మృతి చెందినట్టు సమాచారం. స్థానిక మీడియాతో పాటు ఇజ్రాయెల్ సోషల్ మీడియాలో ఈ వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. హజెం హనియే ప్రస్తుతం ఓ కాలేజీలో చదువుతున్నట్టు సమాచారం.

రఫా నగరంపై ఇజ్రాయెల్ సైన్యం బాంబుల వర్షాన్ని కురిపించింది. వైమానిక దాడులతో విరుచుకుపడింది. తాజాగా రఫా నగరంపై ఇజ్రాయెల్ చేసిన దాడిలో కనీసం 44 మంది పాలస్తీనావాసులు చనిపోయారు. ఈ నగరంలో 14 లక్షల మంది జీవిస్తున్నట్లు అంచనా. ఈ ప్రాంతాన్ని ఖాళీ చేయాలని ఇజ్రాయెల్ అధ్యక్షుడు నెతన్యాహు ఆదేశించిన కాసేపటికే దాడులు చేయడం గమనార్హం. గాజాలో దాడులు ప్రారంభమైన తర్వాత లక్షలాది మంది రఫాకు నిరాశ్రయులుగా వెళ్లి తలదాచుకుంటున్నారు. ఇప్పుడు అక్కడ కూడా ఇజ్రాయెల్ దాడులు చేస్తుండటంతో అక్కడి ప్రజలు భయం గుప్పెట్లో బతుకుతున్నారు. రఫాపై ఇజ్రాయెల్ దాడులను పలు దేశాలు ఖండిస్తున్నాయి. పౌరుల విషయంలో ఒక నిర్ణయానికి రాకుండా రఫాను ఆక్రమించుకోవాలనుకోవడం సరికాదని అమెరికా వాదిస్తోంది. గాజా జనాభాలో సగం మంది అక్కడే తలదాచుకుంటున్నారని యూకే విదేశాంగ మంత్రి డేవిడ్ కామెరూన్ అన్నారు. వేలాది మంది సామాన్య పౌరులు మరణించే ప్రమాదం ఉందని నెదర్లాండ్స్ ఆందోళన వ్యక్తం చేసింది. ఇజ్రాయెల్ ఈ విషయంలో వెనక్కి తగ్గకపోతే తీవ్ర పరిణామాలుంటాయని సౌదీ అరేబియా హెచ్చరించింది.

యూఏఈ పర్యటనకు ప్రధాని

రెండురోజులపాటు టూర్



దుబాయ్ : ప్రధాని మోడీ 13, 14 తేదీల్లో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) పర్యటనకు వెళ్లనున్నారు. తొలిరోజున యూఏఈ అధ్యక్షుడు షేక్ మొహమ్మద్ బిన్ జాయేద్ అల్ నహ్యాన్‌తో సమావేశమై విస్తృత చర్చలు జరుపుతారు.

అలాగే రాజధాని నగరమైన అబుధాబిలో నిర్మించిన తొలి హిందూ ఆలయాన్ని మోడీ ప్రారంభిస్తారు. ఈ సందర్భంగా అక్కడ ఉంటున్న ప్రవాస భారతీయులను ఉద్దేశించి మాట్లాడుతారు. 2015 నుంచి యూఏఈకి ఇది ప్రధాని జరపనున్న ఏడో పర్యటనగా భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ శనివారం ఒక ప్రకటనలో తెలిపింది. మోడీ, అల్ నహ్యాన్ భేటీలో ఇరు దేశాల వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని విస్తరించడం, బలోపేతం చేయడంపై నేతలిద్దరూ చర్చిస్తారు. ఉభయులకూ ప్రయోజనకరమైన ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపై కూడా వీరు మాట్లాడుకోనున్నారు. దుబాయ్ కేంద్రంగా జరిగే వరల్డ్ గవర్నమెంట్ సమ్మిట్ - 2024కు గౌరవ అతిథిగానూ ప్రధాని హాజరై ప్రసంగిస్తారు.

జేఎన్‌యూలో ఏబీవీపీ దౌర్జన్యం



న్యూఢిల్లీ : జవహర్‌లాల్ నెహ్రూ విశ్వ విద్యాలయం(జేఎన్‌యూ)లో బీజేపీ అనుబంధ విద్యార్థి సంఘం ఏబీవీపీ మరోమారు కండకావరాన్ని ప్రదర్శించింది. గుర్తింపు విద్యార్థి సంఘం ఎన్నికల ముందు శుక్రవారం సాయంత్రం యూనియన్ జనరల్ బాడీ సమావేశం నిర్వహిస్తుండగా.. మారణాయుధాలతో సమావేశ మందిరంలోకి చొచ్చుకొచ్చిన ఏబీవీపీ కార్యకర్తలు విచక్షణరాహిత్యంగా దాడులకు పాల్పడ్డారు. ఈ దాడిలో ఎస్ఎఫ్ఐ నేత, జేఎన్‌యూ అధ్యక్షులు ఐషి ఘోష్‌తో సహా పలువురు గాయపడ్డారు. ఎస్ఎఫ్ఐ నాయకులు, పరిశోధక విద్యార్థి ఉన్మేష్ తలపై తీవ్ర గాయమైంది. ఎన్నికలు జరిగితే ఘోర పరాజయం తప్పదన్న భయంతోనే క్యాంపస్‌లో ఏబీవీపీ, కాషాయ మూకలు హింసకు తెరలేపారని ఎస్ఎఫ్ఐ తదితర సంఘాల నాయకులు విమర్శించారు. ఈ హింసాకాండ నేపథ్యంలో జనరల్ బాడీ సమావేశాన్ని సోమవారానికి వాయిదా వేసినట్లు ఐషి ఘోష్ తెలిపారు. ఛండీగఢ్ మేయర్ ఎన్నికల తరహాలో ఇక్కడ విద్యార్థి గుర్తింపు సంఘ ఎన్నికలను కూడా రిగ్గింగ్ చేసేందుకు ఏబీవీపీ ప్రయత్నిస్తోందన్నారు. కాగా, ఢిల్లీ యూనివర్సిటీలో శుక్రవారం రాత్రి ఏఐఎస్ఏ నిర్వహించిన కార్యక్రమంలోనూ ఏబీవీపీ కార్యకర్తలు విద్యార్థులపైనా, ఉపాధ్యాయులపైనా దాడులకు పాల్పడింది.

అదుపుతప్పి జనంపై దూసుకెళ్లిన మిల్క్‌వ్యాన్

- ముగ్గురు మృతి..16 మందికి గాయాలు
- సిక్కింలో రోడ్డు ప్రమాదం



గ్యాంగ్‌టక్ : రద్దీగా ఉన్న ప్రాంతంలో పాలట్యాంకర్ అదుపుతప్పి జనాల్లోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో ముగ్గురు చనిపోగా,16 మందికి గాయాలయ్యాయి. సిక్కిం రాష్ట్రం గ్యాంగ్‌టక్ జిల్లాలోని రాణిపూల్ మేళా మైదానంలో శనివారం రాత్రి ఈ ఘటన చోటుచేసుకుంది. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. వివరాల్లోకి వెళ్తే.. సిక్కింగ్ రాజధాని గ్యాంగ్‌టక్‌కు 11 కిలోమీటర్ల దూరంలోని రాణిపూల్ మేళా గ్రౌండ్‌లో టొంబోలా ఆడేందుకు జనం భారీగా వచ్చారు. అటుగా వచ్చిన ఓ పాల ట్యాంకర్ అదుపుతప్పి మైదానంలోని జనంపైకి దూసుకెళ్లింది. స్థానికులు హుటాహుటిన వారిని ఆస్పత్రికి తరలించారు. వారిలో ఇద్దరు అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. చికిత్స పొందుతూ మరో వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. దాంతో మొత్తం ముగ్గురు మరణించినట్లయ్యింది. అయితే గాయపడిన వారిలో మరో ఐదుగురి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. కాగా, ప్రమాదంపై సిక్కిం ముఖ్యమంత్రి ప్రేమ్‌సింగ్ తమాంగ్ స్పందించారు. ఘటన తనను తీవ్రంగా కలచివేసిందని పేర్కొన్నారు. మృతుల కుటుంబసభ్యులకు రూ.5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందేలా చూడాలని అధికారులను సీఎం ఆదేశించారు.

హెలికాప్టర్ కూలి.. బ్యాంకు సీఈవో సహా ఆరుగురు మృతి

అమెరికాలో ఘోరప్రమాదం

కాలిఫోర్నియా: ఇటీవలే అమెరికాలోని శాన్ డియాగో వద్ద ఓ సైనిక హెలికాప్టర్ కూలి ఐదుగురు మెరైన్‌కోర్ సిబ్బంది చనిపోయారు. ఆ తర్వాత కొన్ని రోజులకే మరో ఘోర దుర్ఘటన చోటుచేసుకుంది. అమెరికాలో హెలికాప్టర్ అదుపుతప్పి కుప్పకూలిపోవడంతో నైజీరియాకు చెందిన అతి పెద్ద బ్యాంక్ సీఈవో సహ ఆరుగురు చనిపోయారు.

గత శుక్రవారం రాత్రి సమయంలో అమెరికాలోని కాలిఫోర్నియా-నెవడా సరిహద్దుల్లో 'యాక్సెస్ బ్యాంక్' సీఈవో హెర్బర్ట్ విగ్వే తన భార్య, కుమారుడు మరికొందరితో కలిసి యూరోకాప్టర్ ఈసీ 130 లో మోజువా ఎడారిపై ప్రయాణిస్తుండగా, శాన్ బెనార్డినో కౌంటీ వద్ద దాదాపు 3 వేల అడుగుల ఎత్తు నుంచి హెలికాప్టర్ కుప్పకూలింది. ఈ ఘోర దుర్ఘటనలో హెలికాప్టర్‌లోని వారంతా మృతి చెందారు. ఘటనా స్థలానికి సమీపంలో ఉన్న ఐ-15 జాతీయ రహదారిపై ప్రయాణిస్తున్నవారు ప్రమాదాన్ని గమనించి వెంటనే 911కు కాల్ చేశారు. ఈ ప్రమాదంపై ఎఫ్ఏఏ దర్యాప్తు చేపట్టింది. మృతుల్లో నైజీరియాకు చెందిన ఎన్‌జీఎక్స్ గ్రూపు మాజీ చైర్మెన్ అబింబోలా, ఇద్దరు పైలట్లు కూడా ఉన్నారు. 'ఆఫ్రికా బ్యాంకింగ్ రంగానికి ఇది పెద్దషాక్' అని వరల్డ్ ట్రేడ్ ఆర్గనైజేషన్ డైరెక్టర్ జనరల్ ఎవాలా ఎక్స్‌లో పోస్టు చేశారు. హెర్బర్ట్ విగ్వే గతంలో గ్యారెంటీ ట్రస్ట్ బ్యాంక్‌లో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా పనిచేశారు. నైజీరియా 'యాక్సెస్ బ్యాంక్' ఆఫ్రికాలోని పలు దేశాల్లో సేవలందిస్తోంది.





ఇండ్ల కూల్చివేత ఫ్యాషనైంది!

- కూల్చివేత చివరి చర్యగా ఉండాలి..


అధికారుల తీరుపై మధ్యప్రదేశ్ హైకోర్టు అసహనం

భోపాల్: మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయినికి చెందిన ఓ మహిళ ఇల్లు కూల్చివేతపై విచారణ సందర్భంగా ఆ రాష్ట్ర హైకోర్టు ఇండోర్ బెంచ్ కీలక వ్యాఖ్యలు చేసింది. మున్సిపల్ అధికారులు ఆమె ఇంటిని తప్పుగా కూల్చివేశారని పేర్కొన్న న్యాయస్థానం.. సరైన ప్రక్రియ అనుసరించకుండా ఇండ్లు కూల్చివేయడం స్థానిక పాలనా సంస్థలు, అధికారులకు 'ఫ్యాషన్' అయిపోయిందంటూ అసహనం వ్యక్తం చేసింది. బాధిత మహిళకు రూ. లక్ష పరిహారం చెల్లించాలని ఆదేశించింది.

అధికారులు సహజ న్యాయ సూత్రాన్ని పాటించకుండా ఇష్టానుసారం ఇండ్లు కూల్చివేయడం..దానికి సంబంధించిన వార్త మీడియాలో వచ్చేలా చేయడం ఫ్యాషన్ అయిపోయిందని జస్టిస్ వివేక్ రుసియా నేతృత్వంలోని ధర్మాసనం వ్యాఖ్యానించింది. కూల్చివేత అనేది 'చివరి చర్య'గా ఉండాలని, అది కూడా ఇంటిని క్రమబద్ధీకరించుకొనేందుకు యజమానికి సరైన అవకాశం ఇచ్చిన తర్వాత చేపట్టాలని అభిప్రాయపడింది.

కేరళ చిత్రకారుడు ఎ.రామచంద్రన్ కన్నుమూత

రంగుల చిత్రకళతో అద్భుతాల సృష్టికర్త



తిరువనంతపురం: ప్రఖ్యాత చిత్రకారుడు, పద్మభూషణ్ అవార్డు గ్రహీత ఎ.రామచంద్రన్ (89) సుదీర్ఘకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం ఢిల్లీలోని తన నివాసంలో కన్నుమూశారు. సోమవారం అంత్యక్రియలు జరుగుతాయని ఆయన కుమారుడు రాహుల్ తెలిపారు. కేరళలో జన్మించిన రామచంద్రన్ రంగుల చిత్రకళతో అద్భుతాలు సృష్టించారు. 2005లో కేంద్ర ప్రభుత్వం ఆయనను పద్మభూషణ్‌తో సత్కరించింది. గ్రామీణ జీవితం, పురాణాల ప్రభావంతో రామచంద్రన్ చిత్రాలు ప్రపంచఖ్యాతి పొందాయని కేరళ గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్ ఫేస్‌బుక్ పోస్టు ద్వారా నివాళులు అర్పించారు. అంతర్జాతీయ కళాకారుడైన రామచంద్రన్ ఆధునిక చిత్రకళను ఔపోసన పట్టి, అందులోని పోకడలపై పలు వ్యాసాలు రాశారని కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేసింది.

సెంచరీ దాటిన ఇమ్రాన్ పార్టీ

ఇస్లామాబాద్: పాకిస్థాన్‌లో ఎట్టకేలకు ఓట్ల లెక్కింపు ప్రక్రియ పూర్తయినట్టు సమాచారం. సార్వత్రిక ఎన్నికల తుది ఫలితాల ను ఎన్నికల సంఘం ప్రకటించింది. జైల్లో ఉన్న మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ పార్టీ 'పాకిస్థాన్ తెహ్రీకే ఇన్సాఫ్ (పీటీఐ)' బలపర్చిన అభ్యర్థులు అత్యధికంగా 101 స్థానాల్లో గెలిచారు. మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్‌కు చెందిన 'పీఎంఎల్-ఎన్' పార్టీ 75 సీట్లు దక్కించుకుంది. బిలావల్ జర్దారీ భుట్టోకు చెందిన 'పీపీపీ'కి 54 సీట్లు లభించగా, 'ఎంక్యూఎం-పీ' పార్టీకి 17 సీట్లు వచ్చాయి. మిగిలిన స్థానాలను ఇతర పార్టీలు గెలుచుకున్నాయి.

ఇక్కడి జాతీయ అసెంబ్లీలో మొత్తం 336 సీట్లు ఉన్నాయి. ఇందులో 266 స్థానాలకు నేరుగా ఎన్నికలు జరుగుతాయి. మిగతా 70 స్థానాలను మైనారిటీలకు, మహిళలకు కేటాయిస్తారు. ఓ స్థానంలో అభ్యర్థి చనిపోవడంతో 265 సీట్లకే గురువారం ఎన్నికలు నిర్వహించారు. సుదీర్ఘంగా సాగిన ఓట్ల లెక్కింపు అనంతరం 264 స్థానాల ఫలితాలను ఎన్నికల సంఘం విడుదల చేసింది. అవకతవకల ఫిర్యాదుల నేపథ్యంలో పంజాబ్ ప్రావిన్స్‌లోని 'ఎన్ఏ-88' సీటు ఫలితాలను నిలిపేసింది. పంజాబ్, సింధ్, ఖైబర్-పఖ్తుంక్వా ప్రావిన్సుల అసెంబ్లీల ఫలితాలూ వెల్లడయ్యాయి. బలూచిస్థాన్‌లోని మూడు నియోజకవర్గాల ఫలితాలు పెండింగ్‌లో ఉన్నాయి.పాక్‌లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలంటే.. 265 స్థానాల్లో పార్టీ 133 సీట్లు గెలవాలి. ఈ క్రమంలోనే 'పీపీపీ'తో కలిసి సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు 'పీఎంఎల్-ఎన్' ప్రయత్నాలను ముమ్మరం చేసింది. ఇందుకు కలిసి రావాలని 'పీటీఐ' మినహా మిగిలిన పక్షాలకు పీఎంఎల్-ఎన్ అధినేత నవాజ్ షరీఫ్ పిలుపునిచ్చారు. వాటితో చర్చించే బాధ్యతను సోదరుడు షెహబాజ్ షరీఫ్‌కు అప్పగించారు. నవాజ్‌కు అనుకూలంగా ఏకంగా సైన్యాధ్యక్షుడు ఆసీమ్ మునీర్ కూడా రంగంలోకి దిగారు. దేశంలో ప్రజాస్వామ్య శక్తులన్నీ కలిసి ప్రభుత్వం ఏర్పాటు చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

మేడారం జాతర ట్రస్ట్ బోర్డు నియామకం

- అధ్యక్షులుగా అర్రెం లచ్చుపటేల్

నవతెలంగాణ -తాడ్వాయి



గిరిజనుల ఆరాధ్యదైవం ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని మేడారం సమ్మక్క-సారలమ్మ మహా జాతరకు సంబంధించి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. జాతర ఏర్పాట్లను పర్యవేక్షించడానికి మేడారం జాతర ట్రస్ట్ బోర్డు కమిటీ మెంబర్లను నియమించింది. 14మందితో కూడిన కమిటీని నియమిస్తూ దేవాదాయ శాఖ కమిషనర్ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. మేడారం ట్రస్ట్‌బోర్డ్ ఉత్సవ కమిటీ చైర్మెన్‌గా అర్రెం లచ్చుపటేల్, సభ్యులుగా మిల్కూరి ఐలయ్య, కోడి గోపాల్, గంగెర్ల రాజరత్నం, కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, యాప అశోక్, పోరిక నారాయణ సింగ్, ముంజాల బిక్షపతిగౌడ్, సుంచ హైమావతి, చామర్తి కిషోర్, కోరం అబ్బయ్య, ఆలం శశిధర్, వద్దిరాజు రవిచంద్ర, అంకం కృష్ణస్వామి, ఎక్సాఫిషియో మెంబర్‌గా సిద్దబోయిన జగ్గారావు నియమితులయ్యారు. ఈ నెల 15వ తేదీన దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, మంత్రి డాక్టర్ సీతక్క సమక్షంలో ట్రస్ట్‌బోర్డు అధ్యక్షులు, కమిటీ సభ్యులు ప్రమాణస్వీకారం చేయనున్నారు.

సీఎం రేవంత్‌రెడ్డితో బొంతు రామ్మోహన్ భేటీ

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డిని జీహెచ్ఎంసీ మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ భేటీ అయ్యారు. ఆదివారం హైదరాబాద్‌లోని సీఎం నివాసంలో ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. పలు అంశాలపై చర్చించారు. ఈ భేటీలో సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డితోపాటు పలువురు కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు. సీఎంను కలవడంతో ఆయన బీఆర్ఎస్‌ను వీడుతారనే ప్రచారం జరుగుతున్నది.

ప్రతిపక్షంపై దూకుడే...

(మొదటి పేజీ తరువాయి)

అసెంబ్లీలో వ్యవహరించాల్సిన వ్యూహాన్ని కూడా వివరించారు. అలాగే కృష్ణా నదిపై ప్రాజెక్టులను బోర్డుకు అప్పగించే విషయంలో నెలకొన్న వివాదంపైనా ప్రజాప్రతినిధులకు స్పష్టత ఇచ్చారు. గడచిన పదేండ్లలో కేసీఆర్ ప్రభుత్వమే కృష్ణా ప్రాజెక్టులను బోర్డుకు అప్పగిస్తామని కేంద్ర సమావేశాల్లో సంతకాలు చేసి రావడం, రాష్ట్రంలో అందుకు భిన్నంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై బురదచల్లే ప్రయత్నం చేయడం వంటి పలు అంశాలపై సుదీర్ఘ చర్చ జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు ఎవరెవరు ఏఏ అంశాలు మాట్లాడాలో కూడా వారికి దిశానిర్దేశం చేశారు. అలాగే 13వ తేదీ కాళేశ్వరం ప్రాజెక్ట్‌లోని మేడిగడ్డ బ్యారేజ్‌ను సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యేలు సందర్శించనున్నారు. దీనిపై రేపు సాయంత్రం నిర్ణయం తీసుకోవాలని భావించినట్టు సమాచారం. ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రతిపక్షనేత కే చంద్రశేఖరరావు సహా బీఆర్ఎస్, బీజేపీ,ఎంఐఎం ఎమ్మెల్యేలను కూడా మేడిగడ్డకు రావాలని ఆహ్వానించిన విషయం తెలిసిందే.

కేసీఆర్‌వి సెంటిమెంట్ రాజకీయాలు
ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

కృష్ణా జలాలపై సోమవారం అసెంబ్లీలో స్పష్టత ఇస్తామని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య చెప్పారు. ప్రజాభవన్‌లో ప్రాజెక్టులపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ అనంతరం ఆయన్ని కలిసిన విలేకరులతో మాట్లాడారు. మంగళవారం నల్గొండలో మాజీ సీఎం కేసీఆర్ మీటింగ్ మొదలయ్యేలోపు తెలంగాణ ప్రజలకు నిజాలు చెప్పేస్తామన్నారు. ఏపీ సీఎం జగన్ కోసం కేసీఆర్ తెలంగాణ నీళ్లను ఆంధ్రప్రదేశ్‌కి తరలించారనీ, ఇప్పుడు సెంటిమెంట్ వాడుకుందామని చూస్తే ప్రజలు బుద్ధి చెప్తారని విమర్శించారు. ప్రజల్లో సెంటిమెంట్ రగిల్చి ఓట్లు కొల్లగొట్టడంలో కేసీఆర్ దిట్ట అనీ, ఎన్నికల్లో ఓట్ల కోసం పోలింగ్ రోజు డ్రామాలు చేశారనీ, ఇరిగేషన్ ప్రాజెక్టుల్లో దోచుకున్న నిధుల్ని ఎన్నికలకు వాడుతున్నారని ఆరోపించారు.

పాత పెన్షన్ విధానం అమలు చేయాలి

ఎన్ఎంఓపీఎస్ సెక్రటరీ జనరల్ స్థిత ప్రజ్ఞ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తెలంగాణ కర్ణాటక రాష్ట్రాల్లో సీపీఎస్ ఉద్యోగుల కంట్రిబ్యూషన్‌ను తక్షణం నిలిపివేసి, పాత పెన్షన్ విధానం అమలు దిశగా అడుగులు వేయాలని నేషనల్ మూమెంట్ ఫర్ ఓల్డ్ పెన్షన్ స్కీం జాతీయ ప్రధాన కార్యదర్శి సెక్రటరీ జనరల్ స్థితప్రజ్ఞ ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 9న పబ్లిక్ గ్రౌండ్ రంగ్‌పోలో జరిగిన రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సదస్సు లో సిక్కిం ముఖ్యమంత్రి ప్రేమ్ సింగ్ తమాంగ్ ఏప్రిల్ 1, 2006 నుంచి నియమితులైన వారికి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిస్తున్నట్లు ప్రకటించటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈశాన్య రాష్ట్రాల్లో పాత పెన్షన్ పునరుద్ధరించిన మొదటి రాష్ట్రంగా సిక్కిం అవతరించిందని తెలిపారు. ఈ సమావేశంలో తెలంగాణ సీపీఎస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్వల్ శ్రీకాంత్, కోశాధికారి నరేష్ గౌడ్ లు పాల్గొన్నారు.

కానిస్టేబుళ్ల శిక్షణ ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించిన అభిలాష బిస్త్

- 19 నుంచి ప్రారంభం కానున్న ట్రైనింగ్

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి : రాష్ట్రంలో 15వేల మంది కానిస్టేబుళ్లకు ఈనెల 19 నుంచి శిక్షణ ప్రారంభమవుతున్న కారణంగా అందుకు తగిన ఏర్పాట్లు ఏ మేరకు జరిగాయన్న విషయమై తమ ట్రైనింగ్ విభాగం అధికారులతో అదనపు డీజీ అభిలాష బిస్త్ సమీక్షించారు. పోలీస్ ట్రైనింగ్ కాలేజీలు, జిల్లా ట్రైనింగ్ కాలేజీలు, సీటీసీలు మొదలుకొని పోలీస్ అకాడమీలో కొత్త కానిస్టేబుళ్ల శిక్షణ కోసం ఏర్పాట్లు చురుకుగా సాగుతున్నాయి. సివిల్, ఏఆర్, టీఎస్ఎస్‌పీ, ఐటీ, పీటీఓలకు ఎంపికైన కానిస్టేబుళ్లను ఈనెల 17, 18 తేదీల్లో తమ యూనిట్లకు వచ్చి వారికి కేటాయించిన ట్రైనింగ్ కిట్లను తీసుకోవాల్సిందిగా ఇప్పటికే ఆదేశాలు జారీ అయ్యాయి. అనంతరం 19వ తేదీ నుంచి రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో ఉన్న పీటీసీలు, డీటీసీలు, సీటీసీలలో వీరి శిక్షణను ప్రారంభించనున్నారు.

సామాజిక న్యాయం సమాధి

- ప్రమాదకర బీజేపీని ఎన్నికల్లో ఓడించాలి : కేవీపీఎస్ రాష్ట్ర అధ్యక్షులు జాన్‌వెస్లీ
- రాజ్యాంగ రక్షణ కోసం పూలే, అంబేద్కర్ జన జాతరలు :కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.స్కైలాబ్ బాబు



నవతెలంగాణ- ఖమ్మం

రాజ్యాంగంపై ప్రమాణం చేసిన బీజేపీ నేతలు సామాజిక న్యాయాన్ని సమాధి చేస్తున్నారని, రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఆ పార్టీని ఓడించడం ద్వారా రాజ్యాంగ హక్కులను రక్షించుకోవాలని కేవీపీఎస్ రాష్ట్ర అధ్యక్షులు జాన్‌వెస్లీ పిలుపునిచ్చారు. ఆదివారం ఖమ్మంలోని జిల్లా పరిషత్ మీటింగ్ హాల్‌లో కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సమావేశం ప్రారంభమైంది. తొలుత కేవీపీఎస్ జెండాను జాన్‌వెస్లీ ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పదేండ్ల బీజేపీ పాలనలో భారత రాజ్యాంగం ప్రమాదపుటంచుల్లో పడిందని, ఎన్నికల్లో ఆ పార్టీని ఓడించాలని, మనువాద విధానాలను మట్టిలో పాతరెయ్యాలని అన్నారు. రాజ్యాంగ మూలస్తంభాలను బీజేపీ కూల్చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. మతోన్మాదం, దేవుడు మనోభావాల పేరుతో పేదల హక్కులను హరిస్తున్నారని విమర్శించారు. కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తప్పెట్ల స్కైలాబ్‌బాబు మాట్లాడుతూ.. బీజేపీని ఈ పార్లమెంట్ ఎన్నికల్లో అడ్డుకోకపోతే దేశాన్ని రక్షించుకోవడానికి ఎంతో కష్టపడాల్సి వస్తుందన్నారు. రాజ్యాంగ ధ్వంసాన్ని నిరోధించకపోతే దేశానికి, స్వాతంత్ర్యానికి ద్రోహం చేసినట్లే అన్నారు. న్యూస్‌క్లిక్‌పై దాడులు, మీడియాపై ఆధిపత్యం, జర్నలిస్టులపై కేసులు బీజేపీ ప్రభుత్వ నిరంకుశత్వానికి నిదర్శనమని చెప్పారు. రాజ్యాంగ హక్కుల రక్షణ కోసం పూలే, అంబేద్కర్ జన జాతర ద్వారా దళితులను చైతన్యవంతం చేస్తున్నామన్నారు. సమావేశానికి కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమెల మాణిక్యం, పల్లెర్ల లలిత అధ్యక్షత వహించారు. సమావేశం ప్రారంభానికి ముందు సామాజిక, ప్రజాఉద్యమ అమరవీరులకు రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు.

సమావేశంలో కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు నాగార్జున, నందిపాటి మనోహర్, అరూరి కుమార్, రాష్ట్ర సహాయ కార్యదర్శులు దయ్యపు రాధాకృష్ణ, తిప్పారపు సురేష్, దుర్గం దినకర్, కోట గోపి, మంద సంపత్, డి.రామ్మూర్తి, ఖమ్మం జిల్లా అధ్యక్షులు ముత్తమల ప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు కొమ్ము శ్రీను, నకిరేకంటి చిరంజీవి, మట్టి దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్టపైకి ఆటోల ప్రారంభం

మాట ఇచ్చా.. నిలబెట్టుకున్నా : ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



నవతెలంగాణ-యాదగిరిగుట్ట

తమ ప్రభుత్వం వచ్చాక ఆటోలను కొండపైకి అనుమతిస్తామని ఎన్నికల ముందు ఆటో కార్మికులకు హామీ ఇచ్చానని, ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటున్నానని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య తెలిపారు. ఆదివారం యాదాద్రిభువనగిరి జిల్లాలోని యాదగిరిగుట్ట లక్ష్మీనర్సింహస్వామి కొండపైకి ఆటోల రాకపోకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గుట్టను అభివృద్ధి చేస్తే ఉపాధి దొరుకుతుందనుకుంటే 1000 కుటుంబాల్ని గత ప్రభుత్వం చిందరవందర చేసిందని ఆరోపించారు. వారిలో ఆటో కార్మికులూ ఉన్నారన్నారు.

తనపై నమ్మకంతో పట్టణంలో 80శాతం మంది ఓట్లు వేశారని, వారి రుణం తీర్చుకునేందుకు ఎంత దూరమైనా వెళ్తానన్నారు. అందులో మొదటి అడుగుగా కొండపైకి ఆటోలు వెళ్లడాన్ని తీసుకుంటున్నానన్నారు. కొండపైకి ఆటోలు ప్రారంభం కావడంతో సుమారు 400 కుటుంబాల్లో ఆనందం వెల్లివిరుస్తోందని చెప్పారు. దుకాణాలు కోల్పోయిన వారికి 140 మందికి ప్లాట్లు పంచామన్నారు. సందర్శకుల ఇబ్బందులు తీర్చడానికి రూ.20 కోట్లతో డార్మెంటల్ నిర్మాణం చేపడుతున్నామన్నారు. కొబ్బరి కాయ కొట్టేందుకు స్థలాలను ఏర్పాటు చేశామని, టాయిలెట్లు, బాత్రూంలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. కొండపైన షాపులను పెంచేందుకు కూడా నిర్ణయం తీసుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ హనుమంత్ జే జెండగె, డీసీపీ రాజేష్‌చంద్ర, అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి, దేవస్థానం ఈవో రామకృష్ణారావు, అనువంశిక ధర్మకర్త నర్సింహామూర్తి, కాంగ్రెస్ నాయకులు అండెం సంజీవరెడ్డి, బండ్రు శోభారాణి, జనగాం ఉపేందర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మెన్ ఎరుకల సుధాహేమేందర్‌గౌడ్, ఎంపీపీ చీర శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

'గురుకులం'లో విద్యార్థిని ఆత్మహత్య

- ఇమాంపేట బాలికల గురుకుల పాఠశాలలో ఘటన
- కుటుంబీకులు, బీఎస్పీ, ప్రజాసంఘాల ధర్నా
- జిల్లా కేంద్రంలో ఉద్రిక్తత
- కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, ఎక్స్‌గ్రేషియాకు ప్రభుత్వానికి ప్రతిపాదన : అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి



నవతెలంగాణ-సూర్యాపేట

సూర్యాపేట మండలం ఇమాంపేటలోని సాంఘిక సంక్షేమ ఎస్సీ బాలికల గురుకుల పాఠశాలలో శనివారం రాత్రి ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య కలకలం రేపింది. సూర్యాపేట పట్టణంలోని ఇందిరమ్మ కాలనీకి చెందిన వెంకన్న, భాగ్యమ్మల కుమార్తె దగ్గుపాటి వైష్ణవి(17) గురుకుల పాఠశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం బైపీసీ చదువుతోంది. శనివారం సాయంత్రం ఫేర్‌వెల్ డేలో వైష్ణవి పాల్గొన్నది. ఇదే సమయంలో తల్లికి వీడియో కాల్ చేసి ఫేర్‌వెల్ పార్టీ గురించి చెబుతూ.. చూపించింది. ఆ తర్వాత రాత్రి డార్మిటరీ హాల్‌కు వెళ్లిన వైష్ణవి ఫ్యాన్‌కు ఉరేసుకుంది. అయితే హాల్‌కు వెళ్లిన వైష్ణవి ఎంతకీ తిరిగి రాకపోవడంతో తోటి విద్యార్థినులు వెళ్లి చూడగా.. ఫ్యాన్‌కు వేలాడుతూ కనిపించింది. వెంటనే ఆమెను కిందకు దించి రక్షించేందుకు యత్నించారు. ఉపాధ్యాయులు, సిబ్బంది సమాచారం ఇచ్చారు. వైష్ణవి కొన ఊపిరితో ఉండటంతో అంబులెన్సులో ఏరియా ఆస్పత్రికి తరలించారు. అయితే, పరీక్షించిన వైద్యులు వైష్ణవి మృతిచెందినట్టు చెప్పారు. హాస్టల్ సిబ్బంది ఈ విషయాన్ని విద్యార్థిని తల్లిదండ్రులకు తెలియజేయడంతో వారు ఏరియా ఆస్పత్రికి వచ్చారు. కూతురును విగతజీవిగా చూసి బోరున విలపించారు. శనివారం సాయంత్రం పాఠశాలలో ఫేర్‌వెల్ డే ఫంక్షన్ వీడియో కాల్‌తో తమతో నవ్వుతూ మాట్లాడిందని, ఇంతలోనే ఇలా ఎలా జరిగిందంటూ కన్నీటి పర్యంతమయ్యారు. తమ కూతురు కొన్ని రోజుల కింద ఇంటికి వచ్చిన సమయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కలిసి ఎలా చదువుతున్నావని పలకరించారని చెప్పారు. హాస్టల్‌లో అన్నం బాగుండటం లేదని, రాళ్లు వస్తున్నాయని చెప్పగా.. అక్కడి నుంచే మున్సిపల్ చైర్‌పర్సన్ ఫోన్‌లో ప్రిన్సిపాల్‌తో మాట్లాడారని చెప్పారు. అప్పటి నుంచే వైష్ణవిని వేధించారని.. హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరిస్తున్నారని ఆరోపించారు. వైష్ణవి మృతదేహంపై గాయాలు ఉండటంతో తల్లిదండ్రులు అనుమానాలు వ్యక్తం చేశారు.

కళాశాల ఎదుట ఆందోళన

విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివారం గురుకుల కళాశాల ముందు కుటుంబ సభ్యులు, బంధువులు ఆందోళనకు దిగారు. పోలీసులు అక్కడికి చేరుకుని వారికి నచ్చజెప్పారు. ఎస్ఎఫ్ఐ, కేవీపీఎస్, ఐద్వా ఆధ్వర్యంలోనూ కళాశాల ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్‌వర్మ మాట్లాడుతూ.. వైష్ణవి అనుమానస్పద మృతిపై న్యాయ విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి కోటగోపి, ఐద్వా జిల్లా కార్యదర్శి మేకనబోయిన సైదమ్మ మాట్లాడారు. విద్యార్థిని కుటుంబ సభ్యులకు ఎక్స్‌గ్రేషియా చెల్లించి, ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని కోరారు. బీఎస్పీ ఆధ్వర్యంలో జరిగిన ధర్నాలో రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ.. కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, కోటి రూపాయల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, విద్యాలయంలో సైక్రియాటిస్ట్‌ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సంఘటనా స్థలానికి చేరుకున్న జిల్లా అధికారులు, పోలీసులు ఆందోళన చేస్తున్న వారికి నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. అయినా వినకపోవడంతో అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి అక్కడికి వచ్చి ఆందోళనకారులతో మాట్లాడారు. కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, ఎక్స్‌గ్రేషియా చెల్లింపు కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతామని హామీ ఇచ్చారు. అదేవిధంగా విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. మరోవైపు ఈ ఘటనపై ప్రిన్సిపాల్ ఝాన్సీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు.

మేడారం జాతర పనులన్నీ పూర్తి

- 23న రాష్ట్రపతి, సీఎం, గవర్నర్ రాక
- మంత్రి డాక్టర్ దనసరి సీతక్క

నవతెలంగాణ - ములుగు/తాడ్వాయి



మేడారం మహా జాతరకు అన్ని ఏర్పాట్లు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసినట్టు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి స్త్రీ-శిశు సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ అనసూయ సీతక్క తెలిపారు. ఆదివారం ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని మేడారం సమ్మక్క సారలమ్మ వన దేవతల ప్రాంతాన్ని అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. మేడారం జాతరకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని, సందర్శకులు పెద్ద ఎత్తున తరలివచ్చే అవకాశం ఉన్నదని అన్నారు. ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అధికారులు అన్ని విధాలుగా సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. జాతరకు వచ్చే మహిళలకు ఉచిత బస్ ప్రయాణం కల్పిస్తుందని, ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా పోలీసులు చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. ఈ నెల 23న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, గవర్నర్‌తో పాటు రాష్ట్రపతి వచ్చే అవకాశం ఉందని, సందర్శకులకు దర్శనం కోసం లైన్ల సంఖ్యను పెంచినట్టు చెప్పారు. ఫిబ్రవరి 21 నుంచి 24 వరకు సమ్మక్క, సారలమ్మ జాతర జరగనుందని చెప్పారు. జంపన్నవాగుపై స్నాన ఘట్టాలు, క్యూ లైన్లు, తాగునీరు, రోడ్లు, బస్టాండ్ పనులు పూర్తయ్యాయన్నారు. అనంతరం వెంకటాపూర్ మండల పాలంపేట గ్రామంలో రూ.90లక్షలతో నూతనంగా నిర్మిస్తున్న వృద్ధాశ్రమ భవన నిర్మాణ పనులను మంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు) శ్రీజ, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు ఉన్నారు.

గిరిజనం బాధలు తీరేనా..?

(మొదటి పేజీ తరువాయి)

పంపిణీ చేసినా.. అనేక మందిని విస్మరించింది. మరోపక్క ఏజెన్సీ ప్రాంతంలో రోడ్లు, వాగులపై వంతెనలు లేక అత్యవసర పరిస్థితిలో ఆస్పత్రికి వెళ్లలేని పరిస్థితి. సోమవారం కేస్లాపూర్‌లో గిరిజన దర్బార్ జరగనుంది. ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి మంత్రి దనసరి అనసూయ(సీతక్క) హాజరుకానున్న నేపథ్యంలో ఇప్పటికైనా తమ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని గిరిజనులు ఆశిస్తున్నారు.

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 1509 గ్రామ పంచాయతీలు ఉండగా ఇందులో సగానికి పైగా పంచాయతీలు ఏజెన్సీ ప్రాంతంలో ఉన్నాయి. గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రత్యేకంగా ఐటీడీఏ ఏర్పడినా.. గిరి గ్రామాల్లో ఇప్పటికీ మౌలిక సదుపాయాలు కల్పించడం లేదు. ఇప్పటికీ అనేక పల్లెలకు రోడ్డు మార్గం లేదు. వాగులు, వంకలు దాటుతూ అతి కష్టం మీద సమీప గ్రామాలు, మండల కేంద్రాలకు వెళ్తుంటారు. వర్షాకాలంలో వాగులు పొంగిపొర్లడంతో వాటిని దాటలేక అనేక మంది గర్భిణీలు మార్గమధ్యలోనే ప్రసవించిన ఘటనలున్నాయి. గిరిజన దర్బార్ సందర్భంగా గత ప్రభుత్వం జిల్లాలో రూ.340కోట్లతో గ్రామాలకు కనెక్టివిటీ రోడ్లను నిర్మిస్తామని హామీనిచ్చినా.. పూర్తిస్థాయిలో నెరవేరలేదు.

పోడుకు దక్కని పరిష్కారం..!

ఆదివాసీ గిరిజనుల జీవనాధారమైన పోడు భూములకు సంపూర్ణ హక్కుల లభించడం లేదు. గత ప్రభుత్వం 47వేల హక్కుపత్రాలు పంపిణీ చేస్తున్నట్టు ప్రకటించింది. కానీ, ఉమ్మడి జిల్లాలో 66వేల మందికి పైగా లబ్దిదారులు 1.46లక్షల ఎకరాల కోసం దరఖాస్తులు చేసుకోగా.. సుమారు 20వేల మందికి మాత్రమే పంపిణీ చేసినట్టు తెలుస్తోంది. మరోపక్క హక్కుపత్రాల్లో తప్పులు దొర్లడంతో లబ్దిదారుల పరిస్థితి మళ్లీ మొదటికొచ్చింది. అనేక మందికి ఎకరాల్లో ఉన్న భూమిని గుంటల్లో పేర్కొనడంతో పంట రుణాలు, రైతుబంధు వంటి పథకాలు పొందలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీటితో పాటు జీఓ 3ని యథావిధిగా అమలు చేయాలని ఆదివాసులు డిమాండ్ చేస్తున్నారు. టైగర్ జోన్ పేరిట గిరి గ్రామాలను ఇతర చోటకు తరలించారని.. వాటిలో కనీస సౌకర్యాలు కల్పించలేదని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు.

తాగునీటికి తప్పని తిప్పలు..!

గత ప్రభుత్వం ఇంటింటికీ శుద్ధనీటిని అందించేందుకు మిషన్ భగీరథ పథకాన్ని తీసుకొచ్చింది. మారుమూల పల్లెల్లో కూడా ట్యాంకులు నిర్మించి పైప్‌లైన్లు వేసి ఇంటింటికీ నల్లాలు బిగించారు. కానీ నీటి సరఫరాలో అంతరాయం కలుగుతూనే ఉంది. అనేక పల్లెల్లో రెండు, మూడ్రోజులకు ఒకసారి నీటి సరఫరా జరుగుతుండటంతో గిరిపుత్రులు ఇప్పటికీ చెలిమెలు, వాగులు, బావుల మీదనే ఆధారపడాల్సి వస్తోంది. తరుచూ తాగునీటి సమస్య తలెత్తుతోందని ఇంద్రవెల్లి, ఉట్నూర్‌కు చెందిన ప్రజాప్రతినిధులు పలుమార్లు జడ్పీ సమావేశాల్లో ప్రస్తావించినా సమస్య పరిష్కారం కావడం లేదనే విమర్శలున్నాయి. మరోపక్క చారిత్రక సంపదకు నిలయంగా ఉన్న గోండు రాజుల కోటలు ఆనవాళ్లు కోల్పోతున్నాయని వాటిని అభివృద్ధి చేయాలని, ఆదివాసీ పుణ్యక్షేత్రాలను పరిరక్షించాలని ఆదివాసీ నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

ఆదివాసీ గిరిజనుల ఆకాంక్షలు నెరవేర్చాలి

ఉమ్మడి జిల్లాలోని ఆదివాసీ గిరిజనులు కొత్త ప్రభుత్వంపై అనేక ఆశలు పెట్టుకున్నారు. గత ప్రభుత్వం వీరి అభివృద్ధికి అనేక హామీలిచ్చి విస్మరించింది. విద్య, వైద్యం, ఇతర మౌలిక వసతులపై దృష్టిసారించాలి. ఐటీడీఏ కేంద్రంగా సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రితో పాటు ఇంజినీరింగ్ కళాశాల, యూనివర్సిటీ ఏర్పాటు చేయాలి. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతంలో బెల్టు షాపులు మూసేయాలి. ఆదివాసీ చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలి.



పూసం సచిన్, ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

'ప్రత్యేక' పరీక్ష..!

- ప్రత్యేకాధికారులదే పంచాయతీల బాధ్యత
- ఇప్పటికే సొంత శాఖ పనులతో సతమతం
- వేసవిలో నీటి కష్టాలు తీర్చే బాధ్యతా వీరిదే..
- ఇంటి పన్నుల వసూళ్ల భారం
- పారిశుధ్య పనులు సైతం వీరికే..

నవతెలంగాణ-సిటీబ్యూరో

సర్పంచుల పదవీకాలం ముగియడంతో ప్రత్యేకాధికారులకు గ్రామ పం చాయతీల బాధ్యతలను అప్పగించారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత జీపీ ఎలక్షన్స్ నిర్వహించనున్న నేపథ్యంలో అప్పటి వరకు పల్లె పాలన బాధ్యతలు చేపట్టిన ప్రత్యేకాధికారులకు పరీక్ష కాలంగా మారింది. ఇంటి పన్నుల వసూళ్లు.. వేసవి తాగునీటి ఎద్దడి.. పచ్చదనం పరిశుభ్రత.. పంచాయతీల నిర్వహణ.. వంటి బాధ్యతలను మోస్తూనే సొంత శాఖ పనులను చక్కబెట్టాల్సిన పరిస్థితి నెలకొంది.

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలోని ఐదు మండలాల పరిధిలో 61 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. గ్రామ పంచాయతీల పాలకవర్గాల పదవీ కాలం ముగియడంతో గెజిటెడ్ అధికారులను ఆయా గ్రామాలకు ప్రత్యేకాధికారులుగా నియమించారు. వీరంతా ఈనెల 2తేదీ నుంచి సర్పంచుల పనులు చేపట్టారు. కాగా ఇప్పటికే జిల్లాలో పచ్చదనం, పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం అధికారులను ఆదేశించింది. అంటే బాధ్యతలు చేపట్టగానే ప్రత్యేకాధికారులు ఈ పనులు నిర్వహించాల్సి ఉంటుంది. ఇప్పటికే పలు గ్రామాల్లో చెత్తకుప్పలు పేరుకుపోయాయి. తడి చెత్త, పొడి చెత్త నిర్వహణ కొన్ని గ్రామాల్లో సక్రమంగా జరగడం లేదు. మరికొన్ని పంచాయతీలు అస్తవ్యస్తంగా మారాయి. ఇలాంటి పరిస్థితిలో పారిశుధ్య పనులు చేయించడం ప్రత్యేకాధికారులకు సవాల్‌గానే మారనుంది.

పన్నుల వసూళ్ల తంటా..

ఇంతకాలం ఇంటి పన్నుల వసూళ్ల విషయంలో అధికశాతం సర్పంచులు నిర్లక్ష్యం చేశారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలోని ఐదు మండలాల పరిధిలో 61 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. 2023-24 ఆర్థిక సంవత్సరానికి వివిధ పన్నుల రూపంలో రూ.26.60 కోట్లు వసూలు చేయాలనే లక్ష్యంగా పెట్టుకున్నారు. కానీ సర్పంచులు వసూలు చేసింది రూ.15.48 కోట్లు మాత్రమే. మిగిలిన దాదాపు రూ.9 కోట్ల పన్ను వసూళ్ల బాధ్యత ప్రత్యేకాధికారులు తీసుకోవాల్సి ఉంటుంది. ఒక వైపు రాజకీయ ఒత్తిడి, మరోవైపు టార్గెట్ పూర్తి చేయాలని అధికారుల ఆదేశాల నేపథ్యంలో మార్చి చివరి నాటికి పన్నుల వసూళ్ల టాస్క్ నెరవేర్చడం కష్టతరమే అంటున్నారు కొందరు ప్రత్యేకాధికారులు. దీనికితోడు వేసవికాలంలో గ్రామాల్లో తాగునీటి ఇబ్బందులు తీర్చడం కీలకంగా మారింది. ఇప్పుడు మిషన్ భగీరథ పథకం ద్వారా అత్యధిక శాతం గ్రామాలకు తాగునీరు సరఫరా అవుతోంది. కానీ అక్కడక్కడ పలు గ్రామాల్లో తాగునీటి ఇబ్బందులు ఉన్నాయి. వేసవిలో మోటార్లు చెడిపోవడం, పైపులైన్ల లీకేజీలు, బోర్లు పని చేయకపోవడం వంటి సమస్యలను ప్రత్యేకాధికారులు అధిగమించాల్సి ఉంటుంది.



పల్లెపాలనతో సంబంధం లేని శాఖలు

ప్రభుత్వం గతంలో మాదిరి పంచాయతీరాజ్‌శాఖ నుంచే కాకుండా ఇతర శాఖల అధికారులను సైతం ప్రత్యేక అధికారులుగా నియమించింది. తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్లు, పంచాయతీరాజ్, మిషన్ భగీరథ, ఆర్అండ్‌బీ, జలవనరుల శాఖ, మున్సిపల్, వ్యవసాయం, ఉద్యానవన, పశు సంవర్ధకతోపాటు ఇతర శాఖల అధికారులు ఇందులో ఉన్నారు.

అనుభవం లేని అధికారులు ఈ బాధ్యతలను నిర్వహించాలంటే కొంత సవాలేనని చెబుతున్నారు. దీనికితోడు 2018లో పంచాయతీరాజ్ చట్టంలో మార్పులు చేశాక పంచాయతీల బాధ్యతలు మరింత పెరిగాయి. ప్రజలకు మెరుగైన పాలన అందించాలంటే క్రమం తప్పకుండా గ్రామ పంచాయతీని సందర్శించి రోజువారీ పనులను పర్యవేక్షించాలి.

అలాంటప్పుడు మాతృశాఖలో విధులు నిర్వర్తించడం ఎలా అనే ప్రశ్న ఉత్పన్నమవుతోంది. ఒక్కొక్క అధికారికి రెండు, మూడు పంచాయతీల బాధ్యతలను అప్పగించడంతో కొసరు పని కోసం అసలు పని ఆగిపోయే ప్రమాదం లేకపోలేదు.

అనేక బాధ్యతలు..

ప్రత్యేకాధికారులు రెండు నెలలకోసారి గ్రామ సభలు నిర్వహించాల్సి ఉంటుంది. ప్రధానంగా పల్లెల్లో పచ్చదనాన్ని పెంచడానికి నర్సరీల ఏర్పాటు, మొక్కలు నాటించి సంరక్షించడం, ఉపాధి పనులు, రికార్డుల నిర్వాహణ, పారిశుధ్యం, తాగునీటి సరఫరాను పర్యవేక్షించాలి. గ్రామాల్లో సీజనల్ వ్యాధుల కట్టడికి, సిబ్బంది జీత భత్యాలు, పన్నుల వసూళ్లు, విషజ్వరాలు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం వంటివి కీలకంగా ఉంటాయి. పలు ఇతర శాఖల్లో పని చేస్తూ ప్రత్యేకాధికారులుగా నియమితులైన వారు ప్రజా సమస్యల పరిష్కారంలో ఏ మేరకు విజయవంతం అవుతారో తేలాలంటే మరికొన్ని రోజులు వేచి చూడాల్సిందే..!

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఎల్బీనగర్ - మహేశ్వరం
సోమవారం | ఫిబ్రవరి 12, 2024 | www.navatelangana.com

రంగారెడ్డి జిల్లా
కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధిగా వెంకటేష్ గౌడ్



నవతెలంగాణ-హయత్ నగర్

రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా (స్పోక్స్ పర్సన్ గా) ఎల్బీనగర్ నియోజకవర్గం హయత్ నగర్‌కు చెందిన బొంగు వెంకటేష్ గౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు డీసీసీ అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి నియమాపక పత్రాన్ని వెంకటేష్ గౌడ్‌కు ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ ప్రతి నియోజకవర్గంలో పర్యటించి, పార్టీ అభివృద్ధి కోసం పాటుపడతానని తెలిపారు. వచ్చే పార్లమెంటు ఎన్నికలలో పార్టీ విజయం కోసం పని చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రచార కమిటీ కోఆర్డినేటర్ గౌని నరసింహ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

'వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి'



నవతెలంగాణ - చైతన్యపురి

ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఆర్కేపురం డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్ అన్నారు. డివిజన్‌లోని చిత్రా లేఔట్ కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో టెనట్ డయాగ్నోస్టిక్ సెంటర్ ఏర్పాటు చేసిన ఉచిత మెడికల్ క్యాంపును ఆదివారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ శిబిరంలో స్థానికులు ఉచితంగా పరీక్షలు చేయించుకున్నట్టు తెలిపారు. తర్వాత వైద్యులు వారికి ఉచితంగా మందులు అందజేసినట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు సత్యనారాయణ రెడ్డి, సుధాకర్ రెడ్డి, గోదా కృష్ణారెడ్డి, యాదగిరి రావు, టెనెట్ ప్రతినిధులు శ్రీకాంత్, రమేష్ పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం : ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



నవతెలంగాణ - ఎల్బీనగర్

సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు ఓ వరం అని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. నాగోల్ డివిజన్ పరిధిలోని బండ్లగూడ లలిత నగర్‌కు చెందిన లావణ్యకు సీఎం సహాయ నిధి నుంచి రూ.1,50,000 విలువ గల చెక్కు మంజూరైంది. ఈ మేరకు ఆ చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల ఆరోగ్య పరిరక్షణకు సీఎం సహాయ నిధి దోహదపడుతుందన్నారు. పేదలకు నాణ్యమైన, అధునాతన వైద్య సేవలను పొందేందుకు సీఎం సహాయ నిధి అండగా ఉంటుందన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కోసం పనిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాగోల్, హస్తినపురం డివిజన్ల అధ్యక్షులు చిరంజీవి, సత్యంచారి తదితరులు పాల్గొన్నారు.

వైద్యులు సామాజిక సేవా దృక్పథం కలిగి ఉండాలి

- ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



నవతెలంగాణ-బడంగ్ పేట్

వైద్యులు సామాజిక సేవా దృక్పథం కలిగి ఉండి, రోగులకు వైద్య సేవలందించాలని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో బ్రైట్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ను ఆసుపత్రి యాజమాన్యం డా.ప్రవీణ్, మాజీ ఎమ్మెల్యే కిచ్చేన్నగారి లక్ష్మారెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందెల శ్రీరాములు యాదవ్‌లతో కలిసి ఆదివారం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేట్ హాస్పిటల్స్‌లో పనిచేసే వైద్యులు మానవ సేవే మాధవ సేవగా భావించి..రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బడంగ్‌పేట్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, డిప్యూటీ మేయర్ ఇబ్రహీం శేఖర్, పెద్దబావి ఆనంద్ రెడ్డి, ఫ్లోర్ లీడర్లు సుర్గంగంటి అర్జున్, వంగేటి ప్రభాకర్ రెడ్డి, పెద్దబావి శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ అధ్యక్షులు రామిడి రామిరెడ్డి, లిక్కి కృష్ణారెడ్డి, బోయపల్లి శేఖర్ రెడ్డి, భీమిడి జంగారెడ్డి, ఏనుగు రాంరెడ్డి, పి.సుదర్శన్ రెడ్డి, జైహింద్, గుర్రం వెంకట్ రెడ్డి, రమేష్ ముదిరాజ్, మాజీ సర్పంచ్ మర్రి హన్మత్ రెడ్డి, నాయకులు నవ్వారు మల్లారెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, శ్రీనివాస్రజ్, పెద్దబావి మహేందర్ రెడ్డి, సోషల్ మీడియా నియోజకవర్గ కన్వీనర్ సాంబశివ తదితరులు పాల్గొన్నారు.

'మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తా'



నవతెలంగాణ-తుర్కయంజాల్

తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి కమ్మగూడ న్యూ సుభాష్ నగర్ కాలనీలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని నూతన అధ్యక్షుడు కందాల జయేందర్ రెడ్డి అన్నారు. నూతన సంక్షేమ సంఘాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కందాల జయేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా పి.కృష్ణారెడ్డి, జి. వెంకటేశ్వర్లు, జనరల్ సెక్రటరీగా పి.వెంకన్న, కోశాధికారిగా ఎస్.రాఘవేందర్ రెడ్డిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తర్వాత కమిటీ గౌరవ అధ్యక్షులు ఈ. లక్ష్మారెడ్డి, గౌరవ సలహాదారుడు సూర్య నారాయణ, ఇంచార్జిలు డి. లక్ష్మారెడ్డి, ఆర్. సైదులు సమక్షంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. అనంతరం అధ్యక్షుడు జయేందర్ రెడ్డి మాట్లాడుతూ కాలనీ అభివృద్ధి కోసం నూతన కార్యవర్గం కృషి చేస్తుందన్నారు. సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, తాగునీరు, ఇతర మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా పనిచేస్తామన్నారు. ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో ఎక్కువ నిధులు సమకూర్చి కాలనీ అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ నూతన కార్యదర్శులు శ్రీపల్ రెడ్డి, సతీష్ రెడ్డి, జగన్, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

నాగోలు సీఐగా పరశురాం బాధ్యతలు



నవతెలంగాణ- నాగోల్

నాగోలు పోలీస్‌స్టేషన్ నూతన సీఐగా పి.పరశురాం ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. 18 జూలై 2023 నుండి ఇంతకాలం వరకు నాగోల్ సీఐగా పని చేసిన సి.వెంకటేశ్వర్లు ఇటీవల జరిగిన బదిలీలలో భాగంగా స్పెషల్ బ్రాంచ్‌కు బదిలీ కాగా.. ఆయన స్థానంలో స్పెషల్ బ్రాంచ్ షీ టీం నుండి పి. పరశురాం నాగోల్ పోలీస్ స్టేషన్ సీఐగా బదిలీపై ఇక్కడకు వచ్చారు. 2009 బ్యాచ్‌కు చెందిన పరశురాం సబ్ ఇనిస్పెక్టర్‌గా నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట, హైదరాబాద్ నగరంలోని పలు పోలీస్ స్టేషన్లఓ ఎస్సైగా విధులు నిర్వహించి..సర్కిల్ ఇనిస్పెక్టర్‌గా పదోన్నతి పొంది నల్లగొండ జిల్లా డిండి, మల్లేపల్లి సర్కిలలో పని చేశారు. అనంతరం స్పెషల్ బ్రాంచ్ లో షీ టీం లో పనిచేస్తూ ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా నాగోల్ పోలీస్ స్టేషన్ సీఐగా బాధ్యతలు స్వీకరించారు. నూతన సీఐగా బాధ్యతలు స్వీకరించిన పరశురాంను నాగోల్ డివిజన్ బీఆర్ఎస్ నాయకులు సతీష్ యాదవులతో పాటు పలువురు మర్యాదపూర్వకంగా కలిశారు. తర్వాత శాలువాలతో సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు.

దివంగత మాజీ సీఎం రోశయ్య విగ్రహావిష్కరణ

- నివాళులర్పించిన పలువురు నాయకులు



నవతెలంగాణ -నాగోల్

హైదరాబాద్‌లోని ముషీరాబాద్‌లో వాసవి ఆర్యవైశ్య హాస్టల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దివంగత మాజీ సీఎం, తమిళనాడు మాజీ గవర్నర్, డాక్టర్.కొణిజేటి రోశయ్య విగ్రహాన్ని ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్, అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ చైర్మన్, అడ్వైసరి బోర్డ్ సెంట్రల్ కమిటీ న్యూఢిల్లీ గంజి రాజమౌళి గుప్త, తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్, అంతర్జాతీయ వైశ్యఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు ఉప్పల్ శ్రీనివాస గుప్తాలు రోశయ్య విగ్రహానికి పూలమాలలు వేసి, ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్, ఐవీఎఫ్ జనరల్ సెక్రెటరీ పబ్బ చంద్రశేఖర్ ట్రెసరర్ కోడిపాక నారాయణ, వరంగల్ డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ పుల్లూరి మధు, గట్టు మహేష్, కాచం కృష్ణమూర్తి, రమేష్ గెల్లి అడిషనల్ జనరల్ సెక్రెటరీ కటకం శ్రీనివాస్, ట్రస్ట్ ట్రెజరర్ గెల్లి ప్రభాకర్, జాయింట్ ట్రెజరర్ ముత్యాల సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిపై ప్రభాకర్ రెడ్డి ఫైర్



నవతెలంగాణ-హయత్ నగర్

ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డిపై కాంగ్రెస్ పార్టీ ఎల్బీనగర్ ఇంచార్జి, టీపీసీసీ అధికార ప్రతినిధి జక్కిడి ప్రభాకర్ రెడ్డి మండిపడ్డారు. మన్సూరాబాద్‌లో ఉన్న ఆయన నివాసంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రభాకర్ రెడ్డి మాట్లాడారు. 118 జీవో విషయంలో స్థానిక ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డిని కలుస్తా అనడం విడ్డూరంగా ఉందన్నారు. కేవలం మునుగోడు ఉప ఎన్నిక కోసం మాత్రమే ఆగమేఘాల మీద 118 జీవో తీసుకువచ్చి, గత బీఆర్ ఎస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలను మోసగించిందన్నారు. 118 జీవో పేరుతో 12 వేల కుటుంబాలను అబాసు పాలు చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. ఇప్పుడు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డిని కలుస్తా అనడం పట్ల 118 జీవో మోస పూరిత జీవో అని ఒప్పుకున్నట్లే కదా అని ప్రశ్నించారు. బేషరతుగా ఎల్బీనగర్ ప్రజలకు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. త్వరలోనే కాంగ్రెస్ పార్టీ తరఫున సీఎంను కలిసి సమస్యను పరిష్కరిస్తామన్నారు. 118 జీవోపైన పూర్తి పట్టు ఉందని, దానిని పూర్తిగా అమలు చేసే బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కళ్లెం సుజాత రెడ్డి, భవాని సరస్వతి, జైపాల్ రెడ్డి, మోహన్ రెడ్డి, పృథ్వీ రాజ్, రాష్ట్ర కెకెసి జాయింట్ సెక్రటరీ రాజశేఖర్ రెడ్డి, విఠల్ రెడ్డి, ఆలూరి పుల్లయ్య, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

వాసవి కన్యకా పరమేశ్వరి
మాత ఆత్మార్పణ దినోత్సవం

నవతెలంగాణ -నాగోల్

హైదరాబాద్‌లోని పర్వతాపూర్‌లో ఆర్యవైశ్య సంఘం- పర్వతా పూర్ వారి ఆధ్వర్యంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఆదివారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత ఆత్మార్పణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్, అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర



అధ్యక్షుడు, నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్త హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్యవైశ్యుల ఆత్మ గౌరవానికి భంగం కలగవద్దని హోమ గుండంలో దూకి అంతర్ధనమై వైశ్యుల కుల దేవతగా వాసవి కన్యకాపరమేశ్వరిగా దర్శనం ఇచ్చిందన్నారు. ప్రాణ త్యాగం చేసిన సరే ఆత్మగౌరవం నిలబెట్టాలని వైశ్యులందరికీ తెలియచేసిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ మానేపల్లి లక్ష్మీనారాయణ, వైస్ ప్రెసిడెంట్ బోనగిరి చిరంజీవులు, కార్యవర్గ సభ్యులు, ఆర్యవైశ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మజీద్ పూర్‌లో బడి పండుగ సందడి



నవతెలంగాణ-అబ్దుల్లాపూర్ మెట్

రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్ మెట్ మండలం మజీద్ పూర్ గ్రామ ప్రభుత్వ పాఠశాలలో బడి పండుగ వేడుకలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ్ భాస్కర్ రెడ్డి, ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో శనివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. కార్పొరేట్ పాఠశాలల స్థాయిని మరిపించే విధంగా విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డీఈవో సుశీందర్‌రావు మాట్లాడుతూ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామస్తుల సహకారంతో ఇంత చక్కటి కార్యక్రమం నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులల్లో ఉత్సాహం రెట్టింపు అవుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం ప్రభుత్వం నుంచి తనవంతు బాధ్యతగా కృషి చేస్తానని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు విజయ్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా విద్యార్థుల సంఖ్య పెంచుకునే అవకాశం ఉంటుందన్నారు. తర్వాత కాంటేకర్ రమేష్ మాట్లాడుతూ విద్యార్థులకు ప్రోత్సకాలు అందిస్తే తమ ప్రతిభను వెలికి తీసి, అన్ని రంగాల్లో రాణిస్తారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించాల్సిన అవసరం ఉందన్నారు. తన వంతుగా 200 పైగా విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్సులు ఇవ్వడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం నూతన కంప్యూటర్ గది, సరస్వతి విగ్రహాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమ దాతలకు ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ బింగి దాస్ గౌడ్, మజీద్ పూర్ ఎంపీటీసీ బాలమ్మ, విద్యా కమిటీ చైర్ పర్సన్ నందగిరి భాగ్యమ్మ, నాయకులు కాంటెకర్ రమేష్, మేడిపల్లి వెంకటేష్, గోపగోని శ్రీశైలం, లక్ష్మయ్య కక్కర్ల జంగయ్య, ఐలయ్య, భాస్కర్, శ్రీధర్, నగేష్, అనిల్, కార్యక్రమ నిర్వాహకులు మేడిపల్లి వెంకటేష్, తాళ్ల వెంకటేష్ గౌడ్, పాండాల కృష్ణ, మందుల బాలరాజు, సుధాకర్, కృష్ణ, మహేందర్, వెంకటేష్, మేడిపల్లి చంద్రశేఖర్, లింగస్వామి, పాలపాటి సుదర్శన్ , కుతాటి కృష్ణ, మేడిపల్లి బాలరాజు, పొగాకు శివ, స్కూల్ టీచర్లు పాల్గొన్నారు.

దావుద్‌ఖాన్ గూడ భూ బాధితులకు న్యాయం చేస్తా

- మాజీ ఎమ్మెల్యే కిచ్చేన్నగారి లక్ష్మారెడ్డి



నవతెలంగాణ-బడంగ్ పేట్

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్‌లోని దావుద్ ఖాన్ గూడ సర్వే 2 భూ బాధితులకు న్యాయం చేస్తానని మాజీ ఎమ్మెల్యే కిచ్చేన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పారిజాత నర్సింహారెడ్డితో కలిసి దావుద్ ఖాన్ గూడ సర్వే 2లో ఆదివారం ధర్నా చేస్తున్న దళితులతో మాజీ ఎమ్మెల్యే మాట్లాడారు. ప్రభుత్వం నుంచి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని, గత ప్రభుత్వ హయాంలో మీకు అన్యాయం జరిగిందన్నారు. ఈ భూములను కొందరు బీఆర్ఎస్ నాయకులు కబ్జా చేసి, ఇండ్లు నిర్మించుకున్నారని ఆరోపించారు. ఈ విషయాన్ని మా నాయకులు నా దృష్టికి తీసుకువచ్చారని, వెంటనే చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి, జైహింద్ ఎర్ర, బాలింగం జంగయ్య, బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, గట్టు బాలక్రిష్ణ, సామ వరుణ్ రెడ్డి, పెద్ద బావి సమర సింహారెడ్డి, నగనందీశ్వరరెడ్డి, సూర్గంటి విజయ్ కుమార్, బొల్లాపల్లి కుమార్, ఉమేష్, చపాల జంగయ్య, పెద్దబావి బాబు, పుట్టగళ్ల భాస్కర్, భూ బాధితులు పాల్గొన్నారు.

కంప్రెషన్స్ ఓన్లీ లైఫ్ సపోర్ట్ మీద అవగాహన

నవతెలంగాణ- సిటీబ్యూరో

నక్షత్ర హాస్పిటల్ సూట్స్ కేర్ నెట్వర్క్ వారు హాస్పిటల్ పరిధిలోని సుమారు ఐదు కిలోమీటర్లు వరకు ఉన్న ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంతోపాటు ప్రతి కుటుంబంలోనూ ఒకరికి కంప్రెషన్స్ ఓన్లీ లైఫ్ సపోర్ట్ మీద అవగాహన కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా నక్షత్ర హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర మాట్లాడుతూ హ్యాండ్స్ ఆన్ ఎక్స్పీరియన్స్ కల్పించి..ఎటువంటి ఎమర్జెన్సీ ఏదైనా వారు ఏ మాత్రం కంగారు పడకుండా వెంటనే కంప్రెషన్స్ ఇచ్చి బతికే అర్హత ఉన్న ఏ ప్రాణం పోకుండా కాపాడుకోగలగాలని, దీని మీద అవగాహన కోసం నక్షత్ర హాస్పిటల్ ఈ సిఓఎల్ ఎస్ అనే ఇనిషియేటివ్ ప్రారంభించినట్టు తెలిపారు. ఇందులో భాగంగా ఆదివారం జీవిఆర్ కాలనీలో కొంతమందికి సిఓఎల్ఎస్ ప్రోగ్రాం మీద అవగాహన కోసం ట్రైనింగ్ ఇచ్చినట్టు పేర్కొన్నారు. తర్వాత వారికి ట్రైనింగ్ సర్టిఫికెట్స్ అందజేసినట్టు చెప్పారు. జీవిఆర్ కాలనీ ప్రెసిడెంట్ రామ్మోహన్ మాట్లాడుతూ ఇలాంటి అద్భుతమైన సిఓఎల్ఎస్ అనే ప్రోగ్రాం ద్వారా ఎంతో మందికి నక్షత్ర హాస్పిటల్స్ వారు అవగాహన కల్పించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ ఆఫీసర్ మహబూబ్ బాషా, నర్సింగ్ సూపరిడెంటెండ్ నవ్య, మార్కెటింగ్ మేనేజర్ హర్ష, హాస్పిటల్ బృందం తదితరులు పాల్గొన్నారు.



వైద్యుల నిర్లక్ష్యం వలన విద్యార్థి మృతి





నవతెలంగాణ - హస్తినాపురం

వైద్యుల నిర్లక్ష్యం వలన ఓ విద్యార్థి మృతిచెందిన ఘటన హస్తినాపురం డివిజన్ పరిధిలోని జెడ్.పి రోడ్ సమీపంలో ఉన్న గాయత్రి హాస్పిటల్‌లో చోటుచేసుకుంది. మృతుడి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. రంగారెడ్డి జిల్లా కేశంపేట మండల కేంద్రానికి చెందిన కె.సాయి కుమార్(14)కు జ్వరం రావడంతో స్థానికంగా ఉన్న ఆర్.ఎం.పి దగ్గర చికిత్స తీసుకున్నప్పటికి ఆరోగ్యం కుదుటపడలేదు. ఆర్.ఎం.పి సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం హస్తినాపురంలోని గాయత్రి హాస్పిటల్‌లో 5 రోజుల కిందట సాయి కుమార్‌ను చేర్పించారు. రోజులు గడుస్తున్నా ఆసుపత్రి వైద్య బృందం పలు రకాల వైద్య పరీక్షలు చేస్తున్నామని చెప్పారు. చివరికి డెంగీ జ్వరం తీవ్రంగా ఉండడం వలన చనిపోయాడని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారని వారు వాపోయారు. సరియైన వైద్యం సకాలంలో అందించక పోవడం వలనే సాయికుమార్ మృతిచెందాడని బాధిత కుటుంబ సభ్యులు ఆరోపిస్తూ హాస్పిటల్ రోడ్డుపైన బైఠాయించి ధర్నా చేశారు. మెరుగైన వైద్య సదపాయాలు లేకున్నా బాధితులను మభ్యపెట్టి, కేవలం లాభార్జనే లక్ష్యంగా ఇక్కడి వైద్యుల తీరు ఉందని ఆరోపించారు. అత్యాధునిక వైద్య సదుపాయాలు లేకున్నా నామమాత్రపు చికిత్స అందిస్తూ..ఇక్కడి యాజమాన్యం పేద ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ముందే వేరేదైనా హాస్పిటల్‌కు వెళ్లి ఉంటే సాయి కుమార్ ప్రాణాలతో ఉండేవాడని మృతుడి బంధువులు కన్నీటి పర్యంతమయ్యారు.

దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి



- తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ధర్మానాయక్

నవతెలంగాణ - సంతోష్ నగర్

ఈ నెల 16న జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం. ధర్మానాయక్ కోరారు. తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కమిటీ సమావేశాన్ని జిల్లా కార్యాలయం సంతోష్ నగర్ హైదరాబాద్‌లో ఎం. బాలు నాయక్ అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో గిరిజనుల సంఖ్య పెరిగినా రిజర్వేషన్ సంఖ్య పెంచలేదన్నారు. అటవీ సంరక్షణ నియమాల పేరుతో అడవికి గిరిజనులను దూరం చేసే కుట్ర చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి గిరిజన యూనివర్సిటీని ఏర్పాటు చేస్తామని చెప్పి కాలయాపన చేస్తుందని మండిపడ్డారు. ప్రైవేటీకరణ పేరుతో ప్రభుత్వ సంస్థలన్నీ కారు చవుకగా అమ్మే కుట్ర చేస్తున్నదని, దానికి వ్యతిరేకంగా ఈ నెల 16న జరిగే భారత్ బంద్ లో గిరిజన తెగలు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు వి.రామ్ కుమార్ నాయక్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎస్.కిషన్ నాయక్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఏ కృష్ణ నాయక్, ఆర్ శ్రీను నాయక్, నిరంజన్, ముని నాయక్, చిన్న తదితరులు పాల్గొన్నారు.

అనాజీపూర్‌లో అగ్ని ప్రమాదం



నవతెలంగాణ-అబ్దుల్లాపూర్ మెట్

ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్యూట్ జరిగి మంటలు చెలరేగి గ్యాస్ సిలిండర్‌కు అంటుకొని పేలడంతో ఒక్కసారిగా గ్రామస్తులు ఆందోళనకు గురయ్యారు. అప్రమత్తమైన గ్రామస్తులు ఫైర్ సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో వెంటనే అక్కడికి చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చారు. వివరాల్లోకి వెళ్తే.. అబ్దుల్లాపూర్ మెట్ మండలం అనాజీపూర్ గ్రామపంచాయతీ సమీపంలో నివాసం ఉంటున్న కోటగిరి విజయలక్ష్మి ఇంట్లో షార్ట్ సర్క్యూట్ వల్ల మంటలు చెలరేగాయి. ఇంట్లో ఉన్న గ్యాస్ సిలిండర్ పేలి వస్తువులు, నగదు, ఇతర సామాగ్రి కాలిపోయాయి. విషయం తెలుసుకున్న తహసీల్దార్ రాష్ట్ర ప్రభుత్వ తక్షణ సహాయం కింద రూ.5వేల నగదును బాధిత కుటుంబానికి అందజేశారు. టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలక మధుసూదన్ రెడ్డి, గ్రామపంచాయతీ కార్యదర్శి రాజేష్ గౌడ్, గ్రామస్తులు పాలెం శ్రీనివాస్ గౌడ్, ఎరుకల బాలకృష్ణ గౌడ్, పోలోజు సురేష్, మండలి సత్తయ్య, సామయ్య, మహేందర్, ఏర్పుల నిరంజన్, ఏర్పుల ప్రవీణ్ తదితరులు ఘటనా స్థలానికి చేరుకొని, బాధితులను పరామర్శించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

నవతెలంగాణ
నమస్తే తెలుగు దినపత్రిక
మేడ్చల్-మల్కాజిగిరి-ఉప్పల్
8
సోమవారం | ఫిబ్రవరి 12, 2024 | www.navatelangana.com

ప్రతి ఒక్కరికీ 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్



నవతెలంగాణ-అల్వాల్

గృహ జ్యోతి పథకం కింద దరఖాస్తులు చేసుకున్న ప్రతి ఒక్కరికీ 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ప్రభుత్వం అందజేస్తుందని కాంగ్రెస్ నాయకులు చిత్రాల సంతోష్ సాగర్ పేర్కొన్నారు. ఆదివారం మల్కాజిగిరి నియోజకవర్గం వెంకటాపురం డివిజన్ ఇంద్రానగర్ కమ్యూనిటీ హాల్ వద్ద గృహ జ్యోతి పథకం కింద దరఖాస్తు చేసుకుంటున్న లబ్దిదారులతో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు, ఎక్స్ కౌన్సిలర్ టీ.మోహన్ రావు, ఉదయ్, ఎండీ.పాషా, ఎలక్ట్రిక్ సిటీ డిపార్ట్‌మెంట్ ఏడీ కృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

బీజేఆర్ కాలనీలో 89వ వారం అంబేద్కర్ జ్ఞానమాల



నవతెలంగాణ-కాప్రా

డివిజన్ పరిధిలోని జమ్మిగడ్డ బీజేఆర్ కాలనీలో ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న మహనీయుల జ్ఞానమాల కార్యక్రమం ఆదివారం 89వ వారానికి చేరింది. ఈ సందర్భంగా మహాత్మజ్యోతిరావు పూలే, డాక్టర్ బీఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించి, జ్ఞానమాల సమర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేఆర్ కాలనీ అధ్యక్షులు రహీం, జ్ఞానమాల టీం ఆర్గనైజర్ తాడూరి గగన్ కుమార్, సభ్యులు నరసింహ చారి, నరేందర్ రావు, నాగేష్, శేఖర్, హరి సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డికి సన్మానం



నవతెలంగాణ-కాప్రా

మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్‌గా పన్నాల దేవేందర్‌రెడ్డి రెండో సారి ఎన్నికై మూడేండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదివారం వార్డు కార్యాలయంలో కలిసి శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. కార్పొరేటర్‌గా ఎన్నికై ఎనిదేండ్లుగా డివిజన్ పరిధిలో ఎన్నో ప్రధాన సమస్యలను పరిష్కరించానని తెలిపారు. మరో రెండేండ్లలో డివిజన్‌లోని అన్ని సమస్యలు పరిష్కరించి ఆదర్శ డివిజన్‌గా తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు. తనకు ఎనిదేండ్లుగా సహకరించిన ప్రజలకు, నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-కాప్రా

మీర్‌పేట హౌసింగ్ బోర్డు కాలనీ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర నగర్ షిరిడీ సాయిబాబా ఆలయ 29వ వార్షికోత్సవ సందర్భంగా షిరిడీ సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎంఎస్‌రెడ్డి లయన్స్ క్లబ్ వారి సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఆయన వెంట మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి, కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్‌రెడ్డిలు హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం వారిని ఆలయ కమిటీ సభ్యులు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షులు బేతి పాండు, సెక్రటరీ వసంతరావు, వీరభద్రరావు, శ్రీపతి, పివిజి.రాజారావు, నాదం చారి, తన్నీరు మాలద్రి, రమాదేవి, నాగయ్య, విఠల్, సురేష్ గౌడ్, భరత్ సింగ్, సుబ్బలక్ష్మి, బీఆర్ఎస్ నాయకులు జంపాల్ రెడ్డి, నవీన్ గౌడ్, శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

'విద్యార్థులు మార్షల్ ఆర్ట్స్‌లో రాణించాలి'



నవతెలంగాణ-కాప్రా

విద్యార్థులు మార్షల్ ఆర్ట్స్‌లో రాణించాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. మీర్పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్‌లోని కృష్ణనగర్‌లో లయన్ ఆఫ్ జూడో మార్షల్ ఆర్ట్స్ ఆర్గనైజేషన్ ఇంటర్నేషల్ ఆధ్వర్యంలో మార్షల్ ఆర్ట్స్ విద్యార్థులకు బెల్ట్ గ్రేడింగ్ బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమానికి కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థుల కరాటే ప్రదర్శన తిలకించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మార్షల్ ఆర్ట్స్‌ను విద్యార్థులందరూ నేర్చుకోవాలని, దీంతో ఆరోగ్యం కోసం, వ్యక్తిగత రక్షణ, శరీర ధృఢత్వానిక దోహద పడుతుందన్నారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎంపిక చేసి బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డితో హాజరైన వారందరినీ లయన్ ఆఫ్ జూడో మార్షల్ ఆర్ట్స్ ఆర్గనైజేషన్ ఇంటర్నేషల్ వ్యవస్థాపకులు ఆర్. ప్రశాంత్ మెల్చి జెడెక్ ఎనోక్ ఎలిజా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లయన్ ఆఫ్ జూడో నిర్వాహకులు ప్రశాంత్ కుమార్, కాలనీ అధ్యక్షులు సుఖేందర్ రెడ్డి, సెక్రటరీ మల్లారెడ్డి, స్థానిక నాయకులు పల్లె శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, గుమ్మడి జంపాల్ రెడ్డి, సాయి కుమార్, నవీన్ గౌడ్, కుమార్, బ్రహ్మచారి, అంజయ్య గౌడ్, బాలయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

తాల్లూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు



నవతెలంగాణ-కీసర

తాల్లూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు ఏర్పాటు అభినందనీయమని నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు. ఆదివారం నాగారం మున్సిపాలిటీలోని జిల్లా పరిషత్ స్కూల్‌లో తాల్లూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డాక్టర్ నెట్ మెడికల్ సర్వీసెస్ ద్వారా ఫ్రీ మెడికల్ క్యాంపు, బ్లడ్ డొనేషన్ క్యాంపును నాగారం మున్సిపల్ చైర్మెన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాల్లూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫ్రీ మెడికల్ క్యాంపును నాగారం పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ మల్లేష్ యాదవ్, తల్లూరి ఫౌండేషన్ వ్యవస్థాపకులు మంజుల రావు, డాక్టర్ ధన, డాక్టర్ స్నేహ, తదితరులు పాల్గొన్నారు.

16న జరిగే కార్మిక సమ్మె పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-ఉప్పల్

ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయాలని ఉప్పల్ సీఐటీయూ కార్యాలయంలో సమ్మె పోస్టర్‌ను సీఐటీయూ ఉప్పల్ సర్కిల్ కార్యదర్శి వెంకన్న ఆధ్వర్యం లో ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ నాయకులు జగ్గారెడ్డి, బీఆర్‌టీయూ రాష్ట్ర కార్యదర్శి బూరుగు మారుతీరావు, బీఆర్‌టీ యూ ఉప్పల్ నియోజకవర్గ కార్యదర్శి తిప్పని సంపత్ కుమార్‌లతో కలిసి మాట్లాడుతూ.. బీజేపీ కార్పొరేట్ మత తత్వవిధానాలను ప్రతిఘటిద్దామన్నా రు. మోడీ వైఫల్యాల ఎండగట్టి దేశాన్ని రక్షించుకుందామని పేర్కొన్నారు. దేశంలోనిఅన్ని కార్మిక సంఘాలు సంయుక్త కిసాన్ మోర్చా, రైతు సంఘాలు కలిపి ప్రవేశపెట్టిన దేశవ్యాప్త కార్మిక సమ్మె గ్రామీణ భారత్‌బంద్‌ను జయప్రదం చేయాలని కార్మికులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు వెంకటేష్, వెంకట్రావు, మల్లికార్జున్, కే.దశరథ్, ఎల్లయ్య, బీఆర్ టీయూ నాయకులు ఎం.నాగేశ్వరరావు, ఎస్‌కే.సయ్యద్ అలీ, పాల్గొన్నారు.

బీజేపీ మతతత్వ విధానాలను ప్రతిఘటిద్దాం

- సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్
- చర్లపల్లి పారిశ్రామిక వాడలో కార్మికులకు అవగాహన సదస్సు



నవతెలంగాణ-కాప్రా

బీజేపీ మతతత్వ, కార్పొరేట్ విధానాలను ప్రతిఘటిద్దామని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ అన్నారు. ఈ నెల 16 జరిగే దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని చర్లపల్లి పారిశ్రామిక ప్రాంతంలోని సూరన చౌరస్తాలో కార్మిక సంఘాల ఫ్లాట్ ఫామ్ ఆఫ్ యూనియన్స్ ఆధ్వర్యంలో సీఐటీయూ చర్లపల్లి ప్రధాన కార్యదర్శి జి.శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన ఈ సదస్సుకు సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ హాజరై ప్రసంగించారు.

కేంద్ర బీజేపీ కార్పొరేట్, మతతత్వ విధానాలను ధిక్కరిస్తూ ప్రతిఘటనకు పూనుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలపై లక్షలాది కుటుంబాల ఇంటింటికి వెళ్లి క్యాంపెయిన్ చేయాలన్నారు. ఫిబ్రవరి 16వ తేదీన గ్రామీణ భారత్‌బంద్ విజయవంతం చేయాలని జాయింట్ ప్లాట్‌ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్, ఉద్యోగ సంఘాలు, అఖిలభారత ఫెడరేషన్లు , సంయుక్త కిసాన్ మోర్చా లాంటి తదితర సంఘాలు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నాయని అన్నారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పదేండ్లు పూర్తయినా ఎవరికీ న్యాయం జరగలేదన్నారు. రైతాంగ, కార్మిక వర్గ ప్రజల సమస్యలను పరిష్కరించలేదని పేర్కొన్నారు. అచ్చేదిన్ ఆయేగా, విశ్వగురు, ఆత్మ నిర్భర భారత్, మేకింగ్ ఇండియా వంటి మోసపూరిత విధానాలతో ప్రజలను మోసం చేస్తున్నదని విమర్శించారు. ఏడాది రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి తుంగలో తొక్కారని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరి అకౌంట్‌లో రూ.15 లక్షలు వేస్తామని, ధరలు తగ్గిస్తామని హామీలు ఇచ్చి నట్టేట ముంచారని గుర్తు చేశారు. నిరుద్యోగం గత 50 ఏండ్ల కన్నా ఎక్కువగా పెరిగిందన్నారు. శ్రామికుల నిజ వేతనాలు ఇరవై శాతం తగ్గిపోయాయని, ప్రపంచంలోనే 125 దేశాలలో ఆకలి సూచికలో భారత్ 11వ స్థానంలో ఉన్నదని చెప్పారు. మానవాభివృద్ధి సూచికలో 190 దేశాలలో ఇండియా 132వ స్థానంలో ఉందని తెలిపారు.. ప్రపంచ హ్యాపీనెస్ ఇండెక్స్ ప్రకారం సంతోష జీవన సూచి 2023 ప్రకారం 150 దేశాలతో పోలిస్తే మన దేశం 160వ స్థానంలో ఉందని వెల్లడించారు. మోడీ విధానాల వల్ల కార్పొరేట్ సంస్థలు లాభాలు గరిష్ట సాయికి చేరుకున్నాయని చెప్పారు. 2023లో నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పొరేట్లకు 2 లక్షల 14 వేల కోట్ల రూపాయల రుణాన్ని బ్యాంకుల ద్వారా మాఫీ చేసిందన్నారు. 2019- 2022 మధ్యకాలంలో ఒక శాతంగా ఉన్న బడా కార్పొరేట్ ల ఆదాయం 30 శాతం పెరిగిందని మండిపడ్డారు. పేదల వాస్తవ ఆదాయం 11 శాతం తగ్గిపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. ధరలను నియంత్రిస్తామని చెప్పి పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను పెంచి వాటిపైన 243 శాతం పన్నులు వేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటు కార్పొరేట్లకు దారదత్తం చేస్తున్నారని విమర్శించారు. నేషనల్ మానిటైజేషన్ పైప్ లైన్ పాలసీ పేరు మీద ప్రభుత్వ సంస్థలను ప్రయివేటు సంస్థలకు లీజుకి ఇస్తున్నారని తెలిపారు. ఉద్యోగుల పీఎఫ్, పెన్షన్ నిధులను ప్రయివేట్ ఇన్సూరెన్స్ మ్యూచువల్ ఫండ్ సంస్థలకు కట్టబెడుతున్నారని వాపోయారు. సింగరేణి నాలుగు బొగ్గు గనులను వేలం వేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు. 2014 స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నామని చెప్పారు. కేరళ తరహా రుణ విమోచన చట్టం తీసుకురావాలన్నారు. అన్ని బ్యాంకింగ్ సంస్థల నుంచి ఒకేసారి రుణమాఫీ చేసి, రైతులను ఆదుకోవాలన్నారు. రాష్ట్రాల ఫెడరల్ స్ఫూర్తిని ధ్వంసం చేస్తున్న బీజేపీ వచ్చే ఎన్నికల్లో ఓడించాలన్నారు. రాష్ట్రాలకు రావాల్సిన నిధులను సక్రమంగా విడుదల చేయకుండా పక్షపాత ధోరణితో వ్యవహరిస్తున్నదని పేర్కొన్నారు. దీని వలన రాష్ట్రాల అభివృద్ధి కుంటుబడిపోతున్నదని గుర్తు చేశారు. ఆర్ఎస్ఎస్ ఎజెండా లక్ష్యంగా హిందూ రాజ్య స్థాపన దిశగా భారతదేశాన్ని ముందుకు తీసుకెళుతున్న బీజేపీ పాతాళంలోకి తొక్కాలన్నారు. నిరుద్యోగం, ధరల పెరుగుదల, పేదరికం, ఆకలి మొదలైన కీలక అంశాల నుంచి ప్రజలను దృష్టి మళ్లించడానికి నరేంద్ర మోడీ ప్రభుత్వం కుట్రలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎస్. శంకర్రావు ఐఎఫ్టియుజిల్లా కార్యదర్శి ఎస్.శివ బాబు, ఐఎఫ్‌టీయూ కార్యదర్శి ప్రవీణ్, మేడ్చల్ జిల్లా కార్యదర్శి జే.చంద్రశేఖర్, ఆల్ ఇండియా ట్రాన్స్‌ఫోర్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్, చర్లపల్లి అధ్యక్ష కార్యదర్శులు బివి సత్యనారాయణ, జి. శ్రీనివాసులు, సీఐటీయూ నాచారం ప్రధాన కార్యదర్శి పి. గణేష్, నాయకులు నరసింహ, వెంకటేష్, బాలరాజు, మోయిన్ పా ష,ఆదామ్,సంతోష్, శ్రీని వాసరావు, శుభాష్, మునిస్వామి, వివిధ యూనియన్ల కార్మికులు పాల్గొన్నారు.



మూఢనమ్మకాల నివారణకు కృషి



- సంఘం జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్

నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ జిల్లాలో మూఢనమ్మకాల నివారణకు విస్తృతంగా కృషి చేస్తున్నట్లుగా ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ తెలిపారు. ఆదివారం మేడ్చల్ పట్టణం లో జిల్లా కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ మండల కమిటీలను ఎన్నుకు న్నారు. జిల్లా కమిటీ విస్తరణ, పని విభజన, కమిటీ భవిష్యత్ కార్యాచరణ, శిక్షణ తదితర అంశాలపై చర్చించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా పరిధిలోని 15 మండలాల నాయకులు, సభ్యులు పాల్గొన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులుగా మోహన్, మేడ్చల్ జిల్లా అధ్యక్షులుగా చంద్రశేఖర్, జిల్లా మహిళా నాయకురాలు అశ్విని, జ్యోతి చౌదరి, గౌరవ అధ్యక్షులు చంద్రశేఖర్, జిల్లా నాయకులు మన్నె శంకర్, ప్రశాంత్, ఆనంద్, నర్సింగ్, వెంకటేష్, సురేష్, గిరీశ్, రమేష్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

చదువుతోనే అసమానతలు దూరం



- మాజీ వార్డు సభ్యురాలు మంచాల స్వరూపపెంటయ్య

నవతెలంగాణ-కీసర

సమాజంలో అసమానతలు తొలగాలంటే ప్రతి ఒక్కరూ చదువు, జ్ఞానం పెంచుకోవాలని గోధుమకుంట గ్రామ మాజీ వార్డు సభ్యురాలు మంచాల స్వరూప పెంటయ్య అన్నారు. కీసర మండల అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం 107వ వారం జ్ఞానమల కార్యక్రమాన్ని సంఘం అధ్యక్షుడు సుదర్శన్, ప్రధాన కార్యదర్శి తుడుం శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంచాల స్వరూప పెంటయ్య హాజరై మాట్లాడుతూ.. అసమానతలు తొలగాలంటే చదువు, జ్ఞానం అవసరమని, అంబేద్కర్ రాసిన రాజ్యాంగంతో మహిళలు రిజర్వేషన్‌తో వార్డు మెంబర్ నుంచి రాష్ట్రపతి వరకు రాజకీయాల్లో ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కీసర అంబేద్కర్ సంఘం మండల ఉపాధ్యక్షులు కుమార్, వేణుగోపాల్, కోశాధికారి శ్యామ్, సంయుక్త కార్యదర్శులు సంతోష్, నవీన్, ఆంజనేయులు, సుధాకర్, శంకరయ్య, మాజీ ఎంపీటీసీ పెంటయ్య, ఆంజనేయులు, రాజలింగం, రవీందర్, కీసర గుట్ట ట్రస్ట్ బోర్డ్ మెంబర్ రమేష్, మల్లేష్, బాలస్వామి, కీసర బీఆర్ఎస్ అధ్యక్షుడు బాలారాజ్, కీసర మండల బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షుడు ప్రవీణ్ పాల్గొన్నారు.

ఆలయ రాజగోపురం నిర్మాణానికి పూజ



నవతెలంగాణ-అల్వాల్

శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానం ఆలయ రాజగోపురం నిర్మాణానికి ఆలయ కమిటీ సభ్యులు ఆదివారం భూమి పూజ నిర్వహించారు. ఆ నిర్మాణానికి దాదాపు 6 నెలలు పడుతుందని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు సంపత్ ఆచార్యులు రాజశేఖర్, రామాలయ కమిటీ ప్రెసిడెంట్ పరంధామ, చంద్ర ప్రకాష్‌రావు, రంగారావు, చలపతిరావు ,రఘుపతి రావు, తిరుమలరావు, రవీందర్ రావు, వదినేని గోపికృష్ణ ,పాపారావు, అలివేలు మంగ, వీటీ భక్త బృందం, భక్తులు పాల్గొన్నారు.



కుషాయిగూడ జిల్లా పరిషత్ హై స్కూల్ అన్యువల్ డే ప్రోగ్రామ్‌కు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, సీఐ మహేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..విద్యార్థులు ఉన్నతంగా చదివి ఎదగాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బాబు రెడ్డి, రమేష్‌రెడ్డి భద్రయ్య, బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి ,అనీల్, మహేష్‌గౌడ్, శ్రీకాంత్‌రెడ్డి, వెంకటేష్ ,కనకయ్య, ప్రసాద్, బాలాజీ, సందీప్, లోక్ నాథ్, రాజేష్, కుమార స్వామి, తిరుమల్‌రెడ్డి పాల్గొన్నారు.

-నవతెలంగాణ,కాప్రా

మున్నూరుకాపు నూతన కార్యవర్గం ఎన్నిక



నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ మండల, మున్సిపల్ మున్నూరు కాపు కుల నూతన కార్యవర్గాన్ని మేడ్చల్ పట్టణంలోని రాయల్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన సమావేశంలో ఆదివారం ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి మండలంలోని వివిధ గ్రామాల మున్నూర్ కాపులు హాజరయ్యారు. మండల కమిటీ అధ్యక్షుడిగా ఆకుల సురేష్ పటేల్ (బండమాధారం), ప్రధాన కార్యదర్శిగా బాలగిరి పాండు (రాజబొల్లారం), సలహాదారులుగా ఈశ్వరయ్య, పాండు, సహాయ కార్యదర్శులుగా విష్ణు(గౌడవెల్లి), కె. వెంకటేష్ (అత్వెల్లి), కోశాధికారిగా గర్దాస్ నరేందర్, కార్యనిర్వహక కార్యదర్శిగా దాత మల్లేష్, యూత్ అధ్యక్షులుగా నాగుల రాజేష్, ప్రధాన కార్యదర్శిగా నాగరాజు (గుండ్లపోచంపల్లి), ఉపాధ్యక్షులుగా సంతోష్ (మైసిరెడ్డిపల్లి), మండల భూజంగం(అత్వెల్లి)లను ఎన్నుకున్నారు. మేడ్చల్ పట్టణ కమిటీ అధ్యక్షుడిగా పూర్ణచంద్రరావు (కనా), వర్కింగ్ ప్రెసిడెంట్ లుగా తోటరాజు,ప్రభాకర్, ప్రధాన కార్యదర్శిగా రాంగోపాల్,కోశాధికారిగా మండల మురళీధర్, ఉపాధ్యక్షులుగా నాగరాజు,సురేష్ కార్యదర్శులుగా తిరుమలేష్, మహేష్, రఘురాం, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో కుల సంఘం నాయకులు వినోద్ కుమార్, ప్రకాష్, విష్ణుజగతి, రమేష్ పాల్గొన్నారు.

సీతక్క అడుగుజాడల్లో నడుస్తా : మామిడాల మల్లేష్



నవతెలంగాణ-కాప్రా

సేవే మార్గం.. ప్రేమే లక్ష్యంగా సీతక్క అడుగుజాడల్లో నడుస్తానని లక్ష్మీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ మామిడాల మల్లేష్ అన్నారు. నిరుపేద విద్యార్థులకు 1000 పరీక్ష ప్యాడ్లను అందజేసేందుకు రాష్ట్ర పంచాయతీరాజ్, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు సాగబోయిన పాపారావు, ఆరే విజయ్ పాల్గొన్నారు.

పాటలు, నాట్యాలు, మాజిక్‌లు, మిమిక్రీ, పేరడీలు



- భిన్న కళా ప్రక్రియల వేదిక జిందాబాద్ హైదరాబాద్

నవతెలంగాణ-కల్చరల్

భిన్న సంస్కృతులు సంప్రదాయాలు విభిన్న కళా ప్రక్రియలు ప్రతీక హైదరాబాద్ కాగా ఆదివారం రవీంద్ర భారతి ప్రధాన వేదిక పై ఆ కళలన్నీ కలబోసి వొకే చోట అవిష్కృతమయ్యాయి. భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో హైదరాబాద్ సిటిజన్స్ ఫోరం, హైదరాబాద్ జిందాబాద్ సాంస్కృతిక సమ్మేళనం ఆద్యంతం ఆసక్తికరంగాను కన్నుల పండువగా జరిగింది. బోర్ కొట్టించే సుదీర్ఘ ప్రసంగాలు లేవు. అతిథులు ఒకరిని ఒకరు ప్రస్తుతి చేదుకివటాలూ కూడా లేవు. సాంస్కృతిక సమ్మేళనం అంటే పూర్తి గా కళల సమాహారమే. సుమారు 170 పైగా ఐదేళ్ల వయస్సు నించి డెబ్బై పైబడిన కళాకారులు ఎంతో ఉత్సాహంగా పదహారు కళా రూప ప్రదర్శనలో పాల్గొన్నారు. ఓం డాన్స్ అకాడెమీ బాలలు ప్రదర్శించిన సైనికుల దేశ భక్తి నృత్య సహిత సందేశ రూపకం ప్రేక్షకులకు అచ్చేరువు కలిగించింది. పేరడీ గురుస్వామి పేరడీ పాటలు నవ్వులు పండిచాయి. కుందనిక కథక్ నృత్యం కేరళ జానపద నృత్యాలు అన్సారీ ఖవ్వలీ పాటలు వహ్వా అనిపించాయి. నరేష్ సంపత్‌ల మిమిక్రీ చొక్కపు రమణ మేజిక్ అబ్బుర పరిచాయి. సైదులు నిర్వహణలో పలు విద్య సంస్థల విద్యార్థులు నాట్యాలు ఆకట్టుకున్నాయి. అతిథులుగా సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి, నటుడు ఘర్షణ శ్రీనివాస్ రావు, డాక్టర్ ప్రత్యూష, స్వప్న, కిషోర్, జయసూర్య, డాక్టర్ శ్రీనివాస్, రాజీవ్ కుమార్, కిరణ్ కుమార్, రెడ్డితదితరులు పాల్గొని కళాకారులను అభినందించారు. సంస్థ అధ్యక్షుడు ఎన్. అంజయ్య కార్యదర్శి కె.వీరయ్య సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్‌లు మాట్లాడుతూ హైదరాబాద్ జిందాబాద్ గత ఎనిదేండ్లుగా పర్యావరణ సమస్యలపై అవగాహన, పేదలకు వైద్యం కోసం మెడికల్ క్యాంపులు నిర్వహించటం చేస్తోందని తెలిపారు. ప్రముఖ మిమిక్రీ కళాకారుడు మల్లం రమేష్, వ్యాఖ్యాతగా కార్యక్రమం సమర్ధవంతంగా నిర్వహించారు.



రిక్రూట్‌మెంట్ కంటే ముందే పదోన్నతులు, బదిలీలను పూర్తి చేయాలి

● రాష్ట్ర గురుకులాల అధ్యక్షులు బాల్‌రాజు



నవతెలంగాణ -గండిపేట్

రాష్ట్ర వ్యాప్తంగా సాంఘీక గురుకుల విద్య సంస్థ రిక్రూట్‌మెంట్ కంటే ముందే పదొన్నతులు, బదిలీలను పూర్తి చేయాలని గురుకులాల రాష్ట్ర ఉద్యోగుస్తుల సంఘం అధ్యక్షులు సీహెచ్ బాల్ రాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ ధయాకర్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురుకులాల్లో ఖాళీల రిక్రూట్ మెంట్ కంటే ముందే ప్రస్తుతం ఉన్న ఉపాధ్యాయులకు పదోన్న తులు, బదిలీలను చేపట్టాలని డిమాండ్ చేశారు. ఆరేండ్ల నుంచి నేటికి పదోన్నతి కల్పించలేదన్నారు. బదిలీలు, పదోన్నతులకు ప్రభుత్వం, ఉన్నతాధికారులు కృషి చేయాలని తెలిపారు.

నైతికతకు పెద్దపీట వేయాలి

● రిటైర్డ్ ఐఏఎస్ అనిల్ స్వరూప్



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్, ఐఆర్ఎస్ లాంటి వివిధ అఖిల భారత సర్వీసుల్లో ఉండే అధికారులు నైతికతకు బద్ధులై ఉండాలని, ప్రజా ప్రయోజనాలే పర మావధిగా పనిచేసి దేశానికి అత్యున్నత సేవలు అందించాలని రిటైర్డ్ ఐఏఎస్ అధికారి అనిల్ స్వరూప్ సూచించారు. కష్ణ ప్రదీప్ ట్వంటీఫస్ట్ సెంచరీ ఐఏఎస్ అకాడమీలో రెండురోజుల కాలేజీ ఫెస్ట్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దైనం దిన ఉద్యోగ జీవితంలో ఉన్నతాధికారులకు అనేక సందిగ్ధత లు ఎదురవుతాయనీ, అలాంటి సందర్భాల్లో ప్రజలకు ఏది అత్యున్నత ప్రయోజనం కలిగిస్తుందో ఆ నిర్ణయాన్ని మాత్రమే తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అకాడమీ వ్యవస్థాపక చైర్మెన్ కష్ణ ప్రదీప్, చీఫ్ మెంటార్, అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ భవానీ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

● యువ నేస్తం ఫౌండేషన్ అధ్యక్షులు కేపీ విశాల్



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

ఉచిత వైద్య శిబిరాలు పేదలకు ఎంతగానో ఉపయోగపడతాయని కాంగ్రెస్ యువ నాయకులు, యువ నేస్తం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కేపీ విశాల్ తెలిపారు. ఆదివారం 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని కుత్బుల్లాపూర్ గ్రామంలో శివాత్మిక క్లినిక్ లాబరేటరీ ఆండ్ ఫార్మసీ వారు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయగా వారి యొక్క ఆహ్వానం మేరకు ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విశాల్ మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ గ్రామస్తులు, చుట్టుపక్కల కాలనీ, బస్తీ వాసులు ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన శివాత్మిక క్లినిక్ లాబరేటరీ అండ్ ఫార్మసీ వారిని అభినం దించారు. ఈ కార్యక్రమంలో శివాత్మిక క్లినిక్ మేనేజింగ్ డైరెక్టర్, చిల్డ్రన్స్ స్పెషలిస్ట్ డాక్టర్ వెంకట రమణ, డాక్టర్ సోమ చంద్రశేఖర్, డాక్టర్ మాధురి సోమ, డాక్టర్ హిమబిందు, డాక్టర్ సోమ రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

'టోనీ అండ్ గయ్' హెయిర్ డ్రెస్సింగ్స్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కేపీ.వివేకానంద



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 - జీడిమెట్ల డివిజన్ గోదావరి హెూమ్స్ నందు శ్రావణ్, కార్తీక్‌ల ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన "టోనీ అండ్ గాయ్" హెయిర్ డ్రెస్సింగ్ ను ఎమ్మెల్యే కేపీ.వివేకానంద ఆదివారం ప్రారంభించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద మాట్లాడుతూ యువకులు తమ నైపుణ్యంతో స్వయం ఉపాధి వైపు అడుగులు వేస్తూ అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సుధాకర్ గౌడ్, జ్ఞానేశ్వర్, ఎల్లా గౌడ్, విజయ్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ డి.శ్రీనివాస్‌రావు మృతి

● నివాళ్ళులర్పించిన పలువురు ప్రొఫెసర్లు



నవతెలంగాణ-కేపీహెచ్ బీ :

జేఎన్టీయూ యూనివర్సిటీలో డైరెక్టర్ ఆఫ్ అకడమిక్ ఆడిట్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ డిపార్మెంట్‌లో సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ డి.శ్రీనివాస్ రావు శనివారం రాత్రి బ్రెయిన్ హెమరేజ్‌తో మృతి చెందారు. గత వారం రోజులుగా ఆయన ఏఐజి ఆసుపత్రిలో బ్రెయిన్ హెమరేజ్ వ్యాధితో ఇబ్బందులు పడుతూ చికిత్స పొందు తున్నారు. విషయం తెలుసుకున్న యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ డాక్టర్ కట్టా నర్సింహా రెడ్డి, రిజిస్టర్ డాక్టర్ కె.వేంకటేశ్వ రావు, కాలేజీ ప్రిన్సిపాల్ రెక్టర్ డాక్టర్ విజయ కుమార్ రెడ్డి, ఈసీఈ డిపార్మెంట్ ప్రొఫెసర్స్ డాక్టర్ జి.వి. నర్సింహా రెడ్డి, పలువురు అధికారులు, పలు డిపార్మెంట్ ప్రొఫెసర్స్ ఆదివారం ఉదయం ఆయన స్వగృహంలో ప్రొఫెసర్ భౌతికాయంను సందర్శి ంచి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పలువురు నాన్ టీచింగ్ స్టాఫ్ సంతాపం తెలియచేశారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ డాక్టర్ పి.ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

పీవీ నరసింహారావుకు భారతరత్న దక్కడం హర్షనీయం

● పాపిరెడ్డి నగర్ బస్తీ అధ్యక్షుడు చంద్రారెడ్డి



నవతెలంగాణ-కూకట్ పల్లి

భారతదేశానికి ప్రధానమంత్రిగా అనేక సేవలు అందించి న, దివంగత నేత పివి నరసింహారావుకు భారతరత్న దక్కడం హర్షనీయమని, కూకట్‌పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ బస్తీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊట్ల చంద్ర రెడ్డి అన్నారు. కేంద్ర ప్రభుత్వం పీవీ సేవలను గుర్తించి భారతరత్న ప్రకటిం చడం తెలుగు ప్రజలందరికి దక్కిన గౌరవంగా భావిస్తున్నా మన్నారు. దేశానికి చేతనైన సేవచేస్తే అత్యున్నత పురస్కారాలు పొందు తామని పీవీ నరసింహారావు నిరూపించి భావితరాలకు ఆదర్శంగా నిలిచారని, ఆయన అడుగు జాడల్లో నడవడం మనందరి బాధ్యత అని చంద్రారెడ్డి తెలిపారు. పీవీ కి భారతరత్న ప్రకటించిన కేంద్ర ప్రభుత్వానికి చంద్రారెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.

వాలీబాల్ బ్లాక్ హాక్స్ శిక్షణ కార్యక్రమాన్ని సందర్శించిన యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ :

జేయన్‌టియు హైదరాబాద్ యూనివర్సిటీలో స్పోర్ట్స్ కాంప్లెక్సు లో యూనివర్సిటీ స్పోర్ట్స్ డైరెక్టర్ డాక్టర్ నల్లగొండ అశోక్ ఆధ్వర్యంలో గత పది రోజులుగా వాలీబాల్ బ్లాక్ హాక్స్ శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ కట్టా నర్సింహారెడ్డి, రిజిస్ట్రార్ డాక్టర్ కె.వెంకటేశ్వరరావులు ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా క్రీడాకారులు ల బృందాన్ని ఆయన పరిచయం చేసు కుని వారికీ లభిస్తున్న శిక్షణ విశేషాలు యూనివర్సిటీలో ఇంకా అభివృద్ధి చేయవలసిన స్పోర్ట్స్ అంశాల అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ శిక్షణ పొందిన క్రీడాకారులు మద్రాస్‌లో జరిగే పోటీల్లో హైదరాబాద్ జట్టుగా పాల్గొంటారని తెలిపారు.

బాలిక సాధికారత.. పరుగుతో చేయూత..!

● ఉత్సాహంగా సాగిన సేవా భారతి 'రన్ ఫర్ గర్ల్ చైల్డ్' 2024

● బాలికల అభ్యున్నతకి చేస్తున్న కృషిని ప్రశంసించిన గవర్నర్ తమిళిసై



నవతెలంగాణ-సిటీబ్యూరో

సేవా భారతి తెలంగాణ ఆధ్వర్యంలో బాలికల సాధికారత, 'కిశోరి వికాస్' కార్యక్రమం గురించి అవగాహన కల్పించడానికి రన్ ఫర్ గర్ల్ చైల్డ్ 21/10 /5 కె రన్ 8వ ఎడిషన్ ఆదివారం ఉత్సాహంగా జరిగింది. ఈ రన్‌ను గవర్నర్, పాండిచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందరరాజన్ జెండా ఊపి ప్రారంభించారు. గవర్నర్‌తో పాటు ఫ్రీడమ్ ఆయిల్ మార్కెటింగ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ చంద్ర శేఖం రెడ్డి, గ్లోబల్ డేటా మేనేజింగ్ డైరెక్టర్, ఇండియన్ ఆపరేషన్స్ హెడ్ రాహుల్ భాటియా కూడా ఉన్నా రు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ వెనుకబ డిన ప్రాంతాల్లో ఆడపిల్లల సాధికారత కోసం ఉద్దేశిం చిన కార్యక్రమాల ప్రాముఖ్యతక గురించి కొనియా డారు. 5, 10, 21 కిలోమీటర్ల, మేర మూడు విభాగాల్లో కొనసాగిన ఈ రన్‌లో కార్పొరేట్‌లు, వారి కుటుంబాలు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు, విద్యార్థుల పది వేలకుపైగా పాలు పంచుకున్నారు. అనంతరం సేవా భారతి తెలంగాణ ప్రెసిడెంట్ దుర్గా రెడ్డి మా ట్లాడుతూ నార్తర్న్ టూల్ ఎక్విప్‌మెంట్, స్పాష్‌బీఐ, హ్యాపీ హైదరాబాద్, హైదరాబాద్ సైక్లింగ్ రివల్యూ షన్, సైబరాబాద్ ట్రాఫిక్ పోలీస్, హెచ్‌సీయూ, రన్‌ఫిట్ ప్రో, ఫీవర్ ఎఫ్ఎమ్, రేడియో మిర్చి, రేడియో సిటీ, ఐబ్రిడ్జ్ డిజిటల్, సుమన్ టీవీ, రెబా లాంజ్, నేషనలిస్ట్ టీవీ హబ్, సేవా ఇంటర్నేషనల్ సేవా భారతికి మద్దతునిచ్చాయన్నారు. ఈ రన్ వేదికలో సేవా భారతి తెలంగాణ జనరల్ సెక్రెటరీ రామ్మూర్తి, కోశాధికారి సుబ్రహ్మణ్యం, సోషల్ సెక్టార్ సుందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెస్‌కే ప్రసాద్ అకాడమీ పిల్లలకు మంచి భవిష్యత్తు : డాక్టర్ ముజీబ్



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఎమ్మెస్‌కే ప్రసాద్స్ వరల్డ్ వన్ ఇంటర్నేషనల్ క్రికెట్ అకాడమీ కార్యక్రమానికి టీఎన్జీవోస్ యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు, ఉద్యమకారులు, సేవారత్న డాక్టర్.ఎస్.ఎం.హుస్సేని(ముజీబ్) ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. యుక్త వయసులోనే తాను క్రికెట్ ఆట పోటీల్లో పాల్గొన్నానని, మంచి బ్యాట్స్‌మెన్‌గా తమ జట్టులో పేరు సంపాదించుకున్నానని గుర్తుచేశారు. ఎమ్మెస్ కే ప్రసాద్ ఆధ్వర్యంలో క్రికెట్ ఆటలు నేర్చుకుంటున్న యువకులకు మంచి భవిష్యత్తు ఉంటుం దని, ఇటు రాష్ట్రానికి అటు భారతదేశానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి తనను ముఖ్య అతిథిగా ఆహ్వానించిన ఎమ్మెస్ కే ప్రసాద్‌కి ధన్యవాదాలు తెలిపారు.

ఘనంగా త్రివేణి పాఠశాల 36వ వార్షికోత్సవం



నవతెలంగాణ-సిటీబ్యూరో

చంపాపేటలోకి మినర్వ గార్డెన్లలో ఆదివారం శ్రీ త్రివేణి పాఠశాల 36వ వార్షికోత్సవం ఘనంగా నిర్వ హించారు. సుమారు 700 మంది విద్యా ర్థులు సాంస్కృతిక కార్యక్రమా ల్లో పాల్గొన్నారని పాఠశాల కరస్పాండెంట్ కె. గోవర్ధన్‌రెడ్డి తెలిపారు. తమ పాఠ శాలలో 25 ఏండ్ల క్రితం చదువు ముగించుకుని వివిధ రంగాల్లో ఉన్నత పాఠనాలను పొందిన పలువురు పూర్వ విద్యార్థులు నేటి ఉత్సవాలకు అథితులుగా విచ్చేసినందుకు సంతోషం వ్యక్తం చేశారు. వారి చేతుల మీదుగా విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశా రు. ఈ ఉత్సవాలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ సాఫ్ట్‌వేర్ నిపుణుడు, వివిధ దేశాల్లో ఆయా కంపెనీ లను నిర్వహిస్తున్న అంగిడి శ్రీకాంత్ మాట్లాడుతూ విద్యార్థు ల అభిరుచుల మేరకు ఉపా ధ్యాయులు, వారి తల్లిదండ్రులు వారిని ప్రోత్సహిస్తే భవిష్యత్‌లో ఏదైనా రంగంలో రాణించగలుగుతారని తెలిపారు. అనంత రం పాఠశాల చైర్మెన్ సురేందర్ రెడ్డితో కలిసి గతేడాది పదో తరగతిలో జీపీఏ 10/10 సాధించిన ఐదుగురు విద్యార్థులు శివాన, నేహా, పూజిత, శరత్, మాకుబ్ అక్తర్‌కు రూ.8,25,000 చొప్పున నగదును బహూకరించారు.

వాలెంటైన్స్ డేకు బదులుగా మాతృ, పితృ పూజా దినోత్సవం జరుపుకోవాలి

● ఘనంగా అమ్మా నాన్న పూజా కార్యక్రమం



నవతెలంగాణ-కూకట్‌పల్లి

ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 14న వాలెంటైన్ డే బదులుగా మాతృ పితృ పూజా దినోత్సవం జరుపుకోవాలనీ, నిజమైన ప్రేమ తల్లి తండ్రులు మాత్రమే ఇవ్వగలరనీ సంత్ శ్రీ ఆశారాం బాపూజీ సేవా సమితి వారు తెలిపారు. సంత్ శ్రీ ఆశారామ్ బాపూ ఆశ్రమం వారి శ్రీ యోగ వేదాం త సేవా సమితి, యువ సేవా సంఘ్, మహిళ ఉత్థాన మండల్ ద్వారా అమ్మా నాన్నల పూజా కార్యక్రమం నిర్వ హించారు. పూజ్య సంత్ శ్రీఆశారామ్ బాపూ ప్రేరణతో శనివారం సాయంత్రం ఆర్‌సీపురం, బీహెచ్‌ఈఎల్ టౌన్‌షిప్ లోని జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రాంగణం లో కూకట్ పల్లిలోని పలు పాఠశాలల నుండి సుమారు 32 ప్రైవేట్ పాఠశాలల నుండి దాదాపు నాలుగు వేల మంది తల్లి దం డ్రులు వారి పిల్లలు హాజరై ఘనంగా అమ్మా నాన్న పూజా కార్యక్రమం నిర్వహిం చారు. పిల్లలు తమ అమ్మ నాన్న లకి బొట్లు పెట్టి, అక్షింతలు వేసి, హారతి ఇచ్చి, ప్రదక్షిణ చేసే వారికి పాదాభివందనం చేసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన ప్రధానోపాధ్యాయులు ఇది చాలా గొప్ప కార్యక్రమమని కొనియాడారు.

చలో నల్లగొండ వాల్ పోస్టర్ ఆవిష్కరణ

● కాంగ్రెస్ పాలకుల అనుభవ రాహిత్యంతో తెలంగాణకు నీటి కష్టాలు తప్పవు : ఎమ్మెల్యే కేపీ.వివేకానంద



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కాంగ్రెస్ పాలకుల అనుభవ రాహిత్యంతో తెలం గాణ ప్రజలకు నీటి కష్టాలు తప్పవని, తెలంగాణ ప్రజల ప్రయోజనాలను కేఆర్ఎంబీ తాకట్టు పెడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని నిరసిస్తూ, తెలంగాణ ప్రజల హక్కుల పరిరక్షణ కోసం బిఆర్ఎస్ అధినేత 13న తలపెట్టిన ఛలో నల్లగొండ బహిరంగ సభ వాల్ పోస్టర్‌ను ఎమ్మెల్యే కేపీ.వివేకానంద ఆవిష్క రించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద మాట్లాడుతూ అమరవీరుల త్యాగాలపై సర్వజనులు ఏకమై కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం గత పదేళ్ల కాలంలో బిఆర్ఎస్ అధినేత, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ అకుంఠిత దీక్షతో సస్యశ్యా మలంగా మారిందని ఎంతో కష్టపడి నిర్మించుకున్న తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ పాలకుల అనుభవ రాహిత్యంతో మరోమారు ఎడారిగా మారనుందని రానున్న రోజుల్లో తెలంగాణ ప్రజలకు నీటి కష్టాలు తప్పవన్నారు. తెలంగాణ రాష్ట్రానికి ఎప్పటికైనా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ శ్రీరామరక్ష అని అన్నారు. బీఆర్ఎస్ అధినేత కెసిఆర్ ఈనెల 13న తలపెట్టిన ఛలో నల్లగొండ భారీ బహిరంగ సభకు అన్ని వర్గాల ప్రజలు, పార్టీ శ్రేణులు, అభిమానులు, అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రావుల శేషగిరి, పాక్స్ డైరెక్టర్ పరిశె శ్రీనివాస్ యాదవ్, శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ వేణు యాదవ్, డివిజన్ అధ్య క్షులు రుద్ర అశోక్, పుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్, సీనియర్ నాయకులు జ్ఞానేశ్వర్ ముదిరాజ్, కెపి. వెంకటేష్, నవాబ్, వెంకటేష్, లక్ష్మయ్య, నర్సింగ్, తారా సింగ్, నవీన్, గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

కట్టమైసమ్మ కటాక్షం అందరిపై ఉండి సుఖసంతోషాలతో జీవించాలి

ఎమ్మెల్యే కేపీ.వివేకానంద



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

సూరారం కట్ట మైసమ్మ జాతరను పురస్కరించుకొని ఆదివారం ఎమ్మెల్యే కేపీ. వివేకానంద ముఖ్య అతిథిగా హాజరై కట్టమైసమ్మ దేవాలయంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ. వివేకానంద మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో గ్రామదేవతల ఆరాధన ఎక్కువగా ఉంటుందని ఊరులో ఉండే చెరువులు ఉప్పొంగకుండా గ్రామ ప్రజలను చల్లంగా చూడు తల్లి అం టూ భక్తులు కొలిచే దైవం కట్ట మైసమ్మ అన్నారు. ఈ కార్యక్రమంలో గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో-అపరేటివ్ చైర్మెన్ మన్నె రాజు, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గృహజ్యోతి సద్వినియోగం చేసుకోవాలి



● విద్యుత్ శాఖ ఏడీఈ కేవల్ కుమర్

నవతెలంగాణ జగద్గిరిగుట్ట

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలనలో ప్రతిష్టాత్మ కంగా ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలలో భాగంగా గృహ జ్యోతి పథకాన్ని లబ్ధిదారుల సద్వినియోగం చేసుకోవా లని ఏడిఈ కేవల్ కుమార్, ప్రాగా టూల్స్ సబ్ స్టేషన్ ఏ.ఈ.శంకర్ నాయక్‌లు తెలిపారు. గృహజ్యోతి పథకం క్రింద దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల నుండి కుత్బు ల్లాపూర్ నియోజకవర్గ పరిధి రంగారెడ్డి నగర్ డివిజన్‌లోని గాంధీనగర్ వార్డు కార్యాలయంలో విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బందితో కలిసి సంబంధిత కేంద్రంలో దరఖాస్తు ఫారాలను స్వీకరించడంతో పాటు పరిశీలిం చారు. ఈ మేరకు మూడో రోజు ఆదివారం విద్యుత్ శాఖ సిబ్బంది, ఉన్నతాధికారులతో కలిసి గృహజ్యోతి దరఖాస్తు స్వీకరణ కేంద్రాన్ని పర్యవేక్షించారు. లైన్ ఇన్‌స్పెక్టర్ కె.శ్రీనివాస్ గౌడ్, సీనియర్ అసిస్టెంట్ లు సి.రాజు, వి.రవి, జూనియర్ అసిస్టెంట్‌లు పూజ, కలమ్మ, శ్రీలత, లు దరఖాస్తులు స్వీకరించారు. సంద ర్భంగా వారు మాట్లాడుతూ లబ్ధిదారులు ప్రజా పాలన దరఖాస్తు ఫారం, ఆధార్ కార్డు నెంబరు, కరెంటు బిల్లు నంబరు, రేషన్ కార్డ్ ఆన్‌లైన్ ధ్రువపత్రాలను జతపరచాలని అధికారులు తెలిపారు. ఎస్ఈలు దర ఖాస్తుదారుల నుండి తీసుకునే విధానాన్ని పరిశీలిం చారు. వారి నుండి ఎటువంటి ఫిర్యాదులు రాకుండా జాగ్రత్తగా చూసుకోవాలని సంబంధిత అధికారులు సికింద్రాబాద్ జోన్ సూపరింటెండెంట్ ఇంజనీర్ రవి కుమార్, డిఈ బిక్షపతి ,డిపిఈ.డి. ఈ.బ్రహ్మేంద్ర రావులు ఉద్యోగులకు తగు సూచనలు చేశారు. మెరుగైన సేవలు అందించాలని చెప్పారు.

కోరిన కోరికలు తీర్చే కొంగు బంగారం ముత్యాలమ్మ తల్లి

ఎమ్మెల్యే కేపీ.వివేకానంద



నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

132-జీడిమెట్ల డివిజన్ హెచ్ఏఎల్ రాఘవేంద్ర కాలనీ వాసుల కోరిన కోరికలు నెరవేరుస్తూ కొంగుబంగారంగా పూజలు అందుకుంటున్న ముత్యాలమ్మ అమ్మవారి 3వ వార్షికోత్సవ కార్యక్రమానికి ఆదివారం ఎమ్మెల్యే కేపీ. వివేకానంద ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద మాట్లాడుతూ అమ్మవారి దయతో ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రావుల శేషగిరి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సంపత్ మాధవరెడ్డి, కాలనీ అధ్యక్షులు కుంట సిద్ధిరాములు, సుధాకర్ గౌడ్, నరేందర్ రెడ్డి, జ్ఞానేశ్వర్, మధు, బాల మల్లేష్, సీనియ ర్ మహిళా నాయకురాలు ఇందిరా రెడ్డి, ఆలయ కమిటీ అధ్యక్షులు డి.మల్లేశం, సభ్యులు తోకల నగేష్ రెడ్డి, తోకల కనకా రెడ్డి, చింతనూరి రాజు, రాములు, బాలకృష్ణారెడ్డి, టీసీఎస్ ఆచార్యులు, డి. సురేష్, ఐ. ప్రభాకర్ రెడ్డి, రవి, శ్రీనివాస్ రెడ్డి, రవీందర్ రెడ్డి, రమణ తదితరులు పాల్గొన్నారు.

రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే కాంగ్రెస్ లక్ష్యం



నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జీ కొలను హను మంత రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ లోకి చేరికల సందర్భంగా ముఖ్యఅతిథిగా రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి హాజరై వివిధ పార్టీల నాయకులను సాదరంగా కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.

ఆదివారం నిర్వహించిన సభకు ముఖ్య అతిథులుగా మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జీ, రాష్ట్ర వ్యవ సాయ, చేనేత, జౌళి, సహకార శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి మేడా కళ్యాణి శ్రీనివాస్ రావు దంపతులు, కంటెస్టెడ్ కార్పొరేటర్ వీరబాబు గౌడ్, దగ్గుబాటి సత్యనారాయణ రెడ్డి , దాసరి చందు ఆధ్వర్యంలో సుమారు 2 వందల మంది కాంగ్రెస్‌లోకి చేరిన నాయకులకు కండువాలు కప్పి సాద రంగా ఆహ్వానించిన తుమ్మల, సింగిరెడ్డి నియోజకవర్గ నాయకులు చేరికల అనంతరం ఏర్పాటు చేసిన సభను ఉద్దేశించి నాయకులు మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్‌లోకి వచ్చిన నాయకులు, కార్యకర్తలను మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తున్నామని తెలిపారు. కాబోయే పార్లమెంట్ ఎన్నికలలో మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గాన్ని తిరిగి కైవసం చేసుకుందామనీ సీఎం, టీపీసీసీ అధ్యక్షులు ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రాతినిధ్యం వహించిన మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గాన్ని తిరిగి గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు.

ముదిరాజ్ సంఘం నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపిన అనీల్‌రెడ్డి



నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పల్లి ఆల్విన్ కాలని డివిజన్ ముదిరాజ్ సంఘం యూత్ కమిటీ నూతన కార్యవర్గ సభ్యులు ,ఆల్విన్ కాలని డివిజన్ బీఆర్ఎస్ పార్టీ గౌరవా ధ్యక్షుడు అనిల్ రెడ్డినీ మర్యాద పూర్వకం గా కలవడం జరిగింది. ముదిరాజ్ సంఘం యూత్ కమిటీ అధ్యక్షుడు నవీన్, భరత్, ఆనంద్ ఇతర సభ్యులు అనిల్ రెడ్డినీ కలిశారు. ఈ సందర్భంగా అనిల్ రెడ్డి నూతన సంఘం సభ్యులను అభినం దించి శుభాకాంక్షలు తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్
సోమవారం | ఫిబ్రవరి 12 2024 | www.navatelangana.com

బాల సాహిత్య రచయితలకు పురస్కార ప్రదానం

నవతెలంగాణ-కల్చరల్

రవీంద్ర భారతి లోని సమావేశ మందిరం రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో మాచిరాజు బాల సాహిత్య పీఠం బాల సాహిత్య పరిషత్ నిర్వహణలో బాల సాహిత్య రచయితలకు పురస్కార ప్రధాన సభ జరిగింది. ముఖ్య దూరదర్శన్ విశ్రాంత అదనపు డైరెక్టర్ జనరల్ డాక్టర్ అనంత పద్మనాభ రావు పాల్గొని చందమామ సంచికలో అత్యధిక కథలు రాసిన వసుంధర దంపతులను కేంద్ర సాహిత్య అకాడమి బాల సాహిత్య అవార్డ్ గ్రహీత దాసరి వెంకట రమణ లకు మాచి రాజు సీతారామయ్య రత్నకుమారి స్మారక అవార్డు లు బహూకరించి మాట్లాడారు. నాడు చందమామ మాస పత్రిక పెద్దలను పిల్లల్ని ఆకట్టుకునే విధంగా ఉండేదని వసుంధర దంపతులు ఆ పత్రికలో 750, పైగా కథలు రాయటం విశేషం అన్నారు.దాసరి రమణ బాల సాహిత్యం కోసం విశేష కృషి చేస్తున్నారని ప్రశంసించారు. మేజిక్ చాప్లిన్ చొక్కపు రమణ అధ్యక్షత వహించిన సభలో వక్కలెంక కిషోర్, రాంబాబు పాల్గొన్నారు

వార్తలు చదివేవారికి భాషా ఉచ్చారణ స్పష్టంగా వుండాలి

జస్టీస్ రాము లింగేశ్వర రావు

నవతెలంగాణ-కల్చరల్

తెలుగు టెలివిజన్ చానల్స్ లో వార్తలు చదివేవారికి భాషా ఉచ్చారణ స్పష్టం గా వుండాలని సమైక్య ఆంధ్ర ప్రదేశ్ ఉన్నత న్యాయస్థానం విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ రామ లింగేశ్వర రావు అన్నారు. శ్రీ త్యాగరాయ గానసభ ప్రధాన వేదిక పై ప్రముఖ సాంస్కృతిక సంస్థ ఆరాధన నిర్వహణ లో వివిధ తెలుగు చానల్స్ లోని న్యూస్ ప్రెజెంటర్లకు పురస్కార ప్రదాన సభ జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న జస్టిస్ రామలింగేశ్వర రావు పాల్గొని టీ.వీ.5 సృజన టీ.వీ.9శ్రీలత, దూరదర్శన్ యాదగిరి గౌతం కుమార, సప్తగిరి జె.సరోజ, 10 టీ.వీ. ధన లక్ష్మి,సాక్షి రవళి, ఏ.బీ.ఎన్. నవీన్ కుమార్ తదితర చానల్స్‌తో యూట్యూబ్ చానెల్ వారికి పురస్కారాలు బహూకరించి జస్టిస్ రామలింగేశ్వర రావు మాట్లాడారు. వార్తలు చదివేవారు ఆహార్యం భావ ప్రకటనలో జాగ్రత్తలు పాటించాలని కోరారు.

సికింద్రాబాద్ పార్లమెంటు అభివృద్ధి కోసం మేనిఫెస్టో



నవతెలంగాణ-బంజారాహిల్స్

సికింద్రాబాద్ పార్లమెంటు అభివృద్ధి కోసం కాంగ్రెస్ నేత, సీఏ వేణుగోపాల స్వామి ఆధ్వర్యంలో రూపొందించిన సికింద్రాబాద్ పార్లమెంటు మేనిఫెస్టోను కాంగ్రెస్ ఫర్ సికింద్రాబాద్ స్టూడెంట్స్, వర్కింగ్ ప్రొఫెషనల్ ప్రతినిధులు ఆదివారం ప్రెస్‌క్లబ్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూఈ సారి సికింద్రాబాద్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని ఇందులో భాగంగా సీఏ వేణుగోపాలస్వామి సారథ్యంలో నియోజక వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం నిధులతో పాటు స్వచ్ఛంద సంస్థల నిధులను కూడా వినియోగించేలా ప్రత్యేక మేనిఫెస్టో రూపొందించినట్లు తెలిపారు. రాహుల్ గాంధీ తలపెట్టిన భారత్‌జోడో న్యాయ యాత్రను స్ఫూర్తిగా తీసుకొని వేణుగోపాల స్వామి సికింద్రాబాద్ పార్లమెంటు పరిధిలోని ప్రతీ డివిజన్‌లో పాదయాత్రలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ప్రతీ నియోజక వర్గానికి ఆయన ద్వారా 2కోట్ల సీఎస్ఆర్ నిధులను వెచ్చించనున్నట్లు వారు తెలిపారు. సికింద్రాబాద్ పార్లమెంటు పరిధిలో ఉన్న 40 డివిజన్లలో ప్రతీ బూత్‌లో ఒక కమిటీ వేసి ఆ కమిటీ ద్వారా సమస్య లను తెలుసుకొని వాటిని సీఎస్ఆర్ నిధుల ద్వారా అభివృద్ధి చేసే విధంగా ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. సికింద్రాబాద్ పార్లమెంటును దేశంలోనే నెంబర్‌వన్‌గా తీర్చిదిద్దేందుకు తమ వద్ద అద్భుతమైన ప్రణాళికలు ఉన్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో హర్షవర్ధన్, రంగారెడ్డి, సుశ్రుత్, షరీఫ్, సూరజ్ తదితరులు పాల్గొన్నారు.

22 నుండి బోయినపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు



- కరపత్రం విడుదల చేసిన మాజీ ఉపాధ్యక్షుడు ప్రతాప్

నవతెలంగాణ-కంటోన్మెంట్

బోయినపల్లి లోని వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను ఫిబ్రవరి 22 నుంచి ఫిబ్రవరి 27 వరకు నిర్వహించనున్నారు. ఈ మేరకు మాజీ ఉపాధ్యక్షుడు జంపన్న ప్రతాప్ ఆలయ కమిటీ కలిసి ఉత్సవాలకు సంబంధించిన కరపత్రాన్ని విడుదల చేశారు. అయన మాట్లాడుతూ ఫిబ్రవరి 26న భారీ శోభాయాత్ర వహిస్తారని చెప్పారు ఫిబ్రవరి 20 నుంచి 21 వరకు అధ్యాయ ఉత్సవాలు జరగనున్నాయి జరుగుతా యని జంపన్న ప్రతాప్ తెలిపారు. నాచారం బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను ఆలయ కమిటీ సభ్యులతో కలిసి పరిశీలించారు ఆలయ కమిటీ సభ్యుడు నారాయణ మాట్లాడుతూ ..అంగరంగ వైభవంగా నిర్వహించడానికి ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారని అన్నారు, ఆధ్యాత్మిక ఉత్సవా నికి త్వరలో వెంకటేశ్వర స్వామి పాలకవర్గంతో పాటు ఆలయ అధికారులు పోలీస్ సిబ్బందితో సన్నా హక సమావేశం నిర్వహిస్తామని అయన స్పష్టంచేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు రూమండ్ల నారాయణ బుచ్చు లక్ష్మణ్, చింతకింది జగన్నాథం. రామ్మో హన్‌రావు., మోహన్‌రావు ఆత్మనంద రెడ్డి సాంబశివ రావు, నర్సింగరావు. పెంట రెడ్డి. సుధీర్, ఆలయ అర్చకులు పవన్ స్వామి, దీపక్ స్వామి, శ్రీధర్ స్వామి తదితరులు పాల్గున్నారు.

ముగిసిన ప్లే ఫర్ మల్కాజిగిరి ఫుట్‌బాల్ టోర్నమెంట్





నవతెలంగాణ-కంటోన్మెంట్

విద్యాసంస్థల అధిపతి, బీజేపీ నాయకుడు మల్క కొమరయ్య ఆధ్వర్యంలో మల్కాజిగిరి పార్ల మెంట్ పరిధిలోని కంటోన్మెంట్ బొల్లారం ప్లే గ్రౌండ్‌లో గత రెండు రోజులుగా కొనసాగుతున్న క్రీడల టోర్న మెంట్ ఆదివారం సాయంత్రం ముగి శాయి. ఈ మేరకు. బీజేపీ నాయకులు మల్క కొమరయ్య విజేతలకు బహుమతుల అందజేశారు. మొదటగా బొల్లారంలోని కంటోన్మెంట్ పబ్లిక్ క్రీడా మైదానంలో ఫుట్ బాల్ టోర్న మెంట్ ఫైనల్ మ్యాచ్‌ని ఆసక్తిగా తిలకించారు .మ్యాచ్ అనంతరం ముగింపు వేడుకలలో పాల్గొని ఫైనల్ లో విజేతలు గ నిలిచిన జేపీసీ టీం కు ట్రోఫీ తో పాటు 20 వేల రూపాయ^ల నగదు పురస్కారాన్ని చెక్కు రూపంలో అందజేశారు. ఫైనల్‌లో రన్నర్స్ గా నిలిచిన కంటోన్మెంట్ సూపర్ కింగ్స్ టీంకి ట్రోఫీ,రూ.15వేలు, మూడవ బహుమతిగా రూ,10 వేలు,నాల్గవ బహుమతిగా రూ 5 వేల నగ^దు పురస్కారాలతో పాటు ట్రోఫీ లను అందజే శారు. నాయకు లు మల్క కొమరయ్య మాట్లాడుతూ ప్లే ఫర్ మల్కాజ్‌గిరి బ్యా నర్ పై నిర్వహిస్తున్న టోర్న మెంట్లకు విశేష స్పందన వచ్చిందని బొల్లారంలో ఫూట్ బాల్ టోర్న మెంట్‌కు మొత్తం 40 టీం లు 400 మంది క్రీడాకారులు చాల ఉత్సాహంగా పాల్గొన్నారని, కుషాయి గూడ బ్లీడింగ్ బ్లూస్ క్రికెట్ అకాడమీ లో బాక్స్ క్రికెట్ టోర్నమెంట్ లో 48టీంలు 336మొత్తం ఈ రెండు టోర్న మెంట్లలో కలిసి 700 మంది క్రీడాకారులు పాల్గొన్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహించే ఖేలో ఇండియా స్ఫూర్తితోయువతలో నెలకొన్న క్రీడా స్ఫూర్తిని బయటకు తీసి మంచి క్రీడా కారులను తయారుచేయడమే ప్లే ఫర్ మల్కాజ్ గిరి ముఖ్య ఉద్దేశ్య మన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విక్రమ్,బజరంగ్‌దళ్ హైద్రాబాద్ సిటీ ఉపాధ్యక్షులు ముప్పా సుమంత్ ,కుషాయి గూడ బజరంగ్ దళ్ అధ్యక్షులు అరుణ్ ,సాకేత్, యాశ్వంత్, చందు, నిఖిల్‌లు తదితరులు పాల్గొన్నారు.

లైట్ అండ్ లేజర్ షోను అడ్డుకున్న విద్యార్థులు

నవతెలంగాణ-ఓయూ

జార్జిరెడ్డి,గద్దర్ చరిత్రను లేజ ర్ షోలో ప్రదర్శించాలని లేజర్ ఇటీ వలే ఓయు ఆర్ట్స్ కళాశాలకు ఏర్పాటు చేసిన లైట్ అండ్ లేజర్ ప్రదర్శనను ఆదివారం విద్యార్థి నేత లు అడ్డుకున్నారు. వారిని అరెస్టు చేసిన పోలీసులు ఓయూ పిఎస్ కు తరలించారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ ఓయూ అధ్య క్షుడు సుమంత్, టిఎస్‌యు ఓయూ అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్, ఓయూ అంశా అధ్యక్షుడు ఎన్.సైదులు, మురళి కృష్ణ, తరుణ్ రెడ్డి పాల్గొన్నారు.

అవగాహన సదస్సులతో అవకాశాలను అందిపుచ్చుకోవచ్చు

- **జస్టిస్ ఇవి వేణుగోపాల్**

నవతెలంగాణ-బంజారాహిల్స్





అవగాహన సదస్సులతో నైపుణ్య అభివృద్ధి తోపాటు ఆర్థిక అభివృద్ధిని మెరుగుప రుచుకోవచ్చని అవకాశాలు సైతం అందిపుచ్చుకోవచ్చని జస్టిస్ ఇవి వేణుగోపాల్ తెలిపారు. భారత ప్రభుత్వం నైపుణ్యాభివృద్ధి వ్యవస్థాపకత మంత్రిత్వ శాఖ వారి సౌజన్యంతో ఎంప్లాయిమెంట్ అండ్ ట్రైనింగ్ డైరెక్టర్‌అఫ్ ఇండస్ట్రీస్‌ఏపీ ప్రొడక్టివిటీ కౌన్సిల్ తెలుగు రాష్ట్రాల వారి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన అవగాహన సదస్సు స్థానిక టూరిజం ప్లాజాలో ఏర్పాటు చేసిన సమావేశనికి హాజరైన జస్టిస్ ఇవి వేణుగోపాల్, డైరెక్టర్ అఫ్ ఎంప్లాయిమెంట్ అండ్ ట్రైనింగ్ శాఖ తరపున ఆ శాఖ జాయింట్ డైరెక్టర్ నగేష్, డైరెక్టరేట్ అఫ్ ఇండస్ట్రీస్ పరిశ్రమల శాఖ వారి తరపున జాయిన్ డైరెక్టర్ ఎంఎస్సీ మీ మధుకర్ బాబు, ప్రొడక్టివిటీ కౌన్సిల్ తరపున డాక్టర్ టి.శ్రీనివాసరావులు పాల్గొని ప్రసం గించారు. వారు మాట్లాడుతూ ముఖ్య ఉద్దేశం శ్రామిక శక్తిలో నైపు ణ్యం అంతరాలను తగ్గించడం,సమ్మిళిత అభివృద్ధిని ప్రోత్స హించడం లక్ష్యంగా ఒక సమగ్ర చొరవుగా కనిపిస్తుందన్నారు. నైపుణ్యాభివృద్ధి సమగ్ర విధానాన్ని ప్రతిపాదిస్తుంది. ప్రారంభ ఉపన్యాసంలో కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం గురించి తెలుపుతూ డాక్టర్ టి శ్రీనివాస్ రఘు డైరెక్టర్ జనరల్ ప్రొడక్టివిటీ కౌన్సిల్. తెలంగాణ రాష్ట్రంలో స్కిల్ గేప్స్ స్టడీ నిర్వహించి ఆ స్కిల్ గ్యాప్ స్టడీలో పేర్కొన్న లక్ష్యాలు ప్రయోజనాలు ప్రశంస నీయ మైనవని తెలిపారు. శిక్షణ మెరుగైన ఉద్యోగ నియామకాలు స్వ యం ఉపాధి మెరుగైన ఉపాధి నైపుణ్యాల ప్రాధాన్యత నైపుణ్యం కలి గిన ఉద్యోగానికి సిద్ధంగా ఉన్న శ్రామిక శక్తిని సృష్టించే లక్ష్యంతో సమలేఖనం అవుతుందన్నారు. ఈ స్టడీలో అందించిన సిఫార్సులు శిక్షణ శిక్షణ దారుల అభివృద్ధి కార్యక్రమాలు ప్రోత్సాహిక అభివృద్ధి కార్యక్రమాలు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు పరిశ్రమల అను సంధానం సాఫ్ట్ స్కిల్స్ ఎంప్లాయిబిలిటీ స్కిల్స్ పై దృష్టి పెట్టడం విజయవంతమైన నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలకు కీలక భాగం అదనంగా మహిళల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం ఇంటర్ యూని వర్సిటీ వైవిధ్యం కలుపుకుపోవడానికి నిబద్ధతను ప్రదర్శిస్తాయన్నారు.

ప్రొ.ముంద్రా ఆదినారాయణ ఆకస్మిక మృతి

- పలువురు నివాళులు

నవతెలంగాణ-ఓయూ

యూ రిటైర్డ్ కెమిస్ట్రీ ప్రొఫెసర్ ప్రొ.ముంద్రా ఆదినారాయణ (73), ఆదివారం తెల్లవారుజామున జామున మృతి చెందారు.శనివారం సాయంత్రం వరకు జనగాం లో జరుగుతున్న మూడు రోజుల చెకుముఖి సంబురాల్లో చురుగ్గా పాల్గొన్న ఆయన రాత్రి అక్కడే హోటల్‌లో బస చేశారు. రాత్రి 12 గంటల సమయం శ్వాస తీసుకోవడం ఇబ్బంది ఉంది అంటు ప్రక్కనే ఉన్న సహచరులతో చెప్పి మళ్ళీ నిద్రించిరు.తెల్లవారుజామున మళ్ళీ ఇలాగ రావడంతో అయినను భువనగిరి తరలిస్తున్న మార్గమధ్యంలో భువనగిరి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా అప్పటికే అయిన హార్ట్ ఎటాక్ తో మృతి చెందారని వైద్యులు ప్రకటించారు. అయిన జెవివి హైదరాబాద్ నగర అధ్యక్షుడు, రాష్ట్ర అధ్యక్షుడు గా విశేష సేవాలు అందజేశారు. మంగళవారం ఉదయం మల్లాపూర్ శ్మశాన వాటికి లో అంత్యక్రియలు చేసేందుకు అటు కుటుంభ సభ్యులు ఇటు జెవివి నేతలు, బంధుమిత్రులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఆదివారం ఉదయం 10 సమయంలో జెవివి నేతలు భువనగిరి నుండి తార్నాక లో అయిన స్వగృహంలో మృతదేహాన్ని తరలించారు.

వలువురు నివాళులు

ఓయూ మాజీ వీసీ ప్రొ.ఎస్.సత్యనారాయణ, మాజీ వీసీ ప్రొ.తిరుపతి రావు,మాజీ ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొ.జయ ప్రకాష్,ఓయూ పౌట అధ్యక్షుడు ప్రొ.మనోహర్ జెవివి రాష్ట్ర అధ్యక్షుడు ప్రొ.కోయ వెంకటేశ్వర్ రావు, వరప్రసాద్, ప్రొ.వి.ఎన్.రెడ్డి, శ్రీనాద్, రాజా, లింగస్వామి తదితరులు మృతదేహానికి నివాళులు అర్పించారు. ఓయూలో పలువురు సైన్సు కళశాల ప్రొఫెసర్స్ నివాళులు అర్పించి అయిన తో ఉన్న అనుబంధలు గుర్తు చేసుకున్నారు.

15న తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనం

- డాక్టర్ పిడమర్తి రవి,గజ్జలకాంతం

నవతెలంగాణ-బంజారాహిల్స్



ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనం ఫిబ్రవరి 15న హైదరాబాద్ సెంట్రల్ కోర్టు హోటల్లో నిర్వహిస్తామనీ ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ తెలంగాణ విద్యార్థి జేఏసీ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ గజ్జల కాంతం తెలిపారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో తెలంగాణ ఉద్యమకారులతో కలిసి ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల సంక్షేమం కోసం భవిష్యత్తు కరాచరణ ఉంటుందని అందులో భాగంగా ఈనెల 15న హైదరాబాద్లోని సెంట్రల్ కోర్ట్ హోటల్లో ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఉద్యమంలో పాల్గొన్న సహచర సంఘాల నాయకులైన కోదండ రామ్‌న్ని, స్వామిగౌడ్‌న్ని అందే శ్రీని,పాశం యాదగిరిని, విమలక్కని ఇతర ఉద్యమకారులను ఆత్మీయ సమ్మేళనానికి ఆహ్వానిస్తామన్నారు. కేసీఆర్‌తో ఉదమకారులు లేరనీ గజ్జల కాంతం, పిడమర్తి రవి తెలిపారు. కేసీఆర్ తన కుటుంబ లాభం కోసమే ఉద్యమకారులను వాడుకున్నారని, శ్రీకాంత్ చారి తల్లి మొదలు ప్రతి ఒక్క ఉద్యమకారులను కెసిఆర్ అణచివేశారని ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ గజలకాంతం అన్నారు. కెసిఆర్ కు తెలంగాణ ఉద్యమ కారుల పేరు ఉచ్చరించడానికి అర్హత లేదని అన్నారు. పది సంవత్సరాల టిఆర్ఎస్ పాల నలో వారి కుటుంబం, డబ్బు ఉన్నవారు మాత్రమే బాగుపడ్డారన్నారు. ఎన్నో ఆశలతో రాష్ట్రాన్ని తెచ్చుకున్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు ఎంతో నిరాశ మిగిలిందన్నారు. తెలంగాణ ఆర్థిక వ్యవస్థను చిన్నభిన్నం చేసిన ఘనత కేసీఆర్‌కి చెందుతుందని, కేసీఆర్ తెలంగాణ ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు. ఈ కార్యక్రమంలో రమేష్ యాదవ్, సంజీవ్ నాయక్, ఉపేందర్, ఆజాద్, శ్వేత, పద్మశాలి రాజు, అందే కృష్ణ, బాబురావు, బోరెల్లి సురేష్, చిరుమర్తి రాజు పాల్గొన్నారు.

ఫిబ్రవరి 16న దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

- **సీఐటీయూ సికింద్రాబాద్ జోన్ కార్యదర్శి టి.మహేందర్**

నవతెలంగాణ-ఓయూ



లాలపేట్ లేబర్ అడ్డ దగ్గర ఫిబ్రవరి 16 దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ ప్రచార కార్యక్రమం నిర్వహించి ఆదివారం పోస్టర్స్ విడుదల చేశారు. ఈ సందర్భగా సీఐటీయూ సికింద్రాబాద్ జోన్ కార్యదర్శి టి.మహేందర్ మాట్లాడుతూ. లాలపేట్ అడ్డ మీద అనేక మంది పేద కార్మికులు ఉంటారని వారికి ఎలాంటి సౌకర్యం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. వారికి,మూత్ర శాలలు మంచినీళ్లు, సౌకర్యం కల్పించాలి,అన్నారు, బీజేపీ కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 44 లు లేబర్ చట్టాలను తుంగలో తొక్కి 4 లేబర్ కోడ్‌లను తీసుకొచ్చి కార్మికుల హక్కులను కాలరాస్తుందని అన్నారు. కార్మికుల హక్కులను సాధించుకోవడం కోసం ఫిబ్రవరి 16 సమ్మెను జయప్రదం చేయండి అని అన్నారు. అడ్డ వద్ద కనీస సౌకర్యాలు లేవు కార్మికులకు పనులు లేక రోడ్డు మీద ఎండలో ఉదయం నుండి సాయంత్రం వరకు పని కోసం నిరీక్షణ చేసే పరిస్థితి ఉంది పట్టణ ఉపాధి హామీ కల్పించి సంవత్సరానికి ?200 రోజులు పని కల్పించాల్సిందిగా డిమాండ్ చేశారు. అడ్డవద్ద షెడ్డు ఏర్పాటు చేసి మంచినీళ్ల సౌకర్యం కల్పించి ఐదు రూపాయల భోజనం ఏర్పాటు చేసి అసంఘటిత రంగ కార్మికులను ఆదుకోవాలని తెలిపారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం భవ నిర్మాణ కార్మికులకు ఇన్సూరెన్స్ కార్డులు వేలు ముద్ర లోని మీ సేవ చుట్టూ తెప్పించుకొని వివోసి కార్డులో తీసుకోకుండా కుట్ర పన్నుతున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మికులందరూ కలిసి పోరాడాలన్నారు ఆధార్ కార్డు ఆధారంగానే కార్డులు రెన్యువల్ చేసి కొత్త కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేయడం జరిగింది ఫిబ్రవరి 16న జరిగే సమ్మెలో భాగంగా పెద్ద ఎత్తున ఇందిరా పార్క్ దగ్గర జరిగే బహిరంగ సభకు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలనిఅన్నారు. ఈ కార్యక్రమంలో లాలపేట్ అడ్డ సీఐటీయూ. నాయకులు భాస్కర్ నర్సింహా, రహంతుల్లా, ఉపేందర్ ,విజయ. కమల, వెంకటయ్య,ఎల్లయ్య. విజయ్,అంజనేయులు పోచయ్య , ఏళ్ల స్వామి,పోచయ్య,సోమేశ్, శ్రీను మహమూద్, మల్లేష్ , నరసింహ,పాల్గొన్నారు.

బీసీలను విస్మరించిన బడ్జెట్ : జాజుల లింగంగౌడ్

నవతెలంగాణ-ఓయూ



జనాభాలో సగానికి పైగా ఉన్న ఉన్న బీసీలకు రాష్ట్ర బడ్జెట్ తీవ్ర నిరాశ పరిచిందని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ విచారం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జాజుల మాట్లాడుతూ నిన్న రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రూ.2,75,891 లక్షల బడ్జెట్లో 50 శాతం పైగా ఉన్న బీసీలకు కేవలం 8 వేల కోట్లు మాత్రమే కేటాయించడం దారుణం సామాజిక న్యాయమే మా ఎజండా అని చెప్పుకునే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎనిమిది వేల కోట్ల రూపాయల తోటి బీసీలంత మందికి ఏవిధంగా న్యాయం చేయగలరో చెప్పాలని అన్నారు బీసీలకు సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలని కోరారు.

సొంత నిధులు ఇచ్చిన కార్పొరేటర్



నవతెలంగాణ-ఓయూ

సీతాఫలమండి డివిజన్ పరిధిలోని మహ్మద్ గూడ లోని బైటుమాల్ ఆర్గనైజేషన్ వారికి ఆదివారం సేతఫల్ మండి కార్పొరేటర్ సామల హేమ స్వంత నిధుల నుండి లక్ష రూపాయల సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ. ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు లక్ష రూపాయలు బైతుమాల్ ఆర్గనైజేషన్ స్వంత భవనం నిర్మాణం కొరకు వారికి అందజేయడం జరిగింది అని తెలిపారు. వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఏదైనా సమస్య ఉన్న నాదృష్టికి తీసుకు రావాలని మైనారిటీల సంక్షేమం కొరకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ముస్లిం మత పెద్దలు కార్పొరేటర్ సామల హేమను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బైతుమాల్ ఆర్గనైషన్ జనరల్ సెక్రెటరీ మహ్మద్ మొయి నుద్దీన్,కరీంఉద్దీన్, కమిటీసభ్యులు, బిఆర్ఎస్ నాయకులు కరాటే రాజు,జాకీర్, చిచా,చిట్టి, పాల్గొన్నారు.

నగర డిప్యూటీ మేయర్‌కు పలువురు శుభాకాంక్షలు



- **ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశాను**
- **డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి**

నవతెలంగాణ-ఓయూ

గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్‌గా మోతె శ్రీలత రెడ్డి ఆదివారం మూడు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్‌రెడ్డి కి బీ.ఆర్.ఎస్ కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, పార్టీ నేతలు కార్యకర్తలు, అధికారులు శుభాకాంక్షలు తెలిపారు. గ్రేటర్ హైదరాబాద్ నగర మేయర్, డిప్యూటీ మేయర్‌గా ఫిబ్రవరి11,2021 సంవత్సరం నుండి 2024 వరకు మూడు సంవత్సరాల పాటు డిప్యూటీ మేయర్‌గా విశిష్ట సేవలు మోతే శ్రీలత శోభన్ రెడ్డి అందజేశారు. అనంతరం మేయర్ డిప్యూటీ మేయర్ హైదరాబాద్ నగర అభివృద్ధికి చేప ట్టిన పలు ఎస్.ఎన్.డి.పి పనులు, చెరువుల దత్తత, మహిళా దినోత్సవం, స్వతంత్ర భారత వజ్రోత్సవం వేడుకలు, మోడల్ గ్రేవ్ యార్డ్‌లు, కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద చెరువుల దత్తత, గ్రీన్ సిటీ అవార్డు, బన్సీలాల్ పేట్ స్టెప్ వెల్ పునరుద్ధరణ ప్రాజెక్ట్, ఫుట్ ఓవర్ బ్రిడ్జి, ఫ్లై ఓవర్స్, మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్స్, సమ్మర్ కోచింగ్ క్యాంప్ శానిటేషన్ వర్కర్స్ తో మీటింగ్, జోనల్ లెవెల్ మీటింగ్, సేఫ్టీ హెల్త్ కిట్ ల పంపిణీ, ప్రజా పాలన, ప్రజావాణి తదితర అంశాలలో పాల్గొన్నారు.తార్నాక డివిజన్‌కు కార్పొరేటర్‌గా వహి స్తున్న డిప్యూటీ మేయర్ డివిజన్ అభివృద్ధికై ఎన్నో అభి వృద్ధి సంక్షేమాలను డివిజన్ ప్రజలకు అందించారు అం దులో భాగంగా లాలాపేట్ లో నిర్మిస్తున్న హైటెక్ స్విమ్మి ంగ్‌పూల్, శుభకార్యాలకు పేద ప్రజలకు అందుబా టులోకి మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్, లాలాపేట్ ఫ్లైఓవర్ పునరుద్ధరణ, ఫుట్ ఓవర్ బ్రిడ్జి, నాలా రిమోల్డేషన్, సీసీ రోడ్లు, నాలా రిటైనింగ్ వాల్ లు,నూతన నాగార్జున నగర్ పార్క్ ప్రారంభోత్సవం, గ్రీన్ పార్క్ లేదా ఆక్సిజన్ గా నాగార్జున నగర్ నూతన పార్క్, లాలాపేట్ లోని పురాతన కట్టడాలను కాపాడుకోవడం, మన బస్తీ మన బడి స్కీంలో ప్రభుత్వ పాఠశాలలను మరింత అభివృద్ధి పరచడం, డివిజన్‌లోని దేవాల యాలకు అభివృద్ధికై సహకరించడం,కుల మతాలకు అతీతంగా ముస్లిం సోదరులకు రంజాన్ పండుగను పనులను క్రిస్టమస్ పండుగ సందర్భంగా చర్చలకు, మైనారిటీ లకు ప్రభుత్వం తరపున అని రకాల సహాయ సహకారాలు అందించడంతో పాటు గిఫ్ట్ పాక్కెట్స్ లకు పేద మైనారిటీలకు అందించినట్లుతెలిపారు. సహకరించిన ప్రతి ఒక్క అధికారులకు అశేష గ్రేటర్ హైదరాబాద్ నగర ప్రజలకు తను ఎల్లప్పుడూ మరింత అందుబాటులో ఉంటానని తెలిపారు, అలాగే నూతన ప్రభుత్వానికి అని విధాల సహకరిస్తానని తెలిపారు.

ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌కు మద్దతుగా రహమత్ నగర్ కార్యకర్తలు

నవతెలంగాణ-జూబ్లీహిల్స్



జూబ్లీహిల్స్ నియోజకవర్గ శాసన సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు మాగంటి గోపీనాథ్‌కు రహమత్ నగర్ డివిజన్ నాయకులు పూర్తి మద్దతు తెలిపారు. ఆదివారం ఎమ్మెల్యే ఆఫీస్‌లో రహమత్ నగర్ డివిజన్ నాయకులతొ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నాయకులతో ఎమ్మెల్యే మాట్లాడుతూ, జరగబోయే ఎన్నికల గురించి, రాజకీయ పరిణామాల గురించి చర్చించడం జరిగింది, అలాగే రహమత్ నగర్ డివిజన్ నాయకులు అందరు బీఆర్ఎస్ పార్టీకి పూర్తి మద్దతు తెలియచేస్తూ విశ్వాసం వ్యక్తం చేశారు.ఫోటో. ఎమ్మెల్యే ఆఫీస్ లో నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి ఎంపీ ఎన్నికల్లో తీసుకోవలసిన జాగ్రత్తలపై చర్చించారు.

నవతెలంగాణ
హైదరాబాద్ HMDA
సోమవారం | ఫిబ్రవరి 12, 2024 | www.navatelangana.com

గ్రామంలో నెల కొన్న సమస్యలు పరిష్కారించాలి

- లోయపల్లి సీపీఐ(ఎం) నాయకులు

నవతెలంగాణ-మంచాల

లోయపల్లిలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీపీఐ(ఎం) నాయకులు డిమాండ్ చేశారు. గ్రామంలోని సమస్యలను పరిష్కరి ంచాలని గ్రామ స్పెషల్ అధికారి తహసీల్దార్ ప్రసాద్‌రావుకు ఆదివారం సీపీఐ(ఎం) నాయకులు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామంలో చాల సమస్యలు ఉన్నాయని ముఖ్యంగా మంచి నీటి సమస్య, కోట మైసమ్మ దగ్గర, చింత వాము దగ్గర, కుమ్మరి బావి దగ్గర, బూడిది సోమయ్య ఇంటి దగ్గర, సల్లి గుట్ట తండ పోయే రోడ్డులోఉన్న, బూడిది సోమయ్య ఇంటి దగ్గర ఉన్నటువంటి బోరు మోటార్లు రిపేర్లు చేసి ప్రజలకు నీటి సమస్య లేకుండా చూడాలని కోరారు. ప్రభుత్వ పాఠశాల ముందు మురికినీరు నిలుస్తుందని ఆ సమస్యను వెంటనే పరిష్కారించాలని కోరారు. సమస్యలు పరిష్కరించని యెడల సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పోరాడుతామని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు ఈర మల్ల వెంకటయ్య, గంపెల్లి రాజు, సిద్ధ గొని మహేష్ తదితరులున్నారు.

'కాలనీలో మౌలిక వసతుల కల్పనకు కృషి'

నవతెలంగాణ-తుర్కయంజాల్

తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి కమ్మగూడ న్యూ సుభాష్ నగర్ కాలనీలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు కందాల జయేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం నూతన సంక్షేమ సంఘం ఏకగ్రీవంగా ఎన్నికైంది. అధ్యక్షుడిగా కందాల జయేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా పి.కృష్ణారెడ్డి, జి. వెంకటేశ్వర్లు, జనరల్ సెక్రటరీగా పి.వెంకన్న, కోశాధికారిగా ఎస్.రాఘవేందర్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు జయేందర్ రెడ్డి మాట్లాడుతూ కాలనీ అభివృద్ధి కోసం నూతన కార్యవర్గం కృషి చేస్తుందన్నారు. సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రయినేజీ, తాగునీరు సహా ఇతర మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా పనిచేస్తామన్నారు. ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో ఎక్కువ నిధులు సమకూర్చి కాలనీ అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. కాలనీ అసోసియేషన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నికవడం ఆనందంగా ఉందన్నారు. తనను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం పట్ల సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. కమిటీ గౌరవ అధ్యక్షులు ఈ. లక్ష్మారెడ్డి, గౌరవ సలహాదారుడు సూర్య నారాయణ, ఇన్‌చార్జులు డి. లక్ష్మారెడ్డి, ఆర్. సైదులు సమక్షంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు.

కష్టపడి పని చేసే వారికే పదవులు



- ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి
- కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధిగా వరికుప్పల సుధాకర్ నియామకం

నవతెలంగాణ-యాచారం

కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పని చేసే వారికే పదవులు ఉంటారని ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. ఆదివారం యాచారం మండల పరిధిలోని మల్కీజ్‌గూడకు చెందిన వరికుప్పల సుధాకర్‌ను కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధిగా నియామక పత్రాన్ని ఎమ్మెల్యే అందజేశారు. కాంగ్రెస్ నాయకులు సుధాకర్‌ను అభినందించారు. అనంతరం ఆయన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. అర్హులైన పేదలందరికీ ఆరోగ్యానికి సంక్షేమ పథకాలు ప్రభుత్వం అందేలా చూస్తుందని తెలిపారు. గ్రామాల్లో పార్టీ బలోపేతానికి చేయాలని చెప్పారు. గత ప్రభుత్వం పేదలకు ఇండ్లు, రేషన్ కార్డు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేసిందని మండిపడ్డారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను పేదలందరికీ అందిస్తుందని వివరించారు. నాయకులు, కార్యకర్తలు పదవులు కొరకు కాకుండా పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధిగా నియమితులైన సుధాకర్ కాంగ్రెస్ పెద్దలు కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు చల్ల నరసింహారెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూదన్ రెడ్డి, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మస్కు నరసింహ, వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ జ్యోతిశ్రీనివాస్, అమతసాగర్, ఎంపీటీసీలు లక్ష్మీపతి గౌడ్, జ్యోతిఅరవింద్, మాజీ సర్పంచ్ లు పాండురంగారెడ్డి, కవితాశేఖర్ గౌడ్, రమేష్, గంగాబాయి లచ్చిరాం, నాయకులు నారాయణరెడ్డి, ముచ్చర్ల సంపత్, మోటే శ్రీశైలం, మాధవిమల్లేష్, నక్క మహేందర్, మల్లేష్, తిరుమలేష్, విజయ్ కుమార్, శివలింగం చారి తదితరులు పాల్గొన్నారు.

దేశ వ్యాప్త కార్మిక సమ్మె, గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయాలి

సీఐటీయూ మండల కన్వీనర్ పోచమోనీ కృష్ణ

నవతెలంగాణ-మంచాల

ఈ నెల 16న జరిగే దేశ వ్యాప్త కార్మిక సమ్మె, గ్రామీణ భారత్ బంద్ కార్యక్రమంలో కార్మికులు, కర్షకులు, వ్యవసాయ కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సీఐటీయూ మండల కన్వీనర్ పోచమోనీ కృష్ణ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని బండ లేమూర్ గ్రామంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఇంటింటికీ కరపత్రాలు పంపిణీ చేశారు. మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పదేండ్లు గడుస్తునాప్ప్రజలకు చేసిందేమీ లేద న్నారు. ఎన్నో పోరాటాల ద్వారా సాధించుకున్న కార్మికుల హక్కులను కాలరాసి 4 లేబర్ కోడ్‌లను తీసుకొచ్చిందన్నారు. 16న నిరసన కార్యక్రమాలు చేస్తున్నట్టు తెలి పారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు జపాల్ జగన్, గడ్డం అంజయ్య, జోగు దర్శన్, కొంకణి కృష్ణ, గ్రామ పంచాయితీ సిబ్బంది జోగు రాములు, గడ్డం మల్లయ్య, అండాలు, నర్సమ్మ అండాలు, నర్సమ్మ, తదితరులు పాల్గొన్నారు.

స్నేహితుడిపై హత్యయత్నం

- కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న పోలీసులు

నవతెలంగాణ-శంకర్‌పల్లి

తాగిన మైకంలో స్నేహితుడిపై హత్యాయత్నం చేసిన ఘటన మండల పరిధిలోని గాజుల గూడా గ్రామంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. శంకర్పల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గాజులగూడ గ్రామానికి చెందిన పులిమామిడి రాజేందర్ రెడ్డి, గుండె దుర్గాప్రసాద్(30) ఇద్దరు మంచి స్నేహితులు కలిసి మెలిసి ఉంటారు.

ఈ నెల 9న సాయంత్రం 6 గంటల సమయంలో పులుమామిడి రాజేందర్ రెడ్డి గుండె దుర్గాప్రసాద్ ఇంటికి వెళ్లి ఆస్పత్రికి వెళ్దామని చెప్పి ఇంటి నుంచి తీసుకుని వెళ్లి వైన్ షాపులో మందు తీసుకుని వెళ్లారు. తర్వాత దుర్గాప్రసాద్, రాజేందర్ రెడ్డికి ఇవ్వాల్సిన రూ.1000 బాకీ గురించి అడుగగా దుర్గాప్రసాద్ నా దగ్గర ఇప్పుడు డబ్బులు లేవు తర్వాత ఇస్తానని చెప్పాడు. అంతలో వారిద్దరి మధ్య మాటా మాట పెరిగి పెద్దదై పోట్లాటకు దారి తీసింది. దీంతో రాజేందర్ రెడ్డి పక్కనే పడి ఉన్న ఒక గ్రానైట్ రాయిని తీసుకొని దుర్గా ప్రసాద్ తల మీద గట్టిగా కొట్టగా స్పృహ తప్పి అక్కడే పడిపోయాడు. గొడవ జరుగుతున్న విషయం తెలుసుకున్న గ్రామస్తులు అక్కడికి చేరుకోగా వారిని చూసి రాజేందర్‌రెడ్డి పొలంలోకి పారిపోయాడు. స్పృహ తప్పి రక్తం మడుగులో పడిపోయిన దుర్గాప్రసాద్‌ను చికిత్స నిమిత్తం వెంటనే ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. దుర్గ ప్రసాద్ తల్లి గుండె అంతమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

ఉనికి కోసమే విపక్షాల అవకాశవాద రాజకీయాలు

డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-ఆమనగల్

రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఉనికి కోసమే విపక్షాలు అవకాశవాద రాజకీయాలు చేస్తున్నాయని డీసీసీ అధికార ప్రతినిధి, ఎంపీటీసీల ఫోరం జిల్లా గౌరవ అధ్యక్షులు గూడూరు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం కడ్తాల్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో స్థానిక నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో కొనసాగుతున్న ప్రజా పాలనతో ప్రజలకు మరింత చేరువైన కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల్లో ఘన విజయం సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అధికారం కోల్పోయిన అక్కసుతో బీఆర్‌ఎస్ నాయకులు రాష్ట్రంలో కుట్ర రాజకీయాలకు, విష ప్రచారాలకు తెర లేపారని ఆరోపించారు. ప్రాజెక్టుల నిర్మాణం, పథకాల అమలులో చోటు చేసుకున్న అవినీతి అక్రమాలపై కాంగ్రెస్ ప్రభుత్వం విచారణకు ఆదేశిస్తే తమ బండారం ఎక్కడ బయట పడుతుందోనని భయంతో బీఆర్‌ఎస్ నాయకులు మేక వన్నె గాంభీర్యం ప్రదర్శిస్తు ఎదురుదాడికి దిగుతున్నారని మండిపడ్డారు. పదేళ్ల బీఆర్‌ఎస్ పాలనలో అభివృద్ధి ముసుగులో ఆపార్టీ నాయకులు ప్రజా ధనాన్ని దోచుకొని దాచుకున్నారని ఆయన ఆరోపించారు. గాడి తప్పిన రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దారిలో పెట్టి తెలంగాణ పునర్నిర్మాణం దిశగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు వారికి మింగుడు పడటం లేదని ఆయన ఎద్దేవా చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు పరిచేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన చెప్పుకొచ్చారు. అందులో భాగంగా శనివారం



ప్రభుత్వం ప్రకటించిన రాష్ట్ర బడ్జెట్ వాస్తవికతను అద్దం పడుతుందని ఆయన గుర్తు చేశారు. రాజకీయ చతురతో జాతీయ స్థాయికి ఎదిగిన కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే వంశీచంద్‌రెడ్డిపై విపక్షాలు అసత్య ప్రచారాలు విడిచిపెట్టి అభివృద్ధిలో అందరు భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సబావత్ బిచ్యా నాయక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో కోఆప్షన్ సభ్యులు జహంగీర్ బాబా, పట్టణ అధ్యక్షులు రాంచందర్ నాయక్, నాయకులు యాదయ్య గౌడ్, మంకీ శ్రీను, రాజేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కన్యకా పరమేశ్వరి ఆత్మర్పణ దినోత్సవం

నవతెలంగాణ-యాచారం

యాచారం మండల కేంద్రంలో ఆదివారం వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ఆర్యవైశ్యుల కులదేవత కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అమ్మవారి చిత్రపటానికి ఆర్యవైశ్య సంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పేదలకు పండ్లను పంపిణీ చేశారు. సమాజ సేవలో ఆర్యవైశ్యులు ముందుండాలని కోరారు. ఒకే కులానికి చెందిన వారమంతా ఐక్యమత్తంగా ఉన్నప్పుడే ఏదైనా సాధించవచ్చునని తెలిపారు. అనంతరం కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ గురించి వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో వాసవి క్లబ్



మండల అధ్యక్షుడు ప్రొద్దుటూరు సురేందర్ గుప్తా, ప్రధాన కార్యదర్శి విషంశెట్టి సంతోష్ గుప్తా, శివ శంకర్ గుప్తా, వెంకటరత్నం గుప్తా, మురళీకృష్ణ గుప్తా, నరేష్ గుప్తా, ప్రవీణ్ కుమార్ గుప్తా, నరేష్ గుప్తా, కిరణ్ గుప్తా, విజేందర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన గురుకుల ప్రవేశ పరీక్ష





- నార్సింగి ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ శారద

నవతెలంగాణ-గండిపేట్



రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన ఐదవ తరగతి గురుకుల ప్రవేశ పరీక్ష ఆదివారం ప్రశాంతంగా ముగిసింది. నార్సింగి గురుకుల పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రంలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నార్సింగి కేంద్రంలో నిర్వహించిన పరీక్షకు 359 విద్యార్థులకు గాను 156 బాలురు, 173 మంది బాలికలు హాజరయ్యారని తెలిపారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్ష నిర్వహించినట్టు తెలిపారు. కార్యమంలో వైస్ ప్రిన్సిపాల్ వాణి, ఉపాధ్యాయురాలు జ్యోతి, నిలావతి, విజయలక్ష్మి, స్వర్ణలతా, అమని, డీఈ రవీందర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

14 నుంచి శెట్టిపల్లిలో వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు





- అన్ని హంగులతో ఆలయం ముస్తాబు
- 15 నుంచి రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలు
- వివరాలు వెల్లడించిన నిర్వాహకులు ఎగిరిశెట్టి గోదాదేవి సత్యం

నవతెలంగాణ-ఆమనగల్

మండలంలోని శెట్టిపల్లిలో గల ప్రసిద్ధ అలివేలు మంగ సమేత వెంకటేశ్వర స్వామి ఆలయం బ్రహ్మోత్సవాలకు ముస్తాబైంది. ఈ నెల 14 నుంచి 18వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తారు. ఆమనగల్ మండలంతో పాటు పరిసర మండలాల భక్తులు పెద్ద సంఖ్యలో బ్రహ్మోత్సవాలకు తరలి వస్తారు. ఆదివారం బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను మాజీ సర్పంచ్ గోదాదేవి సత్యం, ఆలయ చైర్మన్ శ్రీనివాస్, ట్రస్ట్ కోట్ల జగన్మోహన్, అర్చకులు నవీన్ శర్మ, గూడా కృష్ణమాచార్య తదితరులు పరిశీలించారు. 14న గణపతి పూజ, పుణ్య హెూమావచనం, మంత్రపుష్పం, 15న వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవం, సామూహిక కుంకుమార్చన అన్నదాన కార్యక్రమం, 16న రథోత్సవం, 17న చక్ర తీర్థం, 18న ముగింపు వేడుక కార్యక్రమాలు ఉంటాయని వారు వివరించారు.

15 నుంచి రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలు.

శెట్టిపల్లి గ్రామంలో ఈ నెల 15 నుంచి 17 వరకు రాష్ట్రస్థాయి వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు, మాజీ సర్పంచ్ ఎగిరిశెట్టి గోదాదేవి సత్యం తెలిపారు. 3వ ఓపెన్ టు ఆల్ వాలీబాల్ పోటీలకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నట్టు వారు తెలిపారు. గ్రామంలో ఉన్న శ్రీ అలివేలు మంగ సమేత వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల నేపథ్యంలో రాష్ట్ర స్థాయి టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్టు సత్యం చెప్పుకొచ్చారు. బాలుర విభాగంలో మొదటి బహుమతి రూ.20,116, రెండో బహుమతి రూ.10,116, మూడవ బహుమతి రూ.5,116లు, బాలికల విభాగంలో మొదటి బహుమతి రూ.15,116, రెండో బహుమతి రూ.10,116, మూడవ బహుమతి రూ.6,116, నాల్గవ బహుమతి రూ.4,116లు, పాఠశాల స్థాయి విభాగంలో మొదటి బహుమతి 4,116, రెండో బహుమతి 3,116 మూడవ బహుమతి 2,116 నాలుగో బహుమతి రూ .1,116 అందించడం జరుగుతుందని ఆయన వివరించారు. ఎంట్రీ ఫీజు రూ.300 చెల్లించి తమ జట్ల పేర్లు నమోదు చేయించుకోవాలని సత్యం కోరారు. టోర్నమెంటులో పాల్గొనే క్రీడాకారులకు ఉచిత వసతి, భోజన సదుపాయం కల్పిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. వాలీబాల్ పోటీలకు సంబంధించి రూపొందించిన కరపత్రాలను రేణుక రాజరాజేశ్వరి పీఠం నిర్వాహకులు, వేద పండితులు మెళ్లూరి నెల్లూరి నవీన్ శర్మతో కలిసి వారు ఆవిష్కరించారు.

ఏడుపాయల వన దుర్గమ్మను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన అంబర్‌పేట బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు సిద్ధార్థ ముదిరాజ్, భవాని ప్రసాద్, వినోద్, రుద్ర తదితరులు పాల్గొన్నారు. నవ తెలంగాణ-అంబర్‌పేట



సాంప్రదాయ బద్ధంగా అంతా రామమయం

కూచిపూడి నృత్యంతో ఆకట్టుకున్న చిన్నారులు

నవతెలంగాణ-ముషీరాబాద్

సాంప్రదాయ బద్ధంగా అంతా రామాయణ కార్యక్రమం కూచిపూడి నృత్యంతో ఆకట్టుకున్న చిన్నా రులు శివశక్తి ఆర్ట్స్ అకాడమీ మౌలాలి, హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఆదివారం బాగ్లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సాంప్రదాయ బద్ధంగా అంతా రామమయం కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో నృత్య గురువులు జ్యోత్స్న పరువటూరు శ్రీనివాస ప్రత్యూష, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు కూచిపూడి నత్య గురువు ఎస్ వాసు వారి శిష్య బృందం అమోఘమైన కూచిపూడి నృత్యంతో ఆకట్టుకున్నారు. ఈ నృత్య కేళికి ముఖ్య అతిథులుగా మల్కాజ్గిరి కోర్టు జడ్జి మధుసూదన్ రావు, కూచిపూడి సాంప్రదాయ నాత్యాచారులు ఏలేశ్వరం చలపతి శాస్త్రి, గ్లోబల్ హ్యూమన్ రైట్స్ స్టేట్ సెక్రెటరీ ప్రతాప వంశీకృష్ణ హాజరై విద్యార్థులకు సర్టిఫికెట్లు లు అందజేశారు.

డాక్టర్ శ్రీనివాస్‌కు ఘన సన్మానం



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

తెలంగాణ రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ వైస్ చైర్మన్ డాక్టర్ శ్రీనివాస్ ను ఆదివారం కోఠి లో ఆయనతో చదువుకున్న స్నేహితులు సిహెచ్ రమేష్, కే ఉపేందర్, కిరణ్, శ్రీనివాస్, శ్రీశైలం భాస్కర్ పరమేష్ లు డాక్టర్ శ్రీనివాస్ కు పూల మొక్క అందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చిన్ననాటి ముచ్చ ట్లను గుర్తు చేసుకున్నారు. తమ స్నేహితుడు రానున్న రోజుల్లో మరింత ఉన్నత స్థానంలో ఉండాలని ఆకాంక్షించారు.

కొణిజేటి రోశయ్య విగ్రహ ఆవిష్కరణ



నవతెలంగాణ-ముషీరాబాద్

ముషీరాబాద్ నియోజకవర్గం లోని వాసవి ఆర్యవైశ్య హాస్టల్ ట్రస్ట్ భవనంలో దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్. కొణిజేటి రోశయ్య విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్, అంబర్పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్,తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ పూర్వ చైర్మన్ శ్రీ ఉప్పల శ్రీనివాస్ గుప్త ఐవీఎఫ్ చైర్మన్ అడ్వైసరి బోర్డ్ సెంట్రల్ కమిటీ న్యూఢిల్లీ గంజి రాజమౌళి గుప్త హాజరై విగ్రహావిష్కరణ గావించి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్,ఐవిఎఫ్ జనరల్ సెక్రెటరీ, పబ్బ చంద్రశేఖర్ ట్రెసరర్ కోడిపాక నారాయణ, వరంగల్ డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ పుల్లూరి మధు, గట్టు మహేష్ కాచం కృష్ణమూర్తి రమేష్ గెల్లి అడిషనల్ జనరల్ సెక్రటరీ కటకం శ్రీనివాస్, ట్రస్ట్ ట్రెజరర్ గెల్లి ప్రభాకర్, జాయింట్ ట్రెజరర్ ముత్యాల సత్తయ్య ట్రస్ట్ సభ్యులు ఆర్య వైశ్య ప్రముఖులు, ఆర్యవైశ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామ్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక



నవతెలంగాణ - ముషీరాబాద్

శ్రీరాంనగర్ వెల్ఫేర్ అసో సియేషన్ నూతన కమిటీ ఏ కగ్రీవంగా ఎన్నికైంది ఆది వారం బస్తీ కమ్యూనిటీ హాల్లో జరిగిన కార్యక్రమంలో అసోసి యేషన్ చైర్మన్ గా ఎన్.రాము లు, అధ్యక్షుడిగా పి.హరినాథ్, ప్రధాన కార్యదర్శి, న్యాయవాది పీపుల్స్ గంగాధర్, కోశాధికా రిగా ఎన్ రవి, కమిటీ సభ్యులుగా విశ్వనాథం, శ్రీహరి, గోపి, మోహన్రావు, యాదయ్య, మహేష్ కుమార్, శ్రీనివాస్, నవీన్, సునార్, అనంద్కుమార్ తదితరులను ఎన్నుకున్నారు. అనంతరం అసోసియేషన్ చైర్మన్ రాములు, అధ్యక్షుడు హరినాథ్ లు మాట్లాడుతూ శ్రీరాంనగర్ బస్తీ సమగ్ర అభివృద్ధికి రాజకీయాలకు అతీతంగా పని చేస్తామన్నారు. బస్తీ ప్రజల సంక్షేమం, అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు పాలక ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. బస్తీవాసులు నూతన కమిటీని సత్కరించారు.

'543 పార్లమెంట్ స్థానాల్లో నవరంగ్ కాంగ్రెస్ పోటీ'

- నవరంగ్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు షేక్ జలీల్

నవతెలంగాణ-హిమాయత్ నగర్



దేశంలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో 543 పార్లమెంట్ స్థానాల్లో తమ పార్టీ పోటీ చేస్తుందని నవరంగ్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు షేక్ జలీల్ ఆదివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.తెలంగాణ, ఏపీ రాష్ట్రాల్లో 42 పార్లమెంట్ స్థానాల్లో పోటీ చేస్తుందని, మొత్తం 28 రాష్ట్రాలు, 3 కేంద్ర పాలిత ప్రాంతాలలో తమ పార్టీ పోటీ చేస్తుందన్నారు.నవరంగ్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 50 ఏళ్లు దాటిన ప్రతి భారతీయ పౌరునికి రూ.7,500 వృద్ధాప్య, వికలాంగులు, వితంతువులకు పెన్షన్, విద్యా, ఉద్యోగ రంగాలలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు, ముఖ్యంగా ముస్లింలకు 12 శాతం రిజర్వేషన్లు కేటాయిస్తామని, రాజకీయ రంగంలో అన్ని సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ, ఎమ్మెల్యే, ఎంపీలకు 12 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని, డ్వాక్రా మహిళలకు ఒక్కొక్కరికి రూ.5 లక్షలు ఉచితంగా రుణమాఫీ చేస్తామన్నారు.రైతులకు రైతు భరోసా తీసివేసి వడ్డీ లేని రుణాలు ఇస్తామని, ప్రతి ఇంటికి ఉచిత కరెంట్, పరిశ్రమల స్థాపనకు విదేశీ పెట్టుబడులు తెప్పించి వడ్డీ లేని రుణాలు ఇస్తామన్నారు.గ్యాస్ సిలిండర్ ఒకటి రూ.350 చొప్పున ఏడాదికి 12 గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేస్తామని, విదేశీ విద్యకు అయ్యే ఖర్చు ప్రభుత్వమే భరిస్తుందని, ప్రతి పేద కుటుంబానికి పూర్తి వైద్యం ఉచితంగా అందిస్తామని హామీలు ఇచ్చారు.దేశంలో ఏ రాష్ట్రంలో అయినా ఎమ్మెల్యే, ఎంపీలకు ఎ.ఫారం, బీ.ఫారం ఉచితంగా ఇస్తామని ఆయన పేర్కొన్నారు.

అచ్చేదిన్ అంటూ కుట్రలు..

- మేకు ఇన్ ఇండియా అంటూ ప్రజలను మోసం
- బీజేపీ కార్పొరేట్ మతతత్వ విధానాలను ప్రతిఘటించాలి
- కార్మిక సంఘాల సదస్సులో సీఐటీయు రాష్ట్ర
- ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్
- ఐ.ఎస్.సదను చౌరస్తా వరకు

పాదయాత్ర, మానవహారం





నవతెలంగాణ-ధూల్ పేట్

కేంద్రంలో మోడీ భారత్ వెలుగు పోతుంది అచ్చేదిన్ ఆయేగా ప్రజా పాలనకు కుట్రలు పన్నుతున్నా రని సీఐటీయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, ఉపాధ్యక్షులు కే ఈశ్వర్ రావు, ఏఐటీయుసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.యాదగిరి, సీఐటీయూ సౌత్ జిల్లా కార్య దర్శి ఎం.శ్రావణ కుమార్ లు అన్నారు. ఆదివారం సంతోష్ నగర్ లోని సీఐటీయూ హైదరబాద్ సౌత్ జిల్లా కార్యాలయం లో సీఐటీ యూ, ఏఐటీయుసీల ఆధ్వర్యం లో నిర్వహించిన సదస్సు లో ముఖ్య అతిథిగా వారు పాల్గొని మాట్లా దారు.. ఈ నెల16 న జరుగనున్న సమ్మెలో నగరంలోని వివిధ రంగాల కార్మికులు భాగస్వాములు కావాలని బీజేపీ ప్రజా వ్యతిరేక మోడీ విధానాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని వారు పిలుపు నిచ్చారు. సమ్మె ప్రచారానికై బైక్ ర్యాలీకి 10 రోజుల క్రితమే ధరకాస్తు చేసుకున్న ప్పటికి చివరి నిమిషంలో రద్దుచేయడం పట్ల నాయకులకు పోలీ సులకు మధ్య తోపులాట జరిగింది. చివరికి ఐ. ఎస్.సదను చౌర స్తా వరకు పాదయాత్రగా వెళ్లి మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా వందలాదిమంది ఎర్ర జెండాలు పట్టుకుని మానవ హారంగా ఏర్పడి ఇచ్చిన నినాదాలు మారు మ్రోగాయి. 'బీజేపీ కీ హటావో దేష్ కీ బచావో'..'సమ్మె చేస్తాం హక్కులు రక్షించుకుం టాం' అనే నినాదాలు ప్రజల్ని ఆకట్టుకున్నాయి. దీంతో ఆ చౌరస్తా ప్రజా కార్మిక సంఘాల, కార్మికులతో దిగ్బంధం పై దద్దరిల్లింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీజేపీ కార్పొరేట్ మతతత్వ విధానాలను ధిక్కరిస్తూ ప్రతిఘటనకు పూనుకోవాలని కార్మి కులకు పిలుపు నిచ్చారు అదే విధంగా బీజేపీ ప్రభుత్వం కేంద్రంలో అధికారానికి వచ్చి పది సంవత్సరాలు గడుస్తున్నా రైతాంగ కార్మిక ప్రజల సమస్యలు పరిష్కరించలేదన్నారు. భారత్ వెలుగు పోతుంది.. అచ్చేదిన్ ఆయేగా.. ఆత్మ నిర్భయ భారత్ విశ్వగురు మేక్ ఇన్ ఇండియా వంటి మోసపూరిత నినాదాలు ఇచ్చిన నేటికీ ఏమీ ఒరగలేదన్నారు. ఆ దిశగా చర్యలు తీసుకున్నాలేదన్నారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామంటూ భారత దేశ ప్రజలను నిండుగా ముంచి మోసం చేసిందన్నారు. కనివిని ఎరుగని రీతిలో 30 నుండి 56శాతం ధరలు పెరిగాయని, పెట్రోలు ఉత్పత్తులపై కేంద్ర ప్రభుత్వం పన్నుల వాటాను 243శాతం పెంచిందన్నారు. మోడీ ప్రభుత్వ విధానాల వల్ల మధ్యతరగతి ప్రజల జీవి తాలు అతలా కుతలంగా మారాయని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు సహజ వనరులను కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ల పరం చేస్తున్నదన్నారు. వ్యూహాత్మక అమ్మకాల పేరుతో ప్రభుత్వ రంగ సంస్థలలో 100శాతం వాటాలను తెగ నమ్ముతున్నదన్నారు. నేషనల్ మానిటైజేషన్ పైప్లైన్ పాలసీ ద్వారా మౌలిక వసతులను లీజుల పేరుతో ప్రైవేటుకరిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మిక చట్టాలు మార్చి వారి స్థానంలో కార్మిక కోడ్ లను తీసుకురావడానికి ప్రయత్నిస్తుందని మండి పడ్డారు. తిరిగి 12 గంటల పని దినాన్ని అమలులోకి తీసుక రావడానికి కుట్రలు చేస్తుందన్నారు. కాంట్రాక్ట్ లేబర్ విధానం అన్ని రంగాల్లో మరింత పెంచి శ్రమ దోపిడీకి గురిచేస్తుందన్నారు. దీన్ని వ్యతిరేకిస్తూ ఫిబ్రవరి 16న జరిగే దేశ వ్యాప్త సమ్మెలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని కేంద్ర ప్రభుత్వ బీజేపీని గద్దధించే విధంగా ప్రయత్నించాలని వర్గానికి కోరారు. బీజేపీ కార్పొరేట్ మతతత్వ విధానాలను ప్రతిఘటిద్దాం మోడీ ప్రభుత్వ వైఫల్యాలపై చార్జెస్ ప్రకటిద్దాం అని ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త సమ్మె పారిశ్రామిక బందును విజయవంతం చేయాలని సెంట్రల్ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ సౌత్ జిల్లా కార్యదర్శి ఎం.శ్రావణ కుమార్ కోరారు. ఏఐటీయుసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.యాదగిరి మాట్లాడుతూ.. భారత రాజ్యాంగాన్ని అందులో పొందుపరిచిన లౌకికవాదాన్ని తారుమారు చేస్తూ హిందూ రాజ్యస్థాపన లక్ష్యంగా ఆర్ఎస్ఎస్ తన యజెండాను ముందుకు తీసుకెళుతుందన్నారు. నిరుద్యోగం ధరలు పెరుగుదల, పేదరికం ఆకలి మొదలైన కీలక అంశాలను ప్రజల దృష్టి నుండి మరలచడానికి ఆర్ఎస్ఎస్ నేతృత్వంలో మతతత్వ శక్తులు ఇప్పుడు రామాలయం ప్రారంభోత్సవం అక్షింతలు పంపిణీ కార్యక్రమం ముందుకు తెచ్చారన్నారు. ఈ కార్యక్రమానికి ఒక మతం వారు జరుపుకునే విధంగా కాకుండా ఇతర ప్రజల మనోభావాలను దెబ్బతీస్తున్నదన్నారు. రాజ్యాంగానికి లౌకిక విలువలు తిలోదకాలిస్తూ మొత్తం ప్రభుత్వ కార్య క్రమంగా మోడీ భజన గా మార్చేశారన్నారు. కావున బీజేపీ మతతత్వ విధానాలను వ్యతిరేకించాల్సిన అవసరం ఉందన్నారు. యావత్ భారత్ ప్రజల కార్మిక రైతాంగ సమస్యలు పరిష్కరించబడాలంటే ఫిబ్రవరి 16 తేదీన జరిగే దేశవ్యాప్త సెక్టోరియల్ ఇండస్ట్రియల్ భారత్ బంద్ ను విజయవంతం చేయా లని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లా కమిటీ నాయకులు విటల్, జంగయ్య, కోటయ్య, రామ్ కుమార్, ఎస్ కిషన్, సురేష్, బాబర్ ఖాన్, సరూప, నాగేశ్వరరావు, సలీం, గౌస్, ఖదీర్, ఇస్మాయిల్, ఏఐటీయూసీ నాయకులు జంగయ్య, వి కిషన్, మహమూద్ పాల్గొన్నారు.

వామపక్షాల ఐక్యతతోనే బీజేపీ ఓటమి

- రెడ్ ఫ్లాగ్ జాతీయ నేత యంయస్ జయకుమార్ పిలుపు



నవతెలంగాణ-ముషీరాబాద్

దేశంలోని కమ్యూనిస్టు శక్తుల ఐక్యతతోనే మతోన్మాద బీజేపీని ఓడించగలుతామని యంయల్‌పి ఐ(రెడ్ ఫ్లాగ్) కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి యం యస్ జయకుమార్ పిలుపునిచ్చారు. బాగ్లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆదివారం కేంద్ర కమిటీ కార్యవర్గ సభ్యులు బసవలింగప్ప అధ్యక్షతన రెడ్ ఫ్లాగ్ 3వ తెలంగాణ రాష్ట్ర మహాసభలు జరిగాయి. ఈ మహా సభలకు కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి యంయస్ జయకుమార్ హాజరై మాట్లాడుతూ. బిజెపి మతోన్మాద బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిజం విధానాల్ని దేశభక్తులందరు తీవ్రంగా వ్యతిరేకించాలని కోరారు. మతతత్వం, కులతత్వం, ప్రాంతీయ ఉన్మాదాలను రెచ్చగొట్టే బిజెపిని రాబోయే ఎన్నికల్లో ఓడించాలని విజ్ఞప్తి చేశారు. స్వదేశీ, విదేశీ బహుళజాతి కంపెనీలకు జాతి సంపదను దోచిపెట్టే బిజెపి ప్రజావ్యతిరేక విధానాలను, దుశ్చర్యలను విమర్శించారు. లాభాలతో నడిచే ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించి, అదానీ, అంబానీ, గోద్రెజ్, పతాంజలి లాంటి బిజెపి కంపెనీలకు కారు చౌకగా కట్టబెట్టుతున్నారని దుయ్యబట్టారు. ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ వామపక్షాల ఐక్యతతోనే రెడ్ ఫ్లాగ్ ఐక్య కార్యాచరణ ఉంటుందన్నారు. బిజెపియేతర పార్టీల ఐక్య కార్యాచరణతోనే బిజెపిని ఓడించగలుగుతామని సూచించారు.ఈ సభలో ఏపి రాష్ట్ర కార్యదర్శి మరీదు ప్రసాద్ బాబు, రాష్ట్ర నాయకులు మేడక చోనాష్, తెలంగాణ రాష్ట్ర నాయకులు లింగంపల్లి సత్యవర్ధన్ మాట్లాడారు. వేదికపై వేమూరి భాస్కర్, సుధమల భాస్కర్ ఆసీనులయ్యారు. తొలుత నాయకులను రాష్ట్ర కమిటీ సభ్యులు మాన్యపు బుజేందర్ ఆహ్వానించారు.

రాష్ట్ర కమిటీ కార్యదర్శిగా దొంతి రాజేష్ ఖన్నా ఏకగ్రీవం

మహాసభలో చివరిగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. 13 మంది రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు. ఎన్నికైన వారిలో సుదమల్ల భాస్కర్, వేమూరి భాస్కర్, మాన్యపు బుజేందర్, బిఎన్ చారి, మిట్టా అంజన్న, యుండి.ఖాశీం, ఆర్.సంతోష్, సుధా, సత్యం, విజయ్, లింగుస్వామి ఎన్నికయ్యారు..

అప్జల్‌గంజ్ ఇన్‌స్పెక్టర్‌గా కే హరిభుషన్‌రావు

నవతెలంగాణ-ధూల్ పేట్



అప్జల్ గంజ్ ఇన్‌స్పెక్టర్ గాకే హరిభుషన్ రావు శని వారం భాద్యతలు చేపట్టా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విధి నిర్వహణలో పూర్తి బాధ్యత కలిగి నిర్వహిస్తామన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో అందరూ సహకరించాలన్నారు. సంఘ విద్రోహ శక్తుల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు.

ఘనంగా మార్కండేయ జయంతి వేడుకలు

నవతెలంగాణ-అంబర్‌పేట



సేవ యూ త్ అసోసియేషన్ అధ్యక్షుడు రచ్చ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారం శ్రీ మార్కండేయ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. బాగ్ అంబర్ పేట డివిజన్ ఈ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కండేయ స్వామి పల్లకి సేవ నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా రాచకొండ అడిషనల్ ఎస్పీ వెంకటరమణ, హైకోర్టు సీనియర్ అడ్వకేట్ జీఎల్ నరసింహారావు, ఆధ్యాత్మికవేత్త చంద్రపాల్ బాబాలు హాజరయ్యారు. అనంతరం పెద్ద ఎత్తున అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు విజయ్ కుమార్ శ్రీనివాస్ శ్రీకాంత్ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

'సొంత అనుభవాన్ని మించిన జ్ఞానం మరొకటి లేదు'



- 'బొగ్గురవ్వలు' పుస్తకావిష్కరణ సభలో పలువురు వక్తలు

నవతెలంగాణ-హిమాయత్ నగర్

సొంత అనుభవాన్ని మించిన జ్ఞానం మరొకటి లేదని పలువురు వక్తలు అన్నారు.తెలంగాణ ఉద్యమ నాయకుడు గురిజాల రవీందర్ రచించిన "బొగ్గురవ్వలు" అనే పుస్తకాన్ని ఆదివారం సాయంత్రం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ప్రొఫెసర్ జి.హరగోపాల్ ఆవిష్కరించారు.తెలంగాణ విద్యా వంతుల వేదిక ఆధ్వర్యంలో జరిగిన ఈ పుస్తకావిష్కరణ సభకు ముఖ్య అతిథులుగా పాల్గొన్న జస్టిస్ వి.చంద్రకుమార్ మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న దోపిడి, అన్యాయాలను తొలగించి మంచి సమాజ నిర్మాణానికి అందరూ ప్రయత్నించాలని సూచించారు.ఈ పుస్తకాన్ని తాను చదివినప్పుడు కొంత ఉద్వేకానికి గురికావాల్సి వచ్చిందని, అద్భుతంగా ఉందని, రవీందర్ తన ఆశయాలను తెలియజేశారని, ఆయన ఒక గొప్ప వ్యక్తి అని భవిష్యత్తు తరాలకు ఈ పుస్తకం ఉపయోగపడు తుందన్నారు. రవీందర్ అనేక ఉద్య మాల్లో పాల్గొని ఇబ్బందులకు గురైన ప్పటికి, తిరిగి ఉద్యమాల్లో పాల్గొన్నా రని ఆయన చెప్పారు. అనంతరం ప్రొఫెసర్ జి.హర గోపాల్ మాట్లాడు తూ రవీందర్ తన అనుభవాలను చరిత్రగా రాశారని, బొగ్గురవ్వలు పుస్తకంలో అగ్ని పర్వతం లాంటి జీవితం కనిపిస్తుందన్నారు. సింగరేణి కార్మికుల జీవి తాలు, కష్టా లు, నష్టాలు, సాధించిన విజయాలన్ని ఈ పుస్తకంలో రవీందర్ రాయడం జరిగిందన్నారు. ప్రముఖ పాత్రికేయులు కె.శ్రీనివాస్ మాట్లాడుతూ సింగరేణి కార్మిక ఉద్యమం దేశవ్యాప్తంగా సజీవంగా ఉందన్నారు. బొగ్గురవ్వలు పుస్తకంలో రవీం దర్ రాయవలిసిన సంఘటనలు విపులంగా రాయలే కపోయారని విచారం వ్యక్తం చేశారు.సికాన, రాడికల్ తదితర ఉద్యమాల గురించి విన్నవి రాయడం జరిగిం దన్నారు.అర్ధ శతాబ్దంగా జరిగిన ప్రజా ఉద్యమాల చరిత్రను ఒక డాక్యుమెంటరీగా చేయాల్సిన అవసరం ఉందని, ఇది భవిష్యత్తులో ఉపయోగపడుతుందని ఆయన చెప్పారు.ఈ సభకు డాక్టర్ చమన్ సింగ్ అధ్యక్షత వహించగా, హెచ్. రవీందర్ పుస్తకాన్ని సమీక్ష చేశారు.రామ కృష్ణారావు, సి.హెచ్.రమణాచారి, టీవీవీ అధ్యక్షులు అంబటి నాగయ్య, టీయుఎఫ్ చైర్మన్ డాక్టర్ చీమా శ్రీనివాస్, రచయిత గురిజాల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రముఖ రచయిత చిలకామర్రి కృష్ణ రచించిన హార్మ్ లెస్ క్రిమినల్స్ నవల ఆవిష్కరణ

- హైదరాబాద్ నేషనల్ బుక్ ఫెయిర్‌లో మాజీ ఎలక్షన్ చీఫ్ కమిషనర్ విఎస్ సంపత్ ఐఏఎస్, మాజీ పిసిసిఎఫ్ డాక్టర్ కెపి శ్రీనివాస్



నవతెలంగాణ - ముషీరాబాద్

హార్మ్ లెస్ క్రిమినల్స్ ఒక సస్పెన్స్ థ్రిల్లర్ నవల లో మంచి లాజిక్కు, మ్యాజిక్కులతో పాఠకులను ఆకర్షిస్తుంది. అని మాజీ ఎలక్షన్ చీఫ్ కమిషనర్ వి ఎస్ సంపత్ ఐఏఎస్, మాజీ పిసిసిఎఫ్ డాక్టర్ కెపి శ్రీనివాస్ అన్నారు. ఇంద్ర పార్క్ ఎన్టీఆర్ స్టేడియం లో 36వ హైదరాబాద్ బుక్ ఫెయిర్ లోని రవ్వ శ్రీహరి వేదికపై చిలకమర్తి కృష్ణ రచించిన హార్మ్ లెస్ క్రిమినల్స్ అనే నవలను మాజీ ఎలక్షన్ చీఫ్ కమిషనర్ విఎస్ సంపత్ ఐఏఎస్, మాజీ పిసిసిఎఫ్ డాక్టర్ కెపి శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.రచయిత చిలకమర్తి కృష్ణ వ్యక్తిత్వం ఎంతో ఉన్నతమైనది, వారి కృషి, పట్టుదల వారు చేసే అన్ని రంగాలలో ప్రతిబింబిస్తాయని అన్నారు.బిల్డర్‌గా, డైరక్షన్ బోర్డ్స్, డోర్ నెంబరింగ్ బోర్డ్స్ ని అడ్వటైజ్ మెంట్ తో మేళవించి అందరూ మెచ్చుకునేలా ఒక ప్రాజెక్టు చేసారు.ఆధ్యాత్మిక జ్ఞానం, ఆగమ, వాస్తు, ఆయుర్వేద, జ్యోతిష్య వివిధ రంగాల్లో జిజ్ఞాసతో చాలా లోతుగా తెలుసుకుని ఆచరించేతత్వం ఆయనది అని తెలిపారు. ఈ సంపాదించిన జ్ఞానంతో తన ప్రాక్టికల్స్ ను కలిపి ఇంకా చక్కని రచనలు వరంపరగా రాయాలని కోరుకున్నారు.స్నేహశీలి, నవ్వించేతత్వంతో చాలా సింపుల్గా ఉండే వ్యక్తి రచనలు యూత్ కి మార్గదర్శిగా ఉండాలనీ అన్నారు. ఈ పుస్తకావిష్కరణలో ప్రముఖ సినీ గాయకుడు హేమచంద్ర,విజయ ఫణి, తదితరులు పాల్గొన్నారు



వ్యవసాయదారుల కుటుంబం నుండి వచ్చిన ఆమె పారిశ్రామిక వేత్తగా మారింది. రైతులు ఎదుర్కొం టున్న విభిన్న సవాళ్లను ప్రత్యక్షంగా అర్థం చేసుకుంది. అందుకే వ్యవసాయదారులను డిజిటల్‌గా శక్తివంతం చేసేందుకు భారత్‌అగ్రిని నిర్మించింది. ఆమే సాయి గోలే. రైతులకు పంట ఉత్పాదకతను పెంచడానికి స్మార్ట్ సొల్యూషన్‌లను అందించేందుకు టెక్ ప్లాట్‌ఫారమ్‌ను ప్రారంభించిన ఆమె పరిచయం నేటి మానవిలో...

రైతుల కోసం స్మార్ట్ సొల్యూషన్

వ్యవసాయ కుటుంబం కనుక రైతుల అప్పులు, పంట నష్టాల కారణంగా రైతు ఆత్మహత్యలకు పేరుగాంచిన విదర్భ వంటి ప్రాంతంలో ఎదురయ్యే సవాళ్లు, నష్టాలను ప్రత్యక్షంగా చూసింది. ఆమె కుటుంబం నాగ్‌పూర్‌కు 120 కి.మీ దూరంలోని ఆర్వీలో ఉన్న తమ పొలాల్లో పంటలు పండించేవారు. కుటుంబ సభ్యుల అనుభవాలు యువ సాయిని ఆలోచించేలా చేశాయి. రైతులకు సహాయం చేయడానికి అవసరమైన పరిష్కారాల కోసం వెతకడం మొదలుపెట్టింది. మహారాష్ట్రతో మొదలైన ఆమె ప్రయాణం ఇప్పుడు దేశ వ్యాప్తంగా విస్తరించింది. ఈ వెదుకులాటే ఐఐటి-మద్రాస్‌లోని ఆమె బ్యాచ్‌మేట్ అయిన సిద్ధార్థ్ డయాలనీతో కలిసి 2017లో భారత్‌అగ్రిని ప్రారంభించేలా చేసింది. ఇది రైతులకు ఎప్పుడు, ఏమి, ఎలా పండించాలో, ఉత్పత్తి, ఆదాయాన్ని పెంచడానికి స్మార్ట్ వ్యవసాయ సలహాలు ఇస్తుంది.

ఆత్మహత్యలు సర్వసాధారణం

'మా మామయ్యకు అర్వీలో వ్యవసాయ భూమి ఉండేది. మేము ప్రతి వారాంతంలో కుటుంబాన్ని కలవడానికి వెళ్లాం. మేము ఎక్కువగా పత్తి, సోయాబీన్, చిక్‌పీస్‌లను పండించే వాళ్ళం. అవి అంత లాభదాయకమైన పంటలు కావు. నా యుక్తవయసులో రైతు ఆత్మహత్యల వార్తలు సర్వసాధారణం. ఇలా ఎందుకు జరుగుతోందని మా మామను చాలా సార్లు ప్రశ్నించాను' అని సాయి గుర్తు చేసుకుంది. కొంతకాలానికి రైతులలో విద్య లేకపోవడం, పాత పద్ధతులు అనుసరించడం వారి ఎదుగుదలకు ఆటంకం ఏర్పడిందని ఆమె అర్థం చేసుకుంది. 'రైతుల విద్యా పరిధి చాలా తక్కువ స్థాయిలో ఉంది. అయితే మన దేశంలో ఇతర రంగాలు ఎంతో ముందుకు పోతున్నాయి. కానీ వాతావరణాన్ని తట్టుకోగలిగేలా వ్యయసాయాన్ని అభివృద్ధి చేయడంలో వారికి జ్ఞానం పెద్దగా పెరగలేదు' అని ఆమె అంటుంది.

సలహాలు ఇచ్చేవారు లేరు

గోలే చెన్నైకి వెళ్లి ఐఐటీ మద్రాస్‌లో ప్రోడక్ట్ డిజైన్‌లో బీటెక్ చేసినప్పటికీ ఆర్వీలోని తమ పొలాల్లో ఏం జరుగుతోందో తెలుసుకునేది. ప్రతి సీజన్‌లో నష్టపోతున్నారనే వార్తే వచ్చేది. ఇక వ్యవసాయంపై మాత్రమే ఆధారపడిన ఇతర రైతుల స్థితి గురించి కూడా ఆమె ఆలోచించింది. అన్ని రంగాలలో అందుబాటులో ఉన్నట్టు వ్యవసాయ రంగంలో సలహాలు ఇచ్చేవారు లేరు. రైతులు కూడా తమ నష్టాన్ని పట్టించుకోకుండా వ్యవసాయం చేస్తూనే ఉంటారు. 'నేను నా సొంత కుటుంబంలోనే దీన్ని చూశాను. దీనిపై నేను ఎంతో ఉత్సాహంతో మామయ్యతో కలిసి పనిచేయడం ప్రారంభించాను. చాలా విషయాలు అర్థం చేసుకోడానికి ప్రయత్నించాను. ఉదాహరణకు మేము పత్తిని ఎందుకు పండిస్తున్నాము, సమాంతరంగా ఎందుకు పండించలేకపోయాము వంటి వాటి గురించి అధ్యయనం చేసేదాన్ని' అని ఆమె పంచుకున్నారు.

ఇద్దరూ కలిసి

కాలేజీలో తనతో పాటు రోబోటిక్స్ గ్రూప్‌లో భాగమైన సిద్ధార్థ్ డియాలనీని కలుసుకుంది. ఆమె తన అన్వేషణలు, ఆందోళనలను అతనితో పంచుకుంది. సిద్ధార్థ్‌కు కూడా దీనిపై ఆసక్తి కలిగింది. మేమిద్దరం చెన్నై సమీపంలోని రైతులను కలిశాము. అగ్రికల్చర్, బయోటెక్నాలజీలో ఉన్న చాలా మంది ప్రొఫెసర్‌లతో మాట్లాడాము. అతను తన ఎంటెక్ సబ్జెక్ట్‌ను బయోటెక్నాలజీకి మార్చుకున్నాడు. ఇద్దరం వీలైనంత ఎక్కువ జ్ఞానాన్ని సేకరించేందుకు ప్రయత్నించాం. ఎందుకంటే ఇది ఒక పెద్ద అవకాశంగా, సాంకేతికతకు సంబంధించి మిస్సింగ్ లింక్‌గా మేము చూశాము' అని ఆమె చెప్పారు.

ఉద్యోగం విడిచిపెట్టింది

ఇంటర్నేషనల్ క్రాప్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌తో కలిసి ఒక ప్రాజెక్ట్‌లో పనిచేస్తున్నప్పుడు ఇద్దరూ వ్యవసాయ ప్రక్రియలోని విభిన్న అంశాలను అర్థం చేసుకున్నారు. గ్రాడ్యుయేషన్ తర్వాత ఆమె ఐటీసీలో ప్లేస్‌మెంట్ ఆఫర్‌ను ఎంచుకుంది. అయితే సిద్ధార్థ్ వ్యవసాయ శాస్త్రంలో కోర్సు చేయడానికి ఇజ్రాయెల్‌కు వెళ్లాడు. అతను అక్కడ నుండి తిరిగి వచ్చిన తర్వాత సాయి తన ఉద్యోగాన్ని విడిచిపెట్టింది. ఇద్దరూ తమ ఆలోచనలను ఆచరణలో పెట్టడానికి ఏడాది పాటు పూణే సమీపంలోని వ్యవసాయ క్షేత్రంలో ఉన్నారు. 'మేము కొన్నేండ్లుగా వ్యవసాయ రంగాన్ని అర్థం చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నాము. సరైన సమాచారాన్ని సేకరించాలని నిర్ణయించుకున్నాము' అని ఆమె చెప్పింది.

కమ్యూనికేషన్‌లో మార్పు

వ్యవసాయం సంక్లిష్టమైన శాస్త్రం. సరైన సమయంలో అన్ని విషయాలను సమీకరించడం రైతుకు సాధ్యం కాదని ఇద్దరూ అర్థం చేసుకున్నారు. అందుకే రైతుల నుండి డేటాను సేకరించి వారికి అవసరమైన సమాచారాన్ని అందించే మొదటి ప్రయత్నాన్ని 2017లో ప్రారంభించారు. 'ప్రారంభ దశలో మేము ఒక రసాయన సమ్మేళనం పేరును బ్రాండ్ న్యూట్రల్‌గా సూచించేవాళ్ళం. వారం తర్వాత రైతును కలిసినప్పుడు ఆ పేరును అర్థం చేసుకునేవారుకాదు. కనుక కమ్యూనికేషన్ వేరే స్థాయిలో ఉండాలని మాకు తెలిసింది' ఆమె చెప్పింది. వారు తమ పైలట్‌ను మహారాష్ట్రలోని నారాయణగావ్‌లో నడిపారు. 12 నెలలు వివిధ పంటలతో ప్రయోగాలు చేశారు. కానీ చెరకు, స్వీట్‌కార్న్ వంటి వాటిలో కొన్ని అస్సలు పెరగలేదని ఆమె చెప్పారు. ఇలాంటి కారణాల వల్లనే రైతులు నిత్యం నష్టపోతున్నారని తెలుసుకున్నారు. అందుకే ఆన్‌లైన్ ప్లాట్‌ఫాం ఏర్పాటు చేశారు.



స్నేహితుడిలా మారింది

మధ్యప్రదేశ్‌లోని మందసౌర్ జిల్లాకు చెందిన మొయిన్ మన్సూరి అనే రైతు మాట్లాడుతూ 'నేను భారత్‌అగ్రి యాప్‌లో పంటల షెడ్యూల్‌ను నమోదు చేసాను. పంటకు ఎప్పుడు నీరు పెట్టాలి, ఎప్పుడు పిచికారీ చేయాలి, బయో స్లర్రీని ఎలా తయారు చేయాలి, వ్యవసా యానికి సంబంధించిన ఇతర పనుల గురించి వారు నాకు సంబంధిత సమాచారాన్ని అందిస్తారు. నేను నా ఎరువుల న్నింటినీ అక్కడి నుండే ఆర్డర్ చేసాను. అవి అత్యధిక నాణ్యతతో ఉన్నాయి. నాకు ఏదైనా సమస్య ఉంటే నేను కూడా వీడియో కాల్ చేసి అగ్రి-డాక్టర్ నుండి సలహా తీసుకుంటాను. భారత్‌అగ్రి నాకు ఓ స్నేహితుడిలా మారింది.

అగ్రి డాక్టర్‌తో...

BharatAgri ఇప్పుడు తన వెబ్‌సైట్, యాప్ ద్వారా 350కి పైగా పంటల కోసం రియల్ టైమ్ క్రాప్ ప్రొటెక్షన్ అప్‌డేట్‌లతో విత్తడం నుండి కోత వరకు భద్రత కోసం సమర్థవంతమైన పంట నిర్వహణ సలహా వేదికగా మారింది. అలాగే పంట-నిర్దిష్ట సమాచారాన్ని పొందడానికి, మారుతున్న వాతావరణం ఆధారంగా వ్యవసాయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు కూడా అందిస్తుంది. రైతు పంట ప్రతి దశలో సలహాల కోసం నిపుణుడిని సంప్రదించవచ్చు. తమ సమస్యలను అగ్రి డాక్టర్‌తో పంచుకోవచ్చు. ఈ సెంటర్ ఇప్పుడు అన్ని రాష్ట్రాల్లోనూ ఉంది. అయితే మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ నుండి ఎక్కువ మంది రైతులు దీన్ని ఉపయోగించుకుంటున్నారు. దీని వినియోగదారులలో ముప్పై శాతం మంది దేశంలోని ఇతర ప్రాంతాల నుండి వచ్చారు. మరాఠీ, హిందీ, ఇంగ్లీషులో సలహాలు ఇస్తారు. త్వరలో గుజరాతీ, భోజ్‌పురికి విస్తరించబడుతుంది. రైతులు తమ పరిష్కారాలను వీడియోలు, ఆడియో లేదా టెక్స్ట్ రూపంలో పొందుతారు. యాప్‌లోని సమాచారాన్ని వినియోగించుకోవచ్చు లేదా వాట్సాప్‌లో స్వీకరించవచ్చు. 'మేము పొలం కోఆర్డినేట్‌లను నమోదు చేయమని రైతును అడుగుతాము. తద్వారా మేము వారికి ఆ ప్రదేశ వాతావరణ సమాచారాన్ని అందించగలం. వ్యవసాయ క్షేత్రం ఉపగ్రహ మ్యాపింగ్‌ను కూడా నిర్వహిస్తాము' అని ఆమె చెప్పింది.

సలహా విలువైనది

రైతులు BharatAgri యాప్ వారి 30 రోజుల ఉచిత ట్రయల్‌ని పొందుతారు. ఆ సర్వీస్ పోస్ట్‌ను పొందడానికి ఛార్జీ విధించబడుతుంది. ప్రస్తుతం ఐదు మిలియన్ల మంది రైతులను కలిగి ఉంది. అలాగే 1.5 మిలియన్ల మంది రైతులు ప్రతి నెలా ఏదో ఒక రూపంలో సలహాను వినియోగిస్తారు. ఇది రైతుల జీవితాలపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతుంది. రైతులు ఇంటర్నెట్‌ను ఉచితంగా ఉపయోగించుకోవడానికి అలవాటు పడ్డారు. కాబట్టి మొదటి మూడేండ్లు వారికి డబ్బు చెల్లించడం కాస్త కష్టంగానే ఉంటుంది. కానీ సలహా విలువైనది అయితే వారు చెల్లించడానికి వెనుకాడరని నిరూపించాల్సి వచ్చింది. ఇది నిధుల సమీకరణలో కూడా వారికి సహాయపడింది. రాబోయే రెండు మూడేండ్లలో BharatAgri ఈకామర్స్, ఇన్‌పుట్ సలహాలపై దృష్టి పెడుతుంది. ఆ తర్వాత ఫైనాన్స్ భాగస్వాములను కూడా ఏకీకృతం చేయబోతోంది. ఇది త్వరలో గుజరాత్, కర్ణాటక, తెలంగాణకు కూడా విస్తరించబోతోంది.

సమాచారానికి సంకెళ్లు

(మొదటిపేజీ తరువాయి)

పంచాయితీ అక్కడికెలితే నేరుగా ఇవ్వడం కుదరదు, ఆర్టీఐ ద్వారా తీసుకోమని చెప్పడం తంతుగా మారి పోయింది. పదేండ్లలో ఏ ఒక్క ప్రభుత్వ అధికారూనా సమాచారం ఇచ్చిన దాఖలాలు దాదాపు లేవు. సర్కార్ ఆఫీసుల చుట్టూ తిరిగి వేసారి పోయి చాలా మంది తమకు కావాల్సిన సమాచారం కోసం స్టేట్ ఇన్‌ఫర్మేషన్ కమిషన్ వెళ్లారు. అక్కడా వారికి నిరాశే ఎదురైంది. సమాచారాన్ని ప్రజలకు అందుబాలో ఉంచకూడదన్నదేమోగానీ ప్రభుత్వం గత సమాచార కమిషన్ను నిర్వీర్యం చేసింది. నిధులు కేటాయించ పోవడం, కమిషనర్లను భర్తీ చేయక పోవడం లాంటి చర్యలతో శాఖ పట్ల ప్రజలకు విసుగొచ్చే చర్యలకు పాల్పడింది. సమాచార కమిషన్‌లో స్టేట్ చీఫ్ ఇన్‌ఫర్మేషన్ కమిషనర్‌తో పాటు ఆరుగురు కమిషనర్లు ఉంటారు. గత ఫిబ్రవరి నుంచి ఆ పదవులు ఖాళీగా ఉన్నాయి. ఇందుకు సంబంధించి పలు స్వచ్ఛంద సంస్థలు, వ్యక్తులు కోర్టు తలుపు తట్టినా రేపూ, మాపూ అంటూ తప్పించుకుంది. కోర్టు మొట్టి కాయలు వేయడంతో గతేడాది ఆగస్టు 4న సమాచార కమిష్నర్ల భర్తీకి సంబంధించి నోటిఫికేషన్ విడుదల చేయగా 285 మంది ధరఖాస్తు చేసుకున్నారు. ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నాయకులు, మరో క్యాబినెట్ మంత్రితో కూడిన కమిటీ కమిషన్‌ను నియమిస్తుంది. అప్పటి సీఎం కేసీఆర్ భర్తీకి సంబంధించి చొరవ తీసుకోక పోవడంతో ప్రక్రియ ముందుకు సాగలేదు. ఈ లోపు అసెంబ్లీ ఎన్నికలు రావడంతో కేసీఆర్ స్థానంలో రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టింది. కొత్త సర్కార్ సమాచార కమిషన్‌కు కమిషనర్లను నియమించి గాడిన పెట్టాలని పలువురు కోరుతున్నారు.

12 వేల కేసులు పెండింగ్

తెలంగాణ సమచార కమిషన్‌లో 2017 నుంచి 12 వేల కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. ఇందులో నాలుగు వేలు ఫిర్యాదులు కాగా, ఎనిమిది వేల అప్పీళ్లున్నాయి. పలు కేసుల్లో ఆర్డర్లిచ్చినా అధికారులు వాటిని అమలు చేయకపోవడంతో ఫిర్యాదుదారులు తిరిగి ఆర్టీఐ కమిషన్ తలుపుతడుతున్నారు. ఆరేండ్లుగా వాయిదాలు పడుతున్నాయే తప్ప ఓ పట్టాన తెగడం లేదు. ఏడాదిగా కమిషనర్లు లేక పోవడం, సమాచారం ఇవ్వాల్సిన శాఖలు కుంటి సాకులు చెప్పడం తదితర కారణాలు వెరసి కేసుల సంఖ్య నానాటికి పెరుగుతోంది. కొన్ని విభాగాలకు చెందిన వారు కమిషన్ విధించిన అపరాధ రుసుం చెల్లిస్తున్నారే తప్ప సమాచారం ఇవ్వడం లేదు. దాంతో బాధితులు కోర్టు మెట్లెక్కుతున్నారు.

పదేండ్లలో సమాచార వ్యవస్థ విధ్వంసమైంది
పద్మనాభ రెడ్డి, ఫొరం ఫర్ గుడ్ గవర్నెన్స్

పదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సమాచార వ్యవస్థ నిర్వీర్యమైంది. ప్రభుత్వంలోని ఏ శాఖకూడా ప్రజలడిగిన సమాచారం ఇవ్వలేదు. అధికారులు సమాచారం ఇవ్వకపోవడం... సమస్యను పరిష్కరించాల్సిన కమిషన్ చేతులెత్తేయడం పరిపాటిగా మారింది. కమిషనర్ల నియామకానికి సంబంధించి అప్పటి సీఎం కేసీఆర్‌ను కలిసేందుకు చాలా సార్లు ప్రయత్నించినా కుదురకపోవడంతో కోర్టు తలుపు తట్టాం. కోర్టు ఆదేశాల మేరకు నోటిఫికేషన్ ఇచ్చినా భర్తీని ఆలస్యం చేసింది. ఈ లోపు ప్రభుత్వం మారడంతో ఇటీవల సీఎం రేవంత్ రెడ్డిని కలిసి కమిషనర్లను నియమించాలని కోరాం. సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి త్వరలోనే కమిషన్‌లోని ఖాళీలన్ని భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు.

త్వరలో డిజిటల్ హెల్త్ కార్డులు

నవతెలంగాణ-సిటీబ్యూరో/కేపీహెచ్‌బీ

రాష్ట్ర ప్రజలకు త్వరలో డిజిటల్ హెల్త్ కార్డులను అందిస్తామని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని ఆదిత్యానగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన 150 పడకల ప్రసాద్ ఆస్పత్రిని ఆదివారం మంత్రి ప్రారంభించి మాట్లాడారు. పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన విధంగా ఆస్పత్రుల్లో ప్రమాణాలు, మౌలిక సదుపాయాల కల్పన, సిబ్బంది నియామకాలను చేపట్టనున్నట్టు తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రజలకు ఉత్తమ ప్రమాణాలతో కూడిన విద్య, వైద్య, ఆరోగ్య భద్రతను అందిస్తున్నామని చెప్పారు. తమ ప్రజా ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీల్లో భాగంగా ఆరోగ్యశ్రీ పథకం పరిధిని రూ.10 లక్షలకు పెంచినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్సీ నవీన్‌కుమార్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

అప్పుల ఊబిలో దేశం



(మొదటిపేజీ తరువాయి)

పరిహారం సంవత్సరాల తరబడి ఆలస్యమవుతోంది. కేంద్ర ప్రభుత్వ పథకాలకు సంబంధించిన నిధుల విడుదలలో తరచుగా జాప్యం జరుగుతోంది. జీఎస్టీకారణంగా పన్నులపై రాష్ట్రాలకు ఉన్న హక్కులన్నీ హరించుకుపోయాయి. కేంద్రం విదిల్చే నిధుల పైనే అవి ఆధారపడాల్సిన దుస్థితి ఏర్పడింది. ఆర్థిక సంఘం నిధులను కూడా పూర్తిగా ఇవ్వడం లేదని కొన్ని రాష్ట్రాలు ఆరోపిస్తున్నాయి. దీంతో రాష్ట్రాలు అప్పులు తీసుకోక తప్పడం లేదు. దీనంతటికీ కారణం కేంద్ర ప్రభుత్వ ఏకీకృత, ఆంక్షలతో కూడిన వైఖరే. ఇది నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వ ముఖ్య లక్షణం.

వ్యవసాయ సంక్షోభంతో...

వ్యవసాయ సంక్షోభం కారణంగా రైతులు, వ్యవసాయ కార్మికుల రుణభారం పెరుగుతోంది. పెట్టుబడి వ్యయం అధికంగా ఉండడం, స్వామినాథన్ కమిషన్ సిఫార్సు మేరకు వ్యవసాయోత్పత్తులకు కనీస మద్దతు ధరలు కల్పించేందుకు ప్రభుత్వం నిరాకరించడం, ప్రభుత్వ సేకరణ తగ్గిపోవడం వంటి కారణాలతో రైతన్నలు మనుగడ కోసం మళ్లీ మళ్లీ అప్పులు చేయాల్సి వస్తోంది. రైతుల్లో మూడింట రెండో వంతు ఉన్న చిన్న, మధ్యతరహా రైతుల పరిస్థితి దుర్భరంగా ఉంటోంది.

వ్యక్తిగత రుణాలు కూడా...

ప్రజల ఆదాయాలు తక్కువగా ఉండడంతో కొనుగోలు శక్తి తగ్గుతోంది. ప్రజలు వినియోగ వస్తువుల కొనుగోలుపై ఎక్కువ ఖర్చు చేస్తున్నారు. ఇందుకోసం వ్యక్తిగత రుణాలపై ఆధారపడుతు న్నారు. నగదు రహిత లావాదేవీలను ప్రభుత్వం ప్రోత్సహించడం, విద్యపై ఎక్కువ మొత్తంలో ఖర్చు చేయాల్సి రావడం వల్ల వ్యక్తిగత రుణాలు తీసుకో వడం అధికమైంది. 2014 మార్చిలో షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంకుల నుండి తీసుకున్న రుణాలు రూ.10.1 లక్షల కోట్లు ఉంటే 2023 మార్చి నాటికి అవి ఏకంగా రూ.41.8 లక్షల కోట్లకు పెరిగాయని ఆర్‌బీఐ తెలిపింది. వినియోగ వ్యయం కోసం, నాణ్యమైన వస్తువులు, ఆటోమొబైల్స్, ఇళ్లు, భూముల కొనుగోలు కోసం, విద్యా రుణాల కోసం అధిక వడ్డీ రేటుతో వ్యక్తిగత రుణాలు తీసు కుంటున్నారు.

సామాన్యుల నడ్డి విరుస్తూ...

ప్రభుత్వాలు తాము తీసుకునే రుణాలను వడ్డీతో సహా తీర్చేస్తాయి. వివిధ రూపాల్లో పన్నుల ద్వారా పోగు చేసిన సొమ్మును ఇందుకోసం వినియోగిస్తాయి. ఈ పన్నుల్లో ఎక్కువ భాగం భరించేది సామాన్య ప్రజలే. మోడీ ప్రభుత్వం సంపన్న కార్పొరేట్ రంగాలకు పెద్ద ఎత్తున పన్ను రాయితీలు కల్పిస్తోంది. కార్పొరేట్ పన్నుల్లో నేరుగా కోత పెడుతోంది. మరోవైపు పెట్రోలియం ఉత్పత్తుల ధరలను కృత్రిమంగా పెంచుతూ సామాన్యుల నడ్డి విరుస్తోంది. ప్రభుత్వ రుణాలు తీర్చడానికి ప్రజలపై అధిక పన్నుల భారం మోపుతోంది. దీంతో వ్యక్తిగత లేదా కుటుంబ అప్పులు పెరిగిపోతున్నాయి. ప్రజల రోజువారీ జీవితాలు గడవడమే దుర్భరంగా మారింది.

అచ్ఛేదిన్ అంటూ కుట్రలు..

(మొదటిపేజీ తరువాయి)



విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. బీజేపీ కార్పొరేట్ మతతత్వ విధానాలను ధిక్కరిస్తూ ప్రతిఘటనకు పూనుకోవాలన్నారు. పదేండ్ల కాలంలో రైతాంగ, కార్మిక, ప్రజల సమస్యలు పరిష్కరించలేదన్నారు. భారత్ వెలుగు పోతుంది.. అచ్ఛేదిన్ ఆయేగా.. ఆత్మ నిర్భయ భారత్, విశ్వగురు, మేకిన్ ఇండియా వంటి మోసపూరిత నినాదాలు ఇచ్చినా ప్రజలకు ఒరిగింది ఏమీ లేదన్నారు. 30 నుంచి 56శాతం ధరలు పెరిగాయని, పెట్రోలు ఉత్పత్తులపై కేంద్ర ప్రభుత్వం పన్నుల వాటాను 243శాతం పెంచిందన్నారు. మోడీ ప్రభుత్వ విధానాల వల్ల మధ్యతరగతి ప్రజల జీవితాలు అతలాకుతలంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు.

కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు, సహజ వనరులను కార్పొరేట్ల పరం చేస్తున్నదన్నారు. వ్యూహాత్మక అమ్మకాల పేరుతో ప్రభుత్వరంగ సంస్థలలో 100శాతం వాటాలను తెగ నమ్ముతున్నదన్నారు. నేషనల్ మానిటైజేషన్‌పైప్లైన్ పాలసీ ద్వారా మౌలిక వసతులను లీజుల పేరుతో ప్రయివేటీకరిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మిక చట్టాలు మార్చి వాటి స్థానంలో కార్మిక కోడ్‌లను తీసుకొచ్చిందని చెప్పారు. తిరిగి 12 గంటల పని దినాన్ని అమలులోకి తీసుకరావడానికి కుట్రలు చేస్తోందన్నారు. కాంట్రాక్ట్ లేబర్ విధానాన్ని అన్ని రంగాల్లో మరింత పెంచి శ్రమ దోపిడీకి గురిచేస్తుందన్నారు. దీన్ని వ్యతిరేకిస్తూ ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త సమ్మెలో కార్మికులు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త సమ్మె పారిశ్రామిక బంద్‌ను విజయవంతం చేయాలని సీఐటీయూ హైదరాబాద్ సౌత్ జిల్లా కార్యదర్శి ఎం.శ్రావణ కుమార్ కోరారు.

ఏఐటీయుసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.యాదగిరి మాట్లాడుతూ.. భారత రాజ్యాంగాన్ని, అందులో పొందుపరిచిన లౌకికవాదాన్ని తారుమారు చేస్తూ హిందూ రాజ్యస్థాపన లక్ష్యంగా ఆర్ఎస్ఎస్ తన ఎజెండాను ముందుకు తీసుకెళ్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. నిరుద్యోగం, ధరలు పెరుగుదల, పేదరికం, ఆకలి మొదలైన కీలక అంశాలను ప్రజల దృష్టి నుంచి మరల్చడానికి ఆర్ఎస్ఎస్ నేతృత్వంలోని మతతత్వ శక్తులు రామాలయం ప్రారంభోత్సవం, అక్షింతల కార్యక్రమాలతో ముందుకొచ్చారని చెప్పారు.

ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.ఈశ్వర్‌రావు, నాయకులు విఠల్, జంగయ్య, కోటయ్య, రామ్ కుమార్, ఎస్ కిషన్, సురేష్, బాబర్ ఖాన్, సరూప, నాగేశ్వరరావు, సలీం, గౌస్, ఖదీర్, ఇస్మాయిల్, జంగయ్య, బి కిషన్, మహమూద్ తదితరులు పాల్గొన్నారు.

ఓట్ల కోసమే రత్నాలు

(మొదటిపేజీ తరువాయి)

మోడీ సర్కార్ ప్రకటించిందని పేర్కొన్నారు. కీర్తిశేషులు డాక్టర్ ఎంఎస్ స్వామినాథన్‌కు కూడా ఈ ఏడాది భారతరత్న ప్రకటించారని, వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు కట్టబెట్టే నల్ల చట్టాలను వెనక్కి తీసుకునేలా చారిత్రాత్మక సమ్మె చేపట్టిన వ్యవసాయదారుల ఆగ్రహాన్ని చల్లార్చేందుకే ఈ ఎత్తుగడను మోడీ సర్కార్ వేసిందని ఏచూరి పేర్కొన్నారు. హిందూత్వ అనేది కేవలం ఆర్ఎస్ఎస్, బీజేపీ రాజకీయ కార్యక్రమం తప్ప మరొకటి కాదన్నారు. అందువల్ల అయోధ్యలో ప్రాణప్రతిష్ట కార్యక్రమం దేశ చరిత్రలో ఎటువంటి పరిస్థితుల్లోనూ మైలురాయి కాబోదన్నారు. అయోధ్య ఆలయం ప్రారంభం అనంతరం కూడా భారత్ ఎప్పటిలాగే ఉంటుందని తెలిపారు.

పార్లమెంట్ ఎన్నికల్లో రెండు స్థానాల్లో పోటీ

(మొదటిపేజీ తరువాయి)

ఒక ప్రకటనలో తెలిపారు. శుక్ర, శనివారాల్లో పార్టీ కార్యదర్శి వర్గం, రాష్ట్ర కమిటీ సమావేశాలను హైదరాబాద్‌లోని మాకినేని బసవపున్నయ్య భవన్‌లో నిర్వహించారు. సీపీఐ(ఎం)పోలిట్‌బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు, విజయరాఘవన్ హాజరైన ఆ సమావేశాల్లో శాసన సభ ఎన్నికల తర్వాత రాజకీయ పరిస్థితి, లోక్‌సభ ఎన్నికలు, తదితర అంశాలను చర్చించినట్టు తెలిపారు. కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం జరగబోయే దేశవ్యాప్త సమ్మె, గ్రామీణబంద్‌కు సీపీఐ(ఎం) మద్దతు ప్రకటించింది. కార్యక్రమాన్ని విజయవతం చేసేందుకు కార్యకర్తలు కృషి చేయాలని, ప్రజలంతా పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేసింది. రాష్ట్రంలో వివిధ జిల్లాల్లో ఇండ్లు, ఇండ్ల స్థలాల పోరాటం కొనసాగుతున్నదనీ, ఆ పోరాటానికి పూర్తి మద్దతునిస్తూ, గుడిసెవాసులకు అండగా వుండాలని నిర్ణయించింది. ఈ పోరాటంలో పాల్గొన్న వారిపై పెట్టిన కేసులు వెంటనే ఎత్తివేయాలనీ, పేదలకు వెంటనే ఇండ్లు, ఇండ్ల స్థలాలు కేటాయించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని సీపీఐ(ఎం) డిమాండ్ చేసింది. కార్మికుల కనీస వేతనాల సమస్య మీద కేంద్రీకరించాలని నిర్ణయించింది. 2024 పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలో రెండు స్థానాలలో పోటీ చేయాలని, స్థానిక జిల్లా కమిటీలతో చర్చించిన అనంతరం త్వరలో సీట్లను ఖరారు చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ నిర్ణయించిందని తమ్మినేని తెలిపారు.

మేడిగడ్డకు సీఎం రేవంత్‌రెడ్డి !

(మొదటిపేజీ తరువాయి)

అసెంబ్లీలో ప్రకటించిన నేపథ్యంలో అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతి, అక్రమాలపై కొత్త ప్రభుత్వం దృష్టి పెట్టింది. సీఎం, ఎమ్మెల్యేల పర్యటన నేపథ్యంలో మేడిగడ్డ వద్ద భారీ భద్రత ఏర్పాట్లకు జిల్లా కలెక్టర్‌తోపాటు ఎస్పీ నుంచి పోలీసులకు ఆదేశాలందాయి. మహదేవపూర్ మండలంలోని మేడిగడ్డ బ్యారేజీ వద్ద అన్ని శాఖల ఆధ్వర్యంలో ఏర్పాట్లను ఆదివారం ప్రారంభించారు. రాష్ట్ర ఆర్అండ్‌బీ శాఖ ఈఎన్‌సి పర్యటించి పనులను పురమాయించారు. హైదరాబాద్ నుంచి రోడ్డు మార్గంగా మేడిగడ్డకు బస్సులలో వస్తుండటంతో రహదారిని మరమ్మతులు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆదివారం సాయంత్రం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్ని శాఖల అధికారులతో మేడిగడ్డ వద్ద చేయాల్సిన ఏర్పాట్లను పర్యవేక్షించారు.

రాష్ట్ర వ్యాప్తంగా 395 మంది ఎంపీడీవోల బదిలీ

(మొదటిపేజీ తరువాయి)

ఈ నెల 12న రిలీవ్ చేసి, 13న కొత్తవారు బాధ్యతలు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. 2024 లోకసభ సాధారణ ఎన్నికలను పురస్కరించుకుని సొంత జిల్లాలో పనిచేస్తున్న వారితో పాటు, మూడేండ్లుగా ఒకే చోట విధులు నిర్వహిస్తున్న వారిని బదిలీ చేయాలని గత డిసెంబర్‌లో కేంద్ర ఎన్నికల సంఘం అన్ని రాష్ట్రాలను ఆదేశించింది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో బదిలీల పరంపర కొనసాగుతోంది. మరో రెండు, మూడు రోజుల్లో రాష్ట్రంలో ఇతర శాఖల్లో సైతం ఎన్నికల నియమావళి ప్రకారం భారీ సంఖ్యలో బదిలీలు జరుగుతాయని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి.



తరం మారింది. వేదిక మారింది. అయినా, ఫలితం మారలేదు. 2023 ఐసీసీ వన్డే వరల్డ్‌కప్ ఫైనల్లో టీమ్ ఇండియాకు ఆస్ట్రేలియా తీరని వేదన మిగల్చగా.. ఇప్పుడు 2024 ఐసీసీ అండర్-19 ప్రపంచకప్ టైటిల్ పోరులో యువ భారత్‌కు కుర్ర కంగారూల చేతిలో భంగపాటు తప్పలేదు. రికార్డు ఆరో టైటిల్ వేటలో ఫేవరేట్‌గా ఫైనల్లో బరిలో దిగిన భారత కుర్రాళ్లు.. ఛేదనలో చతికిల పడ్డారు. సెమీఫైనల్ వరకు ఎదురులేని ప్రదర్శన కనబరిచిన యువ భారత్.. ఆఖరు మెట్టుపై అంచనాలను అందుకోలేదు. యువ ఆస్ట్రేలియా నాల్గోసారి అండర్19 ప్రపంచకప్ టైటిల్‌ను సొంతం చేసుకుంది. అండర్19 ప్రపంచకప్ ఫైనల్లో యువ భారత్‌కు ఇది నాల్గో ఓటమి.

కుర్రాళ్లదీ అదే వ్యథ

- టైటిల్ పోరులో ఆసీస్ చేతిలో ఓటమి
- 254 పరుగుల ఛేదనలో యువ భారత్ చతికిల
- నాల్గోసారి టైటిల్ దక్కించుకున్న ఆస్ట్రేలియా

ఐసీసీ అండర్-19 ప్రపంచకప్ ఫైనల్

బెనోని (దక్షిణాఫ్రికా)

యువ భారత్ ఆశలు ఆవిరి. ఐసీసీ అండర్-19 ప్రపంచకప్ ఫైనల్లో నిరాశే ఎదురైంది. 254 పరుగుల ఛేదనలో కుర్రాళ్ల చేతులెత్తేశారు. 43.5 ఓవర్లలో 174 పరుగులకే ఆలౌటయ్యారు. 79 పరుగుల తేడాతో యువ ఆస్ట్రేలియా విజయం సాధించింది. అండర్19 ప్రపంచకప్ చాంపియన్‌గా నిలిచింది. ఛేదనలో ఓపెనర్ ఆదర్శ్ సింగ్ (47, 77 బంతుల్లో 4 ఫోర్లు, 1 సిక్స్), హైదరాబాదీ ఆల్‌రౌండర్ మురుగన్ అభిషేక్ (42, 46 బంతుల్లో 5 ఫోర్లు, 1 సిక్స్) మినహా అందరూ విఫలమయ్యారు. ముషీర్ ఖాన్ (22, 33 బంతుల్లో 3 ఫోర్లు), కెప్టెన్ ఉదయ్ సహరన్ (8), సచిన్ దాస్ (9), ప్రియాన్షు మోలియ (9) నిరాశపరిచారు. తొలుత ఆస్ట్రేలియా 50 ఓవర్లలో 7 వికెట్లకు 253 పరుగులు చేసింది. హర్జాస్ సింగ్ (55, 64 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్స్‌లు), వీజెన్ (48, 66 బంతుల్లో 5 ఫోర్లు), ఒలీవర్ (46, 43 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్స్), హ్యారీ డిక్సన్ (42, 56 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్) రాణించారు.

ఛేదనలో చతికిల : యువ భారత్ లక్ష్యం 254 పరుగులు. బ్యాటింగ్ లైనప్‌లో అందరూ మంచి ఫామ్‌లో ఉండటంతో కుర్రాళ్ల అంచనాలను అందుకుంటారనే అనుకున్నారు. కానీ కుర్ర కంగారూలు ఖతర్నాక్ గేమ్‌తో పైచేయి సాధించారు. ఓపెనర్ ఆదర్శ్ సింగ్ (47) రాణించినా.. అర్షిన్ కులకర్ణి (3), ఉదయ్ సహరన్ (8), సచిన్ దాస్ (9), అరవెల్లి అవినాశ్ (0), రాజ్ లింబాని (0) తేలిపోయారు. ముషీర్ ఖాన్ (22), ఆదర్శ్ క్రీజులో ఉండగా ఛేదనపై ఆశలు సజీవంగా నిలిచాయి. కానీ ముషీర్ నిష్క్రమణతో బ్యాటింగ్ లైనప్ పేకమేడలా కుప్పకూలింది. 91 పరుగులకే ఆరు వికెట్లు చేజార్చుకుని ఓటమి కోరల్లోకి కూరుకుంది. హైదరాబాదీ ఆల్‌రౌండర్ మురుగన్ అభిషేక్ (42) ఆసీస్ వేగాన్ని అడ్డుకట్ట వేశాడు. ఐదు ఫోర్లు, ఓ సిక్సర్‌తో మెరిసిన అభిషేక్ ఒత్తిడిలో ఆకట్టుకునే ఇన్నింగ్స్ నమోదు చేశాడు. కానీ అతడికి సహచరుల నుంచి ఎటువంటి మద్దతు దక్కలేదు. మురుగన్ అభిషేక్ వికెట్‌తో ఆసీస్ కుర్రాళ్లు విజయాన్ని అందుకున్నారు. యువ ఆసీస్ బౌలర్లలో మహ్లి బీయర్డ్‌మ్యాన్, మెక్‌మిలాన్ మూడేసి వికెట్లు పడగొట్టారు. బియర్డ్‌మ్యాన్ భారత టాప్-3 వికెట్లతో ఆసీస్ విజయంలో కీలక పాత్ర పోషించాడు.

బౌలర్లు మెరిసినా..! : టైటిల్ పోరులో టాస్ నెగ్గిన ఆసీస్ కుర్రాళ్లు తొలుత బ్యాటింగ్ ఎంచుకున్నారు. ఒత్తిడితో కూడిన ఫైనల్లో భారత బౌలర్లు రాణించారు. ఆస్ట్రేలియా బ్యాటర్లను కట్టడి చేశారు. ఆ జట్టులో ఏ బ్యాటర్ భారీ స్కోరు చేయకుండా నిలువరించారు. అయినా, సమిష్టి ప్రదర్శనతో ఆసీస్ మంచి స్కోరు నమోదు చేసింది. ఓపెనర్ శామ్ (0) నిరాశపరిచినా.. హ్యారీ డిక్సన్ (42), కెప్టెన్ హ్యు వీజెన్ (48) ఇన్నింగ్స్‌ను చక్కదిద్దారు. రెండో వికెట్‌కు ఈ జోడి 78 పరుగులు జోడించింది. హర్జాస్ సింగ్ (55) అర్ధ సెంచరీతో మెరిశాడు. రియాన్ హిక్స్ (20)తో కలిసి హర్జాస్ సైతం 66 పరుగులు జోడించాడు. దీంతో ఆసీస్ మంచి స్కోరు ఖాయం చేసుకుంది. లోయర్ ఆర్డర్‌లో ఒలీవర్ పీకె (46) రాణించటంతో విలువైన భాగస్వామ్యాలు సాధ్యమయ్యాయి. అండర్సన్ (13), టామ్ స్ట్రాకర్ (8) ఆకట్టుకున్నారు. దీంతో 50 ఓవర్లలో 7 వికెట్లకు ఆస్ట్రేలియా 253 పరుగులు చేసింది. భారత బౌలర్లలో రాజ్ లింబాని (3/38) మూడు వికెట్లు పడగొట్టగా.. నమన్ తివారీ (2/63) రెండు వికెట్లు తీసుకున్నాడు. హైదరాబాదీ స్పిన్నర్ మురుగన్ అభిషేక్ (0/37) పరుగుల పొదుపు పాటించినా వికెట్ తీయలేదు. సామీ పాండే, ముషీర్ ఖాన్‌లు తలా ఓ వికెట్ ఖాతాలో వేసుకున్నారు.

సంక్షిప్త స్కోరు వివరాలు :

ఆస్ట్రేలియా19 : 253/7 (హర్జాస్ 55, వీజెన్ 48, ఒలీవర్ 46, రాజ్ 3/38, నమన్ తివారీ 2/63)

భారత్ 19 : 174/10 (ఆదర్శ్ సింగ్ 47, మురుగన్ అభిషేక్ 42, బియర్డ్‌మ్యాన్ 3/15, మెక్‌మిలాన్ 3/43)

ఎలైట్‌లో హైదరాబాద్ అడుగు!

- రంజీ ట్రోఫీ ప్లేట్ ఫైనల్లో మనోళ్లు
- సెమీస్‌లో నాగాలాండ్‌పై ఏకపక్ష విజయం



హైదరాబాద్ : ఏడాది విరామం అనంతరం రంజీ ట్రోఫీ ఎలైట్ లీగ్‌లోకి హైదరాబాద్ అడుగుపెట్టింది. ఉప్పల్ స్టేడియంలో నాగాలాండ్‌తో జరిగిన సెమీఫైనల్లో ఇన్నింగ్స్ 68 పరుగుల తేడాతో హైదరాబాద్ ఏకపక్ష విజయం నమోదు చేసింది. రంజీ ట్రోఫీ ప్లేట్ గ్రూప్ ఫైనల్లోకి ప్రవేశించి.. ఎలైట్‌లో స్థానం సొంతం చేసుకుంది. 13 వికెట్ల ప్రదర్శనతో స్పిన్నర్ తనయ్ త్యాగరాజన్ 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలిచాడు. తొలి ఇన్నింగ్స్‌లో 206 పరుగులకే కుప్పకూలిన నాగాలాండ్.. ఫాలోఆన్‌లో 188 పరుగులే చేసింది. ఓవర్‌నైట్ స్కోరు 20/1తో మూడో రోజు బ్యాటింగ్‌కు వచ్చిన నాగాలాండ్..సుమిత్ కుమార్ (86), రూపెరో (59) అర్ధ సెంచరీలతో నాగాలాండ్ ఆ మాత్రం పరుగులైనా చేయగలిగింది. 58.3 ఓవర్లలో 188 పరుగులకే చేతులెత్తేసింది. స్పిన్నర్ తనయ్ త్యాగరాజన్ ఆరు వికెట్లతో మాయజాలం చేయగా, కెప్టెన్ తిలక్ వర్మ మూడు వికెట్లు పడగొట్టాడు. తన్మయ్ అగర్వాల్ (164), తిలక్ వర్మ (101) సెంచరీలతో తొలి ఇన్నింగ్స్‌లో హైదరాబాద్ 462/8 పరుగుల భారీ స్కోరు సాధించింది. గ్రూప్ దశ మ్యాచ్‌లో హైదరాబాద్‌కు రెండు రోజుల్లోనే తలొంచిన నాగాలాండ్.. సెమీఫైనల్లో మూడు రోజుల పాటు పోటీ ఇవ్వటం గమనార్హం. మరో సెమీఫైనల్లో మిజోరంపై మేఘాలయ 6 వికెట్ల తేడాతో గెలుపొంది టైటిల్ పోరుకు చేరుకుంది. ఉప్పల్ స్టేడియం వేదికగా ఫిబ్రవరి 17 నుంచి రంజీ ట్రోఫీ ప్లేట్ లీగ్ ఫైనల్ జరుగనుంది.

హెచ్‌సీఏ అధ్యక్షుడి అభినందన : రంజీ ట్రోఫీలో హైదరాబాద్ తిరిగి ఎలైట్ గ్రూప్‌లోకి అడుగు పెట్టడంతో హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) అధ్యక్షుడు అర్శనపల్లి జగన్‌మోహన్ రావు క్రికెటర్లను అభినందించారు. నాగాలాండ్‌తో సెమీస్ విజయం అనంతరం కెప్టెన్ తిలక్ వర్మతో ఫోన్‌లో మాట్లాడిన జగన్‌మోహన్ రావు బాగా ఆడారని కితాబిచ్చారు. 13 వికెట్లతో మెరిసిన తనయ్ త్యాగరాజన్‌ను ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు.



ఇంగ్లాండ్‌కు ఎదురుదెబ్బ!

గాయంతో జాక్ లీచ్ దూరం

రాజ్‌కోట్ : భారత్‌తో ఐదు టెస్టుల సిరీస్‌లో ఇంగ్లాండ్‌కు గట్టి ఎదురు దెబ్బ తగిలింది. గాయాలతో టీమ్ ఇండియా ఇప్పటివరకు కీలక ఆటగాళ్ల సేవలను కోల్పోగా.. ఇప్పుడు ఇంగ్లాండ్ వంతు!. ఇంగ్లాండ్ సీనియర్ స్పిన్నర్ జాక్ లీచ్ మోకాలి గాయంతో భారత్‌తో చివరి మూడు టెస్టులకు దూరమయ్యాడు. ఈ మేరకు ఇంగ్లాండ్ క్రికెట్ బోర్డు ఆదివారం తెలిపింది. హైదరాబాద్ టెస్టులో ఫీల్డింగ్ చేస్తూ జాక్ లీచ్ మోకాలి గాయానికి గురయ్యాడు. జాక్ లీచ్ గాయంతోనే హైదరాబాద్ టెస్టులో బౌలింగ్ చేశాడు. కానీ విశాఖపట్నం టెస్టుకు దూరంగా ఉన్నాడు. సిరీస్‌లో విరామ సమయంలో జట్టుతో పాటు అబుదాబి (యుఏఈ) చేరుకున్న జాక్ లీచ్.. అక్కడ వైద్య పరీక్షల అనంతరం డాక్టర్ల సూచనల మేరకు స్వదేశానికి పయనం కానున్నాడు. 'జాక్ లీచ్ అబుదాబి నుంచి స్వదేశానికి 24 గంటల్లో పయనం అవుతాడు. రాజ్‌కోట్ టెస్టు ముంగిట ప్రస్తుతం ఇంగ్లాండ్ జట్టు అబుదాబిలో బస చేస్తుంది. జాక్ లీచ్ ఫిట్‌నెస్, రిహాబిలిటేషన్‌ను ఇంగ్లాండ్, సోమర్‌సెట్ వైద్య బృందాలు సంయుక్తంగా పర్యవేక్షిస్తాయి' అని ఇంగ్లాండ్ క్రికెట్ బోర్డు (ఈసీబీ) ఓ ప్రకటనలో వెల్లడించింది. జాక్ లీచ్ స్థానంలో మరో స్పిన్నర్‌ను ఇంగ్లాండ్ సెలక్టర్లు ఇంకా ఎంపిక చేయలేదు. టామ్ హర్ట్లీ, రెహాన్ అహ్మద్, షోయబ్ బషీర్ సహా జో రూట్ రూపంలో ఇంగ్లాండ్‌కు నలుగురు స్పిన్నర్లు అందుబాటులో ఉన్నారు. అబుదాబి నుంచి బెన్‌స్టోక్స్ సేన సోమవారం రాజ్‌కోట్‌కు చేరుకోనుంది. మంగళవారం ఇంగ్లాండ్ క్రికెటర్లు తొలి ప్రాక్టీస్ సెషన్లో పాల్గొననున్నారు. గురువారం నుంచి నిరంజన్ షా స్టేడియంలో భారత్, ఇంగ్లాండ్ మూడో టెస్టు ఆరంభం కానుంది.

నిఖత్ జరీన్‌కు సిల్వర్

స్ట్రాంజా స్మారక బాక్సింగ్ టోర్నీ



సోఫియా (బల్గేరియా) : భారత స్టార్ బాక్సర్, రెండు సార్లు ప్రపంచ చాంపియన్ నిఖత్ జరీన్ స్ట్రాంజా స్మారక బాక్సింగ్ టోర్నమెంట్‌లో రజత పతకం సాధించింది. పసిడి ఫేవరేట్‌గా సోఫియాలో అడుగుపెట్టిన నిఖత్ జరీన్ ఆదివారం జరిగిన మహిళల 50 కేజీల టైటిల్ పోరులో 2-3తో పరాజయం పాలైంది. ఫైనల్లో ఉజ్బెకిస్థాన్ బాక్సర్ బొబొకులోవ సబినాకు ముగ్గురు రిఫరీలు మొగ్గు చూపగా.. నిఖత్ జరీన్‌కు ఇద్దరు రిఫరీలే అధిక పాయింట్లు ఇచ్చారు. 28-29, 28-29, 28-29తో సబినాకు ముగ్గురు రిఫరీలు స్కోర్ ఇచ్చారు. 29-28, 30-27తో ఇద్దరు రిఫరీలు నిఖత్‌కు స్కోరు ఇచ్చారు. దీంతో భిన్నాభిప్రాయ నిర్ణయంతో నిఖత్ జరీన్ సిల్వర్‌తో సరిపెట్టుకుంది.

వీడీ బ్లాక్‌హాక్స్ ఓపెన్ విజేత రంగారెడ్డి



ఫైనల్స్‌కు హాజరైన విజయ్ దేవరకొండ

హైదరాబాద్ : ప్రైమ్ వాలీబాల్ లీగ్ జట్టు హైదరాబాద్ బ్లాక్‌హాక్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన విజయ్ దేవరకొండ (వీడీ) బ్లాక్‌హాక్స్ ఓపెన్ విజేతగా రంగారెడ్డి జిల్లా జట్టు నిలిచింది. ఆదివారం గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో జరిగిన ఫైనల్స్‌లో నెల్లూరు జట్టుపై రంగారెడ్డి 15-7, 15-11తో వరుస సెట్లలో విజయం సాధించింది. సినీ నటుడు, బ్లాక్‌హాక్స్ సహ యజమాని విజయ్ దేవరకొండ ఫైనల్ మ్యాచ్‌కు ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. బ్లాక్‌హాక్స్ ప్రిన్సిపల్ యజమాని అభిషేక్ రెడ్డి, చీఫ్ కోచ్ జొరెన్ కెడాసిక్‌తో కలిసి రానున్న ప్రైమ్ వాలీబాల్ లీగ్ సీజన్‌లో హైదరాబాద్ బ్లాక్‌హాక్స్ జట్టు ధరించే జెర్సీని విజయ్ దేవరకొండ ఆవిష్కరించారు.

జాతీయ మాస్టర్ అథ్లెటిక్స్ ఓవరాల్ చాంప్ తెలంగాణ

హైదరాబాద్: జాతీయ మాస్టర్ అథ్లెటిక్స్ ఓవరాల్ చాంపియన్‌షిప్ టైటిల్‌ను తెలంగాణ జట్టు కైవసం చేసుకుంది. తెలంగాణ జట్టు 772 పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచి ఓవరాల్ చాంపియన్‌గా నిలువగా, కేరళ జట్టు 494 పాయింట్లతో రన్నరప్ టైటిల్ సాధించింది. తెలంగాణ క్రీడాకారులు 105 స్వర్ణాలు, 85 రజతాలు, 92 కాంస్య పతకాలు సాధించడం విశేషం. గచ్చిబౌలి అథ్లెటిక్స్ స్టేడియంలో నాలుగు రోజుల పాటు ఉత్సాహంగా జరిగిన ఈ పోటీలు ఆదివారం ముగిశాయి. దేశవ్యాప్తంగా ఐదు వేల మంది మాస్టర్ అథ్లెట్లు పోటీపడిన ఈవెంట్‌ను విజయవంతంగా నిర్వహించడానికి కషి చేసిన జాతీయ, రాష్ట్ర మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రతినిధులకు ఆ సంఘం నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ మర్రి లక్ష్మణ్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాస్టర్ అథ్లెటిక్స్ సంఘం కార్యదర్శి



ప్రభు, కోశాధికారి డి.లక్ష్మి, సహాయ కార్యదర్శి లక్ష్మణ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

నవచిత్రం



నిఖిల్, అభినవ్ గోమఠం

మస్త్ షేడ్స్ ఉన్నాయ్‌రా.. రిలీజ్‌కి రెడీ

"ఈ నగరానికి ఏమైంది, మీకు మాత్రమే చెబుతా, సేవ్ టైగర్' చిత్రాల్లో కమెడియన్‌గా పాపులారిటీ సంపాదించుకుని, తనకంటూ ఓ మార్క్‌ను క్రియేట్ చేసుకున్న నటుడు అభినవ్ గోమఠం. తాజాగా 'మస్తు షేడ్స్ ఉన్నాయ్ రా' చిత్రంతో అభినవ్ హీరోగా పరిచయం అవుతున్నారు. వైశాలి రాజ్ హీరోయిన్.

కాసుల క్రియేటివ్ వర్క్స్ పతాకంపై తిరుపతి రావు ఇండ్ల దర్శకత్వంలో భవాని కాసుల, ఆరెమ్ రెడ్డి, ప్రశాంత్.వి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

> 'యాడ్ ఏజెన్సీ నేపథ్యంతో నిర్మాతగా మారాను. ఆ అనుభవంతో సినిమా నిర్మాణ రంగంలోకి అడుగుపెట్టాం. రామ్‌మోహన్ రెడ్డి సహకారంతో ఈ సినిమాని నిర్మించాం. అందరూ తప్పకుండా ఫ్యామిలీతో చూడదగ్గ చిత్రమిది. తప్పకుండా చిత్రం అన్ని వర్గాల ఆదరణ పొందుతుందనే నమ్మకం ఉంది'.
>
> - నిర్మాత కాసుల భవాని

ఈనెల 23న ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్నారు. ఈ సందర్భంగా శనివారం ఈ చిత్ర ట్రైలర్‌ను హీరో నిఖిల్ విడుదల చేశారు.

హీరో నిఖిల్ మాట్లాడుతూ, 'ఈ సినిమా చూసిన తరువాత అందరూ అభినవ్ లాంటి ఫ్రెండ్ కావాలని అనుకుంటారు. సెట్‌లో అందర్ని నవ్విస్తుంటారు. ఆయనలో చాలా షేడ్స్ ఉన్నాయి. విడుదలకు ముందే ఈ సినిమాను కొంత మందికి చూపించారు. వాళ్లు చాలా పాజిటివ్‌గా స్పందించారని తెలిసింది. వాళ్ల రివ్యూ తెలుసుకుని ఈ ఈవెంట్‌కు వచ్చాను. తప్పకుండా చిత్రం ప్రేక్షకుల నుంచి కూడా మంచి స్పందన వస్తుందని అనుకుంటున్నాను. మీరందరూ సినిమా చూస్తే నేను ఈ సినిమా ఈవెంట్‌కు ఎందుకు వచ్చానో తెలుస్తుంది. అభినవ్ గోమఠంకు ఈ చిత్రం హీరోగా మంచి బిగినింగ్‌ను అందించాలని, సినిమా పెద్ద హిట్ అవ్వాలని ఆశిస్తున్నాను అన్నారు.

'ఇలాంటి వేడుకలకు చాలా సార్లు వచ్చాను. కానీ ఇప్పుడు ఇది నా వేడుక కాస్త ఒత్తిడిగా ఉంది. ఇది నా లైఫ్‌లో స్పెషల్ మూమెంట్. దర్శకుడు తిరుపతి రావు నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు థ్యాంక్స్. ఈ సినిమాలో పాత్రలు అన్ని ఎంతో సహజంగా ఉంటాయి. నాకు హీరోగా చాలా ఆఫర్లు వచ్చాయి. కానీ నాకు తగ్గ కథ కోసం ఎదురుచూసి ఈ సినిమాను ఎంచుకున్నాను. తప్పకుండా ఈ చిత్రం తప్పకుండా అందరికి నచ్చుతుందనే నమ్మకం ఉంది' అని అభినవ్ గోమఠం చెప్పారు. దర్శకుడు తిరుపతి రావు మాట్లాడుతూ, 'నేను ఈ రోజు దర్శకుడుగా మీ ముందుకు రావడానికి ప్రధాన కారణం నిర్మాత కాసుల భవానీ, చిన్న సినిమాను కంటెంట్ బాగుంటే ప్రేక్షకులు తప్పకుండా ఆదరిస్తారు. ఆ కోవలోనే ఈ చిత్రాన్ని కూడా ప్రేక్షకులు ఆదరిస్తారని నమ్ముతున్నాను. నిఖిల్ నటించిన సూర్య వర్సెస్ సూర్య చిత్రానికి నేను సెట్ అసిస్టెంట్‌గా పనిచేశాను. ఈ రోజు నా దర్శకత్వంలో రాబోతున్న సినిమాకు నిఖిల్ అతిథిగా రావడం ఆనందంగా ఉంది' అని అన్నారు.



మిస్టర్ బచ్చన్.. కీలక షెడ్యూల్ పూర్తి

రవితేజ, హరీష్ శంకర్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ కాంబినేషన్‌లో రూపొందుతున్న ప్రాజెక్ట్ 'మిస్టర్ బచ్చన్'. ఈసినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. తాజాగా టీమ్ ఒక కీలక షెడ్యూల్‌ని పూర్తి చేసింది. రవితేజతో పాటు ఇతర తారాగణం పై సినిమాలోని చాలా ముఖ్యమైన సన్నివేశాలను ఈ షెడ్యూల్‌లో చిత్రీకరించారు. షెడ్యూల్ అనంతరం టీం, రవితేజతో కలసి పబ్లిక్ బ్లాక్ బస్టర్ 'ఈగిల్' సక్సెస్‌ని సెలబ్రేట్ చేస్తుకున్నారు.

రవితేజ పూర్తిగా డిఫరెంట్ లుక్‌లో కనిపించనున్న ఈ సినిమా ట్యాగ్‌లైన్ 'నామ్ తో సునా హోగా'. ఈ చిత్రంలో రవితేజ సరసన భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తోంది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి వివేక్ కూచిభొట్ల సహ నిర్మాత. పనోరమా స్టూడియోస్, టి-సిరీస్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని ప్రజెంట్ చేస్తున్నాయి.

సరికొత్త అనుభూతినిచ్చే సినిమా




సందీప్ కిషన్ నటించిన ఫాంటసీ అడ్వెంచర్ మూవీ 'ఊరు పేరు భైరవకోన'. విఐ ఆనంద్ దర్శకత్వం వహిస్తున్నారు. కావ్య థాపర్, వర్ష బొల్లమ్మ కథానాయికలుగా నటించారు. హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండా లావిష్ స్కేల్‌లో నిర్మించారు. ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై అనిల్ సుంకర సమర్పిస్తున్నారు. బాలాజీ గుత్తా ఈ చిత్రానికి సహ నిర్మాత.

ఈ చిత్రం ఈనెల 16న ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈ నేపథ్యంలో హీరో సందీప్ కిషన్ మాట్లాడుతూ, 'ఇలాంటి అద్భుతమైన చిత్రాన్ని నాకు ఇచ్చిన దర్శకులు విఐ ఆనంద్‌కి థ్యాంక్స్. ఇది చాలా స్పెషల్ మూవీ. ఫాంటసీ, సూపర్ నేచురల్ ఎలిమెంట్స్ ఉన్న మంచి కమర్షియల్ తెలుగు సినిమా ఇది. సినిమాపై చాలా నమ్మకంగా ఉన్నాం. నాకు ఎప్పుడూ అండగా ఉండే ప్రేక్షకులకు కృతజ్ఞతలు' అని తెలిపారు.

'ఈ సినిమా అవుట్ పుట్ అద్భుతంగా వచ్చింది. సినిమా చూస్తున్నప్పుడు సందీప్, దర్శకుడు, టీం అంతా పడిన శ్రమ అర్థం అవుతోంది. సినిమా చూశాను. దర్శకుడు ఆనంద్ చెప్పిన దానికంటే చాలా అద్భుతంగా తీశాడు. సినిమాపై చాలా నమ్మకంగా ఉన్నాం. చాలా మంచి సినిమా ఇది. సందీప్ ఈ సినిమాతో నెక్స్ట్ రేంజ్‌కి వెళ్తాడు. ప్రౌడ్లీ ప్రజెంట్స్ అనే దానికి.. ఐయామ్ ప్రౌడ్' అని నిర్మాత అనిల్ సుంకర అన్నారు. దర్శకుడు విఐ ఆనంద్ మాట్లాడుతూ,'ఇదొక కంప్లీట్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్. సూపర్ నేచురల్ ఫాంటసీ, మంచి లవ్ స్టోరీ ఉంది. ఈనెల 16న తప్పకుండ అందరూ థియేటర్స్‌లో చూడాలి. ఖచ్చితంగా ఎంజాయ్ చేస్తారు' అని చెప్పారు. 'విడుదలైన రెండు పాటలని గొప్పగా హిట్ చేసిన ప్రేక్షకులకు ధన్యవాదాలు. నిజమేనే, హమ్మ హమ్మ పాటలని ప్రేక్షకులు ఓన్ చేసుకొని రీల్స్ చేస్తూ గొప్ప ఆదరణ చూపించారు. నేపథ్య సంగీతం కూడా అద్భుతంగా వచ్చింది. ఇందులో ఎమోషన్ హారర్ థ్రిల్ పీక్స్‌లో ఉంటాయి. ఈ సినిమా ప్రేక్షకులకు గొప్ప ఎక్స్‌పీరియన్స్ ఇస్తుంది' అని తెలిపారు.

ఆయన పెట్టిన భిక్షే..



నటుడు, నిర్మాత మురళీమోహన్ నటుడిగా 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శనివారం శిల్పకళా వేదికలో మురళీమోహన్ 50 ఇయర్స్ ఆఫ్ ఫిల్మ్ ఎక్సలెన్స్ కమిటీ ఆధ్వర్యంలో గోల్డెన్ జూబ్లీ సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ రాష్ట్రపతి వెంకయ్యనాయుడు, నారా చంద్రబాబు నాయుడు, తెలంగాణ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కృష్ణంరాజు సతీమణి, గురవారెడ్డి, నర్సాపురం పార్లమెంట్ సభ్యులు రఘురామకృష్ణంరాజు, సుజనా చౌదరి, కోటా శ్రీనివాసరావు, కీరవాణి, రాజమౌళి, అశ్వనీదత్, మహాన్యూస్ వంశీకృష్ణ, తదితరులు హాజరయ్యారు. 50 ఏళ్ల క్రితం తనకు తొలి అవకాశం ఇచ్చిన అట్లూరి పూర్ణచంద్రరావుకి మురళీమోహన్ ఒక కారును బహుమతిగా అందజేశారు.

మురళీమోహన్ మాట్లాడుతూ, 'నేను ఇవాళ ఈ స్థాయిలో మీ ముందు ఉన్నానంటే అట్లూరి పూర్ణచంద్రరావు పెట్టిన భిక్ష. 1973లో ఆయన నాకు హీరోగా అవకాశం ఇచ్చారు. ఇండస్ట్రీలో నన్ను నిలబెట్టింది దాసరి. వీరిద్దరినీ నా జీవితంలో మర్చిపోలేను. ప్రదీప్ కుటుంబం మొత్తం ఈ కార్యక్రమం కోసం చాలా కష్టపడ్డారు. నా తొలి సినిమా నుంచి ఇప్పటి వరకూ నాకు కొల్లి రాము మేకప్ మ్యాన్‌గానే ఉండిపోయారు' అని చెప్పారు.



పాల పిట్టల్లె ప్రేమే వాలె


చైతన్య రావు, భూమి శెట్టి జంటగా నటించిన చిత్రం 'షరతులు వర్తిస్తాయి'. కుమారస్వామి(అక్షర) దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని స్టార్ లైట్ స్టూడియోస్ బ్యానర్‌పై నాగార్జున సామల, శ్రీష్ కుమార్ గుండా, డాక్టర్ కృష్ణకాంత్ చిత్తజల్లు నిర్మించారు.

ఈ సినిమా త్వరలో థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. తాజాగా ఈ సినిమా నుంచి 'పాల పిట్టల్లె ప్రేమే వాలె..' లిరికల్ సాంగ్‌ను దర్శకుడు దేవ కట్టా రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ , ' చైతన్య నాకు బాగా ఇష్టమైన యాక్టర్. ఈ సినిమా నుంచి ఇప్పటిదాకా రిలీజ్ చేసిన టీజర్, మ్యారేజి సాంగ్‌కు మంచి రెస్పాన్స్ వస్తోంది. ఈ కంటెంట్ చూస్తుంటే ఇదొక మంచి రూటెడ్ మూవీగా అర్థమవుతోంది. సైలెంట్ గా రిలీజ్ కు వచ్చి పెద్ద సక్సెస్ అయ్యే సినిమాలా అనిపిస్తోంది' అని చెప్పారు. 'ఇది నాకు బాగా ఇష్టమైన సినిమా దేవ కట్టా అన్నట్లు సైలెంట్‌గా థియేటర్స్‌లోకి వచ్చి సక్సెస్ అందుకోబోతున్నాం. ఈ సాంగ్ లిరిక్స్ గమ్మత్తుగా ఉంటాయి. మనం మాట్లాడుకునే మాటల్లాగే ఉన్నా..పాటలో చిన్న ఫిలాసఫీ ఉంటుంది. ఈ పాట వినేప్పుడు గమనించండి. అరుణ్ చిలువేరు బ్యూటిఫుల్‌గా కంపోజ్ చేశాడు. క్యాచీ ట్యూన్ ఇచ్చారు. మల్లెగోడ గంగాప్రసాద్ బ్యూటిఫుల్ లిరిక్స్ ఇచ్చారు. వింటూ ఉంటే ఈ పాట ఇంకా బాగా నచ్చుతుంది' అని హీరో చైతన్య రావ్ అన్నారు.

డైరెక్టర్ కుమారస్వామి మాట్లాడుతూ, 'వెస్ట్రన్ స్టైల్ ట్యూన్‌లో తెలంగాణ సాహిత్యంతో ఈ పాటను రూపొందించాం. ఈ పాట మీ అందరికీ నచ్చుతుంది. తప్పకుండా చూడండి' అని తెలిపారు.

స్వయంభూ కోసం..

హీరో నిఖిల్ నటిస్తున్న తన 20వ చిత్రం 'స్వయంభూ'. ఇందులో యోధుడి పాత్రను పోషించడానికి ఆయుధాలు, మార్షల్ ఆర్ట్స్ , గుర్రపు స్వారీలో ట్రైనింగ్ తీసుకున్నాడు. అద్భుతమైన వార్ సీక్వెన్సులు ఉండే ఈ సినిమాలో అన్ బిలీవబుల్ స్టంట్స్ చేస్తూ కనిపించనున్నాడు.



సంయుక్త మీనన్

ఆయనతో పాటు నటి సంయుక్త కూడా కొన్ని స్టంట్స్ చేయనుంది. అందుకోసం గుర్రపు స్వారీ నేర్చుకునే ప్రయాణాన్ని ప్రారంభించింది. 'నా తదుపరి చిత్రం స్వయంభూ కోసం నేను గుర్రపు స్వారీ నేర్చుకుంటున్నాను. ఇది అద్భుతమైన ప్రయాణం. మేమంతా ఒక టీమ్‌గా కలిసి పనిచేస్తున్నాం' అని తెలిపింది సంయుక్త.

భరత్ కృష్ణమాచారి దర్శకత్వంలో ఠాగూర్ మధు సమర్పణలో పిక్సెల్ స్టూడియోస్‌పై భువన్ , శ్రీకర్ ఈ పాన్ ఇండియా ప్రాజెక్ట్‌ను నిర్మిస్తున్నారు. స్వయంభూ అత్యుత్తమ సాంకేతిక, ప్రొడక్షన్ వాల్యూస్ తో రూపొందుతోంది. . ప్రస్తుతం హైదరాబాద్‌లో వేసిన భారీ సెట్‌లో షూటింగ్ జరుపుకుంటోంది. నిఖిల్‌తో పాటు ఇతర తారాగణం షూటింగ్‌లో పాల్గొంటున్నారు.

రచన, దర్శకత్వం: భరత్ కృష్ణమాచారి, నిర్మాతలు: భువన్ మరియు శ్రీకర్, సంగీతం: రవి బస్రూర్, డిఓపి : మనోజ్ పరమహంస, డైలాగ్స్: వాసుదేవ్ మునెప్పగారి, ప్రొడక్షన్ డిజైనర్: ఎం.ప్రభాహరన్, సహ నిర్మాతలు: విజయ్ కామిశెట్టి, జిటి ఆనంద్.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State,
Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.